1. చింతామణి
౨. చిత్రాభ్యుదయము
౩. మధుసేవ

చింతామణి

ప్రథమాంధ్రప్రకరణము

చిత్రాభ్యుదయ, పద్మవ్యూహ, వరవిక్రయ మధుసేవాది గ్రంథకర్త
కీర్తిశేషులైన మహాకవి

కాళ్లకూరి నారాయణరాయ
ప్రణీతము.



ప్రకాశకులు :
కురుకూరి సుబ్బారావు సన్
(కురుకూరి స్వరాజ్య వెంకట సత్యనారాయణరావు)
ప్రొప్రయిటరు : సరస్వతీ బుక్ డిపో,
విజయవాడ.

పదమూడవ కూర్పు, 2000 ప్రతులు.

[వెల రు. 1-12-0

పాత్రలు

పురుషులు

1. బిల్వమంగళుఁడు ... కథానాయకుఁడు
2. వాసుదేవమూర్తి ... బిల్వమంగళుని తండ్రి
3. దామోదరుఁడు ... బిల్వమంగళుని మిత్రుఁడు
4. భవానీశంకరుఁడు... ఒక విటుఁడు
6. సోమగిరి యోగీంద్రుఁడు...బిల్వమంగళుని గురువు
7. శ్రీకృష్ణుఁడు

స్త్రీలు

8. రాధ ... బిల్వమంగళుని ధర్మపత్ని
9. చింతామణి ... కథానాయికయగు వేశ్య
10. శ్రీహరి ... చింతామణి తల్లి
11. చిత్ర ... చింతామణి పెంపుడు పరిచారిక

ప్రకటన

శ్రీ

మేధాదక్షిణామూర్త్తి పరబ్రహ్మణేనమః

చింతామణి

నాంది

ఉ. భామలపైఁ బసిండిపయి - భ్రాంతిఁ ద్యజించి, విశుద్ధతత్త్వబో
ధామృతమున్ గ్రహించి సము - దంచిత వృత్తిఁ జరించు సజ్జన
స్తోమములం గృపాజలధిఁ దోఁగఁగఁ జేసి భరించు భక్త చిం
తామణియైన యీశ్వరుఁ డుదారమతి న్దరిఁజేర్చు మిమ్ములన్.

ప్రస్తావన

సూత్ర—(ప్రవేశించి సభాభిముఖుఁడై) ఓ విద్వజ్జన మహాజనులారా! ఏ యదృష్టవంతుఁడు రాజాధిరాజులకుం గూడ లభ్యముకాని బహూకృతి స్వీకార భాగ్యమునకుఁ బాత్రుడయ్యెనో, యే పవిత్రచరిత్రుని కీర్త్తి సౌధము శాశ్వత మూలబంధములపై విరాజిల్లుచు, నంతస్థులపై నంతస్థులతో నంతరిక్షమునకుం బ్రాకుచుండెనో, అట్టి బుద్ధిరాజు వీరభద్రరాయామాత్యున కంకితముగా—మహాకవి కాళ్ళకూరి నారాయణరాయనిచే రచింపఁబడిన శాంతరస ప్రధానమగు చింతామణీ ప్రకరణ ప్రదర్శనమును విలోకించు నిమిత్తము మీరందరును విచ్చేసి యుండుటంజేసి నేడు మాపాలిటి భాగ్యదేవత ప్రసన్నమైనట్లు భావించుచున్నారము. ఏ మనుచున్నారు ?—

గీ. "శాంతిలెఁ బ్రపంచ దాహక - సమరవహ్ని
శాంతిలె సమస్తమానవ - స్వాంతములును
శాంతి సర్వత్ర యిట్లు హా - సంగునపుడు
శాంతరసరూపక ప్రద - ర్శనమె లెస్స."

అనియా ? చిత్తము. చిత్తము. (తెరవంకజూచి) పిలువవలె
ననుకొనుచుండఁ బ్రియురాలు తనంతఁదానె వచ్చుచున్నదే!

నటి : (ప్రవేశించి) ఏమి ! మీరు పిలువనేలేదా? పిలిచినట్లయినదే !

సూత్ర : అట్లయిన నది యీశ్వరాదేశము! దీనింబట్టి యీశ్వరుఁడు
నేఁటి మననాటకమును దానె నడపఁదలఁచినా డన్నమాట !

నటి : ప్రాణేశ్వరా ! ఒక్క మన నాటకనే యననేల ? జగన్నాటక
మంతయు నాయనయేకదా నడుపుచున్నాఁడు ? .

సూత్ర : సెబాసు ! చక్కగాఁ బలికితివి.

చ. అటవి యగుం బురంబుఁ పుర-మూను మహాగహనాంతరంబు, దు
ర్గ్వటుఁడు యతీశ్వరుం డగు, ద - రింపఁగనున్న యతీశ్వరుండు దు
ర్గ్వటుఁడగు, భాగ్యశాలి నిరు-పేదయగు, న్నిరుపేద భాగ్య సం
ఘటనము గాంచు, నీశ్వరుఁడె-కాక మరెవ్వఁడు కర్త వీనికిన్.

సరికాని, సభ్యులు నాటక సందర్శనము కొఱకు వేగిరపడు
చున్నారు- పాత్రములు సిద్ధపరచితివా ?

నటి : సిద్ధపరచుటయే కాదు - ప్రవేశమున కనుజ్ఞ యిచ్చికూడ
వచ్చినాను.

సూత్ర : మేలు ! ప్రాజ్ఞురాలైన భార్య కలిగినందులకు ఫలమిది ?
(తెరలో) - సందేహమేమి ?-

గీ. కష్టభరితంబు, బహుళ దుః - ఖప్రదంబు
సారరహితంబు, నైన - సంసారమందు
భార్య యను స్వర్గ మొకటి క - ల్పనము జేసెఁ
బురుషులనిమిత్తము పురాణ - పూరుషుండు.

సూత్ర : సరి యిఁక నేమి ? రాధా బిల్వమంగళ వేషధారు లరుగో
ప్రవేశించుచున్నారు. మన మిఁక నిష్క్రమింతము రమ్ము.
(అని నటితో నిష్క్రమించును.)

ఇది ప్రస్తావన.

చింతామణి

ప్రథమాంకము

రంగము — బిల్వమంగళుని శయన గృహము.

(శయ్యపయిఁ గూర్చుండి బిల్వమంగళుఁడును, భారతమును చేతఁగొని యెదుట నాసనముపయిఁ గూర్చుండి రాధయు ప్రవేశింతురు)

బిల్వ: సందేహమేమి?

గీ. కష్టభరితంబు బహుళ దుఃఖప్రదంబు
సారరహితంబు, నైన సంసారమందు
భార్య యను స్వర్గమొకటి కల్పనముఁ జేసెఁ
బురుషుల నిమిత్తము పురాణ పూరుషుండు

కాని, యనుకూలవతి కానియెడల భార్యయే ప్రత్యక్షనరక
మని కూడఁ జెప్పఁదగును.

సీ. కాలుపెట్టినతోనె కాంతుని మెడ విర్చి
నిండు సంసారమ్ము రెండు జేసి
తనమగఁ డెంత యార్జన పరుఁడైనను
పొరుగుపుల్లమ్మ కాఁపురము మెచ్చి
ప్రాణేశుఁ డొకటి చెప్పఁగఁ దా నొకటిసల్పి
యది యేమనఁగ గస్సు మనుచు లేచి
విభుఁ డెందులకు నేని విసిగి యొక్కటి యన
పెళ్ళు పెళ్ళునఁ బదివేలు గుప్పి

గీ. పట్టజాలక పెనిమిటి యిట్టె యన్న
భావికిని నేటికిని నడిఁ బఱుగు వెట్టి
భర్తయెముకలు కొఱికెడు భార్యతోడి
కాఁపురముకంటె నిఁక నరకంబు గలదె!

రాధ: ప్రాణేశ్వరా! మీరు చెప్పినది యదార్థమేకాని-(అనియంతలో నర్థోక్తి ననుసరించి) పోనిండాసంగతి నా కెందులకు—

బిల్వ: చెప్పు చెప్పు—సందేహ మెందులకు?-భార్యలను దుఃఖపెట్టు భర్తలుమాత్రము లేరా-యనియేనా నీవనఁబోయినది? లేకేమి

సీ. అర్ధాంగలక్ష్మియైనట్టియిల్లాలిని
దమయింటిదాసిగాఁ దలఁచువారు
చీటికి మాటికిఁ జిరబుర లాడుచుఁ
బెండ్లాము నూఱక యేడ్పించువారు
పడపుగత్తెలయిండ్ల బానిసీండ్రై ధర్మ
పత్ని యన్నను మండి పడెడివారు
బయట నెల్లరచేతఁ బడివచ్చి యింటను
పాలఁతి నూరకఁ దిట్టి పోయువారు
పెట్టుపోఁతలపట్ల గలట్టిలోటు
తిట్టుకొట్టులతోడను దీర్చువారు
ఖలులు! కఠినులు! హీనులు; కలుషమతులు!
కలరు పురుషులలోనఁ బెక్కండ్రు నిజము.

రాధ: కాని, యది సృష్టిరహస్యములలో నొక్కటియని నా నమ్మకము.

గీ. రూపవతియైన యువతికి రూపహీను
సుగుణఖనియైన వనితకు శుద్ధమూర్ఖు
నిట్లు వ్యత్యస్తముగఁ గూర్చి యింతులను వి
ధాత శోధించుచుండును దలచుగాను.

అయినను భగవంతుఁడు నన్నుమాత్ర. మట్టి పరిశోధనము పాలుసేయక

ఉ. చక్కని రూప సంపద, ప్రశస్తతరంబగు వర్తనంబు, పెం
పెక్కిన పాండితీపటిమ, యేపగుప్రేమ, సదా వ్యయించినన్
దక్కనకాని భాగ్యము, సుధారస బిందులు చిందువాణి, యీ
ఫక్కిని బొల్చు మిమ్ములను భర్తగ నాకొనగూర్చె సత్కృపన్.

బిల్వ: (నవ్వి) వెఱ్ఱిదానా! అప్పుడే యేల సంతోషించెదవు! కాల మవిచ్ఛిన్నమైనది. వక్రబుద్ధిగలది! ఏమో యెప్పు డేవిధముగ మార్చునో యెవరు చెప్పఁగలరు?

సీ. ఘనుని హరిశ్చంద్రుఁ గాటికాపరిఁ జేసె,
మురసుతు సార్వభౌ మునిగఁ జలిపె;
అల రంతిదేవు నన్నాతురుఁ గావించెఁ
బేదకుచేలుఁ గుబేరుఁ జేసె,
ధర్మాత్ము బలిని బాతాళమునకుఁ ద్రొక్కెఁ,
గలుషాత్ము నహుషు స్వర్గమున కెత్తె;
విప్రనారాయణు విటునిగా నొనరించె,
నొడయ నంబిని భక్తియుక్తుఁ జేసె;

గీ. కాల మన నిట్టి మహిమము గలది యగుట
మానవుఁడు మేను విడిచిన మఱుదినమునఁ
గాక సుగుణదుర్గుణములుఁ గలిమి లేము
లెన్నరాదని వచియింతు రెల్లబుధులు.

(తెరలో కూనరాగము)

బిల్వ: అదిగో కూనరాగము! దామోదరుడు దయచేయుచున్నాఁడు!

దామో: (కూనరాగముతో)

* మ. అరయన్ శంతనుపుత్రుపై విదురుపై నక్రూరుపైఁ గుబ్జపై
నరుపై ద్రౌపదిపైఁ, గుచేలునిపయిన్ నందవ్రజ శ్రేణిపైఁ
బరగం గల్గు భగవత్కృపారసము నాపైఁ గొంతరానిమ్ము నీ
చరణాబ్జంబులు నమ్మినాను జగదీశా! కృష్ణ! భక్తప్రియా!

(అని పఠించుచుఁ బ్రవేశించి) అదిగో! నేననుకొనినట్లే యైనది! గుడిలోని బొమ్మలలాగున నిరువురునుఁ గూర్చుండి పురాణ మువక్రమించినారు!

---

* ఈ పద్యము తిక్కన సోమయాజిగారిది.

రాధ: (నవ్వుచు) అన్నా! యిప్పుడే యారంభించినాము ఎన్నియో పద్యములు కాలేదు. ఇదిగో నీ యాసనము. నేఁడింత యాలస్య మైన దేమి?

దామో: (కూర్చుండి) అమ్మాయీ! నాయవస్థ యేమి చెప్పుదును! పైన బట్టవేసుకొని నడవలోనికి వచ్చుసరికిఁ బడిపోయినట్లు మీ వదినె వడమటింటిలోనుండి తుసుక్కున తుమ్మినది! అయినను వెనుకతుమ్ము ముందునకు మంచిదందురుగదా యని మనసు సరిచేసుకొని వీధిగుమ్మములోనికి వచ్చుసరికి పిల్లి యెదురైనది! ఆ పాటున మరల లోపలికిఁ బోయి మీ వదినను రెండు తిట్టి పై బట్ట దండెమున వేసి, రవ్వంతసేపు చాఁపమీదఁ జదికిలఁ బడి మరలఁ బ్రయాణమై వీధిగుమ్మములోనికి వచ్చితినిగదా-

బిల్వ: (నవ్వుచు) మరల మఱియొక దుశ్శకునమా యేమి!

దామో: మఱేమి!—నంబినాంచారమ్మ క్రొత్తకుండఁ జేత బుచ్చుకొని చక్కవచ్చినది. ఆపాటున నెక్కడలేని కోపము వచ్చినది. కాని, అంతలో, రెండుదుశ్శకునములొక సుశకునముతో సమాన మన్నమాట జ్ఞప్తికి వచ్చి, హరినామస్మరణ జేసికొనుచుఁ జక్కవచ్చితిని. కాని, దుశ్శకునఫలమూరకపోవునా! యేటికడకు వచ్చుసరికి నావవాఁడు మాయమయినాఁడు అయినను మీ నాయనగారు పట్టణ మంతయు విడిచి, యీ యేటి యీవలి కాఁపుర మెందులకుఁ బెట్టిరో కాని, ప్రతిదినము వచ్చిపోవు మావంటివాండ్రకు బహుకష్టముగా నున్నది. అంత గొంతుబ్రద్దలగు నట్లుఅవగానఅవగా బడవవాఁ డేకల్లుపాకలో నుండియో యూడిపడి యీవల బడవేసినాఁడు. కాని, యేమి లాభము! దాని తల్లిబొడ్డుప్రొక్కిన దుశ్శకునఫలము దయ్యము వలె నిచ్చట మరలఁ బ్రత్యక్షమయినది.

బిల్వ: అదెట్లు?

దామో: ఎట్లేమిటి? వినవలసిన పురాణము కొంతవికలమైపోయినది కాదా?

బిల్వ: మిత్రమా! నీవు వినవలసిన దేమియు మించిపోలేదు. ఇంకను, నిన్నటి పతివ్రతాధర్మఘట్టములోనే యున్నాము.

దామో: అదిగో! అవియే నాకు ముఖ్యముగాఁ గావలసినవి. అవి మించిపోయినందులకే నేనింత వ్యాకులపడుచున్నది!

బిల్వ: మిత్రమా! నీవు పురుషుడవుకదా! పతివ్రతాధర్మముల పట్ల నీకింత పామర మెందులకు?

దామో: వెఱ్ఱివాడా? నానిమిత్తమనుకొంటివా? నాభార్య కుప దేశించు నిమిత్తము. ప్రపంచములో ధర్మము లెవరు విన్నను పరులకుఁ జెప్పుట కేగదా?

బిల్వ: చక్కఁగా జెప్పితివి!

క. ఇతరులకు మందుఁ దెలుపఁగఁ
బ్రతివాఁడును వైద్యశాస్త్ర పరిపూర్ణుండే
యితరులకు నీతి గఱపగఁ
బ్రతివాఁడును నీతిశాస్త్ర పారంగతుఁడే.

దామో: అమ్మాయీ! మీాయాయన చిలుకపలుకు లావల విన వచ్చునుగాని-పురాణము కానిమ్ము.

రాధ: ఇదిగో చదువుచున్నాను. (అని పుస్తకమెత్తి పఠించును)

క. 'ధని యధనుఁడు; రూపసి, యొ
ప్పనివాఁడు; వివేకి, మూఢ భావు; డరోగుం
డనుగతరోగుఁ; డనక యం
గన పతిఁ బాటింపవలయుఁ గామధ్వంసీ.'

దామో: వహ్వా, వహ్వా, వరహాల కెత్తున కెత్తైన పద్యము. మిత్రమా, తరువాత మెల్లఁగా వల్లెవేసెదఁగాని—అరటిపం డొలిచినట్లు దీని యర్థమంతయు విడఁదీసి చెప్పుము.

బిల్వ: భర్త ధనవంతుడు కానిమ్ము-దరిద్రుఁడు గానిమ్ము, రూప వంతుఁడు కానిమ్ము-కురూపి కానిమ్ము, ఆరోగ్యవంతుడు కానిమ్ము-రోగి గానిమ్ము, భార్య యతనిని భక్తితో సేవింప వలె నని దీని భావము.

దామో: ఓహోహో, మహానుభావుఁడు కవిబ్రహ్మ యేమి పద్యము చెప్పినాఁడోయి. ఇప్పు డతఁడు బ్రతికియున్న చోఁ బడదీసి పట్టెడు పంచదార నోటఁ గూరకపోదునా! ఈ పద్యము విని పించితినా - మా యింటిదాని నోరు మఱి లేవదు. మా యింటి యెదుటి వేపారి పంతుల మూఁడవ పెండ్లి పెండ్లాము, కంటె, కాసులపేరు - అవేమో వానిపేరులు నాకు రావు- మీఁదినుండి క్రిందివరకు నేమేమో తగిలించుకొని బుర్రాకి బొమ్మలాగున గుమ్మములో నిలుచుండినపుడెల్ల మాపాడగట్ట నా కా పిల్లను జూపి, తనకు నేనాలాగున దిగఁబోయ లేక పోతినని యనెడు మాటలు - ఆ ముక్కువిఱుపులు, ఆ మూతి విఱుపులు, ఆ రోసరోసలు, ఆ విసవిసలు - ఏమని చెప్పు దును. ఆపైని నా కన్నులు గుంటకన్నులట! నా ముక్కు బుఱ్ఱముక్కఁట! నా దవడలు చప్పిదవడలట! నేను దగ్గరకు వచ్చిన పొడుముకంపట! మాటాడిన తుంపర తుపానఁట! నా రూపము జూచి తాను పెండ్లినాఁడే యసహ్యపడినదఁట! పల్లకిలో దలవంచుకొని కూర్చున్నది పదిపాళ్ళందులకే నఁట! భర్త యెంత కురూపియైనను భార్య యతనికాళ్ళకడిగి నెత్తిని జల్లుకొని తీరవలసిన దని పురాణము లిట్లు ఘోషించుచుండ దాని కింత యజ్ఞానమేమో తప్పక యిప్పుడు తేలవలెను.

రాధ: అన్నా! మావదిన చక్కగాఁ జదువుకొనినది గదా!

దామో: అదే వచ్చినచిక్కు. అందువల్లనే దానికింత యదటిపాటు. అయినను నిప్పటియాఁడంగు లాడంగులుకారు. మర్యాదలు మాసిపోయినవి. కట్టుబాటులు కాలిపోయినవి. ఎగ్గుసిగ్గు లేటఁ గలసినవి. వనిపాటలు పడటఁ కలసినవి. పనికిమాలిన వేస ములు-పట్టరాని రోసములు, రచ్చల కెక్కు రాద్ధాంతములు- సీమలు దాఁటి సిద్ధాంతములు, ఇంతయేల-ఇఁక గొంతకాల మిట్లు నడచినచో మగవారినోట మన్నే!

(తెరలో అబ్బాయీ! బిల్వమంగళా!)

బిల్వ: (ఉలికిపాటుతో) నాయనగా రెందులకో పిలుచుచున్నారు!
(బిగ్గరగా) అయ్యా! వచ్చుచున్నాను. (అని దిగ్గున లేచి వెళ్ళును.)

రాధ: ఎందులకో మామగారు స్వయముగా వచ్చి పిలిచినారు!

దామో: ఎందులకా? — మన పురాణము మంటగలుపుటకు! ఇదం తయు నిందాకటి నా శకున మాహాత్మ్యమే!

కం. చెడుశకునము, జెడుకలయును
జెడుహాయమును, జెడుగ్రహంబుఁ జెడుస్నేహంబున్
జెడుపొత్తము, నిజముగఁ దమ
చెడుతనముం జూపకుండఁ జెందవు తృప్తిన్.

రాధ: (వినుట నభినయించి) అరుగో! వచ్చుచున్నారు లెమ్ము.

బిల్వ: (ప్రవేశించి) ప్రియురాలా! ఈపూటకుఁ బురాణము నిలిపి వేసి నాకు దుస్తులు తీసి యిమ్ము. నేను శీఘ్రముగా గార్య స్థానమునకుఁ బోవలెను.

దామో: అయ్యో దేవుడా! ప్రొద్దు ప్రాలలేదు - భోజనాయాసము తీరలేదు. అప్పుడే యేమి తొందరపని యాసన్న మయినది?

బిల్వ: మరేమియు లేదు. నాయనగారు నేటినుండి వ్యాపారమంత యుఁ బ్రత్యేకము నామీఁద విడిచిపెట్టి తాము విశ్రాంతి గైకొన నిశ్చయించుకొన్నారు. అందులకై, ముందు వర్జ్య మున్నందున వెంటనే బట్టలు వేసికొని కార్యస్థానమునకు రమ్మని యజ్ఞాపించినారు.

రాధ: అట్లయిన మీకు గార్యభార మధికమై యాయాసము కలి గించునేమో కదా?

బిల్వ: నాకును నదే భయము కలదు. కాని, తండ్రిగారికి విశ్రాంతి కలిగించు నిమిత్తము తలయొగ్గఁ దలచుకొన్నాను, చూడు—

ఉ. ప్రాయము వచ్చినంత గృహ భారము మూఁపున దాల్చి తండ్రికిన్
హాయిగఁ గూరుచుంట కను వైన విరామ మెవండు సేకురం
జేయునో వాఁడె పుత్రుడని చెప్పఁగఁ జెల్లును; వార్ధక్యంబునన్
స్వీయతనూభవ ప్రతతి చేత సపర్యలుగాంచు నాతఁడే.

దామో: (దిగ్గునలేచి) అట్లయినఁ జిన్ననాడు మా నాయనగారికి నేను గావలసినంత విశ్రాంతి కలిగించినాను. ఎట్లందువా— ఆయన పొడుముకుండ్లు పగులగొట్టి స్వయముగాఁ బొడుము చేసికొను నవస్థ నివారించినాను. కొల్లాయిగుడ్డలు గోచుల క్రింద జించుకొని పూఁటపూటకు వానిని పులిమికొను శ్రమ తొలగించినాను. పంచాంగములు చించి గాలిపటములు కట్టి ప్రతివారికి ముహూర్తములు పెట్టుబాధ తప్పించినాను.సరికాని

గీ. వెలవెలందిని మరిగి దుర్విటుడు తనదు
ధర్మపత్నిని రోయు విధంబుగాను
సంతతంబును వ్యాపార చింతఁదగిలి
మన పురాణప్రమేయనే మఱచెదేమొ!

బిల్వ: ఎంతమాట! ఎన్నికార్యములు మీఁదఁబడినను మనగోష్ఠి కెన్నడును భంగము రానీయను.

ఉ. కుమ్మరపుర్వు పంకమునఁ గ్రుమ్మరచు న్మలినంబు మేన లే
శమ్మును నంటకుండఁ జను చాడ్పున లౌకిక వృత్తులందు ని
త్యమ్ము చరించుచుండియు హృదంతరమందుఁ దదీయవాసనల్
క్రమ్మకొనంగ నీయమిదె కాదెవివేకమనంగ? మిత్రమా!
కాని—ఈ గోష్ఠి మనమింక రాత్రులకు మార్చుకొనవలెను.

దామో: అట్లయిన నాకు మరియు సంతోషము. నడువుము.

(అందఱు నిష్క్రమింతురు.)

ఇది ప్రథమాంకము.

చింతామణి

ద్వితీయాంకము

రంగము చింతామణి సౌధము.

(శ్రీహరి, చింతామణులు ప్రవేశింతురు)

శ్రీహ: సరికాని-నామాట నీకింత నాటకున్న దేమి?

చింతా: ఏమాట?

శ్రీహ: ఈ భవానీశంకరు నింతటితో నీడ్చివేయవలసినదని యెన్ని సారులు చెప్పినాను?

చింతా: అవునుగాని-అంతసొమ్ము పెట్టినవాని నింతలోనే యావలకు గొట్టలేక చూచుచున్నానమ్మా. చూడు—

సీ. వగలును వలపులు వర్షించి తొలినాఁడె
తిరుగనిపిచ్చి యెత్తించినాను
వచ్చిన నెలలోనె మచ్చికమీఱ లా
లించి మాన్యమ్ము లమ్మించినాను
బన్న సరాలకై పట్టుపుట్టములకై
యిల్లు విక్రయము చేయించినాను
దినవెచ్చములకని తినుబండముల కని
పెండ్లాము నగలు మార్పించినాను

ఆ. అన్ని వగలు చూపి యిన్నిరీతుల మాపి
యెట్టు లింతలోనె యేఁగుమందు
అతఁ డుస్సురన్న నాతని కడఁ గొన్నఁ
ద్రవ్యమెట్లు మనకు దక్కునమ్మ!

శ్రీహ: ఇదిగో యిదియే నీ దగ్గర నున్నలోటు. ఈ శ్రీరంగ నీతులే నిన్నుఁ జెరచుచున్నవి! నీ యందమునకు, నీ చందమునకు నీ విద్యకు, నీ తెలివికి నీ లోటు లేనియెడల నీపాటికి కోట్లు గడింపక పోదువా?

గీ. విత్త మున్నంతవఱకును విటుని మనము
కోరి నెత్తిపై నెక్కించు కొనఁగవలయు
విత్తముడిగినతోడనే బిడియ ముడిగి
కుక్కనుంబోలె బయటికిఁ గొట్టవలయు!

చింతా: అమ్మా! నీ కాలములో నీ వట్లే చేసితివా?

శ్రీహ: నేనా! నామాట చెప్ప మనెదవా?

సీ. కడులోభియైనను కరగించి క్షణములో
కొసరి వందలు వేలు గుంజినాను
పులివంటి వాఁడైనఁ బూటలోఁ గుక్కను
గావించి వాకిటఁ గట్టినాను
కోటీశ్వరుండైన గుమ్మములోనఁ గా
లిడఁ బకీరునిఁ జేసి విడిచినాను
పరమనైష్ఠికుఁడైనఁ బడతీసి నోటను
బెట్టి యెంగిలి తినిపించినాను

ఆ. పయిక మున్నంతవరకును బ్రతినిమిషము
వలపు గురిపించి, పయికము వట్టిపోయి
నంతనే కంతుఁ డేని యొకింతయైన
నెనరు చూపక మెడఁ బట్టి నెట్టినాను.

చింతా: మొత్తముమీఁద నేను మాత్రము నీకుఁ దీసిపోయిన దేమున్నది? కాని అమ్మా! నేను పెద్దదాన నగుసరికి మనయింటఁ బూచిక పుల్లయైన లేదుగదా! ఆ గడించిన దంతయు నేమి చేసితివే?

శ్రీహ: అదిగో అదే నావల్ల జరిగిన పొరపాటు! ఒకప్పుడు నాకొక బిసినిగొట్టు పీనుగు దాపురమయినాఁడు. వానియొద్దనుండిపయి కము లాగుటకై వానికి త్రాగుట నేర్పవలసి వచ్చినది. వానికి నేర్పుటకై వానితోపాటు నేనుగూడ త్రాగవలసి వచ్చినది. చివరకు వాఁడు వదలినను - వాని కొఱకు నేర్చుకొన్న త్రాగుడు వదలినది కాదు. అందువల్ల సంపాదించిన దంతయు సారా తిత్తులకు సమర్పింప వలసినదాన నయితిని!

చింతా: వయసులో నెంత గడించినను వార్ధక్యము వచ్చుసరికి కూడు గుడ్డ లుండరాదని మన కులమునకు శాప మున్నదఁట కాదా?

శ్రీహ: ఆశాప మిప్పు డమలులో లేదు. పూర్వపు విటులు వయసు మళ్ళిన వారకాంతను వాడిన పూవునుంబలె చూచెడి వారుకారు; ఇప్పటివారు చివికిన యావకాయ పేడునుంబలె చివరివఱకు విడుచుటలేదు. అందువల్ల నా శాపమున కిప్పుడు పటిమపోయిన దన్నమాట. దీని కేమి కాని యీ పీనుఁ గేమయినాఁడు?

చింతా: ఎవరినో అప్పడిగినాఁడఁట. వారిపూఁటఁ దప్పక యిచ్చెద మని వాగ్దానము చేసినారఁట. అందులకై వెళ్ళినాఁడు.

శ్రీహ: ఈపట్టణములో నీపాడు మొగమున కప్పిచ్చుట కింకను మిగిలిన వారెవ్వరు దేవుఁడా! వట్టిది వట్టిది, నేను నమ్మను. తేఁగలిగిన చోట నెల్ల నిదివరకే తెచ్చినాఁడు. ఈయూర నితని కప్పిచ్చు వారిఁక నెవ్వరునులేరు. ఇవిఁకన్నియు నిన్ను బుట్టలో బెట్టు టకు పన్ను బూటకములు. అయినను, సెనగలు తిని చెయి కడుగుకొనినట్లు ఋణములమీఁద సాతాళించి సాగనంపవల సినదేకాని యిన్నిదినము లొకనితో సరసమేమి?

చ. దినమున కొక్కనిం దెలివి తేటలతోడను గోచిపాత రా
యనిగ నొనర్చి; వేఱొకని కాతని స్థాన మొసంగి; యింక నొ
క్కని కదిమాట యిచ్చి? మఱొకానొక జారునిఁగూర్చియుచ్చులో
గ్గిన నెరజాణయే గణిక కీరితిగాంచుఁ గులంబునందు చే.

అదికాక—

చ. పడపుఁబడంతికి న్వయసె ప్రాణము ప్రాయపు టందచందముల్
కడచినఁ బీనుఁగుం గనిన కైవడిఁ జూతురు, కాన, భోగినుల్
పడుచుతనంబునందె తమ ప్రజ్ఞ బయల్పడ రెండుచేతులం
గడన మొనర్పగావలయు గాలములై విటమీనకోటికిన్.

చింతా: అమ్మా! యీచదు వంతయు నాకు జిన్ననాఁడె నేర్పితివి కదా - యిప్పుడు మరలఁ బారాయణ మెందులకో?

శ్రీహా: ఎందులకా?-నీవు వట్టి వెఱ్ఱిబాగులదానవు. నాకడుపునఁ బుట్టితివన్నమాటయె కాని-నాగుణ మొక్కటియుఁబట్టుబడినది కాదు. అందువల్ల నాప్రాణము హరీయనువరకును నీకొలకిట్లు నిత్యము ప్రాకులాడక తప్పదు. చూడు—

గీ. ఔఱకురస మెల్లఁ బీల్చి చెత్త యవలఁ
బాఱవైచెడు చందానఁ బడపుఁగత్తె
విటుని సర్వస్వముం బిండి పిప్పియైన
వెంటనే యవ్వలకుఁ గొట్టి వేయవలయు.

కాఁబట్టి, నామాట విని, నీని కింతటితో బుట్టగోచుడుపెట్టి సాగనంపు లేదా, నాకు విడిచిపెట్టి నామహిమ చూడు. క్షణములో శంకరగిరి మాన్యములు పట్టించెదను.

చింతా: అమ్మా! నీశక్తి నే నెఱుఁగుదునుగాని, నేఁడో రేపో నేనే చెప్పెద నీ పూరకుండుము.

శ్రీహా: అట్లయిన సరియే—యింక నేను క్రిందకి వెళ్ళెదను. (అని రెండడుగులు వేసి) అన్నట్లు ముఖ్యముగా జెప్పవచ్చినమాట చెప్పనేలేదు. (అని మరల వెనుకకు వచ్చి) పెద్దిసెట్టికొడుకు మనవీధి నీపూఁట మూఁడు నాలుగుసారులు తారులాడినాఁడు. ప్రతిసారియు నతనికన్నులు మన యింటిమీఁదనే యున్నవి. చూడు—

గీ. వలపురోగంబు పుట్టని వాడు సాని
వాడ కేరాఁడు; వచ్చెఁబో వారియింటి
వంకఁ గన్నెత్తిచూడఁ; డెవ్వాఁడు చూచు
వాఁడు మనయింట బంటగు వాఁడె సుమ్ము.

అదిగాక – అతఁ డీమధ్య తండ్రికన్నులలో కారముచల్లి, కాసులకు కాసులు తెచ్చి ఖర్చుపెట్టుచున్నాఁడని కూడ విన్నాను. ఇంత యేల, యీమధ్య రంగనాయకికి పట్టిన నడుమంతరపు సిరి యంతయు నతనివల్లనే యఁట!

చింతా: ఆసంగతి వినియే మొన్నటి పెండ్లి మేజువాణీలో నాకతఁడు వసూలుతాంబూల మిచ్చునపుడు రవంత రంగుచేసినాను. ఈ తారులాట దానిఫలితమే కావలెను.

శ్రీహ: మేళముల ప్రయోజనము చూచితివా! ఇంతగా దిఁక నూరింతలు గడించినను చక్రవర్తిప్రాపకము సంప్రాప్త మయినను, మనము మేళములు మానరా దని నేను మొత్తుకొనుట యిందులకే!

సీ. ఊరూరునకును సంచారంబు సలుపుచు
పదిమంది కంటను బడఁగ వచ్చు
ముస్తాబు మఱుగున ముదిలంజయును లేఁత
పిందె వోలెను గానిపింప వచ్చు
కోడిగ మాడియు కొంగు తాఁకించియో
క్రొత్తవారికి మరుల్ కొలుప వచ్చు
ఉంచుకొన్నాతని యులుకు లేకుండగ
కొల్లగా నార్జించు కొనగ వచ్చు

గీ. నింత యేటికి? వినుము కాసింతపాటి
తెలివి తేటలు కలవేని దేవునైన
వెంట గుక్కనువోలె రప్పింప వచ్చు
వేశ్యలకు మేళమే పదివేలు సుమ్ము.

చింతా: (తనలో) సందేహ మేమి? విటశలభములను భస్మీకరించుటకు మేళములు కారుచిచ్చులే!

గీ. మిడుత కార్చిచ్చు నారసి మిడిసిపడుచు
వచ్చి, చొచ్చి, నశించెడి మచ్చుగాను;
విటుఁడు మేళంబులో వేశ్య వేష మరసి
భ్రమసి, తగులుడు వడి చెడి సమసితీరు

ఈ విధముగా నిప్పటికి నాచేత మాడిపోయిన మగ మిడుతలెన్నియుండునో! (పయికి) అమ్మా! నీవు చెప్పినది నిజమే. అదిగాక యిప్పుడు మొగ్గలబేరమొకటి మోపుగా నున్నది. ఈసుబ్బిసెట్టి మొన్న అరగంటలో నా కాలుకాసు లర్పించినాఁడు!

శ్రీహ: సరి, యిక నేమి! అట్లయిన రుచితగిలిన దన్నమాటయే! ఈ సారి యిటువచ్చినపుడు నీకుఁ దెలియజేసెద. నీవు డాబా మీదినుండి తప్పక యొకసారి కనఁబడుము. ఊరక కనబడిన నుపయోగము లేదుసుమా!

గీ. తళుకుచు బెళుకు చునుచును తారవలయు,
నగుచు వాల్చూపు లెడఁదను నాటవలయు
దగ్గి సకిలించి వెనుకకు దగ్గవలయు
విటుల నాకర్షణము సేయు కిటుకులివ్వి.

చింతా: ఈ సంగతులు నా కిపుడు క్రొత్తగా నేర్వఁ బని లేదు. కాని, తన తండ్రి మనయింటికి వచ్చుచుండుట యాతఁడెఱుఁగకుండునా?

శ్రీహ: ఎఱిఁగిననేమి, యెఱుఁగకున్న నేమి? ఆ భేదము మన కెన్నడును లేదు. ఆ ఎగ్గుసిగ్గు లిప్పుడు మనతోపాటు మన యిండ్లకు వచ్చువారికిఁగూడ పోయినవి. (వినుట నభినయించి) ఎవరు చెపుమా వచ్చుచున్నారు? (చూచి) చిత్ర కాదుకద? అదిగో! అదియే.

చిత్ర: (ప్రవేశించి) అమ్మా! యెవరో సుబ్బిశెట్టి గారంట, పెద్ది సెట్టిగారి కొడుకంట. లోపల కొచ్చి అక్కయ్యేంచేస్తోందని అడిగారు. మేడమీా దున్నాదని చెప్పాను. ఆమట్టున అణేంటి సెప్మా......

శ్రీహ: సరే తెలిసినదిలెమ్ము. నీ నోటినుండి మాట యూడిపడుసరికి ఊరు మాటుమణఁగును. అమ్మాయి! పట్టఁదలఁచిన చేప పయికే తేలినది. చిత్రా! నీవువెళ్ళి-కాదుకాదు. నీవుండు. నేనేపోయి నెట్టుకొని వచ్చెద (అని నిష్క్రమించును)

చింతా: (తనలో) అయ్యో దేవుఁడా! యీా మిడుతకాయు వింత లోనే మూఁడినదే! అయిన అతని తప్పేమున్నది?

చ. పడవుఁబడంతి కంటఁ బడ భావమునం బ్రుటిలో వికార మా
క్కుఁడు ప్రభవించి తుత్తుమురుగా నొనరించు వివేక వల్లినిన్
పడుచుతనంపు దిమ్మరియు బైకపుమైకముఁ గూడి యవ్వలన్
నడునడుమంచు దాని సదనంబునకున్ గొడఁబట్టి నెట్టుదుఁ.

(పయికి) చిత్రా! వసారాలోని కుర్చీలు రెండు తెచ్చి యిచ్చట వేయుము. ఆకులు పోకలు పళ్ళెరములో వేసి, అత్తరుదానుతో బల్లపైనుంచుము. అలమారులోని యగరు వత్తులు నాలుగుతీసి వెండి చెట్టున గ్రుచ్చి వెలిగింపుము. తెలిసినదా?

చిత్ర: తెల్సింది, తెల్సింది (అని యా పనిమీాఁదఁ జనును.)

చింతా: ఛీ పాడువృత్తి! యేమి వృత్తి యిది?

ఆ. ఎఱుఁగవలయు విటుని యెడఁద శాంతమున, స
హింపవలయు వాని యీహ్యా మెల్ల
మసలవలయు నతని మది కెక్క నట్లాడి
పడునె యపుడు గాక పైక ముఱక.

(అని నిలువుటద్దము కడకు బోయి పావట దిద్దుకొని, పావడ సవరించుకొని, అత్తరు రాచుకొని, గది గుమ్మము కడ నిలుచును.)

శ్రీహ: (సుబ్బిసెట్టితో మరలఁ బ్రవేశించి) అమ్మా! సుబ్బిసెట్టి గారు, సుబ్బిసెట్టిగారని గొప్పకేరీతిఁ బలవరించితివి. ఇదుగో! నీ సుబ్బిసెట్టిగారు. బాబూ! యేమి చెప్పుదును! మొన్న మేజు వాణీ కచేరీలో మిమ్ముఁజూచినదఁట! అది మొదలు రేబవళ్ళు మీ ధ్యానమే.

సుబ్బి: (లేకినవ్వుతో) అబ్బో! అబ్బో! నిసంగా! నాతోడే?

శ్రీహ: మీతోడు బాబు! మిమ్ములను చంపుకొని తిన్నట్లు! పెద్ద ముండను – మీతో పెడేలున నబద్ధమాడుదునా? అయినను మీకా యనుమాన మెందుకు?

క. మీయందము మీ చందము,
మీ యైశ్వర్యానుభూతి మీ చతురతయున్
మీ యీవియుఁ బరికించిన
నే యింతి మిము న్వరింప దీ క్షితిలోనన్.

సుబ్బి: అబ్బో! అబ్బో! అలాగైతే నేనిల్లు బయదెల్లి నేళ మంచిది. తోక లొటలొటలాడిస్తూ దోరకుక్కెదురుగా వొచ్చింది. అన్నట్టు కుక్కమాటెందుకూ? యియ్యాళ మంచం దిగుతూ మా అత్తప్ప మొహం సూశాను. యదవద్దైనా దాని మొహం సూస్తే, యేదో లాబం తగిలిందన్నమాటే.

శ్రీహ: మీ మాటకేమిగాని–మాయమ్మ ఈప్రొద్దేదో మంచిమొగమే చూచినది. కాకున్న మీరు వచ్చుట తటస్థించదు. లోపలికి రమ్మనవేమే? ఇన్నాళ్ళకు వచ్చినారని కోపమా యేమి?

చింతా: నాకేమి కోపము. రంగనాయకి యిల్లు విడచి రమ్మనిన మాత్ర మాయన వత్తురా?

శ్రీహ: ఛీ! ఛీ! అదేమే అట్లనెదవు? పాడు రంగనాయకి! రంగనాయకి యింట నాయనయెత్తు రత్నములు పోసిన నడుగు పెట్టుదురా! రూపమునకా మన్మథుడు, భాగ్యమునకా కుబేరుఁడు, ఈవికా కర్ణుఁడు. ఈయనకు రంగనాయకియిల్లు కర్మమేమి? ఏమి బాబు! మాటాడరేమి? అంతేనా?

సుబ్బి : అంతే. అంతే! అమ్మతోడు! అబద్ధమెందుకు - యెవరో యీడ్చికొత్తే యేడెనిమిదిసార్లు కాకోసెల్లేను. అయితే అత్తమ్మా! తెల కడుగుతాను - దానింటికెల్లడం తప్పే అంటావా?

శ్రీహ : తప్పా తప్పున్నరా - మీదర్జా యెక్కడ - మీ ఘోకెక్కడ, రాలుగాయిముండ, రంగనాయకి యెక్కడ! మీవంటి వా రటువంటిదాని గుడ్మం తొక్కవచ్చునా!

చింతా : అమ్మా! నీకు వెఱ్ఱియా యేమి? రంగనాయకిని విడచి యాయన రవంతసేపుండగలరా!

సుబ్బి : ఇదిగో! యీ మాటిను, యిహ దానిగుమ్మం తొక్కినట్లు తెలిస్తే- కాంౘ్రడించి కళ్లాపులాగ మొహానుయ్యి! సరేనా?

శ్రీహ : అబ్బా! యెందులకంతమాట! అయితే...బాబు! మనకు నల్లమందు వ్యాపార మేమియు లేదుగద!

సుబ్బి : మనకు లేదుగాని- మనత్తోరికుంది.ఏఁవైనా కావాలాయేంటి!

శ్రీహ : అయ్యో! కావలెనా యని మెల్లఁగా అడిగెదరా! పూటకు తులము పూర్తిగ కావలెను.

సుబ్బి : అయితే ఈ కేతిరి జేగర్తపెట్టి రేపు తాటికాయంత పుద్దంపు తాను- సలివిడి మింగినట్లు సల్లగా దిగమింగు, సరేనా?

శ్రీహ : మంచిది బాబు! మంచిది - జేబులో చుట్టమున్నదా?

సుబ్బి : నాకు సుట్టబ్బేసం లేదు, డబ్బిస్తా కొనుక్కుంటావా?

శ్రీహ : వలదు బాబు! వలదు. మీ రత్నాలచేతిగుండ రాగిడబ్బు పుచ్చుకొనుట నాకిష్టములేదు.

సుబ్బి : పోనీ రూపాయిస్తా పుచ్చుకో! (అనితీసియిచ్చును.)

శ్రీహ : అమ్మో! చూచితివిగదా - అయ్యాదర్జా! (అని కన్నుగీటి) బాబు! నాకింక సెలవు! (అని నిష్క్రమించును.)

చింతా : మాయమ్మయున్నదని మనసున సందేహించి యూరకుండ అక్కడనుండి యడుగు కదల్పరేమి? (అని చేయిపట్టిలాగును)

సుబ్బి : (పారవశ్యముతోఁ దనలో) వవ్వా! వవ్వా! యేఁవిసుకం యేఁవిసుకం!– వాళ్ళు తగిలేసరికి–తామరమీదుడుకునీళ్ళోసు కున్నట్లు కళ్ళు మూసుకుపోతున్నాయ్! ఓరయ్యల్లో యిది సుకాలపుట్టగాని సామాన్నెంసానిగాదట్లో! (అంతలో నులికి పడి) వుండుండు! వొక్కమా టొక్కమాట! అమ్మతోడు! లోపలేదో సప్పుడయింది. యెవరో వున్నట్టున్నారు.

చింతా : (నవ్వుచు) మీరంగనాయకి. (అని వడకును)

సుబ్బి : (ఈడిగలఁబడుచు) అయ్యల్లో, కొంపములిగింది. దాన్నింటో దాసి, తాళం వేస్తోన్నట్లు తెలక– నోటికొచ్చినట్లు పేలేశా౯నా దేవుడా, ఓలత్తప్పో నీ మొహం మొద్దులుగానో, యెవాఁర విల్లా యెల్లికిలబడ్డాదేఁవే—

చింతా : (పకపక నవ్వుచుఁ దనలో) రామ రామ, వీఁడు వట్టి వెత్తి వెంకటాయ; ఇటువంటి వాజెమ్మలందఱు విటులగునప్పుడు వేశ్యల కేమిలోటు! (పయికి) భయపడకయ్యా! రంగనాయకి కాదు! మాచిత్ర లోపలనేమో సర్దుచున్నది. చిత్రా! నీపని యైనదికాబోలు నిఁక వెళ్ళుము.

చిత్ర : (లోపలినుండి వచ్చి వెకిలినవ్వుతో) మా యక్క పక్కన్నుంచుంటే, మా బావగారి మొహాని కెం తెలుగొచ్చిందో! [అని నిష్క్రమించును.]

సుబ్బి : [సంతోషముతో] అబ్బో! అబ్బో! నా మొహానికే! అన్నా అద్దంవుంటే యెగాదిగా సూసుకుందును గదా?

చింతా : గదిలో కావలసినన్ని యద్దములున్నవి రండు [అనితీసికొని పోయి] మీ రంగనాయకి చక్కనిదా? మాచిత్రచక్కనిదా.

సుబ్బి : రంగనాయకి మన సిత్తర కాలిగోరుమీద బలాదూరు.

చింతా : అట్టిదాని యింటి కెందులకు వెళ్ళినారు?

సుబ్బి : బుద్ది గడ్డితిని – సెప్పాకుంటే సిగ్గు. నువ్వు నువ్వానేకాని వొఖ మాటయినా మీరవలేదు సుఁవా! మీ మరేదా సూస్తే కడుపు నిండిపోయి, కళ్ళంట నీళ్ళొస్తున్నాయి.

చింతా : [తనలో] పాపము ! ఈ మర్యాద యెంతసేపో యెరుగడు. [పయికి] పెంపుడు ముండ ! మర్యాదసంగతి దాని కేమి తెలియును.

సుబ్బి : పెంపుడు ముండంటే ?

చింతా : అనఁగానా? మా జాతికిపుడు సంతానయోగము తగ్గిపోయి నది. అందువల్ల –

గీ॥ హద్దు చెడి కని పొట్టకై యమ్ముకొనెడి
సాలె, యుప్పర, యానాది చాకి, పాకి,
యాంధ్ర, జేంద్ర, పిల్లలఁ గొని యిందువదన
చంద్రవదనలఁ గావింత్రు – సాను లిపుడు.
ఆ కారణముచేత,

గీ॥ ఆటపాటలు చచ్చె, దు – రాశ హెచ్చె,
వినయము నశించె, దు – ర్నీతి విస్తరించె,
కట్టుబాటులు మాత్రె, సం – కరము మీాత్రె,
కాకులంబయ్యె నిటు గణి – కాకులంబు.

సుబ్బి : అయితే, మఱి, ఆళ్ళ కేం గిడుతుంది ?

చింతా : గిట్ట కేమి ? వాంఛ్రపనియే యిప్పుడు వాజముగా నున్నది.

సీ॥ మెరక వీథిని పెద్ద – మేడ కట్టిన చిట్టి
సంతలోఁ గొన్నట్టి – చాకిముండ

సుబ్బి : అల్లాగా ! అందుకనే ఆముండ దగ్గరకొస్తే మురికోసన.

చింతా: మీాసందు చివరను – మిద్దెలో నివసించు
వనజాక్షి కూతురు – వాడముండ

సుబ్బి : అదుగదీ ! అందుకే సెత్తముండ దగ్గరకొస్తే సేపలకంపు.

చింతా: బండిమీాదను గాని – బయటికిరాని యా
నగరాజతనయ యా – నాదిముండ

సుబ్బి : యేంటీ ! అందుకనే సెండాలమ్ముండ జేబు ల్లాడుఁవుతుంది.

చింతా: నాల్గు దివాణముల్ – నట్టేటఁ గలిపిన
యిందీవరిక యొక – యాంధ్రముండ

సుబ్బి : సీ! సీ! సీ! అందుకనే కానిముండ దగ్గరకొస్తే కల్లుకంపు.

చింతా : పుడమి దైవికముగ పడి - మొలచినట్టి
మొక్క పెనువృక్షమగునట్లు - మూడుపాళ్ళు
పయికొలంబులనుండి సం - ప్రాప్తమయిన
వారు పెదసాను లగుచున్న - వారు నేఁడు.

సుబ్బి : పోనీ, మంచిపిల్లల్నే పెంచుకోరాదూ ?

చింతా : మంచిపిల్లలు మాకెట్లు దొరుకుదురు ? అదిగాక బాపనపిల్ల, రాచపిల్ల, గొల్లపిల్లలు దొరికినను పెంచుకొనము.

సుబ్బి : అఁదేఁవి ?

చింతా : బాపనపిల్ల యాచారవంతురా లగును. రాచపిల్ల పౌరుష వంతురా లగును. గొల్లపిల్ల వెఱ్ఱిబాగులది యగును. వడపు వృత్తికి మూఁడును బనికిరానివే.

సుబ్బి : కోఁవటి పిల్లను పెంచుకుంటారా ?

చింతా : [తనలో] నయమే కోటిపిల్లను పెంచుకొందురా యని యడుగ లేదు. [పయికి] కన్నులలోఁ బెట్టుకొని పెంచు కొందుము.

సుబ్బి : అయితే నాకాడపిల్ల పుట్టిందా నీకిస్తాను.

చింతా : [తనలో] నీవేమో ఎలుగు గొడ్డుకంటె వేయిరెట్లు చక్కని వాడవు. నీ భార్యయేమో రక్కసిబొగ్గులలో రామచిలుక. మీ యిరువురకుఁ బుట్టినపిల్లను బెంచుకొనినచో మాయదృష్ట మడుగనా! [పయికి] పోనిండు. ఈయకపోయినను యిచ్చి నంతమాటన్నారు. కూర్చుండరేమి [అని కుర్చీమీఁద కూల దీయును.]

సుబ్బి : నున్వోమటి! నువ్వుకూడా కూకుంటేనేగాని నాపాన వోరు స్తుందా. [అని వ్రేళ్ళయుంగరము లగపడునట్లభినయించును.]

చింతా : [తనలో] వీని యభినయము కాల. వేళ్ళ యుంగరములు నాకగపడవలె నని వచ్చినదిమొద లొకటే యభినయము.

కొత్తసానికడకుఁ బోవునపుడు కోడెగాండ్రకుఁ బుట్టు పుండ్లలో
నిది యొకటి.

ఉ. రాగము తీయఁబూనుట సరాగము లాడుట మేని సొమ్ములే
లాగుననైన సాని కను లంబడఁజేయుట డాబు లూరకే
వాగుట జవ్వడాకరణి పైకము తట్టుట భోగిపోలికన్
ద్యాగివలె న్నటించుట విటావలి చేష్టలు కొత్తచోటులన్.

(పయికి) కూర్చుండుట కేమిగాని, సెట్టిగారు! కలిమిలో లోటు
లేనివారుగదా! గాజురాల యుంగరములు ధరించినారేమి?

సుబ్బి: గాజురాళ్ళా! గరబాదాసంనాడు గదిలో కెల్లనంటే మా
మాఁవ మూడొందలోసి కొనిపెట్టిన రవ్వలుంగరాలు. గాజు
రాళ్ళుంగరాలన్న గాడిదెవడు?

చింతా: ఎవరనగలరు? తిన్నగా కనఁబడక సేనే యన్నాను.

సుబ్బి: అయితే, యీపాలి తిన్నఁగా సూడు! (అని చేయిచాచును.)

చింతా: మీ వ్రేలిలుండగా వాని నాణెము నాకెట్లు తెలియును?

సుబ్బి: అయితే, అంతనుమానఁ వెందుకు? నీ సేతినే వుంచుకుని
నిదానంగా సూడు. (అని యొక యుంగరము తీసియిచ్చును.)

చింతా: (వ్రేలి నుంచుకొని) నాకంత యందముగా లేదేమి?

సుబ్బి: అయితే, రెండోదికూడా వుంచుకు సేసూడు—అబ్బెంతరఁ
వేవుంది? (అని రెండవది తీసియిచ్చును.)

చింతా: (దానినిగూడ వ్రేలినుంచుకొని యిటునిటు చూచి) ఇప్పు
డందముగానే యున్నవి, కాని—వీనిని నాకిచ్చినట్లు తెలిసిన
మీరంగనాయకి మిమ్ములను బ్రతుకనీయదేమో?

సుబ్బి: (తనలో) వోయిదేముడా, యీ వుంగరాలిది మింగెయ్యా
లనుకొంటోంది కాఁబోసు! యెరువ్వైనా యేడ్సాను కాను.

చింతా: ఏమిటి యాలోచించుచున్నారు? ఏల యిచ్చిపోతినని
కాఁబోలు. అట్లయిన నివిగో మీ యుఁగరములు (అని తీయు
నట్లు నటించును.)

సుబ్బి: తియ్యకు తియ్యకు! అమ్మతోడు! తీస్తేవొట్టు? నన్ను సంపుకు తిన్నట్లే? యెక్కడో యెఱ్ఱి ముగంలాగున్నావు.

చింతా: అంతవొట్టు పెట్టినారు గనుక ఆగినాను. ఆగకున్న నీకు నెల్ల కాలము దెప్పుదురు. తాంబూలము వేసికొనెదరా!

సుబ్బి: నాయబ్బో! తాంబోళానికి నాకూ సగం వెఱుక! యెనకో పాలేసుకుంటే గుండెల్లో డెక్కట్టి సచ్చినంతపని జరిగింది?

చింతా: అట్లయిన నంతపని వలదుకాని – అత్తపుకొంచెము రాచెదను గూర్చుండుడు (అని బుగ్గలరాచును.)

సుబ్బి: (పారవశ్యముతో) వహ్వా! వహ్వా, యేఁవి సుకం, యేఁవిఁ సుకం. యిన్ని సేతులు సూశానుగాని—యీపాటి సెయ్యి కాపణ్ణే లేదు. యెదవసొమ్ము యేంపోతే యేఁవిలెక్క? సచ్చినా యిల్లాంటోళ్ళ పాదాలకాడ పడి సావాలి. నో తాపు తగిల్నా సరేకాని–వోపాలి ముద్దెట్టుకుందునా?

(తెరలో)

అమ్మా! యెవరో మేళము కావలెనని వచ్చినారు. ఒకసారి క్రిందికిరమ్మా.

చింతా: కొత్త(తనలో)మిడుత ఏదోదిగినట్లున్నది(పయికి) మాయమ్మ పిలుచుచున్నది. పోయి యిప్పుడే వచ్చెదఁ గూర్చుండుడు.

సుబ్బి: పాడుముండ, పానకంలో పుల్లలాగు సఁవయానికి సక్కా వొచ్చి సరదా సం పేసింది.

చింతా: (శ్రీహరిని గలిసికొని) ఎవరే వచ్చినారు?

శ్రీహ: పెద్దిసెట్టి.

చింతా: ఏదోయొక సమాధానము చెప్పి పంపక పోతివా?

శ్రీహ: వెఱ్ఱిముగమా! నా కామాట నీవు చెప్పవలెనా! నీ నిమిత్తము పయికి వ్రాసిన రవ్వల గాజులు వచ్చినవఁట–బడాయి కతడవి బయటికగపడునట్లు చేతఁ బట్టుకొని వచ్చినందున జూచి సమయము తప్పిన మరల నేమిబుద్ధి పుట్టునో యను సందేహముచేత – ఎవరో జమీందారుగారు అమ్మాయిని

చూడవచ్చి మేడమీఁద నున్నారని చెప్పి క్రింది గదిలోఁ
గూర్చుండబెట్టి వచ్చినాను. వీడేమయిన చేఁపిసాఁడా?

చింతా: చేపఁకున్న చేయిదాఁటి పోనిత్తుమా! ఇవిగో యుంగరములు
(అని యిచ్చి) నేను పెద్దిసెట్టి యొద్దకుఁ బోయెదనుగాని-నీవు
సుబ్బిసెట్టియొద్దకు వెళ్ళి రేపు రమ్మని చెప్పి వెనుక మెట్లగుండ
దొడ్డిదారిని బంపివేయుము (అని నిష్క్రమించును.)

శ్రీహ: వెఱ్ఱి మొగము? రేపు రమ్మని చెప్పనలెనఁట? రేపెవరో
తానెవరో, పూర్తిగా పురుక్కించి యీ రాత్రియే రమ్మనెద.
(సమీపించి) అల్లుఁడుగారు, అదృష్టమనఁగా మీఁది. మాపిల్లకు
మీమీఁద మనసిట్టే కుదిరినది.

సుబ్బి: అబ్బో! అబ్బో! నిసంగా! అమ్మతోడే? సేతులో సెయ్యెయ్యి.

శ్రీహ: మీతోడు. కాని, దానిని దక్కించుకొను దారి మీకు తెలిసి
యుండవలెను.

సుబ్బి: అయితే. ఆకిటు కేఁవిటో అదికూడా నువ్వే సెప్పు.

శ్రీహ: అబ్బా? అది అంత తేరగా నున్నదా? నాకేమిచ్చినారని?

సుబ్బి: ఎంతమాటన్నావు? ఏంకావాలో కోరు. ఎనక్కితీస్తే సెప్పు.

శ్రీహ: అది దర్జా! ఆవలకు పోయి మాటాడుకొందము రండు.

(ఇద్దరు నిష్క్రమింతురు.)

చింతామణి

తృతీయాంకము

రంగము—చింతామణి యుద్యానవనము

(చింతామణీ భవానీశంకరులు తిన్నెపైగూర్చుండి ప్రవేశింతురు.)

భవా: ఈపూట పూర్తిగా ముస్తాబైనావు! ఏమిటి కథ?

చింతా: (మొగము చిట్లించి) క్రొత్తబేరము తగిలినది! తెలిసినదా!

భవా: వచ్చినదా కోపము! ఎంత ముక్కుపట్టని ముత్యమవే!

చింతా: అవునవును. ఎవరిమాటలువారి కింపుగా నుండును. ఈపూట నెవరో తప్పక పైకమిచ్చెద నన్నారని నమ్మకముగాఁ జెప్పి వెళ్ళిపోయినందున మా యమ్మనోరు కట్టవచ్చునుగదా యని మహాసంతోషముతో ముస్తాబై కూర్చున్నందులకుఁ గలిగిన ఫలమిది? అయిన నదియే పాపమో కాని

క. తమ్మే దైనమ్మగఁ దమ
నెమ్మనమున నమ్మనీ గణింపక తన ప్రా
ణమ్ముల నేనియు విడనీ
నమ్మరు మగవారు స్త్రీజ నమ్ముల నెపుడున్.

భవా: ఏ చండాలుడు! నిన్ను నమ్మనివాఁడు నిర్మూలమైపోవును. హాస్యమున కన్నమాట కంత యలుక యెందులకు?

చింతా: హాస్యమునకు హద్దుండవలెను. ఒడలు మండు హాస్యమా!

భవా: పోనిమ్ము, పొరపాటుగాని, సుబ్బిసెట్టియెందులకువచ్చినాఁడు?

చింతా: అదిగో! ఇంక నేమి! మనసులో నేదో మలిన ముండనే యున్నది. అయితే ఆసంగతి మీ కెవరు చెప్పినారు?

భవా: నేను చూచినాను. వీధిగుమ్మమున వచ్చినచో మీయమ్మ కంటబడవలసివచ్చునని పెరటిగుమ్మము కడకు వచ్చుసరికి లటాలున నతఁడు తలుపుతెఱచికొని, బడాలున బయటికి

వచ్చినాడు. ఆపాటున నన్నుఁజూచి యతఁడును, అతనిజూచి నేనును తెల్లబోయినాము. అంతట నతని కనుమానముకలుగ కుండునట్లు కోడిగములాడుచుఁ గొంతదూరము వెంట వెళ్ళి నాను.

చింతా : (తనలో) అతని రాకనుగూర్చి యీఁతడడిగియేయుండును. అయినను, సుబ్బిశెట్టి కోమటిబిడ్డ. కోమటిబిడ్డసాధారణముగా కోసినను నిజముచెప్పడు కాని, యతఁడేమి చెప్పెనో తెలియ నప్పుడు నే నేమిచెప్పినను చిక్కే. ఇదుగో ఇవియే వెలయాలి తెలివితేటలు వెల్లడిసేయు ఘట్టములు.

గీ॥ తప్పుపని సేయఁగలుగుట - గొప్పకాదు
చేసినది బైటపడునపుడు - సిగ్గు నెగ్గు
విడిచి ధైర్యముతో గోడపెట్టి - నట్లు
బొంకనేర్చుటె వెలయాలి - ప్రోడతనము.

(ఆలోచించి) సరి, కానిమ్ము. ఈ త్రోవ త్రొక్కి చూచెదను. (పయికి) ఎందుల కేతెంచితివని యతనినే యడుగకపోతిరా ?

భవా : అడిగినాను. మేళము కావలసి వచ్చినానని చెప్పినాఁడు.

చింతా : చెప్పినా ! ఇక మీా సందేహమేమిటి ?

భవా : నా సందేహమా ! చెప్పినఁ గోపగించుకొనవుగదా ?

చింతా : కోపమెందులకు ? నాయందేమేని పాప ముండినఁగదా ?

భవా : సెబాసు ! అదీమాట, ఇదిగో యిప్పుడుచెప్పెదను మేళము కొఱకు వచ్చినవాఁడు విచ్చలవిడిగా వీధిగుమ్మమున పోక బెద రుచు పెరటిదారిని పోవుట యేల 'యని నా సందేహము. అదిగో! మొగముచిట్లించుచున్నావు? అప్పుడేవచ్చినదికోపము.

చింతా : అట్లయిన నా సంగతికూడ నతనినే యడుగక పోతిరా ?

భవా : అంతలో నొక బాల్యమిత్రుఁ డగపడి బాహుకాల సమా వేశము వలని పరమాదరముచేతఁ గుశలప్రశ్న చేయుచు పోయినది.

చింతా : అట్లయిన నేనే చెప్పెద నాలకింపుఁడు. మేళమునుగూర్చి మాటాడుటకై మాయమ్మ యతనిని మేడమీఁదికి వెంటబెట్టు కొని వచ్చినది. ఇంటికి వచ్చినవారిని మర్యాద చేయుట ధర్మము కనుక గూర్చుండుమని కుర్చీవేసి తాంబూల మీయఁగా నతఁడు వచ్చినపని విడిచిపెట్టి యధిక ప్రసంగ ములు మొదలుపెట్టెను. అందులకు జిరాకువచ్చి, చప్పున నేను మేడదిగి చక్కఁబోయితిని. మాయమ్మ నామనసు కని పెట్టి, తోఁటఁ జూపుటకను మిషమీఁద నాతని దొడ్డిలోనికి దీసికొనిపోయి, యాదారినే యావలకుసాగనంపినది. నమ్ముదు నమ్మకపోందు. నడచినసంగతి యిది.

భవా : వెఱ్ఱిమొగమా! నీ మాట వేదముగా నెప్పుడు నమ్మలేదు. నాతో నీవెన్నఁడు నలుసంత యబద్ధ మాడవనియే నా నమ్మ కము.

చింతా : మీతోడనే కాదు. ఎవ్వరితోడను నే నబద్ధ మాడను. చింతామణి యీ కులములోఁ బుట్టవలసినది కాదని చిన్నలు బెద్దలు నన్నుశ్లాఘించుట కిదియే కారణము.

భవా : సందేహమేమి? ఎవరిమాటయో యేల? నే నెన్నిసారులు శ్లాఘింపలేదు?

ఉ॥ ఎందఱు లేరు వారవన - జేక్షణ లిప్పురమందుఁ, గల్లలం
గరదువమాటల - గారడి సేయుచు, వొళ్ళదోపుగా
వందలు వేలు గుంజుకొను - వారలె కాని విశుద్ధవృత్తి నీ
చందమునన్ గుణాగుణ వి - చారము సల్పెడివారు గల్గిరే.

చింతా : ఏమి లాభము!

ఆ॥ ఆటవెలఁది యనిన - యంత నే కవులకు
వలెన మొల్లరకును - జులక తనము
గణిక మంచి, గ్రామ - కరణంబు మంచియు
మెచ్చువారు లేరు - మచ్చునకును.

సరి దీనికేమిగాని, మీరు చనినపని యేమయినది.

భవా : ఏమగుట కేమున్నది! దైవము తలచుగా ధనికుల నాలుకలు తాటిపట్టెలతోడను, చేతులు జేవ్రమాకులతోడను, హృదయము లుక్కుముక్కలతోడను చేయుచుండును. ఆపయిన

గీ॥ కన్నులున్నను దీనులు – కానఁబడరు!
వీను లున్నను మనవులు – వినఁగబడవు!
అట్టివారల నాశించి – యాశ్రయించు
వారు కడుఁ దెల్విమాలిన – వారు సూవె!

చింతా : ఇదియంతయు చావుకబురు చల్లఁగాఁజెప్పట కావలయును.

భవా : ఇప్పటి కంతియేకాని, రెండు మూఁడుదినములలోఁ దప్పక సానుకూలము కాఁగలదు.

చింతా : సరి యింకనేమి! యెప్పటిపాఠమే దిగినది? మఱొక విశేషము! ఇదివరకు "రేపు రేపు." ఆ రేపునకిప్పుడు మరి రెండు త్రోఁపులుకూడ తగిలినవి.

భవా : కాదు కాదు! నామాట కడవరకువిని, అప్పుడు నీకుఁదోఁచి నట్లనుము. ఇంతవరకు నిదిగో యదిగో యని త్రిప్పిన తుంటరి యీపూఁట తోంటచేయి చూపినాఁడు.

చింతా : ఇఁక విననక్కరలేదు. అంతట మరియొక తుంటరి నాశ్రయించినారు. ఆతుంటరి కొన్ని రేపులుగడిపి యావలఁదానొక తోంటచేయి చూపును. మీరా తోంటచేతులన్నియుం దెచ్చి మాయింట తోరణము గ్రుచ్చుదురు. అంతియేనా?

భవా : మాట పొంతముగ వినకయే మండిపడిన నేనేమి చెప్పగలను! చిరాకుమాని చివరంట వినుము.

చింతా : ఇక్కడ కిరువది దినములనుండి వినివిని ప్రాణము విసిగినది. ఇంకను నేమి వినను? ప్రతిదినము మాయమ్మచేత నేను పడలేక చచ్చిపోవుచున్నాను. మధ్యాహ్నము మీరు వెళ్ళినది మొదలు మాయమ్మ నన్ను కోసినకోతఁకు నేను కనుక భరించితిని గాని, మరొకతె యైనచో మందో మాకో మ్రింగి

చావవలసినదే! ఇఁక పడలేను. ఇంతటితో మీదారి మీది నాదారి నాది.

భవా : అమ్మయ్యో! అట్లయిన నేను బ్రతుకఁ గలనా!

చ॥ విడిచితి బంధువర్గముల - వీడిచి ప్రాణములొగ్గు మిత్రులన్
విడిచితి నిల్లువాకిలియు, - వీడితి భాగ్యము ప్రాఁత చెప్పఁగా
విడిచితి సిగ్గు నెగ్గు లర - విందదళేక్షణ! నీ నిమిత్తమై
విడువనె దేహ మీవు నను - వీడు నవస్థ తటస్థమైనచోన్!

చింతా : (తనలో) నా చెవు లీపలుకుల నిదివర కెన్నినోళ్ళగుండ విన్ననో! ఇక నెన్ని నోళ్ళగుండ వినగలనో! (పయికి) నాయందేమి దోషమున్నది? ఈ నెలలో మీ రెట్టిని యేగా నిచ్చినారా!

భవా : ఎక్కడికి వెళ్ళిన నక్కడనే చుక్కయెదు రగునప్పు డేమి చేయగలను! ఉన్నంతవరకు నేనేమయినను నుపేక్ష చేసితినా?

సీ॥ తాతలనాటి క్షే - త్రము లెల్ల తెగనమ్మి
దోసిళ్ళతోఁ దెచ్చి - పోసినాను
తండ్రికట్టిన యిల్లు - దాయాదులకు విక్ర
యించి వస్తువులు చే - యించినాను
అత్తవారిచ్చిన - అంటుమామిడితోఁట
యీవు కోరఁగ వ్రాసి - యిచ్చినాను
కులసతి మేని సొ - మ్ములు పుస్తెతోఁగూడఁ
గొనివచ్చి నీయింట - గుప్పినాను

గీ॥ కులమువారెల్ల నీ కిది - కూడదన్న
భార్య నూతికి గోతికిఁ - బడుగులిడిన
లెక్కసేయక నీయిల్లు - కుక్కవోలె
గాఁచికొని యిట్టులున్నాను - కలికి నేను.

చింతా : (తనలో) పాప మిదియంతయు వాస్తవమే! కావుననే కఠినముగాఁ జెప్పుటకు నోరు రాకున్నది. (పయికి) సరికాని, నేనుమాత్ర మేమి లోటు జేసినాను!

సీ॥ తనకుఁ గల్గినదెల్ల - ధారవోసినయట్టి
 సీతాపతికి స్వస్తి - చెప్పినాను
మెచ్చి ముచ్చటతీఱు - మేడకట్టించిన
 పోలిసెట్టిని బాఱ - ద్రోలినాను
నిముసంబులోన మా - న్యము వ్రాసి యిచ్చిన
 యాదిరెడ్డిని - సాగనంపినాను
కోరిన బంగారుకొండ - నేనియుఁ దెచ్చు
 పెద్దిసెట్టికి సొడ్డు - పెట్టినాను
గీ॥ క్రొత్తసరసులు చెలరేఁగి - చిత్తకార్తి
కుక్కలంబలె నిలుచుట్టుఁ - గ్రుమ్మరిలుట
కాంచి మాయమ్మ నన్నెంత - కసరుచున్న
నీకె లోఁబడియున్నాను - నిజముగాను.

భవా : నీవు లోటుచేసితివని యేఘండాలుఁడన్నాఁడు ? మీ యమ్మ మాత్ర మెన్నఁడైన నన్ను పల్లెత్తుమాటాడినదా ? దినములు కొంచెము తారుమా ఱగునప్పు డిట్టి గృహచ్ఛిద్రము లెంతటి వారికైన నున్నవే! కానిమ్ము. పడినగోడలుపడినట్లేయుండవు. దైవమందులకే యీపూట నతనిని దారశిల్లఁ జేసినాఁడు.

చింతా : ఎవరా తారసిల్లినవారు ?

భవా : నేనిందాఁకనే తెలుపఁబోఁగా నామాట పూర్తికానిచ్చినావు కావు. ఆ తారసిల్లినయతఁడు బిల్వమంగళుఁడు. బిల్వమంగళుఁడన నేటియూవలఁ గ్రొత్తగాఁ గర్మాగారములు కార్యస్థానములు, మేడలు, మిద్దెలు కట్టుకొని కాపురమున్న వాసుదేవమూర్తిగారి కుమారుడు—

చింతా : (తనలో) ఏమి ! ఆనాడు నేను జూచిన యందగాడే కావలయును ! చిత్రము !

కం॥ వల పెఱుగని నా హృదయము
 కళవళపడె నతని మోముఁ గనినంతనె పు

ల్కాలు జనియించెను జెక్కల
నిలువెల్ల వడంకె నొక్క - నిముసము దనుకన్.

(పయికి) ఎఱ్ఱగా, పుష్టిగా, పొడుగుగా నుందురే ఆయనయేనా ?

భవా : ఆయనయే, ఆయనయే ! నీవెప్పుడు చూచితివి ?

చింతా : ఒకప్పుడు గోపాలస్వామివారి కోవెలలోఁ కళ్యాణసమయమునఁ గాబోలు చూచితిని. వారుచాలా భాగ్యవంతులని వాడుక. ఏపాటి స్థితియుండును ?

భవా : నలుబది లక్షలవఱ కుండునని నా నమ్మకము. ప్రకృతము వినుము. ఆ బిల్వమంగళుఁడును నేనును సహాధ్యాయులము. ఆ దినములలో నతఁడే నేను- నేనే యతఁడు.

ఉ॥ ఆడిన నొక్కయాట; నడ - యాడఁగడంగిన నొక్కబాట; మా
టాడిన నొక్కమాట; నిశ - లందు బరుండిన నొక్కచోట; నీ
జాడ నొడళ్ళు వేఱయిన - సంతత మాత్మలు వేఱుగాక, మా
తోడి వయస్సు లీర్ష్యగొన-దోఁచితి మిర్వుర మొక్కరూపునన్.

చింతా : అట్టివారు విడిపోవుట యెట్లు సంభవించినది ?

భవా : అతఁ డాంధ్రము చాలించి సంస్కృత పాఠశాలలోఁ బ్రవేశించినాఁడు. నేను చదువు చాలించి సానివాడలోఁ బ్రవేశించినాను. అందువల్ల సంబంధము పూర్తిగా దప్పిపోయి యొకరి నొకరము మఱచిపోవువఱకు వచ్చినాము. వాసుదేవమూర్తి గారు సంవత్సరముక్రిందట వ్యాపారమంతయు నతని వశము చేసినారట ! ఈమధ్య నాకతడే జ్ఞప్తికి వచ్చియుండెనా——

చింతా : వచ్చినయెడల ?

భవా : వచ్చినయెడల బదులుకొఱకు వారిని వీరిని దేవురించుచుఁ గూర్చుందునా ? అతఁ డెంత మంచివాఁడు ! నే నే మడిగిన నీయఁడు ? ఎంతప్రీతితో మాటలాడినాఁడని చెప్పుదును. నా కష్టసుఖము లన్నియు నడిగినాఁడు. తన మంచిచెడ్డ లన్నియు జెప్పినాడు- ఇంటికిఁ దీసికొనిపోయి తనతో భోజనము చేయు వరకు విడిచినాఁడుకాఁడు, బదులుమాట వెంటనే తలపెట్టుట

భావ్యముకాదని రేపు వచ్చెదనని చెప్పి చక్కవచ్చినాను.
ఏమిటి యాలోచించుచున్నావు ?

చింతా : ఏమియులేదు. కాని – యెట్లయిన మనయింటి కాయన నొకసారి తీసికొనిరాగలరా? అదేమి! అట్లు తెల్లపోయినారు?

భవా : అదెట్లు ?

చింతా : ఆ వివర మేమియు నన్నిపు డడుగవలదు. నానీతికి భంగము రానీయనని మాత్రము నమ్ముడు.

భవా : ఆ సందేహము నాకెన్నఁడు లేదు. కాని యతని నిచ్చటికి రప్పించుట యలవియైన కార్యముమాత్రము కాదు

చింతా : ఎందుచేత !

భవా : మహాపండితుఁడు—

చింతా : వ్యాసునికంటెనా ?

భవా : పరమనైష్ఠికుఁడు—

చింతా : విశ్వామిత్రునికంటెనా ?

భవా : బహునీతిమంతుఁడు—

చింతా : విప్రనారాయణుని కంటెనా ?

భవా: పరస్త్రీ పరాఙ్ముఖుఁడు—

చింతా : ఋష్యశృంగునికంటెనా ? ఎందుల కీ లక్కగేదెబేరములు?

ఉ. ఇంతులు తారసిల్లవఱ – కే పురుషాగ్రణు లెంతలేసి సా
మంతము లాడినం, బిగువు – మాటలు పల్కిన; గామినీమణీ
కాంత దృగంచలాగ్నికలి – కా లవ మించుకపాటి సోకెనే
నెంతటిపండితుం డయిన – నిట్టె కరుంగఁడె వెన్నపోలికన్.

భవా : అగుఁగాక – అతనిభార్య భూలోకరంభ—

చింతా : వెఱ్ఱివాఁడా! సానులయిండ్లకుఁ జనువారిలో నెవరిభార్య చక్కనిది కాదు ? ముందు నీభార్యమాట చెప్పుము.

గీ॥ ప్రాణములు గల్గినట్టి మే – ల్పసిడిబొమ్మ !
అవయవంబులు గలిగిన – యరుళగొమ్మ !

అట్టి భార్యనువిడిచి నీ --వకట! నేటి
కెన్ని కొంపలు జొచ్చితో - యెఱుఁగవొక్కొ!

భవా : (తలవంచుకొని) నీ కెవరు బదులుచెప్పఁగలరు ?

చింతా : బదులుచెప్పుటతోఁ బనిలేదు. నేను చెప్పినట్లు చేయుదు రేని యాయనను మనయింటి కాకర్షించు భారము నాది. ఆమీఁద నాయనకున్న నలుబది లక్షలలో సగము మీది. సగము నాది.

భవా : వెఱ్ఱిదానా ! నీదేమిటి? నాదేమిటి? నాయభ్యంతరమేమియు లేదు. నన్ను గంగలో నుఱుకుమన్నఁ గనులు మూసికొని యురికెదను.

(తెరలో—అమ్మో! యేమాచిదంబర రహస్యములు?)

చింతా : (తనలో) సుబ్బిసెట్టి వచ్చినట్లున్నాఁడు. ఇతని కన్నులలోఁ గారముజల్లి యింక నేనతనికడకుఁ బోవలెను గావలయును. ఏమి విపరీత జీవనము !

ఆ॥ తలఁచు తలుపులెల్ల - ధర్మేతరంబులు,
పలుకు పలుకులెల్లఁ - బ్రబలమృషలు,
చేయు చేఁతలెల్ల - చెనటిమాయలు, వెల
చెలువ నేటికో సృ - జించె నలువ.

(పయికి) మాయమ్మ కేక వింటిరికదా! చిచ్చుఱపిడుగులాగున వచ్చిపడుచున్నది. ఈ సమయమున నే విచ్చట నుండరాదు.-- పయిసంగతి తరువాతమాటలాడుకొందుము(అని తిన్నదిగును)

భవా : నీ వుండిన నేమి ?

చింతా : మఱేమియు లేదు మీరు కనఁబడగానే యది యగ్గిమీఁది గుగ్గిలము కాక మానదు. మిమ్ములను నను చుండగా నేను వినుచు నూరుకుండలేను. ఉండలేక యేమేనియన్న చోమిమ్మును వెనుకవేసికొనివచ్చితినని నామీఁద బడును. కాబట్టి నేను లోపలికిఁ బోయి దాని కోపము తగ్గినవెనుక వచ్చెదను. (అని నడచును.)

భవా: వెఱ్ఱిఃనుండకు నామీఁద నెంతయభిమానమో! వారకాంత లకు వలపుండదనువార లేటియావల నూళ్ళుండ వనువారి వంటివారు. ఇదంతయు వలపు కాక యింకేమిటి?

శ్రీహ. (ప్రవేశించి చింతామణి కెదురు వచ్చును.)

చింతా: (మెల్లగా) వచ్చినాఁడా?

శ్రీహ: వచ్చినట్లు.

చింతా: అట్లయిన నేనతనిం బంపివేసి వచ్చువఱకును నీ వీతని—

శ్రీహ: కుక్కన పేనుంజేసి కూర్చుండబెట్టెను. (బిగ్గరగా) అమ్మా నేను రాఁగానే నీవు వెళ్ళుచుంటివేమి? ఆయన యెక్కడ?

చింతా: (బిగ్గఱగా) నేను దప్పికొని వెళ్ళుచున్నాను. ఆయనయచ్చట తిన్నెమీఁద గూర్చున్నారు. (అనుచు నిష్క్రమించును.)

శ్రీహ: (భవానీ శంకరుని వంకకు నడచును.)

భవా: ఓయి దేవుడా! అది యన్నట్లీముండ యగ్గిపిడుగులాగునసే వచ్చుచున్నది. బ్రహ్మదేవుఁడా! నీబుద్ధియింత బుగ్గియైన దేమి?

సీ. దివ్యస్థలంబగు తిరుపతి కొండను
కోఁతిమూకను బాదు కొలిపినావు;
తతహంసతూలికా తల్పంబునందును
జెడునల్లులను సృష్టి చేసినావు,
ప్రీతినిండెడు గులాబీ చెట్టులను వాఁడి
మించెడు ముండ్లు సృజించినావు,
ప్రభువుల మందిర ప్రాంగణంబుల మూర్ఖ
వేత్రహస్తులను గల్పించినావు,

గీ. సౌఖ్యముల కాకరములైన సానియిండ్ల
విటుల నెత్తురు పీల్చెడి వేశ్యమాత
లను మహాపిశాచములఁ గా బునిచినావు
గదర! వృథగాను నీ తెల్వి కాలిపోను.

(తెరపడును)

ఇది తృతీయాంకము.

చింతామణి

చతుర్థాంకము

రంగము – బిల్వమంగళుని కార్యస్థానము

బిల్వ: (బయటికివచ్చి) అమ్మయ్యా! యీ పూఁట బల్లకడనుండి యిప్పటికి లేవఁ గలిగితిని, కాని యేనాఁటి పని యానాఁడు ముగించుకొనుటయె యెక్కుడు సుఖము. అందును వర్తకున కట్టినియమ మత్యావసరము. అంతియే కాదు.

సీ. కనులును జెవులుఁ జక్కఁగ విచ్చినిచ్చలు
దేశకాలస్థితుల్ తెలియవలయు
కొనువేళ కాని యెక్కువ పెట్టియైనను
మంచి వస్తువు గొని యుంచవలయు
అమ్మునపుడు కాని యటులైన నిటులైన
నచ్చరొక్కమునకే యమ్మవలయు
కొలతపట్లను, దూని కలపట్ల లెక్కల
పట్లను నీతితోఁ బరగవలయు

గీ. పెక్కుగొడవలు నెత్తిపైఁ బెట్టుకొనక
యొక్క వ్యాపారమునె నమ్మి యుండవలయు
బహుజనాకర్షణమునకుఁ బాటు పడుచు
స్వల్పలాభంబుతోఁ దృప్తి పడఁగవలయు.

(రవంత నడయాడి) ఈపూఁట భవానీశంకరుఁ డెందుచేతనో యింకను రాలేదు. మైత్రియం దేమి మహిమ యున్నది—

ఉ. వేళకు రాక మిత్రుఁడొక పీసము జాగొనరించెనేని కా
ల్గాలిన పిల్లినోలె మది గంతులు వేయుచు జూడ్కు లెంతయుం

దాలిమిమాలి యెల్లపుడు ద్వారము వంకనె తారులాడు ను
ద్వేలముగా విన న్నిగుడు వీనులు చీమ చిటుక్కుమన్నచోన్
ఇదిమాత్రము బహు చిత్రమైన సంగతి...

గీ. మిత్రుడెపుడును వారిజ మిత్రులీలఁ
దనదువంక కాకర్షించు కొనుచునుండు
బ్రొద్దుతిరుగుడు పూవునుం బోలిఁ దవిలి
యనునిమేషము దానును ననుసరించును.

రవంతగాలి తగిలినగాని విశ్రాంతి కలుగదు. (తెరవంకఁ జూచి) కేశవా! భవానీ శంకరుఁడు వచ్చినచో నేను దోఁట లోని విలాస భవనముకడ నుందునని చెప్పుము (అని నిష్క్రమించును.)

భవా: (ప్రవేశించి) చిత్రము.

గీ. తీపులన్నిటఁ జిన్నిపూఁ దేనె తీపి
దానికంటెను బ్రాణ మెంతేని తీపి
ఆలి దానికంటెను దీపి యంతకంటె
వేయిరెట్టులవరకును వేశ్యతీపి.

ఇంత యేల—

గీ. కామధేనువు వాకిటఁ గలుగు గాక
కల్పవృక్షము పెరటిలోఁ గ్రాలుఁ గాక
ప్రోడయైనట్టి భోగిని పొత్తులేక
కాంచ నేరఁడు పూర్ణ సుఖంబు నరుడు.

కావుననే—

సీ. తమయిల్లు విడనాడి – తనదెల్లఁ బోనాడి
వారకామిని పంచఁ – జేరువారు
తమలజ్జ విదలించి – తమవారి సదలించి
గణిక నింటనె సొర్పఁ – గలుగువారు
అడిగిన దర్పించి – యభిమానము త్యజించి
సానికి దాస్యంబు – సలుపు వారు

ఇల్లు గుల్లగఁ జేసి – యిల్లాలి నెదరోసి
వేశ్యకై యూరూరు – వెడలువారు

గీ. వేశ్యమాతల భీతి సే – వించువారు
స్యాలకుల కప్పనంబు లో – సంగువారు
కూతులకు నల్లురఁ దెచ్చి – కూర్చువారు
కలిగియున్నారు నను మించఁ – గలుగువారు.

కాఁబట్టి, నే నీ కార్యమున కంగీకరించుటలో గౌరవహాని యేమియు లేదు. గడుసునుండి! చక్కని యాలోచన చేసినది. ఈ యెత్తు సాగెనా యికఁ జెప్పవలసిన దేమున్నది! ఇరువురమును హాయిగ సుఖింతుము. ఈ యాలోచన పుట్టి యిప్పటికి రమారమి నెలయైనది. అప్పటినుండి ప్రతిదినము బిల్వమంగళునికడకు వచ్చి పోవుచు మరల నెప్పటి చెలిమి పొసంగితిని. ఈ ప్రొద్దు మంచిదని గాలము వేయుటకు నిశ్చయించుకొంటిమికదా! అదృష్టము తిరిగినచో అనుకున్నచొప్పున చేఁప తగులుకొనునే గలదు. నేను నిర్భాగ్యుఁడనైనను, చింతామణి దినములైన మంచివి కాఁగూడదా? (పరిక్రమించి, పైకిఁజూచి) కేశవా! కార్యస్థానము నిశ్శబ్దముగా నున్నది బాబుగారు మేడకు వెళ్ళినారా యేమి? (వినుట నభినయించి) ఏమంటివి! మీకొఱ కెదురు చూచుచుఁ దోటలోని విలాస మందిరముకడఁ గూరుచున్నారనియా! అట్లయినఁ బెరటిదారిని బోయి యతని కాకస్మికముగఁ గనఁబడెదను. (అని నడచును.)

(అంతట తెరయెత్తగా నాసనస్థుఁడై బిల్వమంగళుఁడు ప్రవేశించును.)

బిల్వ: విశ్రాంతి లభించునపుడెల్ల విధిగాఁ జేయఁదగినది భగవద్విచారము. భగవద్విచారమున కేరినో యాశ్రయించుట కాని, పద్మాసనము వేసికొని యేమూలనో ముక్కుమూసికొని కూర్చుండుట కాని, యవసరము లేదు.

చ. కలకలలాడు చెల్లపుఁడు – గట్టెదుటం గనుపట్టు తీవెగుం
పులు, మొలకల్, మహీజములు–పూవులు, కాయలు, పండ్లు,పర్ణతం

బులు, నదులున్, సముద్రములు-భూమి, దివంబివియొక్కటొక్కటే
తెలుపగఁజాలు నీశ్వరుని - దివ్యవిలాసములెల్లఁ గొల్లగాన్.

భవా : (సమీపించి) మిత్రమా! యేమిటి యాలోచించుచున్నావు!

బిల్వ : (తటాలునఁ దలయెత్తి చూచి) ఇదిగో! వచ్చితివా! నే డేవేళకు రాకపోఁగా, నేదో గ్రామాంతరమునకుఁ బోతివను కొంటిని.

భవా : (తల వేలవైచి) గ్రామాంతరమునకుఁ గాదుగాని గృహాంతరమునకుఁ బోయి, పుట్టెడు పరాభవముతో వచ్చితిని.

బిల్వ : అదేమి ?

భవా : ఏమని చెప్పుదును ! చెప్పినచో నవ్వుదువు.

బిల్వ : ఎంతమాట ! నీ పరాభవమునకు నేను నవ్వుదునా ?

భవా : ఊరక యుంటిని. నీవు నవ్వవనియే కాదు, నా పరాభవము నీ పరాభవముగా భావింతువనికూడ నే నెరుంగుదును.

బిల్వ : సందేహామా ! చెప్పు చెప్పు, ఏమది ?

భవా : మనపట్టణమునఁ జింతామణియను నొక వేశ్యకలదు. దాని వృత్తాంత మెపుడైన వింటివా ?

బిల్వ : మనము వినఁదగిన వృత్తాంత మదియేమి కలిగియుండును ?

భవా : అట్లయిన నీవు వినలేదన్నమాటయే. రూపమునకు రంభ, సంగీత సాహిత్యములకు సరస్వతి కాని, దాని విద్యాగర్వమునకు మాత్రము మేరలేదు. చదువు రానియెడల సార్వభౌముఁడైనను గుమ్మము త్రొక్కనీయదు; కంతుఁడైనను కన్నెత్తి చూడదు. చదువరి యగునెడల సన్న్యాసియైనను గౌరవించును; దాని పరీక్ష కాఁగినవానిని దైవముగఁ బూజించును.

బిల్వ : అట్లయిన నది గర్వము కాదు, గుణమనియే చెప్పఁదగును.

భవా : కావచ్చును. ఈసంగతులు నాకెందరు చెప్పినను వేశ్యలపట్ల నివి విపరీతగుణములని నేను నమ్మలేదు. ఈపూఁట నొక మిత్రుఁ డిందలి యాదార్థ్యమును బ్రత్యక్షముగాఁ జూపుటకై నన్ను దాని యింటికిఁ దీసికొనిపోయెను. దాని మేడ, దాని

భాగ్యము, దానిభోగము నీనిమాట కేమికాని దాని సౌంద ర్యమును జూచుటకు నాకుఁ గన్నులు చాలినవికావు.

బిల్వ : (నవ్వి) నా కన్నులుకూడ నెవఁడుతీసికొనిపోక పోయితివా ?

భవా : (తనలో) నీకన్నులు కర్మమేమి ? నిన్నే తీసికొనిపోవలెనని కదా—యీయత్నము ! (పయికి) నీకన్నులు కాదు. కాని నీపాండిత్య మెవఁడుతీసికొనిపోఁగలిగినచో నాకీ పరాభవము కలుగకపోయెడిది. తరువాయివినుము. నన్నుఁదీసికొనిపోయిన మిత్రుఁడు పంచకావ్యములు ముగించి, ప్రతాపరుద్రీయము చేతఁ బట్టినవాఁడగుటచే, నతనివెంట వెళ్ళుటంబట్టి నేనుగూడ నేమో వెలుఁగబెట్టియుందు నను తలంపుచే నాకుఁగూడ దండముపెట్టి యాసనము వేసినది. నామిత్రుఁడంతటితో నూర కుండినచో నేగొడవయు లేకపోయెడిది. నాకేమో త్రవ్వి తల కెత్తించుటకుఁ బోలె నన్నొకపండితునిగా జెప్పుటకు మొదలు పెట్టెను. అది విని "అయ్యా! మీ రెవరివద్ద జదువుకొన్నా ?" రని నన్ను ప్రశ్నించినది. అప్పుడు నాకైన బుద్ధియుండవచ్చునా ? అది మెచ్చి మేకతోలు కప్పునను నూహతో "సకలకళాసంపన్నుఁడగుబిల్వమంగళమూర్తినా కా బాల్య మిత్రుఁడైయుండ నెవరివద్దనో చదువుకొనవలసిన పని యే" మని యొయ్యారముగా నుత్తర మొసంగితిని.

బిల్వ : (నవ్వుచు) ఈవిధముగా నా పేరు దానిచిట్టాలో నెక్కించితివా?

భవా : నేను క్రొత్తగా నెక్కింపలేదు. నీ పాండిత్యము, నీ తెలివి, నీ చక్కదనము పూసగ్రుచ్చినట్లదేయేకరు పెట్టినది. మొదలే వేశ్య—ఆపయిని పడఁజదివినముండ. ఆపాటి విచారణ లేకుం డునా ? అదికాక మెరకవీథిని మేఁక యీననిమ్ము — పల్లపు వీథిని పడ్డ చావనిమ్ము, భోగముదానియింట నుండును.

బిల్వ : సందియమేమి ?

ఆ॥ సంత, రచ్చపట్టు, — సారాదుకాణంబు,
గణికయిల్లు, చెరువు — కట్టు, వంట

వూఁటియిల్లు, వెచ్చ - ములయంగడియు, వర్త
మానములకు మంచి తానకములు.

పయిసంగతి కానిమ్ము.

భవా : పయిసంగతి పరాభవమే. నాబండారము నా మొగమువల్లనే కనిపెట్టినదో, నామాటవల్లనే కనిపెట్టినదో చెప్పజాలను, గాని చటాలున నొక శ్లోకము చదివి దీనిభావమేమని యడిగినది. ఇఁక జెప్పవలసినదేమున్నది ? ఆపాటునగాళ్ళుం జేతులు జల్లబడినవి. వెఱ్ఱిమొగముతోఁచి వెలవెల పోవుచు నూరకున్నాను. నన్నుదీసికొనిపోయినమిత్రుఁడు కొంతపీకులాడెను. గాని యతనికి గొఱుకుపడినదికాదు. అప్పుడది నన్నుఁజూచి పక్కన నవ్వెగా - బల్లెమువలె నాకది ప్రక్కలో గ్రుచ్చుకొన్నది. అయిన నందులకుఁ జేయవలసినదేమున్నది? సిగ్గుపడి శిరము వంచుకున్నాను. అది అంతటితోనైనా నన్ను విడువక యాశ్లోక మొక కాగితమున వ్రాసి "ఇక్కడికి మీ సంగతి సాంతముగాఁ దేలినది. మీ గురువుగారి సంగతికూడఁ దేల గలదు. దీనికేమి చెప్పుదురో పోయి తెలిసికొనిరం"డని ఇచ్చినది. ఆ మాటకు మఱింత స్రుగ్గినవాఁడనై అరగంటలో దీని భావ మామూలాగ్రముగాఁ దెలిసికొనివచ్చి చెప్పెదఁ జూడుమని శపథముచేసి చక్కవచ్చితిని.

బిల్వ : ఏదా కాగితము ?

భవా : ఇదిగో (అని యిచ్చును)

బిల్వ : (తీసికొని)

శ్లో॥ వృక్షాగ్రవాసీ న చ పక్షిరాజః, చర్మాంగధారీ న చ సోమయాజీ
త్రినేత్రధారీ న చ శూలపాణిః, జలంధరిశ్రీ నఘటో న మేఘః

(అని పఠించి) మిత్రమా! దీనిభావమే స్ఫురింపలేదా ?

భవా: పద్యమున కర్థము తెలిసినఁగదా భావము స్ఫురించుట !

బిల్వ : అట్లయిన నర్థము చెప్పెద వినుము. వృక్షాగ్రవాసీ - చెట్టుపై నుండునుకాని, నచపక్షి రాజః - పక్షికాదు. చర్మాంగధారీ-

చర్మమును ధరించును. కాని నచ సోమయాజీ - సోమయాజి కాఁడు. త్రినేత్రధారీ- మూడుకన్నులుండును; కానినచశూల పాణిః-శివుడు కాడు. జలంధరిత్రీ - జలము కలిగియుండును- కాని నఘటః - కుండగాను, నమేఘః - మేఘము కాదు. తెలిసినదా ?

భవా : ఇప్పుడును నాకినుపగుగ్గిళ్ళగానే యున్నది.

బిల్వ : వెఱ్ఱివాడా ! "టెంకాయ" యన్నమాట !

భవా : (వేలుకఱచికొని) అన్నన్నా ! అవును జుమా ? నేనిప్పుడే పోయి యీమాట చెప్పివేసివచ్చెద. నేను వచ్చుదనుక నీ విచ్చటనే యుండుము. (అని నిష్క్రమించును.)

బిల్వ : ఓహో ! సాయంసమయ మెంత సమ్మోదకరముగా నున్నది.

మ॥ చల్లని పిల్లగాడుపులు - చక్కఁగ విచ్చినపూలు; కెంపుతో
నుల్లసమాడు నాకసము - పుష్పాహములం జనుపక్షిసంతతుల్
మెల్లఁగ మింటదారు చిరు - మేఘము; లయ్యపరాద్రి వెన్కరా
జిల్లెడు సూర్యబింబము, వ - చింపగ శక్యమె సంధ్యసంపదల్ ?

భవానీశంకరుఁడు వచ్చుదనుక నేనీ పారిజాతములకుఁ బాదులు చేయుచుఁ గాలము గడిపెద ! (అని రవంతసేపట్టుచేసి యవ్వల విశలు పరికించి) ఓహో ! చీకటి యెంతలో సిద్ధమయినది !

చ॥ క్రమముగ నెల్లవస్తువులు - గాంచె దళంబగు నల్పుచాయ; మా
ర్గమును నమార్గముం గలిసి - కన్పడజొచ్చెను నేకభంగి; లో
కమునకుఁ బ్రాప్తిలెం గనులు- కల్గియు గ్రుడ్డితనంబు; మిన్నుమా
త్రము తన నేత్రకోటులను - దద్దయు విచ్చి కనుం బ్రపంచమున్.

(ప్రక్కకుఁజూచి) ఇదిగో! కేశవుఁడు కాఁబోలు నిచ్చట దీప ముంచి వెళ్ళినాఁడు. మిత్రుడు రాలేదు. నాయనగారు నా కొఱకు కెదురు చూచుచుందురు. ఇవిగో పులకలు. ఏమి చిత్రమో కాని, నాయనగారు తలఁపునకు వచ్చినపుడెల్ల నా శరీర మిట్లు పులకరించును.

గీ. వేళ కేగకున్న వెదకుచుఁ జనుదెంచుఁ
బంక్తికరుగకున్నఁ బరితపించు
నుంత యలపుఁ గొన్న నెంతయు బలవించుఁ
తరమె తీర్ప నిట్టి తండ్రి ఋణము!

భవా: (ప్రవేశించి) మిత్రమా! నీ విద్యామహిమ యిప్పటికి నిశ్చయముగా వెల్లడియైనది. కోటీశ్వరులు కొంపచుట్టు తిరిగినను లెక్కసేయని చింతామణి కుక్కవలెనా వెంటంబడి చక్కవచ్చినది.

బిల్వ: (ఆశ్చర్యముతో) అదేమిటి?

భవా: మిత్రమా ఆడుదానిని, అశ్వమును నెవరాపగలరు? నీవు చెప్పిన శ్లోకభావము వినగానేఁ నీయందెక్కడలేని లక్ష్యమును గుదిరి, తన సందేహములు నీవలనఁగాని నివారణ కావని అదే ముందు దారితీయునప్పుడు అడ్డుట కలవియగునా?

బిల్వ: కానిమ్ము, గజతల సేతుబంధన మెందులకు? బయట నిలిపి వచ్చితివి కావలయును పాపము లోనికి రమ్మనుము.

భవా: [నిష్క్రమించి మరల చింతామణితోఁ బ్రవేశించును.]

బిల్వ: (చింతామణిం జూచి తనలో) ఓహో! యేమి సౌందర్యము. ఇది గణికయా! లేక, చక్కదనముల కణికయా?

ఉ. తెప్పలు వాల్పకుండిన, ధరిత్రిని బాదము లంటకుండినం
దప్పక రంభయో మఱి ఘృతాచియొ మేనకయో యటంచు నీ
కప్పురగంధిపట్ల భ్రమ కల్గక పోవునె? యాలకింప లే
దిప్పురమందె యిట్టి జలజేక్షణ యున్నదటంచు నెన్నఁడున్.

చింతా: (తనలో) అవురా! యీ జగన్మోహనమూర్తిని మరల నెంతకాలమునకుఁ జూడగలిగితిని. (ఉపలక్షించి) సరి కాని,

ఉ. కమ్మలు లేకయే చెవులు కస్తురితావులు గ్రమ్ము, వత్ర భం
గమ్ములు లేకె చెక్కిళులు కాటుకనిగ్గులు లేకయే కనుల్

సొమ్ములు లేకయే గళము చొక్కపులత్తుక పూత లేకె పా
దమ్ములు సొంపు నింపును గదా! మగవారి యదృష్టమేమొకో
(సమీపించి) అయ్యా! దండములు! తమ యనుజ్ఞ నొందకయే తమ
సన్నిధికి వచ్చిన నా సాహసమును మన్నింతురుగాక!
బిల్వ: దానికేమి నీవు విద్వాంసురాలవు గదా! కూర్చుండుము.
చింతా: క్షమింపుడు నేను కూర్చుండుటకు రాలేదు. నాకుఁ గొన్ని
సందేహము లుండి మీవలనఁ దీర్చుకొనవలెనని వచ్చినాను.
బిల్వ: (నవ్వి) అట్లయిన, వాని నవశ్యముగా వినిపింపుము.
చింతా: చిత్తము. అన్నిటికంటెఁ జిత్రమైనదేది?
బిల్వ: ఈశ్వర విలాసము.
చింతా: అత్యంత సుందరమైన దేది?
బిల్వ : ప్రకృతి.
చింతా: అత్యంత భయంకరమైన దేది?
బిల్వ: సంసారము.
చింతా: మనల నేది విడిచినను విడువని దేది?
బిల్వ: ఆశ.
చింతా: దేనిచేతను జావని దేది?
బిల్వ: అహంకారము.
చింతా: ఎట్టి దారిద్ర్యమునందును సుఖపెట్టఁగలుగున దేది?
బిల్వ: తృప్తి.
చింతా: అన్నిటికంటెను బలమైన దేది?
బిల్వ: అవసరము.
చింతా: అన్నిటికంటెను సుఖమైన దేది?
బిల్వ: అన్యులకు సలహా చెప్పుట.
చింతా: అన్నిటికంటెను గష్టసాధ్యమయినదేది?
బిల్వ: తనతప్పు తాను తెలిసికొనుట.
చింతా: పాపముల నన్నిఁటిని బరిహరింపఁగలిగిన దేది?
బిల్వ: పశ్చాత్తాపము.

చింతా: సెబాసు! ఈ ప్రశ్నముల కుత్తరములు చెప్పఁగలిగిన వారిని భాగ్యవశమున నిప్పటికిఁ జూడఁగలిగితిని. మహాభాగ! చంద్రునకు నూలుపోగుఁవలె మీ యద్వితీయ పాండిత్యమున కిదిగో యీ ముక్తావళిని సమర్పించు కొనుచున్నాను. (అని తన మెడలోని ముత్తెములపేరు తీసి యతని మెడలో వేయును.)

బిల్వ: అట్లయిన, నిన్ను నేనొక ప్రశ్న మడిగెదను. దాని కుత్తర మొసఁగి నాచే నీవుఁగూడ బహుమాన మందుము.

చింతా: అవహితురాలనై యున్నాను.

(తెరలోఁ జప్పుడు)

బిల్వ: (ఉలికిపడి) మిత్రమా! బయటనుండి బండిచప్పుడు వినవచ్చుచున్నది. చూడు! చూడు!—

భవా: (పోయి మరల సత్వరముగా వచ్చి) కొంప మునిఁగినది. మీ నాయనగారు వచ్చుచున్నారు.

బిల్వ: (తొట్రుపాటుతో) అట్లయిన నీవు చింతామణిని పెరటిదారి నింటికిఁ దీసికొని పొమ్ము. నే నీ త్రోవనుబోయి నాయనగారిం గలిసికొనెద. చింతామణి! నీవు ప్రాజ్ఞురాలవు కనుక నిందుల కన్యథా భావింపవని నమ్ముచున్నాను. (అని యపేక్షతోఁ జూచును)

చింతా: ఎంతమాట! ఇందువలనఁ బునర్దర్శన లాభమున కవకాశ మేర్పడినది కదా?

బిల్వ: (నవ్వి) అట్లేయగుగాక! అదిగో బండి నిలిచినది. నే నిఁకఁ బోయెదను. (అని ప్రీతితోఁ జూచి నిష్క్రమించును.)

భవా: (తనలో) పాచిక పారినట్లేగాని వీరి చూపులు, వీరి వాలకము జూచిన గుండె గుభేలు మనుచున్నది. (అని చింతామణితో నిష్క్రమించును.)

ఇది చతుర్థాంకము

చింతామణి

పంచమాంకము

ప్రథమ రంగము

బిల్వమంగళుని కార్యస్థాన ప్రాంత వీథి

(బిల్వమంగళ భవానీ శంకరులు ప్రవేశము.)

బిల్వ: రాత్రి నీవు మరల వత్తువని చాలసేపు చూచితిని జుమా!

భవా: నీవు పురాణగోష్ఠిలో నుందువని రాలేదు. మీ నాయనగా రేమియు ననుమాన పడలేదు గద?

బిల్వ: లేదు, కాని, యొక పొరపాటుమాత్రము జరిగినది. ఆ తొందరలో నేను మెడలోని ముక్తావళితో నాయన యెదుటకు వెళ్ళితిని.

భవా: ఎంత ప్రమాదము! అప్పు డేమి జరిగినది?

బిల్వ: ఆయన చూచి ఇదెక్కడిది దని యడిగినారు. ఆ పాటున నేమియుఁ బాలుపోక, అమ్మకమునకు వచ్చినదని చెప్పినాను.

భవా: (తనలో) అబద్ధముల కప్పుడే మొదలు. ఇదిగో యిదియే యీ వ్యాపారములో నున్న చిక్కు.

సీ. సానిపైకమునకై సణిగినయపు డెల్లఁ
బెన్నిధిఁ చేతఁ జూపింపవలయు
సానితల్లికి తిక్క చనుదెంచి నపుడెల్ల
రెంటనూరక బూకరింపవలయు
పయివారి కంటను బడినపుడెల్ల జ
క్కని కట్టుకథలతోఁ గ్రమ్మవలయు

గీ. పిన్న పెద్దలు చీవాట్లు పెట్టునపుడు
గొల్లుమని యొట్టులం బెట్టుకొనఁగవలయు!

పవలు రే లిట్లు జారులు - పాపభీతి
వదలి దబ్బర లాడక - వలను పడదు.

(పయికి) మిత్రమా! రాత్రి నా నిమిత్తము నీ వంత యెదురు చూచిన దెందుకొఱకు ?

బిల్వ : ముక్తావళిం గొనిపోయి చింతామణి కిచ్చివేయుదు నని.

భవా : ఎంతమాట! అది మెచ్చి మెడలో వేసిన వస్తువును మరలఁ బంపివేయుటకంటె పరిభవపఱచుట మఱేముండును ? ఒకవేళ మనము పంపినను పరిగ్రహించుటకుఁ చింతామణి యంత తెలివిమాలిన దనుకొంటివా ?

బిల్వ : అట్లయిన మన మిపుడు చేయవలసిన దేమి ?

భవా : చేయవలసినది తరువాతఁ జెప్పెదను గాని, చింతామణి సౌందర్య విషయమున నీయభిప్రాయమే మోముందు చెప్పుము.

బిల్వ : సౌందర్యవిషయమున సాటిలేని దే! ఏమందువా!

సీ॥ మోము గోముగ నున్న - ముంగురుల్ సున్న, ముం
గురులు గల్గిన మోము - గోము సున్న
కనులు పెద్దవియైన - కను బొమల్ తఱుఁగును
గనుబొమ లమరినఁ - గనులు తఱుగు
ముక్కు తీరుగ నున్న - జెక్కులు నొట్టలు
చెక్కులు లొప్పిన - ముక్కు లొట్ట
కురులు దీర్ఘములైనఁ - గొక్కెర మెడ, మెడ
కుదురుగా నుండిన - గురులు కురుచ

గీ॥ ఒకటి కుదిరి నిట్టులే - యొకటి కుదుర
కుండు రేరినిఁ గాంచిన - నుర్వి లోన
కాని చింతామణి యటులు - కాక ప్రియ వ
యస్య! సర్వాంగసుందరి - యనఁగ నొప్పు.

భవా : సెబాసు! నాఁడె మన నట్లుండవలెను. సరికాని నిన్న దాని నేమో పరీక్షింపఁబోయితివి. దానివిద్యావిషయమున నీకింకను దగినంత తృప్తి కలుగలేదా యేమి ?

బిల్వ : తృప్తికలుగక కాదు, ఆ నెపముమీఁద నేనుగూడా దానికిఁ దగిన బహుమాన మేదైన నొసంగవలె నని యనుకొంటిని.

భవా : అదిగో, ఆలోచన మన నది! దాని ముక్తావళి మరల దాని కిచ్చివేయుటకంటె, అవి బహూకరించినదానికన్న నధిక వస్తువుతో మరల దానిని బహూకరించుటయే మర్యాద.

బిల్వ : సరిలెమ్ము. మరల సమావేశ మెట్లు ?

భవా : దానికేమి, యీరాత్రి మనమే దానియింటికి బోయివత్తము.

బిల్వ : అమ్మయ్యో! యెవరికంటనైనఁ బడినచో నెంత యపకీర్తి.

ఆ॥ కానిమాట జనము - గల చక్రములమీఁద
వడిగఁ బఱచు నాల్గు - వంకలకును
పఱచుచున్న కొలఁది - ప్రతిజనుఁ డా చక్ర
ముల కొకింత చమురు - పోయుచుండు.

భవా : నిజమే. కాని నీ కా భయమక్కఱలేదు. నిలువున గన్నులున్నవాఁడుకూడ, జూడకుండ నిన్నుఁ దీసుకొనిపోయి దీసికొని వచ్చుభారము నాది. ఆపైని నేటిరాత్రి పట్టణములో నాటకమున్నది. ఆవంకమీఁద వెళ్ళినచో నింటివారుగూడ ననుమానపడుట కవకాశ ముండదు.

బిల్వ : (నవ్వుచు) ఇఁకనేమి? ఆ విషయమునందు నీ కష్టాడే పాండిత్యముకూడఁ గుదిరినది. సరి, యట్లేజరుగనిమ్ము కాని, సాయంకాలము నీవు సాపాటునకు మాయింటికే రమ్ము. మనరాక దానికి ముందు తెలియఁజేయుట మంచిదేమో ?

భవా : నీయొద్దనుండి వెళ్ళగానే నేను ముందుచేయు కార్యమదే.

బిల్వ : అట్లయిన వెళ్ళుము. నాకుగూడఁ జాల పనియున్నది.

(ఇద్దరు నిష్క్రమింతురు.)

ద్వితీయ రంగము—చింతామణి సౌధము

(చిత్రయు, చింతామణియు ప్రవేశింతురు.)

చింతా : (నిలువుటద్దము నెదుట ముంగురులు దిద్దుకొనుచు) చిత్రా ! పూలదండమీఁద బన్నీరు చల్లినావా ?

చిత్ర : (తమలపాకులు సర్దుతూ) నీతోడు. సల్లానుగానీ నీవు తీసివేసిన దండ రేపు నాకియ్యాలి సుఁవాక్కయ్యా!

చింతా : (తనలో) పాపము! పూలదండ కిదియెంత మొగమువాచి యున్నదో! భగవంతుఁ డేమిపాపముచేసిన కన్నెలనుఁ బడపు గత్తెలయింట దాస్యమును, కోడటికమును బ్రాప్తింపఁచేయునో గాని—

గీ॥ సానికిని జారులకు మితి – లేని సేవ,
కూరయును నారయును లేని – కూడు సాని
కట్టిచింపిన పుట్టము – కటికి నేల
పడక, నిలువెల్ల కోఁతలు – వాతలు గద!

(పయికి) అక్లే యిచ్చెదఁగాని పునుగుడబ్బీ యేదీ!

చిత్ర: [తెచ్చి యిచ్చును.]

చింతా: (పునుగు రాచికొనుచు) చిత్రా! యీప్రొద్దు నా యలంకార మెట్లున్నదే?

చిత్ర : నే సచ్చిపోయినట్టు! సుక్కల్లో సూరేడులాగున్నావక్కా!

చింతా : (నవ్వి) నీపోలిక బొగ్గులైనట్టే యున్నది. కాని ఇదిగో డబ్బీ. పాడుకంపు కొట్టక నీవుకూడ రవంత రాసికొనుము.

చిత్ర : (చంకలు కొట్టుకొనుచు) వో! వో! యింకేఁ వింకేఁవి!–

చింతా : తాళు! తాళు! (వినుట నభినయించి) గార్ధభస్వరము వినవచ్చుచున్నది. సెట్టిగాఁడు కాబోలు నుట్టిపడుచున్నాఁడు.

చిత్ర పాపం! తిట్ట కక్కయ్యా!

చింతా : వెఱ్ఱిముండా! విటులరోగములు నీ వే మెరుంగుదువు?

సీ॥ పొగడిన నొక్కఁడు – పొంగి యాకస మంటు
దిట్టిన నొకఁడు నం – తృప్తిఁ జెందు
అలిగిన నొక్కఁడు పా – దాక్రాంతుడగు; కాలఁ
దన్నిన నొక్కఁడు – దాసుఁ డగును
పాడిన నొక్కఁడు – పారవశ్యము నొందు
గెంటిన నొక్క డి – ల్లంటియుండు

కటకునట్లు వెట్ట నొ - క్కడు కుక్కవలెనగు
త్రాగింప నొకఁడు - విత్తంబు గురియు
గీ॥ పాప పుణ్యంబులకు మది - భయము విడిచి
విటుల చిత్తంబు రంజించు - విధము తెలిసి
మసలినఁజాలు; మతిలేని - మాటకాని
వలపుమందులు మఱివేఱె - కలవె మనకు.

సుబ్బి : కం॥ ఎంతదరొ చింతలపై
వంతంబున పుల్చుగాచి - పడిపడి తాగన్ !
గొంతుక బొంగురుపోయెను
దంతాలకు సలుపుపుట్టు - తస్సాయగొయ్యా !
(అని పాడుచుఁ బ్రవేశించి) అబ్బో! అబ్బో ! యేఁవి సోఁకు !
యేఁవి సోకు ! తగిలిం దేదో బేరం తగిలింది ?

చింతా : నాకు బేరము తగులలేదు, కాని, అల్లి వాగితివా, నీకుఁ
జెంపకాయలు తగులును.

సుబ్బి : ఇదిగో ! సిత్తరకూడా సిగేసి సీరకట్టిందే! అబ్బో ! అబ్బో !
అడుసు మొగాని కేం తెలుగొచ్చిందో ! (అని బుగ్గమీఁద
పొడుచును.)

చిత్ర : ఛీ! నీ జిమ్మడ ! గాజు లేయించుకుంటా నంటే కానిడబ్బు
సేతులో పెట్టలేకపోయావుగాని సడసాలుమాత్రఁవాడతావు!

సుబ్బి : ఇదిగో రూపాయి! (అని రూపాయి మీఁదఁబడవేసి) ఇఁక
సణిగావంటే సక్కలిగిల్లెడతా, సూడు మఱి !

చింతా : సెట్టిగారీప్రొద్దు రూపాయలవాన కురియుదురు కాబోలు !

సుబ్బి : వో! అబ్బెంతరఁ వేఁటి ! సూస్తాను కాసుకో మఱి. లాబం
రెండు, మూడు, నాలుగు (అని రూపాయలుమీఁద వేయును.)

చింతా : ఏమా పొగరు! ఏకముగాఁ జేతికియలేవా ?

సుబ్బి : అయితే మఱింద! (అని రూపాయలదొంతరి చేతికిచ్చును)

చింతా : (పుచ్చుకొని) యీపాటిదానికేనా యీ మిడిసిపాటు.

సుబ్బి : ఏఁవో నాకోసం ముస్తాబై కూకుంటావనుకున్నానా ?

చింతా: ఆఁ! రమ్మని తిమ్మన బంతికి! నీకోసమే యీముస్తాబు!

సుబ్బి: మఱి బవానీశంకరం కోసఁమేనా యీ బాధంతా!

చింతా: అట్టే ప్రేలకు, నోరుమూయుము!

సుబ్బి: నీదా నాదా? యిసిరాను! మాబాగా యిసిరాను! ఎంత మాటిసిరానో సూశావా?

చింతా: ఏడిసినావు కాని, యేదీ కొర్నాటికోక?

సుబ్బి: మా అయ్యసచ్చినోడి మందులకోసం తిరుగుతూ, కొట్టు తీయడంలేందే కోకెల్లా వొస్తుంది?

చింతా: అన్నట్లు అడుగ మఱచితిని. ఎట్లున్నది మీ యయ్యకు?

సుబ్బి: ఆడి బొందలా 'గుంది! సావంటే సావూకాదు, బతుకంటే బతుకూ కాదు. నిన్నణ్ణుంచి ఆవేసంకూడా పుట్టింది.

చింతా: అన్నా! పాపము?

సుబ్బి: పాపఁవేంటి?-అద్దూపద్దూ లేకుండా ఆబోతులాగు వూరికెగ బడితే వూరికే పోతుందా?

చింతా: కాదామఱీ, అందులకే నీవింత హద్దుతప్పకున్నది.

సుబ్బి: అదిగో! అదిగో! తాటాకులు కాఁనోసు! బుగ్గల్ నులిఁవిఁ బూర్లొండి పెడతా సూడు (అని సమీపింపబోవును.)

చింతా: దూరము—దగ్గరకు వచ్చితివా, దవడపళ్ళు రాలఁగొట్టెద.

సుబ్బి: దూఁణోయి! దూడ! అందులో వోమాట అరు వెట్టావు! సేత్తోనో - సెప్పతోనో - సెప్పలేదు.

శ్రీహ: (ప్రవేశించి) అమ్మా! వారు వచ్చుచున్నారు, నీ ముస్తాబు తేలినదా లేదా? (సుబ్బిశెట్టిని జూచి) ఇదిగో! యీయన యెప్పుడు దిగినాడు! ఏవయ్యా దుప్పట్లు?

సుబ్బి: తల్లిణోడు! రేపు తప్పకుండా తెచ్చి పడేస్తా.

శ్రీహ: ఇది! ఇక్కడికి నాలుగు రేపులయినవి! ఈ రేపుకూడచూచి, నీభరత మప్పుడు పట్టెదను? ఒకసారి క్రిందికి రమ్ము.

సుబ్బి: ఇదిగో యిదీ, యీముం డెవారం! శనిగాళ్లాగ సవయానికి సక్కా-రావడం సడసఁవంతా సెడగొట్టడం సన్న్యాసి ముండకు సావైనా రాదేం! (అని శ్రీహరివెంట నిష్క్రమించును.)

చింతా: (వినుట నభినయించి) అరుగో వచ్చినట్లున్నారు. చిత్రా నేను వసారాలోనికిఁ బోయి చేతులు కడుగుకొని వచ్చెద. ఇంతలో నీవీ సామగ్రిని దీసివేయుము (అని నిష్క్రమించును.)

(అంతట శ్రీహరి, బిల్వమంగళ, భవానీశంకరులు ప్రవేశింతురు.)

శ్రీహ: విన్నారా బాబు! "గొప్పవారింట కరుదేరఁ గోటి ధనము తనకు సిద్ధించినంత సంతసము కలుగును" అన్నట్లు మీరాకయే మాకు బదివేలు "దయకుం గందువ, దానకేళికి రవంత శ్శుద్ధికిన్ జన్మభూమి యుదారత్వ రచ్ఛపట్లు జయలక్ష్మి లీలకుం బట్టుకొమ్మ" అని యెల్లవారు మిమ్ములం గూర్చి చెప్పగా, ఎప్పుడైనా నాకా బాబుగారి దర్శనము లభించునా యనుకొనెడి దానను.

బిల్వ: (జనాంతికముగా) మిత్రమా! యీ ముసలిదాని కింత పాండిత్య మేమోయి! వచ్చి క్షణము గాలేదు. వందపద్యములు విన్నాము!

శ్రీహ: అయ్యగారు నా వాగుడుచూచి అసహ్య పడుచున్నట్లున్నారు.

భవా: కాదు కాదు, నీ పాండిత్యమునకు నివ్వెఱపడుచున్నారు.

శ్రీహ: బాబు! నా పాండిత్య మిప్పుడేమున్నది. "పెద్ద తనమువచ్చె బుద్ధి పెడతలఁ బట్టెన్" అన్నట్లు వయసు పోఁగానే సర్వము పోయినవి. "వాణి జిహ్వాగ్రమునఁ దాండవం బొనర్చు" అన్నట్లు నాలుగు గ్రంథములును నా నాలుకకొన నుండెడివి. కంఠమెత్తి పాడితినా, 'రహిముట్ట జంత్రగాత్రముల తాల్మిఁ గించు విమల గాంధర్వంబు విద్య మాకు' అన్నట్లు తాళ్ళ కతిఁగిన వన్నమాటయే! అయిన నేమి లాభము! ఆ వయ సిట్టె మరలఁగానే "పూవులు ముడిచిన యంగళ్ళనె, కలకల వీడెల్లనవ్వఁ గట్టెలు మోసెన్" అను స్థితిలోనికి వచ్చినాను.

బాబుగారు నాసోదె వినుచు నిలవఁబడియే యున్నారు. అమ్మా! యెక్కడ! అయ్యగారు దర్శన మిత్తురని అన్నము కూడఁ గడుపునిండఁ దినకుండ లేచి యాయత్తమయితివి కదా, అయ్యగారు దయచేయగానే, వలపు ముందునకు; సిగ్గు వెనుకకు అన్నట్లుఁ ఇల్లుదూరితివేమి? బాబు! దానికి తగనిసిగ్గు. మాజాతిలోఁ బుట్టవలసినపిల్ల కాదు. మణిపూస!

చింతా: (ముసిముసి నగవులతోఁ బ్రవేశించి) దండములు! లోప లికి దయచేయక యచ్చటనే నిలుచుంటి రేమి?

బిల్వ: (తనలో) ఓహో! యేమి యీజగన్మోహనాకారము!

చ. మురువుగ లేచు లేయనఁటి మోక; చిగిర్చిన కూవిగున్న; ము
న్మురువుగ మొగ్గ తాలిచిన మల్లియ; పూచిన జాజితీవెయున్
విరిసిన తమ్మిపూవు; నెర విచ్చిన సంపెంగ పూలగుత్తి: యీ
తరుణికి సాటి రావనఁగఁ దక్కినవాని ప్రమేయ మేటికిన్?

మరియు,

గీ. భక్తవర్యుని వైకుంఠ పట్టణంబు;
కవి వరేణ్యుని స్వర్గలోకంబుఁ జిత్ర
కారు మేరుగిరీంద్ర మీ కాంత చెంతఁ
జిల్లిగవ్వకు నేనియుఁ జెల్లఁ గలదె.

(అని భవానీశంకరునితో గదిలోనికింబోయి కూర్చుండును)

శ్రీహ: బాబు! నా కింక సెలవు. "చెలువ భాగ్యంబు దేవర చిత్త మింక" అన్నట్లు, మీచిత్తము. దానిభాగ్యము. (అని నిష్క్ర)

చింతా: చిత్రా! యెక్కడ? యిటువచ్చి ఈ పూలపేవనతో వీరికి విసరుము. పంతులుగారికి నేఁడేమి నామీద నింత నిర్హేతుక జాయమాన కటాక్షము వచ్చినది!

బిల్వ: (మందహాసముతో) నిర్హేతుకమేమి? సహేతుకమే, మీపరీక్ష యింకను దరువాయి యున్నదికదా?

చింతా: అలాగునా? అట్లయిన నదే ముందు కానిండు.

భవా: పయి పయిమాటలతో పప్పుడకదు! (అని జేబులోనుండి యొక పెట్టెతీసి) ఇదిగో! యీదంతపు బెట్టెను జూచితివికదా? తిన్నగ నిటువచ్చి దీనిమీద నేమున్నదో పరికింపుము.

చింతా: (నవ్వుచు సమీపించి) సర్పము. సంపెంగపూవు, శివుఁడు రాహువు. ఈ రూపములు చిత్రింపబడియున్నవి.

భవా: అవునా? ఈ పెట్టెలోని వస్తువుల కివి కావలిగా నుంచఁబడినవి. వీని నాధారము చేసికొని పెట్టెలోని వస్తువేమో చెప్ప గలిగిన యెడల నావస్తువు నీది ఆపైని నీవు కోరిన బహుమానము కూడ నొసగబడును.

చింతా: (బిల్వమంగళునితో) అబ్బా! యెంత గూఢ సమస్యను గల్పించినారు. ఈ యత్నమంతయు నన్నోడబుచ్చుట కేనా? సరి కానిండు. (ఆలోచనముతో) మొదటిది సర్పమా? సర్పము దేనిని హరింపగలదు? మారుతమును! మారుతను దేనికొఱకు వచ్చును? పరిమళము కొరకు; పరిమళము దేనియందుండును? పుష్పాదులయందు; అందువల్లఁ బెట్టెలోని వస్తువు పుష్పాదుల లోనిది కావలెను. రెండవది సంపెంగపూవు. సంపెంగ దేనిని హరింపగలదు? తుమ్మెదను; తుమ్మెద దేనికొఱకు వచ్చును? మకరందము కొఱకు; మకరందము దేనియందుండును? పుష్పమునందు; అందువలనఁ బెట్టెలోని వస్తువు పుష్పమగుట నిశ్చయము కాని, యే పుష్పమో తేలవలెను. మూడవది శివుడు శివుఁ డెవరినివారించును? మన్మథుని; మన్మథున కేపుష్పములు కావలెను? అరవిందము, అశోకము, చూతము, మల్లిక, నీలోత్పలము, ఇవి కావలెను. అందువలనఁ బెట్టెలోని పుష్పమీయైదింటిలో నొకటియై యుండవలెను. నాల్గవది రాహువు రాహు వెవరికి శత్రువు? సూర్యునకు. సూర్యున కేపుష్పము ప్రియము? అమ్మయ్యా! గెలుచుకొంటిని. చెప్పమనెదరా? పెట్టెలోనిది కమలము!

ఇద్దరు: సెబాస్ సెబాస్ (అని చప్పట్లు గొట్టెదరు.)

భవా : ఇదిగో ! పెట్టె. (అని యిచ్చును.)

చింతా : (పెట్టె తెఱచి) వట్టి కసులము కాదు. వజ్రకసులము. (అని బయటికితీసి) ఓహో ! యెంత రమణీయ మాయిభవము.

భవా : వయి బహుమాన మేమి కోరెదవో కోరుము.

చింతా : (నవ్వుచు) కోరుట కేమి ? తీసుట దుర్లభము.

బిల్వ : నావల్ల నీకట్టి సందేహ మవసరము లేదు. అటున్న నూర్యుఁడిటు తిరిగినను నే నాడి తప్పువాఁడను గాను.

చింతా : సరి కానిండు. ఈమాట నిలుకడ యెంతవరకో యిప్పుడే తేలఁగలదు. నాకు బహుకాలమునుండి కామశాస్త్రమును చదువుకొనవలెనని యున్నది కాని, తగిన బోధకులు తటస్థపడనందున నింతవఱ కాకోరిక తీరినదికాదు. మీ రది తీర్చినఁ జాలును.

బిల్వ : అన్నా చంపివికదా ! (అని వెనుకకుఁ జేరబడును.)

చింతా : తేలినది చూచితిరా ? అందులకే ?

బిల్వ : అఁగాఁగు, అప్పుడే తాటాకులు కట్టక కొంచెము నిదానించు.

చింతా : అట్లే దానికేమి ఆలోచించియే సెలవిండు. ఇంతలో నేను తమలపాకులు చుట్టెదను.

బిల్వ : తమలపాకు లేమిగాని, యిక్కడఁ జాల నుక్కగా నున్నది. ఈ కోమటి నీడలో నేనిఁక గూర్చుండఁ జాలను.

చింతా : అట్లయిన దోఁటలో గూర్చుందము. చిత్రా ! ఈ పూలదండలు, పునుగువత్తులు, తమలపాకులు నచటికి గొనిరమ్ము. మనము వెళ్ళెదము రండు. (అని ముందు నడచును.)

భవా : (తనలో) ఈ చిత్రనాటకము చివరి కెట్లు ముగియునో చింతింప సాధ్యము కాకున్నది. రాజుం జూచిన కన్నులతో మగనిం జూచిన మంటపుట్టు ననునట్లు కాదుగద. (కాని వారిని వెంబడించును !

ఇది పంచమాంకము.

చింతామణి

షష్ఠాంకము

ప్రథమ రంగము—రాజవీధి

భవా: (విషాదముతోఁ బ్రవేశించి) ఔరా! యెంతపని చేసినది!

మ॥ నను దేవేంద్రునిగా నొనర్తుననియెన్! - నన్నే నియోగించి యా
తనిరప్పించుకొనెం! బ్రజూనశర శా - స్త్రం బభ్యసింపకఁ బూ
నినరీతి న్నటియించి యాతని మనో - నీ రేజముం జొచ్చి లోఁ
గొనియెం! గుక్కనుజేసి నన్ను వెడలం-గొట్టెం దుద న్నిర్దయన్.

గీ॥ నేర్పుపై బిల్వమంగళు - నెత్తిగొట్టి
గూర్చు నాకు సుఖం - బనుకొంటిఁ గాని
అతని మరిగి నా నెత్తియు - యడచి చివర
కిట్లు కుత్తుక కోయునం - బెఱుఁగ నైతి.

(నిట్టూర్పుతో) ఎంత విశ్వాసహీనురాలో కాని-

చ॥ కలిగిన భాగ్యమెల్లను మొ - గంబునఁ బెట్టితి నిప్పు డిద్ది కా
వలెననఁ దెచ్చియిచ్చితిఁ! బ - వళ్ళను రేయిను నింటికుక్కనై
మెలగితి! నేమి చేసినను - మెచ్చితి! దిట్టిన నవ్వితిం! గటా!
తలఁపకపోయె నొక్కటి - దానికి నేమి వినాశకాలమో!

అయినను; నాకీ ప్రాయశ్చిత్త మవశ్యముగాఁ గావలసినదే

చ॥ నలువురనోట గడ్డి యిడ - నవ్వులఁ బుచ్చితి! నగ్నివంటి స
త్కులమును బుగ్గిచేసితిని! - కోమలమై వికచాబ్జతుల్యమై
కలకలలాడు పెండ్లము మొ-గంబుఁ జతుర్థి శశాంకబింబముం
బలెఁ గననైతిఁ, గట్టికుడు-వం దగదే ననుఁ దత్ఫలంబిటుల్!
ఆశ్చర్యము! అంతటి బిల్వమంగళుఁ డెంతలో నెట్లుమూఱెను.

సీ॥ పడుపుకత్తియ కంట - బడుట గిట్టనివాఁడు
గణికతోఁడిదె లోఁ - కముగ నుండె
మాపులు రమ్మన - మది ద్రొట్టుపడు వాఁడు
పట్టపగలె దారి - పట్టుచుండె
అంగటి పన్నీటి - నంట నొల్లనివాఁడు
దానిచేతి జలంబె - త్రాగుచుండె
ఆలిమాటకు సైత - మడుగు దాఁటనివాఁడు
తండ్రియాజ్ఞనుగూడఁ - దప్పుచుండె
ఆ॥ పవలు రేయి యనక - బహుశ్రద్ధతోడ వ్యా
పార గోష్ఠియందు - బరగువాఁడు
పవలు రేయి చీట్లు - పచ్చీసు మున్నగు
క్రీడలందు నోల - లాడుచుండె.

సరి. పోనిమ్ము. వానికర్మ మెట్లున్న నట్లగును. ఇప్పుడునాగతి యేమి! (తుణమూరకుండి) దాని కాలోచనమేమున్నది? సర్వాంగ క్షౌరమై సానులచేత వెడలఁగొట్టబడిన జారులందఱకుఁ జివర కేమి గతియో నాకు నదియే గతి.

గీ. దీర్ఘకారానివాసము - దీటివచ్చు
దొంగచందంబునఁ జని - దొడ్డిదారి
నింటఁ బడి, నీవె దిక్కని - యేడ్చి భార్య
కాళ్ళమీదను బడుటయె - గతి చివరకు.

(ముందునకుఁ జూచి) ఎవరా వచ్చువారు. (నిదానించి) సుబ్బి సెట్టి! పాపము వీనిం జూచిన నాకు జాలివేయుచున్నది.

గీ॥ చిత్రనంటించి వెడంగును - జేసి మునుపె
దొళ్ళదోపుగ ముండలు - దోచిరితని,
తండ్రి చావఁగ నింటి పె - త్తనము వచ్చె
విడుతురె గుటుక్కున మ్రింగి - వేయకిపుడు.

సుబ్బి : (ప్రవేశించి అబ్బో! పంతులుగారే! దండాలు! దండాలు మీకు బాగాలూ, మాకులాబాలూ ఎక్కడా దరిసినాలేలేవు!

భవా : ఏమి దర్శనాలు ! ఏమి లోకము !- చింతామణికిని నాకును జెడిపోయినది. విన్నావా ?

సుబ్బి : యిన్నా విన్నాను !

భవా : ఎవరు చెప్పినారు ?

సుబ్బి : యిప్పుడు మీరేగా సెప్పారు ! అసలెందుకొచ్చినట్టు ?

భవా : దాని మోజంతయు నిప్పుడు బిల్వమంగళునిమీఁదఁ బడినది.

సుబ్బి : అతగాడి కంతకంటె మోజుగావుంది ! యేటొద్దు నంట - యేడంతస్తుల మేడ కట్టిస్తాడంట !

భవా : కనుకనే దానికంత కన్నులు మూసుకొనిపోయినవి !

సుబ్బి : (తనలో) మంచిపని జరిగింది ! మా మిడిసిపడేవోడు! ఎప్పు డీడికంట పడతానో అని యేక వణికేవోణ్ణి! (పయికి) అయితే మరి దానికి మీమీద తగని నొలుపని సెప్పేనోరుగా ?

భవా : అందులోనబద్ధములేదు. నేనుకట్టుకొమ్మన్న చీరకట్టుకొనెడిది. పెట్టుకొమ్మన్న నగపెట్టుకొనెడిది. క్షణముకనఁబడకున్న సాహా ఉండెడిదికాదు. నిముసము మాటాడకున్న నిలువనిచ్చెడిదికాదు.

సుబ్బి : అయితే మతి ఆ వొలుపంతా యిప్పుడేమయి పోయినట్టు?

భవా : తల్లిముండ యేదోపెట్టి దానిమతి విరిచేసినది.

సుబ్బి : (తనలో) రొట్టిమొకం! యెంగళప్పెవరంటే యితడు! దానికి నామీదతప్ప దమ్మిడీయెత్తు వొలుపెవరిమీదా లేదు ! ఈ రాశ్శం దానితల్లే సెప్పిందికనుక యిందులో యేఁవీక ల్లీగూడా లేదన్నమాట ! (పయికి) యెవారఁ వెల్లా నడిస్తేయేం ? సివరకు శలామణీ దాంది. మల్లా యెక్కడయినామంచి కాతా అమిర్నట్టా ?

భవా : అమ్మయ్యో ! ఆ రొంపిలో మరల నడుగుపెట్టుటకూడానా?

సీ। తల్లిపేరిట మాటు - దయ్యా మెప్పుడు దేని
కై యగ్గి గుఱియునో - యనెడు బెంగ
యేపూఁట కాపూఁట - యేమి వ్యయంబు నె
త్తినివచ్చి పడెడునో - యనెడు బెంగ

తానింట లేనప్డు తార్పుడుకత్తె లె
　　　　న్వానిఁ దెచ్చి కూర్తురో యనెడు బెంగ
యేవేళ బయటఁ గాలిడి సాని యెవరి కం
　　　　టను బడిపోవునో యనెడు బెంగ
గీ. మేళముల కేగినపుడు కామించి యొవఁడు
　　దనకుఁ గొక్కెడఁ జూచునో యనెడు బెంగ
　　యిన్ని బెంగలచేత రేయింబవళ్ళు
　　పొగలుటయు కాదె వెలయాలి పొత్తనంగ.

సుబ్బి: అబ్బో! అబ్బో! యేంబుద్ధీ! యేంబుద్ధీ! ఈబుద్ధి మొదటే వుంటే యింత గాశారఁవే లేకబోయేదిగా?

భవా: అందుచేతనే నీకుఁగూడ నాగతి పట్టకముందే నిదురనుండి మేలుకొమ్మని చెప్పుచున్నాను.

సుబ్బి: (తనలో) ఈ రాకడ నే నెఱుంగుదును, యీ వోడువంతా ఆళ్ళమీద నాకసయ్యం పుట్టించాలని! నేనిల్లాంటి పాచికలో పడేవాణ్ణా! (పయికి) అయితే, అందుకు నన్నేఁవిసెయ్య మంటారు?

భవా: ఆసంగతి యటుంచి ముందిది చెప్పుము! నీవాయింటికిఁబోవుట నిజముగఁ జిత్ర నిమిత్తమేనా? లేక చింతామణి నిమిత్తమా?

సుబ్బి: (తనలో) అయ్యల్లో! ఆయువు పట్టడిగేశాఁడో! సిత్తరకోసవంటే సిన్నతనం, సింతామణి కోసఁవంటే సిగ దొరగబుచ్చుకుంటాడు! అందుకని సల్లగా జారడం మంచిది. (పయికి) ఆసంగులో శాకీలు రావల్సి అడావిడిగా యెల్తున్నాను. ఆన కొచ్చి కల్సుకుంటాను, యిప్పటి కిడిచిపెట్టండి (అని నడచును)

భవా: అట్టయిన నేను నవెంటవచ్చెద నడువుము. (అని వెంబడించును.)

సుబ్బి: (తనలో) సందులోబెట్టి సచ్చినోడు పీకి పిసగడుగఁద, కానీ, అంతపనొస్తే గట్టిగా అరవలేకపోతానా?

(ఇద్దఱు నిష్క్రమింతురు.)

ద్వితీయరంగము - చింతామణి యుద్యానవనము.

(చింతామణి, బిల్వమంగళుఁడు ప్రవేశింతురు)

బిల్వ: ప్రేయసీ! ఆబొండుమల్లెమొక నరసితివా?

గీ. ప్రకృతి శీర్షంబునందలి వచ్చరాల
జిగిబిగి తురాయి చందానఁ జగురుపట్టె;
జగములు జయింప సమకట్టు స్మరునిచేతఁ
బొదలు నమ్ములపొది యన మొగ్గతొడిగె.

చింతా: మహాభాగ! ఈ వసంతములో మన మేడపని పూర్తికాదా?

బిల్వ: అన్నట్లు నీతోఁజెప్పమఱచితిని. మన సిద్ధాంతిగారీ శుద్ధపంచమి నాఁడు గృహప్రవేశమునకు ముహూర్తము నిర్ణయించినారు.

చింతా: అప్పటికి మూడువ యంతస్తుపని ముగియునా?

బిల్వ: అది కాకున్ననేమి? అందాక క్రిందియంతస్తులే చాలును.

చింతా: అట్లయిన రేపటి నుండియే యందులకు సన్నాహ మారంభింపవలసి యుండును గావలయును!

బిల్వ: మిగత సన్నాహ మంతయు నాకు విడిచి, పట్టణమునందలి సానుల నందఱను విందుకు రప్పించు పని మాత్రము నీవు చూడుము.

చింతా: ఆసంగతి యంత నొక్కి చెప్పుచున్నారు. కొత్తసానుల మీఁద గోరిక పుట్టినదా యేమి?

బిల్వ: (నవ్వి) అబ్బే! అదికాదే, నీ విభవ మందఱుఁ జూచి యానందింపవలెనని నాకోరిక. అదిగాక మోహనాంగి మొన్న తన కూఁతురు రజస్వలకెంత యాడంబరముచేసినదో మఱచితివా?

చింతా: (తనలో) చేయక దానికేమి?

ఆ. ఇంటిలోనఁ బిల్లి యీనినచో సాని
కొడుకు పెండ్లియంత గొడవ పెంచు:
గొప్పకొఱకు విటుఁడు కొంపమ్మయైనఁ గొ
పోయి యిచ్చి దాని ముద్దు తీర్చు.

బిల్వ: ఇదిగో! యీప్రొద్దు జడ మాని, కొప్పిడినట్లున్నావు? కాని పూలు లేక యది పూర్తిగ శోభిల్లుట లేదు!

ఆ. పూలకొప్పనంగఁ బూరుష హృదయ క
వాట పాటన ప్రభావ కలిత
కంజశర శతఘ్ని కా గోళ మని వచి
యింప నగునుగాదె? యిరుగుబోణీ!

చింతా: (తనలో) విటుల చర్యలు నాకు వింతగా నుండును.

గీ. భార్య కట్టక ముడువక బానిసవలె
మసలుచున్నను వగవ రేమాత్ర మెందను;
గణిక యిసుమంత వెలితిగాఁ గానఁబడిన
మొత్తుకొందురు తమకొంప మునిగినట్లు?

చిత్ర: (ప్రవేశించి) బావయ్యగారండీ! మీా గుమాస్తాగారంట, మీాతో మాట్లాడా లంట! వొక్కనిఁవుసం దరిసెనఁ మిప్పించాలంట.

బిల్వ: అఱనిముసము కూడ నవకాశము లేదన్నానని చెప్పుము.

చిత్ర: సెప్పినా కదలక పోతేనో!

బిల్వ: తటాలున వెలుపలకు గెంటి తలుపు వేయుము.

చిత్ర: అనాగైతే సిటికె! (అని చిటికె వేసి నిష్క్రమించును.)

చింతా: మహాభాగా! యొక్కసారిపోయి యదేమో వినగూడదా?

బిల్వ: నాకిష్టములేదు. ఈ విషమునందు నీవేమియుఁ జెప్పవలదు.

చింతా: (తనలో) ఔరా! నిప్పువంటివాఁ డెంతలో నివురయ్యెను?

ఉ. పేరున బెంపు మాయునను భీతి నశించెను! పండువంటి వ్యా
పారము సర్వమును బరుల పాలగున్నన భయంబు నోయె! సం
సారము దిబ్బయౌ ననెడి సందియమును జనె; దీని కంతకుం
గారణ మేనొ, లేక, యల కాముఁడొ దేవుఁడెఱుంగగావలెఁ.

(తల పంకించి) పాపము! కాముఁ డేమి చేసినాఁడు?

చ. పొలుపుగ బోడిమొద్దునకెఁ బోటులు నేర్పినయట్లు; చిల్కకుఁ
బలిమిని బచ్చిబూతు లలవాటుగఁ జేసినయట్లు; సద్గుణం

బులకు నిధానమై కొలికి పూస యనందగు వాని గంగలోఁ
గలిపితి నేనె! ఘోర నరకంబు ఘటింపక పోనె దీనికిన్.

బిల్వ: ప్రియురాలా! యేమిటి యాలోచించుచున్నావు?

చింతా: పని కలిగి వచ్చినవారిని బరామర్శింపక పోతిరి కదా యని.

బిల్వ: ఎంతపని గలిగి వచ్చినను సరియే, నే నెవ్వరికిని సమయ
మొసంగఁ దలచుకొనలేదు. ఏమందువా?

చ. ప్రవిమలమైన నీదు ముఖ పంకజముం గనులారఁ జూచుచుం,
దవిలి త్వదీయ వాగమృత ధారలు శ్రోత్రపుటంబున న్మహో
త్సవముగఁ గ్రోలుచుం బ్రిదివ సౌఖ్యము భూతలమందె పొందు, నా
కెవరిప్రసక్తి యేల? ఘటి యేమిటి కన్యవిచార మాత్మలోన్.

చింతా: అయ్యయ్యో! అట్లయిన వ్యాపార మడుగంటదా?

బిల్వ: అందులకు నే నేమి చేయఁగలను?

ఉ. చూచిన వేళ యెట్టిదియో చూడగ యుండిన నిన్నిఁ కేమి యుం
దోఁచదు; బైట కేగుటనఁ ద్రొక్కుడులాడు పదంబు; లేగినన్
వాచిన కైవడిం గృహమువంక కె లాగును డెంద; మన్యకా
ర్యాచరణ ప్రసక్తికిఁక నబ్బుట యెట్లనకాశ మంగనా?

చింతా: అట్లయిన, మీకు వ్యాపారచింతయే లేదన్నమాట!

బిల్వ: ఒక్క వ్యాపారచింతయే కాదు, నే నాకాశమునై అందలి
నక్షత్రము లన్నియు నాకు నేత్రములైనచో నిన్నుఁ దనివి
తీరఁ జూడఁ గలుగుదును గదా యను చింత తక్క మతే
చింతయులేదు.

చింతా: (నవ్వి తనలో) వలపు గ్రుడ్డిదనుమాట నిజ మిదియే!

గీ. వేశ్యగా నన్నుఁ దలఁపడు! వేశ్యలనఁగఁ
గాముక మృగంబులకు భ్రాంతి కలుగఁ జేసి
యీడ్చుకొనిపోవఁ జూచెడి యెండమావు
లని యెఱుంగండుఁ మోహాంధుఁ డగు నితండు!

ఇట్టి యమాయకుని, ఇట్టి యనురాగ పరవశుని నాతల్లి
దురోచ్ఛలవల్ల నేఁజేయుచున్న మోసములకు లెక్కలేదుగదా!

చ. వలచిన పూరుషు న్వలచు - భాగ్యము నమ్మినవాని నమ్ముచు
న్మెలఁగు నదృష్ట; మండమయి - నిల్చిన ప్రాభవశాలి కండయై
నిలుచు విభూతి; లేని యతి - నీచపుఁ బుట్టువు పుట్టుకంటె ని
య్యిల మరుభూమిలోన జని- యించుట మేలొకమంటిదిబ్బగాన్.

బిల్వ : (జేయెత్తి చూచుచు) ఓహో! ఆ కాంచన వృక్షమునం దెంత
పూలగుత్తి విడిచినదో! (అని అటు నిష్క్రమించును.)

చిత్ర : (ప్రవేశించి అక్కయ్యా ! అమ్మేంచేసిందో విన్నావా ?
అప్పాలోళ్ళ బంట్రోతు ల్నింట్లో దాచి సుబ్బిసెట్టి రాగానే
పట్టి వొప్పగించింది. ఆ ముండానోడు అగోరిస్తూ పోయాడు.

చింతా : (తనలో) శ్రీరామరామ! నేను పాపము పాపమని మొత్తు
కొనుచున్నను పదిరూకల కాశించి యెంతపని జేసినది !

ఆ॥ గాదిక్రిందికొక్కు - కరణి మన్నది యెల్ల
వడిగ వడిగఁ దోడి - వైచె మొదట;
నవల నూరినిండ - నప్పులు చేయించెఁ
బట్టియిచ్చె రాజ - భటుల కిప్డు

(క్షణమాలోచించి, పయికి) మంచిది, నీవు వెళ్ళుము.

చిత్ర : (నిష్క్రమించును.)

బిల్వ : (మరలఁ బ్రవేశించి) ఈపూలగుత్తి యెట్లున్నదో చూచితివా?

చింతా : చూచితిఁ గాని మిమ్ముల నొకటి గోరనా ?

బిల్వ : ఒకటిగాదు ! వేయి కోరుము.

చింతా : పాపము ! చిత్రకొరకు మన యింటికి వచ్చు సుబ్బిసెట్టిని
అప్పులవాండ్రు, రాజభటులచేతఁబట్టించితీసికొనిపోయినారట!
అతనిని విడిపించి, మరల మన యింటిసంకకు రాక - యేచిల్లర
దుకాణమో పెట్టుకొని జీవించున ట్లొడంబఱచిరావలెను.

బిల్వ : ఇంతియేకద! నీ యాజ్ఞ యిప్పుడే నిర్వర్తించెద రమ్ముపోదము.
(ఇద్దరు నిష్క్రమింతురు)

ఇది షష్ఠాంకము.

చింతామణి

సప్తమాంకము

రంగము—బిల్వమంగళుని సౌధము

రాధ : (విషాదముతోఁ గూర్చుండి ప్రవేశించి) అక్కటా! నా ప్రాణే శ్వరునకు నే నెంత పగదాన నైపోతిని.

సీ॥ వచ్చుటే కష్టమా – వనితను విడనాడి
వచ్చెనా ముండ్లపై – వలెనె నిలుచు,
చూచుటే కన్నెత్తి – చోద్యము నావంకఁ
జూచెనా నిప్పులు – సుడియఁజూచు
వినుటయే కల్ల నా – విజ్ఞాపనంబులు
వినియెనా చెవి పెడఁ – బెట్టినను !
పలుకుటే నోరెత్తి – భాగ్యంబు నాతోడ
బలికెనా నిష్ఠురో – క్తులనె పలుకు !

గీ॥ పుణ్యవశమున నాకెట్టి – పూజ్యుఁడైన
భర్త లభియించెనని గర్వ – పడితినిగాని
పతికిఁ జేదయి యిటు పగ – వంగవలసి
వచ్చునని యెంచనైతి స్వ – ప్నముననైన !

సీ॥ ఏతేరఁగనె లేచి – యెదురేగ మొగ మవ్వ
లకు ద్రిప్పి దారి తో – లంగిచనును
స్నానమునకు నుష్ణ – జలము తోర్పుచు నుండ
బోయి నూతికిఁ దోడి – పోసికొనును !
భుజియించుతఱి పీవ – బూని చెంతకు బోవ
మొద్దులా గేల నా – మోల ననును !
ఆకుఁజుట్టలు చేతి – కందీయ నులిమి మొ
గంబున గొట్టి ఛీ – కాకుపడును !

ఆ॥ మామగారి నరసి – మఱిపొం దనఁగ; నెడ
తెగని యాగ్రహంబు – తెచ్చికొనును!
భర్త చేత గడ్డి – పరకగా నిలు చూడఁ
బడెడు నాఁడుదాని – బ్రతుకు బ్రతుకె.

ఇంతకును ఆయన స్వేచ్ఛకు నే నేమేని యడ్డుపోయితినా?

సీ॥ వేళకు విచ్చేసి వేడి పదార్థముల్
సాపడి పోయినఁ జాలునంటి
దూరంబునుండియే దుము దుము లాడక
చనువుగాఁ బలికినఁ జాలు నంటి
నా పొత్తు రోసిన నా సపర్యల కైన
సమ్మతి యొసగినఁ జాలునంటి
పవలు రే లచ్చటఁ బనిగట్టుకొనియున్న
క్షణ మింట నిలిచినఁ జాలునంటి
కరము వేదనపడు తండ్రి గారికొక్క
సారి కనిపించి పోయినఁ జాలునంటి;
ఏమి ప్రారబ్ధమో కాని యింతపాటి
కేని నోచ నయితి! నింత యేహ్య నుయితి.

(నిట్టూర్పుతో) రెండుయామములు దాఁటినవి. ఆచెవి వడ యీ చెవికిఁ గొట్టుచున్నది. ఇంతవరకు భోజనమునకు రాలేదు. ఆయన భుజింపకముందు పచ్చి మంచినీరు నోటఁ బోసికొను నధికారము లేదుగదా? నా దురదృష్టమువల్ల నత్తగారు లేనేలేరు? ఉన్న మామగారైనఁ దిన్నఁగ లేక కుమారుని మీఁద బెంగచేత మంచముపట్టిరి. నాలుగు కాలముల పా టాయనయైనా బాగుండినసరి. కాని లేకున్న నాపాట్లడుగనా? ఎంతభాగ్యమున్న నేమి?

తెరలో: అమ్మా! అమ్మా! అయ్యగారు వచ్చుచున్నారు.

రాధ : (ఆప్యాయముతో ముందునకుఁ జూచి) అమ్మయ్యా! నిజమే. అదుగో! వచ్చుచున్నారు. నావిచారమాయనకుఁ బొడకట్టకుండ నవ్వుమొగముతోఁ బ్రవర్తింపవలెను. (అనిలేచి ఎదురేగును.)

బిల్వ : చరచరఁ బ్రవేశించును.

రాధ : (నవ్వుమొగముతో) నేడు చాలా ప్రొద్దుపోయినది.

బిల్వ : (చిరాకుతో) ఆసంగతి నాకుఁ దెలియును.

రాధ : స్నానమునకు నీళ్ళుతోరిపి సిద్ధముగా యుంచినాను.

బిల్వ : నాకీపూట స్నానము చేయుట కవకాశములేదు. చింతామణికిఁ దలనొప్పి వచ్చినది. శీఘ్రముగా బోవలెను.

రాధ : అయ్యో! పాప మాలాగునా !

బిల్వ : అబ్బా! అదంతయు జాలియే కావలయును. నిజముగా నీ యేడుపుచేతనే పాపము దానికి పదేపదే జబ్బుచేయుచున్నది.

రాధ : రామ! రామ! దాని నెన్నఁడైన బల్లెత్తుమాటాడితినా ?

బిల్వ : పయి కాడకున్న నేమి ? - నీకడుపులో నెంత కుళ్ళున్నదో నే నెఱుఁగనా! అదిక్రొత్తమేడలో గృహప్రవేశమగుచు,వచ్చి చూచిపోవలసినదని వర్తమాన మంపినది; రాఁగలిగితివా?

రాధ : ఇదియా నా యపరాధము! నాథా! మీ యాజ్ఞయైనచో దప్పనిసరి. కాని అది రమ్మనుటయు నేను బోవుటయునా ?

బిల్వ : ఏమి స్వాతియము! దానియాజ్ఞ నాయాజ్ఞ కాదేమి ?

రాధ : దురదృష్టమువల్ల నాకంత దూరాలోచన లేకపోయినది.

బిల్వ : (సాక్షేపముగా) ఏమిప్రాగల్భము ? (అని చరచర నడచును)

రాధ : (వెంబడించును.)

బిల్వ : (చటాలున వెనుకకుఁ దిరిగి) వంటయింట నీపని యేమియు లేదు! నీవిచ్చట నిలవవచ్చును! (అని నిష్క్రమించును.)

రాధ : (కన్నీటితో) ఇదిగో ? యిది - వరుస.

గీ॥ ఇట్టి ప్రాణేశుఁ డింక నా కెట్లు దక్కు !
ఈ విపత్తు నివారింప నెవరు దిక్కు !

లేరె వెలయాంధ్ర మరగని వారు ధరణి
ఏడనైనను జూతుమె యిట్టి సరణి.

మామగా రనునట్లు నామేనత్తయే ఈయన నీ స్థితికిఁ దెచ్చిన దేమో! కానిమ్మీపూఁట గాసింత తెంపు సహించిచూచెద.

బిల్వ: (చేతులు తుడుచుకొనుచుఁ బ్రవేశించును.)

రాధ: అప్పుడే భోజన మయినదా?

బిల్వ: (సాక్షేపముగా) నీకప్పుడేవలె యున్నదా కాఁబోలు!

రాధ: సరి, పోనిండు, దానికేమి, మీతోఁ గొంచెము మాటాడవలసియున్నది ఒక క్షణము కూర్చుందురా?

బిల్వ: ఈపూట శీఘ్రముగాఁ బోవలసియున్నదని చెప్పలేదా?

రాధ: చెప్పినారు గాని నా విజ్ఞప్తి వినువఱకు నేనీపూఁట మిమ్ములను వెళ్ళనీయఁ దలఁచుకొనలేదు. (అని యడ్డు చనును.)

బిల్వ: ఏమీ! పాకము చాల ముదిరినదే! అట్లయినఁ గానిమ్ము. అదేమో వినియే వెళ్ళెదను. (అని చదికిలఁబడును)

రాధ: (ఎదుట నిలుచుండి) ప్రాణేశ్వరా!

ఉ. హైందవ సుందరీమణు కాత్మవిం డె జగత్రయంబు; త
చ్ఛందన పంక శీతల విశాల దృగంచల దృష్టియే మహా
నకద రసప్రసారి యగు నాకము; లోకమునందు భర్తయే
యందనిమ్రావిపండయిన నక్కట! భార్యభరియింపఁగల్గునే?

బిల్వ: సరియేగాని చాలఁ బెద్దగాధ యెత్తుకొంటివి! నీచాటు భారతమంతయు వినుచుఁ గూరుచుండుటకు నాకుఁ దెలిపిలేదు. ముచ్చిమాడుమాటలలోఁ జెప్పగలిగితివా చెప్పుము. లేదా—

రాధ: సరి దానికేమి? సంగ్రహముగానే చెప్పెద,

సీ. అవనీధరాగ్రంబు లాకాశవీధిని
ప్రేముడి మీఱఁ జుంబించుచుండె
అల రవికిరణంబు లవనీతలంబును
గొసరి కొసరి ముద్దు గొనుచునుండె .

జలధర సముదాయములు బరస్పరమును
గ్రుచ్చి యక్కున నిడికొనుచునుండె
ఉదధి తరంగంబు లొకదాని నొక్కటి
కూర్మి, గౌగిటఁ జేర్చి కొనుచునుండె
గీ. నిట్టిచో భార్యలగు జీవితేశులట్టి
పరమ పావనమైన చుంబనముఁ దనివి
తీరు నాలింగనముఁ బ్రసాదింపకుంట
కంటె నన్యాయమింకను గలదె వేరె?

బిల్వ: ఇంతకు నీవు చెప్పదలచిన దిదియేనా? అవును. అన్యాయమే యిప్పటికి నన్యాయమే కాని, దానికిప్పుడు కటకటపడిన లాభము లేదు. నా హృదయము పరాధీనమై పోయినది.

రాధ: అదియే నేను ముఖ్యముగా నడుగఁదలచినది. ఎందువలనఁ బరాధీనమైనది? నేను గురూపి నగుటచేతనా! విద్యావిహీను రాలనగుటచేతనా? వినయ సంపత్తి లేనిదాన నగుటచేతనా?

బిల్వ: చాలుఁజాలు. అట్టి చదువకు; నీయందు లోపమున్నదని యెవరు ననలేదు! రంభకంటె చక్కనిదానవు. జాహ్నవి కంటెఁ పవిత్రురాలవు, భూమికంటె నోర్పుగలదానవు.

రాధ: అంత స్తోత్రపాఠ మెందులకుఁ గాని నాయందేదో లోప ముండవలెను, లేకున్న మీకింత యనాదరము కలుగదు.

బిల్వ: (నవ్వుచు) అట్లయిన నా లోపమేమో చెప్పమనెదవా! పెండ్లి పెండ్లాము వగుటయే నీ యందలి పెద్దలోపము. తెలిసినదా!

రాధ: (కన్నీటితో) ప్రాణేశ్వరా! పరితప్తహృదయనైయున్న నాతోఁ బరిహాసమెందులకు? మీ యనాదరమువలన నా హృదయము కుమిలిపోవుచున్నది. కులకాంత నిట్లు దుఃఖపెట్టుటకూడదు. మీ దర్శనమే నాకు దేవతా దర్శనము. మీ సాన్నిధ్యమేనాకు స్వర్గము. మీ యాదరమే నాకైశ్వర్యము. మీ ప్రేమయే నా ప్రపంచము నా జీవితము, నా చిత్తము, నా ప్రేమ నా దిక్కులు, నా సుఖము, నాయానందము, నాస్వర్గము, నా

దైనము మీరు నన్ను బ్రతికించుటగాని, చంపుటగాని, మీ చేతులో నున్నది. మీ రాదరింపనిచో నా జీవితమే వ్యర్థము. నా ప్రాణము లిప్పటికే కంఠగత మైనవి; మీ రుపేక్షించి నచో నింక నిలువవు. ఈ క్షణమునందు నా గుండె యెంత తీవ్ర ముగాఁ గొట్టుకొనుచున్నదో చూడుఁడు! మీ హృదయ మును నా హృదయమునకుఁ జేర్చి యదిమిపట్టని యెడల నాగుండె యెప్పుడో పటాలున బ్రద్దలగును.

బిల్వ: (లేచి) వెర్రిదానా! యేల వగచెదవు? మోహాంధకారము నన్నొక నల్లపూసను జేసివైచినది. పొంగుచున్న వ్యామోహ సముద్రమునందు నేనిపు డొక బిందువునై యున్నాను. వ్యసన ప్రవాహము నన్నెచ్చటికో నెట్టుకొని పోవుచున్నది. ఈ వరదలో నెందాకఁ గొట్టుకొని పోవుదునో నాకే తెలియ కున్నది. ప్రస్తుతమింతికంటె చెప్పవలసిన దేమియు లేదు. ఈ పరమార్థము మనసున నిడుకొని, నామీఁద నీక నాస విడిచిపెట్టుము. ఎవరో వచ్చుచున్నారు. నేనిఁక వెళ్ళెదను. (నని ద్వారము వంకకు నడచును.)

దామో: (ప్రవేశించి) ఓహో! బావగారే! బహుకాల దర్శనము!

బిల్వ: (నవ్వుచు) ఓరీ నీ పుట్టిమునఁగా! నీ వెదురైతి వేమి?

దామో: అట్లయిన, దుశ్శకునదోష నివారణార్థము నీతోఁ గొంత దూరము వచ్చెద నడువుము (అని వెంబడించును.)

బిల్వ: కొంత దూరమేమి చింతామణి యింటికి రమ్ము. మంచి తాంబూల మిప్పించెదను.

దామో: అమ్మయ్యో! దాని తాంబూలము దైవ మెఱుఁగును గాని నే నచటికి మాత్రము రాను.

బిల్వ: అదేమి!

దామో: ఏమా? అక్కడ వేశ్యమాత యుండును. వేశ్యమాత యన్నను వెర్రికుక్క యన్నను, నాకుఁ జాల భయము.

బిల్వ: (నవ్వి) శ్రీహరి యట్టిది గాదులే.

దామో: ఏమి! చింతామణి తల్లిపేరు శ్రీహరియా! వహ్వా! వహ్వా! వరాల కుప్పవంటి పేరోయి!

బిల్వ: అదెట్లు

దామో: శ్రీ యనగా నైశ్వర్యము కదా? హరి యనగా దానికి హరించునది యన్నమాట కదా? ఇక నేమి! యూరులోని నీవంటి యమాయకుల సిరియంతయు హరించు దాని కిది యెంత సార్థకనామము! దానికిఁ దోడు కూఁతునకు నరహరియని నామకరణము చేసియున్నచో నింకను రక్తిగా నుండెడిది?

బిల్వ: శ్రీహరిని నీవు చూచియున్నచో నిట్లనవు.

దామో: ఓయి దేవుడా! చూడ కేమి చూచినాను. ఒకసారి నేను నీకొఱకు వచ్చినసరి కది గుమ్మములో నిలుచుండి యున్నది. దాని ముఖమును చూడగానే వెనుక మాపాలములోఁ జచ్చి పోయిన వరుసు జ్ఞప్తికి వచ్చి, మీఁద ప్రాణములు మీఁదనే నిలిచిపోయినవి. ముచ్చెమటలు పట్టి బట్టలు తడిసిపోయినవి. ఆ పాటున మఱితిరిగిఁచూడక యదేపోకగ నింటికిఁ జక్క బోయితిని. కాని, యారాత్రి కన్నుమూసిన నొట్టు! రెప్ప వ్రాల్చితినా ఆదాటిజెంకతల, ఆవఱడు మొగము; ఆ గరిసి పోయిన కన్నులు ఆ నూగుమీసము; ఆ కప్పపళ్ళు; ఆ పొగ చూరిన పెదవులు: ఆ బొక్కిదవడలు, ఆ నక్కమెడ, ఆచింపి పావడి, ఆ గూడకట్టు, ఆ మెఱపుచూపిన మీఁగాళ్ళు; ఆ రవ కంతలు,ఆ నల్లమందుకాయ, ఆ యడపసంచి,ఆయారిపోయిన చుట్టపీకె, ఆ యూకుచెప్పులు, ఆ చేతికఱ్ఱ, ఆ నోటితుంపరులు, ఆ చొల్లు ఇవి కట్టెదుటఁ బ్రత్యక్షము.

బిల్వ: (పకపక నవ్వి) ఓరి నీవర్ణన కాల; యెంతదండకము చదివితివి పోనిమ్ము, దానిమాట కేమిగాని, చింతామణి చాల చక్కగాఁ జెప్పఁదగినది సుమా!

దామో: (సాక్షేపముగా) అలాగేమి! ఎందులో?

బిల్వ: మొదటిది చక్కదనములో.

దామో: ఆలాగునా? అట్లయిన నీ వింకను వెరటిదారినే యుంటి వన్నమాట! సానుల విషయమునఁ జక్కఁదన మనుమాట కర్థ మున్నదా? ఆ మొగమునందలి రంగుపూఁత, ఆ జడచుట్టులోని నాలుసవరము, ఆ కనుబొమ్మలమీఁద కాటుక, ఆ పెదవుల యందలి లత్తుక, ఆదపడమాటు తమ్ములము, ఆ పంద్రెండు పటకాలపావడ, ఆ జలతారువలువపైట, ఆజూలుజుబ్బా, ఆ తేర సొమ్ములు తీసి వేయించి, మా యావిడ కట్టుకొను మూని వాయనపు జీరవంటి దానిని కట్టించి, నిలువబెట్టి చూచితివా ఆ యందచందముల సంగతి యిప్పుడు తేలును.

బిల్వ: చింతామణిని జూచినచో నీ సిద్ధాంతము మార్చుకొందువు.

దామో: నీ కన్నులతోఁ జూచిన నీ వన్నట్లే కానచ్చును గాని మిత్రమా! దాని మాయలో నింత సులభముగ నెట్లు తగులు పడితివి?

బిల్వ: అది యేమాయయు నెఱుఁగను. ఏ పూర్వజన్మ సంబంధము చేతనో మాకిట్లొకరిమీఁద నొకరి కనురాగము గలిగినది.

దామో: గీ. ములగ మొక్కకుఁ జేవ, వేమునకుఁ దీపి
కటికివానికి జాలి, చిల్కలకుఁ బ్రేమ.
గులకరాతికి గ్రాంతి, బొగ్గునకుఁ దెలుపు,
పడపుగత్తెకు వలపు, విశ్వమునఁ గలవె?

అది గాక —

క. ఇల బోయీ కొక పతి, మం
గలి కొక తల, భృగమున కొకానొక పూవున్
గలుముల చెలి కొక తావున,
వెలవెలఁదుక కొక్క యాత్మవిభుఁడును సతమే.

బిల్వ: మిత్రమా! వేశ్యలపై నీకేదో కోపముండి యిట్లనుచున్నావు.

దామో: పోనిమ్ము, నామాట కేమి! నీ వన్నిగ్రంథములు చదివితివి కాదా? యే కవియైన వారకాంతలకు వలపున్నట్లు వ్రాసెనా?

బిల్వ: వారు వారకాంతల తత్త్వ మెఱుఁగరనియే నా నమ్మకము
దామో: ఓహోహో! ఏమినమ్మకము!

ఆ. భువి యెఱుంగనియది దివి యెఱుంగనియది
రవి యెఱుంగనియది కవి యెఱుంగు
అట్టి దీర్ఘదర్శులగు కవివరు లాట
పొలఁతి నెఱుఁగ లేకపోయి రొక్కొ!

బిల్వ: పోనిమ్ము, వేశ్యలలోమాత్రము యోగ్యురాండ్రుండకూడదా?
దామో: కుమ్మరావములో నిత్తడిముంతలును, వడపుఁగత్తెలలో బతి
వ్రతలును ముందుమాట -యేమోకాని ఇంతవఱకుఁబుట్టలేదు.

మ. జనుపాంథుండగుగాక! చోరుఁడును దుర్జాతుండునౌగాక! రో
గనికృష్టుండగుఁగాక! మద్యరతుఁడౌగా కన్నయాగాక! త
జ్జనకుండే యగుఁగాక! హేయ భయ లజ్జాలేశము ల్లేక రూ
కనె కామించి శరీర మమ్ముకొను భోగస్త్రీలకా యోగ్యతల్.

సీ. సంజపడంగానె జడ యల్లుకొని, కంపు
తొలుఁగ నీటను మేను తొలఁచివైచి
మొగమున మెఱు గద్ది ముంగురులం దిద్ది
కనుబొమ్మలకుఁ కాటుకను దగిల్చి
మాఱురైక ధరించి మారుపావడ తాల్చి,
నీటుగాఁ బలుచని పైట వైచి,
విడియంబు చేఁగొని వీథిగుమ్మము గాఁచి,
వచ్చిపోయెడివారి వంకఁ జూచి

గీ. "దండము! బొత్తిగా లేవు దర్శనాలు!
రండు! పెళ్ళిన నొ"ట్టని రంగు చేసి
రూకయో పోకయో చుట్టపీఁకయో గ
డింపకుండను వేశ్య నిద్రింపగలదె?

బిల్వ: ఓరి వాచాలుడా! దోమాడ కరణమువలె నేడు నావెంటఁ
బడితి వేమి! చాలు నిఁక వెనుకకు దయచేయుము!

దామో: మిత్రమా! యీ విషయమును గూర్చి నీతో ముచ్చటింప
వలెనని యెన్ని దినములనుండియో యెదురు చూచుచుండ,
నేఁటికి సమయము చిక్కినది పెక్కుమాటలేల?—

చ. కులసతి చింతఁ బొంద, జనకుండు నిరంతర మాత్మఁగుంద బం
ధుల వెతఁ జెంద, స్నేహితులు దుర్భరమాత్రపచేత డింద, వెం
దులు కపవర్గదూర మగు తుచ్ఛ సుఖంబున కీవిధంబుగా
బలి యగు! దింక నైన నిలుపట్టి మముం బరితోష పెట్టుమా!

బిల్వ: చెలికాఁడా! యెందుల కాయాసపడెదవు? నీమాట లేవియు
నా కిప్పుడు నిక్కముగాఁ జెవుల కెక్కవు.

ఆ. అంటుమామిడిపండు నారగించెడు తఱి
నుడు కటన్న నెవ్వఁ డూరకుండు?
జుంటె తేనె బ్రీతి జుత్రెడు వేళ ను
చ్ఛిష్ట మనిన రోఁత జెందు నెవడు?

కాబట్టి, నీ విఁక కంఠశోష పడక వెనుకకు వెళ్ళిపొమ్ము.
(అని యతనిని నెట్టి నిష్క్రమించును.)

దామో: ఔరా! గణికావిష మెంత గాఢమైనది!

గీ. సర్పవిషము నివారింపఁ జాలినట్టి
మంత్ర తంత్రౌషధంబులు మహిని గలవు;
వారనారీవిషంబు నివారణంబు
సలుపఁగల మందులేదు ముజ్జగములందు.

మఱియొక విశేషము!—

ఆ. పాముకాటువలనఁ బ్రాణముల్ మాత్రమే
పాయు; వేశ్యకాటు వలన జనుని
యశము, తెలివి, పుణ్య మైశ్వర్య మారోగ్య
మాయువును దుదంట పాయు నిజము.

(అని నిష్క్రమించును.)

చింతామణి

అష్టమాంకము

రంగము—వాసుదేవమూర్తిగారి గది.

(మంచమునఁ బడుకొని వాసుదేవమూర్తిగారును, సమీపమున భాగవత మొడిలో నిడుకొని కూర్చుండి రాధయు ప్రవేశింతురు.)

రాధ: (ధైర్యముతో) మరల మగత క్రమ్మినట్టున్నది! అన్నా! యెంతలో ముంచుకొని వచ్చినది. ఇదియంతయు కుమారుని మీఁద బెంగచేతనే కదా? సందియమేమి;

ఉ. తనయుఁడు సుంతయైనఁ జెడుదారిని బట్టి చరించుచున్న, నా
ర్జనమునఁ బేదయైన, కులసంకరుఁడైన, రుజాశరీరుఁడై
నను, వెడఁగైన గౌరవ వినాశకుఁడైన, విదేశగామియై
న, నెదఁ గృతఘ్నుఁడైన, మనంబునఁ దండ్రి సహింపగల్గునే?

(క్షణమూరకుండి) ఇరుగులేదు. పొరుగులేదు, కారడవిలోఁ గాపురము! ఆమీఁద నర్ధరాత్రము! ఆపైన తెంపులేనివర్షము!!! ఇప్పటికిఁ బది వర్తమానములు వెళ్ళినవి. యింతవరకాయన రాలేదు. ఈ రాత్రి యెట్లుగడచునో, యేమికానున్నదో తెలియదు! అదిగో మరలఁ దెలివి వచ్చినట్లున్నది!

వాసు: (ఆయాసముతో) ఊఁ! ఊఁ! అమ్మాయి!............ అబ్బాయి...రానేలేదుకద?

రాధ: వచ్చుచునే యుందురు. ఇప్పుడే ఇంకొకనిఁ గూడఁ బంపినాను, ఇంతలో నిందాఁకటి తరువాయి చదవనా?

వాసు: ఏమి తరువాయి? ఆఁ! అవును! చదువమ్మా! చదువు.

రాధ: (పుస్తకమెత్తి పఠించును.)

మ. సిరికిం జెప్పఁడు, శంఖచక్రయుగముం జేదోయి సంధింపఁ డే
పరివారంబును జీరఁ, డభ్రగపతిం బన్నింపఁ, డాకర్ణికాం

తర ధమ్మిల్లముఁ జక్కనొత్తఁడువినా దర్పోద్ధత శ్రీకుచో
పరిచేలాంచనమైన పీడము, గజ ప్రాణావనోత్సాహియై.

వాసు: ఓహోహో! ఏమి వాత్సల్యము! ఏమి ప్రేమ! అన్నా!
అబ్బాయి...కందులో...నఱపీసమైన లేకపోయినదికదా!

రాధ : అదిగో మాటలలోనే వచ్చినారు! (అని దిగ్గునలేచును.)

వాసు : ఏఁడీ! (అనిప్రేమతో సగములేచి ద్వారమువంక చూచి)
నాయనా! వచ్చితివా! తడిసితివి కాఁబోలు నేమి?

బిల్వ : నా తడుపున కేగాని; ఎందులకన్ని వర్తమానము లంపినారు?

వాసు : ఎందులకా? నాకీరాత్రి గడవదు. కాశీలోనైననుఁజావవలెను
కన్నకొడుకు చేతులోనైననుఁ జావవలెను... తెలిసినదా!
అందులకు!

బిల్వ : మీకేమియు భయములేదు. ఇంకను నూతేండ్లుబ్రతుకుదురు.

వాసు : ఎందులకు నీ భ్రష్టత్వము చివరంట జూచుటకా!

బిల్వ : మీ యపోహమే కాని, నే నేమియు భ్రష్టుడనుగాలేదు.

వాసు : అయ్యయ్యో! యింకేమి కావలెను నాయనా! కన్నతండ్రిని
గంటఁ జూచుటలేదు! చేసికొనిన యాలినిజెంతన రానిచ్చుట
లేదు! మాయముండ: ఆముండ యేమిమందుపెట్టినదో—

బిల్వ : అదిగో! ఆరంభించినారు. ఇందులకే నామొగము మీకింత
దూరమైపోయినది! నన్ను వేయియన్నను సరియేకాని దానిని
పల్లెత్తుమాట యన్నచో నేను సహింపలేను. దాని గుణము
మీరెఱుఁగరు. మీ శరీరస్థితి యెట్లున్నదియు వెంటనేవచ్చి
తెలుపవలసినదని యొట్టు పెట్టి నన్ను బంపినది.

రాధ : (తనలో) అయ్యో దేముడా! యీయన మరలనిప్పుడే దారి
పట్టుదురు కావలయును. కానిమ్ము పడవవాఁడు పడవదూరము
నకుఁ దీసికొని పోవునట్లు చేసెద (అనిపోయి మరలవచ్చును.)

వాసు : నాయనా! నేను దాని నన్నను, నిన్నన్నను రవంతసేపు తరువాత మీరెవరో! నే నెవఁడనో! అట్లు కూర్చుండి నా ప్రశ్నల కుత్తరమిమ్ము. సంవత్సరమునకు దినములెన్ని ?

బిల్వ : మూడువందల యఱువదియైదు.

వాసు : దినమునకు గంటలెన్ని ?

బిల్వ : దినమునకు గంట లిరువదినాల్గు; గంటకు నిముసము లరువది; నిముసమునకు క్షణికము లరువది. మరేమి చెప్పవలెను.

వాసు : అందలి యొక్కక్షణమునందైనా నీ జీవితమెట్లు కడచిపోవుచున్నదో యాలోచించితివా ?

బిల్వ : ఇప్పుడుమాటాడవలసిన ముఖ్యవిషయ మింతకంటెమరిలేదా?

వాసు : ఓరీమూర్ఖుఁడా! ఇదియంత యముఖ్యమయినదఁటరా! ఎంత కాలమిట్లు కన్నులు మూసికొని తిరిగెదవు ?

బిల్వ : సరికాని, నన్నుగూర్చి మీరట్టె శ్రమపడకుఁడు. నా మంచిచెడ్డలనుగూర్చి నాకు మీపాటి తెలియకపోలేదు? అదిగాక,

గీ॥ పక్కికందువు తెక్కలు - వడయువరకె
తల్లి తెక్కల నీడను - దారులాడు,
అట్లె జనుఁడును స్వాతంత్ర్య - మబ్బువరకె
తల్లిదండ్రుల చెప్పు చే - తల మెలంగు.

వాసు : ఆలాగేమి ! అవునవును ! పడుచుతనములో ప్రతిమానవుఁడును దండ్రికంటెఁ దానే యధికుఁ డనుకొనుట సహజమే ! తండ్రి చచ్చినవెనుక గాని తదాధిక్యత తెలియదు. సరికాని యొకసారి కన్నును విచ్చి యా సుగుణరాశివంక జూడుము ఎట్టి నిక్షేపము నెడమకాలఁ దన్నుచుంటివిరా ! ముల్లోకములు శోధించిన నిట్టి ముత్తెము లభించునఁటరా! సౌందర్యమునకా సాటిలేదు; ప్రవర్తనమునకా ప్రతిలేదు, విద్యకు వాణి; వివేకమునకు శర్వాణి, సన్నజాజిదండను సన్నెకంట నూరుచుంటివేమిరా !

రాధ : (చేతులు జోడించి) మామగారు ! నన్నుగూర్చి యాయన మనస్సు నొప్పింపకుఁడు. నా దినములు మంచివి కాక యాయ నకు నాయెడ నిట్టియనాదరము కలిగినది. మరల నాకు మంచి దినములు రాఁగానే యెప్పటివలె నాయనకే యనుగ్రహము రాగలదు.

వాసు : వింటివా, ఆ మధురవాక్కులు ! వింటివా ! అయ్యో అట్టి యిల్లాలిపైని నీకెట్లు ప్రేమ వట్టిపోయినదిరా !

బిల్వ : ఎందులకు వృథాకంఠశోష ? నూరుచెప్పుడు, వేయి చెప్పుడు చింతామణిమీఁదనుండి నా చిత్తమిక మరలదు.

వాసు : ఆఁ ! అంతియేనా ! అట్లయిన నందులకుఁ దగినఫల మనుభ వింతువు లెమ్ము నీ బుద్ధి మారదని నిశ్చయించుకొనియే, యావదైశ్వర్యమును కోడలిపేర నిదివరకే వ్రాసి యుంచి నాను. అమ్మాయి ! నన్నొకసారి మెల్లగా నా పెట్టెకడకుఁ దీసికొనిపొమ్ము !

రాధ : (మామగారి నవలకుఁ దీసికొనిపోయి, మరల నొంటిగా వచ్చి) ప్రాణేశ్వరా ! నా మామగారు నాకిచ్చిన సర్వస్వమును నేను మీకు సమర్పించుకొనుచున్నాను. ఇదిగో పత్రము (అని యిచ్చును.)

(తెరలో) హా ! కృష్ణా కురు !

రాధ : (ఉలికిపడి చూచి) అయ్యో! అయ్యో! మామగారు మనలను విడిచి పోవుచున్నారు. (అని వడిగా నిష్క్రమించును)

బిల్వ : (చూచి) హా! తండ్రీ (అనిమూర్ఛిల్లిమరలలేచి) తండ్రీ! తండ్రీ!

ఉ. పిన్నటఁనాఁడె తల్లి నను - వీడి దినంబున కేఁ బ్రేముడిన్
గన్నులలోనఁ బెట్టుకొనిఁ - కష్టములెల్ల సహించి, పెంచి సం
పన్నునిఁ జేసి తన్నిట న - భాగ్యుని నన్నిక నీ ఋణంబు నే
నెన్నఁటికైన నొక్కలవ - మేనియుఁ దీర్చుకొనంగ నేర్తునే !

రాధ : (కన్నీటితో ప్రవేశించి) ప్రాణేశ్వరా! యోర్చుకొండు.

బిల్వ : అయ్యో! యిఁక నెక్కడి యోర్పు !

చ॥ తన యభివృద్ధికోసము స - దా పలవించెడు వాఁడుతండ్రి; యే
పును దనమేలు గన్గొనిప్ర -మోదము నొందెడువాఁడుతండ్రి యె
య్యెన దన కీడుచూచి హృ- దయంబు గుందెడువాడుతండ్రి; హా
జనకుఁడు లేని జన్మ మొక - జన్మమె యన్యులింకెంద రుండినన్.

రాధ : అది నిజమే కాని-

ఉ॥ పోయినవారికై దిగులు - పొందుట వెఱ్ఱితనంబు; బుద్బుద
ప్రాయము లీశరీరములు, - పాయుట నైజగుణంబు వీనికిన్
పోయిరి సప్తసంయములు - పోయిరి షోడచక్రవర్తులుం
బోయిరి రామకృష్ణు, లిఁక బోనక యుండఁగ నేర్తురేయొరుల్ !

బిల్వ : (కన్నులు తుడుచుకొనుచు) కటకటా! యీ మహానుభావుఁ
డింతలోనే యిట్లగునని యించుకయు నెరుఁగనైతినిగదా !

(తెరలోఁ బెద్ద చప్పుడు)

బిల్వ : (ఉలికిపడి లేచి) అదేమి ?

రాధ : మఱేమియు లేదు. ఎచటనో పిడుగు పడినది.

బిల్వ : (ఆందోళనము) అమ్మయ్యో! పిడుగే! చింతామణికిఁ బిడు
గన్న తగని భయముకదా! (అని ద్వారము వంకకు నడచును)

రాధ : (వెంబడించి) ప్రాణేశ్వరా! యెక్కడి కెక్కడికి ?

బిల్వ : (ఆగకయే) ఇప్పుడిచట నాపని యేమియు లేదు. తెల్లవారఁ
గనే వచ్చెదను. (అని నడచును)

రాధ : ఆఁ! ఆఁ! ధర్మముకాదు. ధర్మముకాదు. (అని చేయి చేయి
పట్టుకొని ఈ శవజాగరము నేనొంటిగాఁ జేయఁగలనా ?

బిల్వ : ఇప్పుడు నన్నాపవలదు. చింతామణి కంటఁ బడినఁ గాని
నా చిత్తము కుదుట పడదు (అని విడిపించుకొని నిష్క్ర
మించును.)

రాధ : (తొమ్ము బాదుకొనుచు) అయ్యో! అయ్యో! యెంతనిర్దయ,
యెంత నిరాదరము! హా పరమేశ్వరా! యిప్పుడునాకు దిక్కె
వరు, మొక్కెవరు ? తోడెవరు ? నీడెవరు? ఓసి దురాత్మస్థ
రాలా! నాబ్రతుకు పదటఁ గలుపునకు, నా కాపురము గంగ

పాలు సేయుటకు నీ వెక్కడనుండి దాపురమయితివే! ఓ జగ
దీశ్వరా! సంసార వృక్షముల కీ వేరుపురుగుల నెందుకొరకు
సృజించితివి? వివేక కల్పలతల కీవిచ్ఛుకత్తుల నెందులకు గల్పిం
చితివి? ఓ భరతఖండమా! యే దేశమునకు లేని ఈ నిర్భాగ్య
సంతానము నీ కెట్లు సంప్రాప్తమయినది? అరుంధతీ, అన
సూయాదుల వంటివారు పుట్టిన నీ పవిత్ర గర్భమునందీ
యుమ్మెత్త విత్తనము లెచ్చటినుండి వచ్చి పడినవి? ఓ దేశ
బాంధవులారా! మీరేమి చేయుచున్నారు? ఓ ప్రజానాయకు
లారా! మీ రెచ్చట నిద్రపోవుచున్నారు? ఎన్ని సంసారములు
కూలిపోవుచున్నవో మీకుఁ గానిపించుటలేదా? ఎందరు కుల
కాంతలు భర్తల ముఖములకు మొగమువాచి విలపించు
చున్నారో మీకు వినుపించుటలేదా? ఈ మహామారులను
మారణము సేయరేమి? ఈ ప్రత్యక్ష పిశాచములను పట్టి
పల్లార్పరేమి! ఈ కప్పకూఁత పాములను గసిమసంగరేమి?
ఈ వెన్నమాటు విషఘుటికలకు విఱుగుడు చూడరేమి? ఓ
జగదీశ్వరా! మా దేశము గొడ్డుపోయినది! మా భరతమాత
యిపుడు మగబిడ్డలం గనుటలేదు! పవిత్రములైన దేవాలయ
ములలో, పరిశుద్ధములైన వివాహ మందిరములలో—ఆ పాప
రాసులను, ఆ యెంగిలి మంగలములను, ఆ రోగపంజరము
లను, నెదుట నిడుకొని; వారి బూతుపాటలకు, వారి బుగ్గ
పోటులకు పరవశులై పళ్ళిగిలించి పదులు వందలు
సమర్పించువారి నీచవృత్తిని నివారింతురనుట కల్ల. నీవేయొక
సారి మావంకఁ గన్నెత్తి చూడుము! మావలెనె వారినింగూడ
వివాహితలం జేసి మా దుఃఖములను, వారి దుర్వ్యసనమునుగూడ
తొలగింపుము. (ఉన్మాదముతో) హా! హా! హా! హా! నే
నెక్కడికో పోవుచున్నాను! నామీఁదఁ బూలవాన గురియు
చున్నది? నా ప్రాణేశ్వరుఁడేడీ? (స్మృతితో) అన్నట్టు పాపాత్ము
రాలను, పడవ లేకుండఁ జేసితినిగదా! అమ్మయ్యో! నానాథుఁ

డేమయిపోయినాడో!(మరల నున్మాదముతోఁ బైకిఁజూచుచు) ఎవరు చెపుమా నన్నుఁ బిలచుచున్నారు! అరుగో! మామ గారు! అంబరవీధిని బుష్పకారూఢులై యరుగుచున్నారు! ఏమి? నన్నుఁగూడ రమ్మనుచున్నారా? ఇదిగో వచ్చుచున్నాను! ఒకసారి నా హృదయేశ్వరుని పాదారవిందములను సందర్శించి యిప్పుడే వచ్చెద!

(అని నిష్క్రమించును)

ఇది యష్టమాంకము

చింతామణి

నవమాంకము

రంగము—చింతామణి నూతన సౌధము

(మంచమునఁ బండుకొని చింతామణియుఁ
గ్రింద పడుకపయిఁ గూర్చుంచి చిత్రయుఁ బ్రవేశింతురు.)

చిత్ర: అక్కయ్యా! యీాప్రొద్దు గుళ్ళో మేళఁ వెందుకనీ?

చింతా: నేఁడు కృష్ణాష్టమి కాఁదటే?

చిత్ర: అంటే?

చింతా: శ్రీకృష్ణుని జన్మదినమన్నమాట.

చిత్ర: గొల్లకృష్ణుడు కాక యీాయనింకోడా?

చింతా: (నవ్వి) గొల్లకృష్ణుని నీవెఱుఁగుదువు కాఁబోలు నేమి?

చిత్ర: యరక్కేమీా? గొల్లోళ్ళ సీర్లెత్తికెల్లినోఁడేగా?

చింతా: తప్పు! తప్పు! అట్లనగూడదు, ఆయన చాల గొప్పవాడు.

చిత్ర : అంత గొప్పవాఁడైతే మఱి – మనయింటికి రాలేదేఁవీ ?

చింతా : వెఱ్ఱిముండా! ఆయన మనవంటివాండ్ర యిండ్లకువచ్చునా?

చిత్ర : అదేఁ నక్కయ్యా! నీకంటె నక్కన సానెక్కడుంది ?

చింతా: (వినకతనలో) ఆమహాత్ముని పాదారవిందములు సోఁకినచోట గఱికపోచగానైన పుట్టక ఈపాదుకులములో నేనేలపుట్టవలెను?

సీ. కడఁగి యావైకుంఠుఁ – గడుపున గనఁగ దే
వకి యాచరించిన – వ్రతములేమొ
పేర్మి నమ్మహనీయుఁ – బెంచి ముద్దాడ య
శోద కావించిన – సుకృతమేమొ !
అలరు చయ్యనఘుతో – నాటలాడఁగ గోప
పుత్రులొనర్చిన – పుణ్యమేమొ !
చెలఁగి యా లోకేశు – చెట్టబట్టగ రుక్మి
ణీదేవి పూనిన – నీమమేమొ !

ఆ. అలమల చరితుఁడైన – యా వేదవేద్యుని
బాంధవంబు, మైత్రి – పాలనంబె
బడయుకొరకు మున్ను – పాండురాట్సూనులు
తద్దసలిపినట్టి – తపసుదేమొ !

(అని చింతించుచు నిద్రించును)

చిత్ర : అక్కయ్యకు నిద్దరట్టింది! నేనుకూడ కాలుమీద కాలేసుకుని కమ్మగా తొంగుంటాను ! (అని అట్లుచేయును,)

కృష్ణు : (ప్రవేశించి) ఆద్యంతములుకాని, ఆకారముకాని లేక-అగోచరుఁడనై, అగమ్యుఁడనై చరాచర కోటులతో ననంతకోటి బ్రహ్మాండములను సృజించి పాలించుచున్న నాకు నాబిడ్డలు దేవుఁడనియు, భగవంతుఁ డనియుఁ, శివుఁ డనియుఁ, విష్ణువనియు, రాముఁ డనియుఁ, గృష్ణుఁ డనియు, అల్లా అనియు, గాడ్డనియు నామము లుంచి యానందించు చున్నారు. ఎరికిని దెలియరా, తెలిసికొనుట కవకాశ మొసఁగక ధాఁగుడు

మూాత లాడు నన్ను నాబిడ్డ లింతవఱకైనఁ గనిపెట్టఁ గలిగి నందులకు సంతోషము !

అస్మత్కృతములైన అనంతకోటి బ్రహ్మాండములలో అను క్షణము బనిచేయుచున్నాను. ప్రతిపరమాణువును గదల్చు చుందును; ప్రతి మొగ్గకు రంగులిడుచుందును; ప్రతి లతను ప్రాకించుచుందును; ప్రతిచెట్టును నిగుడ్చుచుందును; ప్రతి పురుగును నడిపించుచుందును, ప్రతిప్రాణిచేతను బనిసేయించు చున్నాను, ప్రతిజీవినిఁ బోషించుచున్నాను. నీటిలోని చేఁప కును మంటిలోని యెఱ్ఱకును, రాతిలోని కప్పకును, బొరియ లోని చీమకును, చూరులోని యెలుకకునుగూడ నేనునిరంతర మాహ్లాత మొసఁగుచున్నాను. కాని; మానవుఁ డిది యెల్ల గనులారఁ జూచుచుండియుఁ దనపొట్టయొక్క భారము తనపై నిడుకొని, దానికొఱకుఁ బడరాని బాములు వడును.

నా చిన్నిబిడ్డలగు మానవులకొఱకు నేను జేయని సదుపా యములేదు. ఈ నదులన్నియు వారిజీవనముకొఱకుఁ గల్పించి నాను. ఈ సూర్యుని వారి వెలుగునకై సృష్టించినాను. ఈ చీకటిని వారి విశ్రాంతికై నిర్మించినాను. ఎప్పుడెద్ది యవస రమో యది ప్రసాదించుచుందును; ఎప్పుడెవ్వ రవసరమో వారిని బంపుచుందును ! నా సామ్రాజ్యమునందు ఆనందమె కాని దుఃఖములేదు ! నేనేమిచేసినను నాబిడ్డల మేలుకొఱకే గాని కీడుకొఱకుఁగాదు. ఇచ్చుటయుఁ బుచ్చుకొనుటయు, నవ్వించుటయు, నేడిపించుటయు, పంపుటయుఁ రప్పించు కొనుటయు నా విలాసములు. ఇచ్చుటకే పుచ్చుకొందును. నవ్వించుటకే యేడిపింతును. ఉన్నతస్థాన మొసగుటకే రప్పించుకొందును.

కాని భూమియందలి జీవరాసు లన్నిటిలో మానవులు చాల విపరీత స్థితిలోనున్నారు. మానవుల యభివృద్ధికొరకు

నేను వారి కధికజ్ఞానమును ప్రసాదించియున్నాను. కాని చంటిపిల్లవానిచేతికిఁ గత్తియిచ్చినచో వాడు దానితో దన చేతినే కోసికొనునట్లు మానవులు తమజ్ఞానముచేతఁ దమ్మో వధించుకొనుచున్నారు. మృగములు తమ మేతఁ దా మార్జించుకొనగల్గినతోడనే తల్లిని మఱచిపోవునట్లు మానవులు కడుపు నిండినచోఁ దంౘడినగు నన్ను మరచుచున్నారు. సకలసౌఖ్యములకు మూలమగు తృప్తికి మానవ హృదయము నందుఁ జోటు లేకపోవుచున్నది. వారికి భుజించుటకు షడ్రసోపేతములైన బహుపదార్థములు గావలయును. కట్టుటకు వెలగల చీనచీనాంబరములు కావలయును. ధరించుటకు రత్నభూషణములు కావలయును. నివసించుటకు దివ్యసౌధములు కావలయును. పఱుండుటకు హంసతూలికాతల్పంబులు కావలయును. ఎక్కుటకు యంత్రరథములు కావలయును. అధికారమునకు పదవులు కావలయును. ఆడంబరమునకు బిరుదములు కావలయును. వీని నన్నింటిని బ్రసాదించినను విశ్వాసము సున్న, తృప్తిశూన్యము. వారి మితిలేని వాంఛలు. వారి రాగద్వేషములు, వారి పరస్పరాసూయలు, చూచి నేను మిగుల లజ్జపడుచుందును. కోటి కొంగ లొక చెట్టుమీఁద నివసించును. కాని యిరువురు మానవు లొక ఇంటవశింపలేరు. ఒక కాకికి విపత్తువచ్చినదో కోటికాకులు మూగును. కాని పొరిగింటివాఁడు చచ్చిననుఁ మానవుఁడు తొంగి చూడఁడు. ఒక నూకగింజ కంటఁ బడిన చీమ కోటిచీమలను బిలుచును. కాని, మానవుఁడు తన కడఁ గోటి రూకలున్నను దాను దినఁడు పరులకు పెట్టడు. లతలు; వృక్షములు; క్రిములు; కీటకములుఁగూడ నేదో విధముగా లోకముల కుపకరించుచున్నవి. మానవుఁ డన్నిటిని దనయుపయోగము లోనికి దెచ్చుకొనుచుఁ దానుమాత్ర ముపయోగము లేనివాఁడగు

చున్నాఁడు; ఇవి యన్నియుఁ జూచి, యొక్కొక్కప్పుడు నేను వీరి నేల సృజించితినా యని కించబడుచుందును.

అట్లయ్యు వారియందలి ప్రేమచే నన్ను వా రేరూపమున భావించినను బ్రసన్నుఁడ నగుదును. ఎన్ని యపరాధము లొనర్చిన నొక్క సుగుణ మున్నచోఁ జేపట్టుదును. ఎన్ని దోషములు సలిపిన నొక్కసారి త్రికరణశుద్ధిగ పశ్చాత్తాప పడినచో మన్నింతును. నాబిడ్డ పశ్చాత్తాప పడినదినమే నాకు పండుగదినము. పీనులు నావంకకు వచ్చినవారి కుపదేశింతును. కన్నులు నావంకకుఁ దెఱచినవారికిఁ గానిపింతును. కాని నాపై పాపమిడి కల్లలాడు కలుషమతులను "దేవుని యెదుట" నన్నె నోటనె తెగబొంకు తెంపరులనుజూచిమాత్రముసహింపజాలను.

సమస్త సద్గుణ సంపన్నురాలగు రాధ నా యనుగ్రహమును బడయుటలో నాశ్చర్యములేదు. ఈ చింతామణియెంత చెడుదారిఁబట్టి చరించినను హృదయమునందు దయాబీజము, భక్తిలవము, పశ్చాత్తాపలేశము. పీనింగలిగి నాప్రేమకు పాత్రురాలైనది. ఆమీఁద నిప్పుడు శ్రీకృష్ణునిగుండ నన్ను భావనచేసి తన్మయచిత్తముతో నిదురించినది. అందువలనఁ గృష్ణరూపముననే స్వప్నమున సాక్షాత్కరించి ప్రబోధింపవచ్చితినిగదా? ఈ బిడ్డవలన బిల్వమంగళుఁడుకూడ ప్రబోధము పడయుఁగాక! ఈ ఇరువురి చరిత్ర మనేకుల కాదర్శ మగుగాక! (అని తిరోహితుఁడగును.)

చింతా: కృష్ణా! కృష్ణా! పోకుము! పోకుము! (అనిదిగ్గునలేచి)

శా. మానుల్సంతతముం భజింపఁ గనిపింపబోని నీవెట్టులో
రానే వచ్చితి మద్గృహంబునకు; ధర్మంబే చన న్వచ్చి? నీ
దాన న్నిక్కము రమ్ము! రమ్ము! చనకే దాసింగటాక్షింపు బ్ర
హ్మానందం బిడె నీదు దర్శనము కృష్ణా! దేవకీనందనా!

(అని చంగున మంచము దిగి ముందునకు నడచును.)

చిత్ర : (ఉలికిపడి లేచి) యేంటక్కయ్యా ! యేంటి.

చింతా : (వినుపించుకొనకయే) కృష్ణా ! కృష్ణా ! అనుగ్రహింపుము!

ఉ॥ పాపిని, భ్రష్టురాల, నతి - బానిసనై బహునీచవృత్తిలో
రేపులు మాపులుం బడి చ - రించిన మాటయెనిక్క; మింక నా
పాపపు దారి త్రొక్కను భ - వచ్చరణాబ్జయుగంబు సాక్షిగా!
నాపయిఁ బ్రేమనిల్పి యదు - నందన కృష్ణ ! తరింపఁ జేయవే!

(అనుచు వెఱ్ఱిదానివలెఁ బరిభ్రమించును)

చిత్ర : ఓయమ్మల్లో ! మాయక్కయ్యకు మతోయింది! (అనిసమీపించి పట్టుకొని) యేంటక్కయ్యా ! యేంటది ?

చింతా : చిత్రా ! ఆ మహానుభావుడు గోపాలకృష్ణుడే ! అయ్యో యింతలో నేమయ్యెనే ?

చిత్ర : మనయింటికి రాందేనా వస్తే కనపడట్టమ్మా ?

చింతా : వచ్చినాడే ! ఇప్పుడు కాఁదటే నేను గనులారఁజూలితిని !

ఉ॥ నల్లని మేనితోడఁ, జిరు - నవ్వులు పర్వులిడం గడు న్విరా
జిల్లెడు మోముతోడఁ, గృప - చిందెడు కన్గవతోడ నందమౌ
పిల్లనగ్రోవితోడఁ, శిఖి పింఛకలాపముతోడ, నారయొడల్
జల్లుమనంగ వచ్చి కృప - సంధిల నవ్వుచు నిల్చె ముందటన్.

చిత్ర : నిల్చి ?

చింతా : యిట్లానతిచ్చెను—

చ॥ కులసతులెల్ల నవ్వ, బుధ - కోటులు దవ్వుల కేఁగి నిల్వ నీ
చుల నయితమ్ము, జుల్కనగఁ-జూచుచునోసి!యటంచుబిల్వ నెం
డులకిటు పొట్టకోసమయి - తుచ్ఛపువృత్తి మెలంగఁజూతునో
చెలువ ననున్ భజింపు మెదఁ-బేరును నీకు శుభంబుమత్కృపన్.

చిత్ర : అబ్బా యెంతమాటన్నాఁడు !

చింతా : అయ్యో ! ఆయన యన్నమాటలో నసత్యమేమున్నదే !

ఉ॥ గాడిద కెత్తుకెత్తు; శున - కంబున కీడనఁ దగ్గవారిముం
దాడిరొ, పాడిరో, జగడ-మాడిరొ, వేడిరొ, లేక నవ్విరో

యేడిచియో, కఱంచి కల - దెల్లను గుంజెడు పాపవృత్తిలో
నీడును జోడును లేక చరి - యించితి జేనెడు పొట్టకోసమై.
చిత్ర : అయితే యేపి ?
చింతా : అయ్యో యేమని యడిగెదవా ?
ఉ॥ ఎందరు నాకతాన భుజి - యింపగఁ గూడును, గట్టబట్ట లే
కందును నిండు జోగులయి - యల్లలనాడుచు నున్నవారలో !
ఎందరు మందయానలు ని - జేసులకోపను రాత్రియు బవల్
కుంగి కృశించి ప్రాణములు - గోల్పడిరో ! వచియింప శక్యమే !
అదిగాక-
సీ॥ లజ్జయే స్త్రీల క - లంకార మనుమాట
కలనైనఁ దలపక - మెలఁగినాను
మానాభిమానముల్ - మంటను గలిపి, పై
కము ప్రాణవిభుడుగాఁ - గడిపినాను !
పదిమందిలో బుగ్గ - పైని వ్రేలిడికొని
యలయక తైతక్క - లాడినాను
ఎట్టిహీనుండైన - నేవగించుకొనక
యుచ్ఛిష్టమునకు నో - రొగ్గినాడు !
తే॥ చంక మొగబిడ్డ నిడుకొని - జంకులేక
యాఁచు బిడ్డని దీపము - లార్పినాను !
పుణ్యపాపంబులను మాట - పూర్తిగాను
మఱచియున్నాను ! నా మేను - మాసిపోను !
చిత్ర : (వినుట నభినయించి) యెవరో తలుపు తట్టుచున్నారు.
చింతా : శ్రీకృష్ణభగవానుఁడేమో చూడు ! చూడు !
చిత్ర : (తలుపు తెరచి) బావయ్యాగారమ్మా!
బిల్వ : (తడిబట్టలతో ప్రవేశించును.)
చింతా : అయ్యయ్యో! అదేమి ! అట్లు తడిసినారు?
బిల్వ : నా తడపున కేమిగాని యిందాక పిడుగుపడినప్పుడు నీవు
జడిసికొనలేదుకద ?

చింతా: ఈశంకచేతఁ దండ్రిగారిని విడిచి చక్కవచ్చినారా యేమి?
బిల్వ: నేను విడిచి రాలేదు. ఆయనయే నన్ను విడిచి దివి చేరినారు.
చింతా: (శ్రీ)రామ! (అని చెవులు మూసికొని క్షణమూరకుండి)
అట్లయిన నట్టిస్థితిలో నిచ్చటి కెందులకు వచ్చినారు?
బిల్వ: నిజము చెప్పమనెదవా? నిన్ను విడిచి యుండలేక!
చింతా: హా! ఎంతఘోరము!

ఆ. ఇంటఁ దండ్రి చచ్చె! పేరడ్డముగనుండెఁ
గాలివాన! యంధకార సమయ
మాలి నొంటి విడిచి యరుదెంచె వేశ్యకై
యింత ఘోరకలి యిఁకేమి గలదు!

(అని యతనివంక నట్టెచూచి) ఆ నెత్తుటి మఱకలేమి!

బిల్వ: (చూచుకొని) అవునవును! ఈ గాయము లేని నెత్తురేడదో!
చింతా: (క్షణమాలోచించి) అన్నట్లు ప్రాకార ద్వారము మూసి
యున్నది కదా? ఆవలనుండి మీరు లోపలి కెట్లు రాఁగలగితిరి?
బిల్వ: మనసుండిన మార్గము లేకుండునా? వెలుపలినుండి పిలిచిన
మీకు వినఁ బడదని గోడ దాఁటుటకు నిశ్చయించు కొని
యాధారము నిమిత్తము మల్లెపందిరి యుండు చోటుకుఁ
బోయి గోడమీఁది నుండి వెలుపలకు దిగు తీఁగెలకొఱకుఁ
తడవులాడ నదృష్టవశమున త్రాడొకటి చేతికందినది. దాని
నాధారము చేసికొని లోపలికి దిగితిని. కాని, యది త్రాటి
వలెఁ గటుకుగా లేక మృదువుగా నున్నట్లిప్పుడు స్ఫురణకు
వచ్చుచున్నది.

చింతా: ఆలాగునా? అట్లయిన నదేమో చూచి వత్తము రండు.
(అని లాంతరు చేఁగొని నడచును.)
బిల్వ: (వెంబడించును.)
చింతా: (పూర్వోక్తస్థలమునకుఁ బోయి నిలిచి, దివ్వెపైకెత్తి చూచి
నుదరిపాటుతో) అమ్మయ్యో! త్రాడు కాదు!

హాము! అదిగో! దానిపట్టు విచ్చి రక్తము కాఱుచున్నది! మీమొదట నెత్తుటిమరకలు దానివే! అన్నా యెంతసాహసము చేసినారు.

బిల్వ: దీనికేమి! యిది తెలియక చేసిన సాహసము. తెలిసి చేసిన సాహస మొకటి కలదు.

చింతా: అదేమి?

బిల్వ: ఏటియొడ్డునకు వచ్చుసరికి పడవ లేక పోయినది. ఈదుట కేమయిన నాధారము దొరుకునాయని నేటిదరినే వెదకుచు రాఁగా నొకచోట నొక శవము కాలికిఁ దగిలినది. దానిని దెప్పగాఁ జేసికొని, యేరీది యీవలియొడ్డు చేరితిని.

చింతా: ఇంత విపరీత ముండునా! నేను నమ్మఁజాలను.

బిల్వ: దానిని జలచరములపాలు సేయుట కిష్టములేక దరిని జేర్చి యొ వచ్చితిని. నీసందేహము తీర్చెదరమ్ము. (అని చింతామణిని గొంచె మవ్వలకుఁ దోడుకొనిపోయి) అదిగో! అటుచూడుము.

చింతా: (దివ్వె వెలుగునఁ జూచి) అమ్మయ్యో! నిజమే! స్త్రీశవము!

బిల్వ: (ఘూచి, సందేహముతో) ఏదేదీ! - దీప మింకొక సారి యటు త్రిన్నగాఁ జూపు! (అని పరిశీలించుచుఁ గొంచెము ముందున కేగి) హా! పరమేశ్వరా! (అని మూర్ఛిల్లును)

చింతా: అయ్యో! అయ్యో! అట్లు మూర్ఛిల్లితి వేమి! (ననియాందో ళనముతో సమీపించి లేవనెత్తి) మహాభాగ! యేమిది?

బిల్వ: (శోకముతో) అయ్యో! యిం కేమున్నది! భగవంతుడీరాత్రి నాకొఱకుఁ గష్టద్వారము తెరచినాఁడు.

ఉ. తాలిమి భూమికీడయిన దాని, వివేకమున న్మదాలసం
బోలినదాని, శీలమునఁ బుట్టినయింటికి మెట్టినింటికిన్
మేలు ఘటించుదాని, ననుమించిన భక్తి భజించుదాని, ని
ల్లాలిని జంపివైచితి! నిరాదరణంబను దుర్విషంబునన్,

చింతా: ఏమీ! యీమె రాధయా! అయ్యో! అయ్యో! యీమె కిట్టి దుర్మరణ మెట్లు సంప్రాప్తమయినది!

బిల్వ : ఒంటిగాఁ దన్ను విడిచి బోవలదని యొక్కపెట్టున గోలపెట్టు చుండ నేను వినిపించుకొనక చక్కవచ్చితిని. పిదప నన్ను వెదకుచు నావెనుకనె వచ్చియుండును. చీకటిలో నన్ను గను గొనఁజాలక గుండె వ్రీలి యీ దృశావస్థం బొందియుండును.

చింతా : ఆహా! యేమి యిల్లాలు!

గీ. బ్రతికియున్నంతవరకును - భర్తృసేవ
సలుపఁగలిగినవా రుంద్రు - చాలమంది,
చచ్చియింగూడ భర్తకీ - సరణి సేవ
యొనరుంపజాలు సతు లిల - నుండఁబోరు.

సరికాని-యిట్టి యిల్లాలి నొంటిగా శవజాగరణము సేయు మని విడిచివచ్చుటకు మీ మనసెట్లొప్పినది? ఈమె దుర్మ రణమువలన మీకు సంప్రాప్తిమగు ఘోరపాతకమును మీ రెన్ని జన్మములెత్తి తీర్చుకొనగలరు?

బిల్వ : ఇది యక్రమమే కాని - యిందు నాదోష మంతగాలేదు, నీయందలి యనురాగము అన్యాలోచన లేకుండఁజేసి యీ విధముగా నన్నీడ్చుకొనివచ్చినది.

చింతా : మహాభాగా! మీరు పండితులుకదా? యీ యెంగిలి కూటిపై మీకింత యనురాగము కూడునా?

బిల్వ : ఎంగిలికూడా? ఏమిది - యెన్నఁడులేనిది- నీ నోటిగుండ నేఁడిట్టి విపరీతవాక్కులు విననచ్చుచున్నవి!

చింతా : అయ్యో! ఇందు విపరీత మేమున్నది?

సీ. పల్లవులెల్ల రేప - నఘలుఁ దిరుగాడు
సంగడి రొక్కంపు - చాన మేను
విటులెల్ల నమలిన - పీడియు ముమిసెడు
పీకుదాను పడపు - వెలఁదినోరు
జారులెల్ల నోట - సంధించు నెంగిలి
కల్లుపాయు గడన - కత్తె మోవి

కాముకు లెల్లఁ చ - క్కఁగ విశ్రమించు స
త్రంపుఁజావడి సాని - దాని యురము
తే. అనిశము భుజంగవక్తృల - హస్తములను
వెలయు మంగలియద్దంబు - వేశ్యమనసు
అట్టి యుచ్ఛిష్టరాసి పై - నట్టి యూర
కుక్కఁ కతికిన కూటిపైఁ - గూర్మి తగునె.

బిల్వ : నీ యభిప్రాయము నాకిప్పుడు బోధపడినది, కాని, నీ కెల్ల వేశ్యలవంటిదానవు కావని నాయూహ.

చింతా : తనసానిపట్లఁ బ్రతి విటునకు నిదేయూహ ఆ దురోహమే మీకన్నులకునుకూడఁ గప్పివైచినది కాని నాయం దాధిక్య మేమియు లేదు.

బిల్వ : అట్లయిన, నా కన్నులను గప్పివైచినది జగన్మోహనకరమైన నీ సౌందర్యము కాని- నా దురోహము కాదు.

చింతా : ఆలాగుననా? మంచిది!- నే నిప్పుడే వచ్చెద మీరిచ్చటనే కూర్చుండుడు! (అని దీప మచ్చటనుంచి నిష్క్రమించును.)

బిల్వ : (పశ్చాత్తాపముతో) ఔను! దాని పల్కులలో నసందర్భ మే మున్నది! ఇప్పటికి నే నెన్నవవాఁడనో! పరమేశ్వరా!

గీ. చదివితి సమస్తశాస్త్రముల్ చదివి యేమి
ఫలము? తుద కిట్లు చెడుదారిఁబడి చరించి
జనకు నిల్లాలినిఁ గూడ జంపుకొంటి!
తెలుఁగఁబోనట్టి ఘోరపాతకముఁ గంటి.

(క్షణమూరకుండి) దురోహముచేత కన్నులు మూసికొని పోయి కానలేక పోతినిగాని, యెప్పుడో తన గుండియపటా లున బ్రద్దలైతీయునని యెన్నిసారులో చెప్పియేయున్నది. కటకటా! యెంత మందభాగ్యుండ నైతిని!

సీ. తన కల్మియును చక్కదనపుఁ బేర్మియుఁ జూచు
కొని గర్వపడనట్టి యనఘురాలు
ఏవేళ పరదేశు లేతెంచినను శ్రద్ధ

నాదరించిన మహి - తాత్ముఁరాలు
పనికత్తె లెందరు - న్నను నిమేషంబేని
యూరక యుండని - యోగ్యురాలు
పుట్టింటివారు కే - ల్వట్టి ప్రార్థించిన
పండుగకును బోని ప్రాజ్ఞురాలు
కోటిలో నొక్కఁ తెగ లెక్కఁ - గొనఁగదగిన
పరమ పావనురాలు వి - ద్వాంసురాలు
అట్టి మహితాత్మురాలు నా - యట్టి వాని
కక్కటా ! యెట్లు చివరంటఁ - దక్కనేర్చు.
ఇంతకంటె దురవస్థ ఇంకేమున్నది ?

సీ. పరమ విశుద్ధమై - ప్రఖ్యాతి వడసిన
కుల మెల్ల నాచేత - మలినమయ్యె
కని పెంచి శ్రీమంతుఁ - గావించిన మహాను
భావుండు తండ్రి జీ - వంబు విడిచె
నను దైవముగ మది - నమ్మి సేవించిన
యాలి నాకై గుండె - ప్రీలి చచ్చె
కడు ప్రయాసముమీఁద - గడియించుకొనినట్టి
మర్యాద తుదముట్ట - మాసిపోయె
ప్రాణధనముగ నెంచి - కాపాడుకొన్న
సీలమామూలకంబుగ శిథిలమయ్యె
సర్వవిధముల నిల్లు - భ్రష్టతను గాంచి
యెట్టు లీ జీవితమును భరియించువాఁడ.

చింతా : (అలంకారరహితయై, తల విరియఁబోసికొని, మలినాంబర ముతోఁ బ్రవేశించి) మహాభాగా! నాసౌందర్యమిపుడెట్లున్నది?
బిల్వ : (ఫులికిపడి) హా ! యిదేమి ! యిట్లు మారిపోతివి !
చింతా : నే నిపుడేమియు మారలేదు. ఇదియే నా నిజస్వరూ పము.

సీ. చమురుజిడ్డు మొగంబు చంద్రబింబం బంచు
పుసికన్నులను దమ్మి పూవులనుచు

జీమూతముక్కఁ దెచ్చిన నూవుఁ బూవంచు
వాలు చూపులు విరికోలలనుచు
దొండపండు తేనె జొబ్బిలు గని యంచు
పాలతిత్తులు పూలబంతు లనుచు
కంపుతొడల నంటి కంబంబు లనుచును
చీడ పాదంబు చివురు లనుచు
రక్తమాంస పురీష మూత్రమలపాత్ర
మేలిమి పసిండి బొమ్మంచు, మెరుపటంచు
నజ్ఞులగువారు మోహాంధు లగుచు దలఁతు
రంతియేగాక సౌందర్య మనఁగఁ గలదె?
అదిగాక —

సీ. వారాశినడుమఁ, దుపానుల యందున
నావికపైఁ బయనంబు బ్రతుకు
పోటుపాటులు నలల్ మేటి సుళ్ళుం గల్గి
యాఁగక చను ప్రవాహంబు బ్రతుకు
భయమోహములతోడ భ్రాంతితృష్ణలతోడ
బరగెడు వింత స్వప్నంబు బ్రతుకు
ప్రతిపదంబున విఘ్నబహుళంబు నిరోధ
మాచరించెడు దేహయాత్ర బ్రతుకు
ముత్తియంబునోలె ముంజూరునం బొడ
కట్టునట్టి వాన బొట్టు బ్రతుకు?
అట్టి బ్రతుకు నమ్మి యక్కటా! దుర్మోహ
మందుఁ బ్రొద్దు గడపనగునె జనుఁడ!

బిల్వ : (దిగ్గునలేచి) హా! తల్లీ! నమస్కారము! నీవు నన్నుద్ధరింపఁ దలచిన చిత్స్వరూపిణివికాని, చింతామణివి కావు! (అని పాదములపై బడును.)

చింతా : (అంతలోఁ దప్పించుకొని) మహాభాగా! యేమి యన్యాయ మిది! నేను విప్రదాసిని కానా? (అని తట్టి లేవనెత్తును.)

బిల్వ: దాసివి కావు, ధర్మదేవతవు!

ఉ. తల్లిరో! నీదు వాగమృత ధారలు తేరకొసంగఁ జేసె మూ
ర్ఛిల్లిన యంతరాత్మను! నశించెను గన్నులలోని కావరం
బెల్ల! శమించె నిక్కముగ నింద్రియ వాంఛలు మేలుకాంచెనా
యుల్లము దుష్టమైన కలనుండి యెఱింగితి నెల్ల దోషముల్.

సరికాని—యింతకాలము నన్నిట్టేల చీకటిలో నుంచితివి?

చింతా: అయ్యో! యింతపఱకు నేను మీకంటె నెక్కుడు చీఁకటిలో పల్లాడుచున్నదానను ఈపూట శ్రీకృష్ణభగవానుఁడు స్వప్నమున సాక్షాత్కరించి నన్ను వెలుఁగులోని కీడ్చి రక్షించెను.

బిల్వ: ఓహో! యేమి యదృష్టవంతురాలవు! నే నెంత పాపినో, యెంత మందభాగ్యుఁడనో కాని, అమ్మహానుభావునకు నా మీఁద నాపాటి యనుగ్రహము కలుగపోయినది!

సోమగిరి: (అంతలో ప్రవేశించి) కలుగకపోలేదు! కాని, యీశ్వర విలాస మంత సులభముగాఁ దెలిసికొనుటకు సాధ్యమయినది కాదు. ఆయన సంకల్పమే కాకున్న, ఇట్టి సమయమున నే నీప్రాంతమునకు వచ్చుట కాని, గూఢముగా నుండి యీ ప్రసంగ మంతయు నాలకించుట కాని, సంభవించియుండదు. నే నెవ్వఁడ ననియా నీ సందేహము? నన్ను సోమగిరి యోగీంద్రుఁ డని వాడుదురు. గోపాలస్వామి కోవెల యెదుట నున్న సిద్ధవటము నాప్రస్తుతపు నెలవు పశ్చాత్తాపముచేత నీవు పునర్జన్మమును బడసితివి. అందువలన నీకు లీలాశుకుండని నామకరణ మొనర్చితిని శ్రీకృష్ణమంత్ర ముపదేశ మొనర్చెద నా వెంటరమ్ము.

బిల్వ: స్వామీ! ఇదిగో వచ్చుచున్నాఁడను. (అని యాకసము వంకఁ జేతులు మోడ్చి) ఓ పరమేశ్వరా! యీరాత్రి నా కోఱకు; గప్తద్వారమును దెఱచితి వనుకొంటిఁగాని - కాదు మోక్షద్వారమే తెరచితివి!

చ. ఎఱిగియు, బుద్ధిలేక, విష యేచ్చఁ దగుల్పడి యున్న నాయెడ
బరమ దయామయుండనయు బందు వినాశముచేత దేహ మ
స్థిర మని చూపిః యీ సుదతి చేతఁ బ్రబోధము గల్గచేసి స
ద్గురులనుగూడ నిట్టునౌనగూర్చితి వేమన నీదుప్రేముడిక్.

(అని సోమగిరివెంట నిష్క్రమించును.)

చింతా: (చేతులు మోడ్చి) ఓ శ్రీకృష్ణభగవానుడా!

చ. కరము విచిత్రమై కనక గర్భుని కైన నెఱుంగరానిదై
పరఁగును నీప్రభావమతి పాపులుసైత మొకింత పాటి నీ
కరుణకుఁ బాత్రులైన తృణకాలములోనఁ దరింపనేర్తు)! మా
చరితమె సాక్ష్యమిందులకు సాదుజనావన! లోకపావనా!

(అని నిష్క్రమించును.)

ఇది నవమాంకము.

చింతామణి

దశమాంకము

రంగము—రాజవీధి

భవా: (నీళ్ళకావడితోఁ బ్రవేశించి) కట్టా! చివర కెట్టిగతి పట్టినది!

చ. తెలివిని గోలుపోయి కడుఁ దెంపరినై కడు వెఱ్ఱిఁ జెంది, లో
వెలఁదుల మాయలం దగిలి, విత్తము వారిపరంబుఁ జేసి. లో
కులకు గులామునై, కడుపు కోసము కావడి మోయుచుంటి! ని
స్తులముగఁ బూలు తాలిచిన చోటనె కట్టెలు మోసినట్లుగాన్.

చ. నిలువున మాయలుం గడుపునిండ విషంబును గల్గి, పైకిఁదే
నెలు గురియంగ నేర్చి, కడు నేర్పుగఁ బల్లవులం బకీరులన్
జలుపుటె వృత్తిగా మెలగు సానులఁ జూచి భ్రమించు వెండమా
వులుగని నీరుటెంకులని బుద్ధి దలఁచుట వంటిదేకదా!

(ముందునకుఁ జూచి) ఆవచ్చునది చిత్రవలెనున్నది!

(నిదానించి) సందియము లేదు, అదియే! చింతామణి యెప్పుడైన నా మాట తలపెట్టు నేమో యడుగుదునా! (లజ్జతో) ఏమి భ్రాంతి! "కలిపోసి పెట్టినను, ఉట్టి వంకనే చూచె" నన్నట్టున్నది.

చిత్ర: (కన్నీరద్దుచుఁ బ్రవేశించి) బావయ్యగారు! దండాలు.

భవా: అదేమి కంట నీరిడుచున్నావు! అందరకు సేమమేనా?

చిత్ర: అయ్యో! మీరింకా యినలేదు కాఁబోసు. మాయక్కయ్యకూ మాయమ్మకూ, మా బావయ్యగారికికూడా వొక్కమాటుగా మతిపోయింది.

భవా: (ఉలికిపడి) ఆఁ! అదేమిటి?

చిత్ర: మాయక్కయ్య కేమో, దేవుఁడు కళ్లకి కనిపించిస్తాని వృత్తి మానెయ్యను నేసరి కీర్తనసాగం యిడిసిపెట్టి సన్యాసం పుచ్చు కుంది! మా బావయ్యగా రేమో, మఠంలో పెవేశించారు, మాయమ్మ కేమో, సొమ్మంతా పోయిందని పిచ్చెత్తింది.

భవా: సొమ్మెట్లు పోయినది?

చిత్ర: పోవటఁ మంటేఁ పోనటం కాదు. మా యక్కయ్య యెవరెవరి దగ్గిర యెంతెంత సొమ్ము పుచ్చుకుందో, అంతసొమ్మూ ఆరిగి తిరిగి యిచ్చేసింది. నా పేరుమీద సదేలు కచ్చేర్లో యేసింది. నన్నెవ రైనా పెళ్ళాడితే, ఆరికి సగఁమంట.

భవా: అట్లయిన, నేను పెండ్లియాడుదునా?

చిత్ర: సాల్లే! యీసొమ్ముకూడా దేనికైనా పెట్టి, యిదివర కావిడ గొంతు కోసినట్టే, నా గొంతుకూడా కొయ్య డానికి కాఁబోసు;

భవా: సెబాసు, మంచి మాటాడితివే సరికాని, ఇపుడెక్కడికి నీవు బయలు దేరినది?

చిత్ర: మీకోసమే. మీసొమ్ములుకూడా యిచ్చెయ్యడానికి మా యక్కయ్య మిమ్మల్ని, సుబ్బిసెట్టిగార్ని తీసుకురమ్మంది.

(తెరలో)-అట్లోయి పెసరట్లు! అల్లంవేసిన పెసరట్లు కమ్మని నేతిపెస
రట్లు! కానీకి రెండు పెసరట్లు.

భవా: (విని) అదుగో సుబ్బిసెట్టి. అతఁడును నిటే వచ్చుచున్నాఁడు

సుబ్బి: (పైరీతి నఱచుచు ప్రవేశించి) అబ్బో! అబ్బో! సిత్తర కాఁ
వోసు, నేనెన్నళ్ళకు! కాసంత పెసరట్టు ముక్కైడదాఁవంటే
కన్నాడుసుకున్నా కావన్నే కాపడనేంఅన్నట్లు మీాయక్కయ్య
సన్నాసుల్లొ కలిసిందంట, గాశారఁ వేఁ వొచ్చింది?

భవా: ఓరీ! నీదుంపతెగ నీకు ముందే తెలిసినదా? అది యెందులో
గలసిన నేమి! మనసామ్ములు మనకిచ్చి వేయునఁట వింటివా?

సుబ్బి: ఏంటి! (అని యెగురుచు) అబ్బో! అయితే యింకేఁవీ! మల్లా
వోయెలు గెలిగాఁనన్నమాటే!

(తెరలో) హో కృష్ణా! భక్తపాలనా కృష్ణా!

చ. కనుగవఁ గజ్జలంబును: మొగంబునఁ గస్తురిబొట్టు; కంఠసీ
మను వనమాల; పేరురము మధ్యను గౌస్తుభ రత్నముం; గరం
బున నదవేణుగానమును మూర్ధమున న్శిఖిపించరాజము
న్దనర మఱొక్కసారి యదునందన దర్శనమీాయవే కృపన్.

చిత్ర: మాయక్కయ్య గొంతుక లాగుందే! అదుగో! ఆవిడే!

భవా: (చూచి) ఔరా! శృగారరసమెంతలో శాంతరసమైనది.

గీ. తారహారంబులు తులసి పేరులయ్యె!
పట్టువలిపెంబు జేగురు పుట్టమయ్యె!
మదనమంత్రంబు శ్రీకృష్ణ మంత్ర మయ్యె!
భోగిని క్షణంబులో నయ్యె యోగినిగను.

చింతా: ("గనుగవఁ గజ్జలంబు" అని పఠించుచుఁ బ్రవేశించును.)

భవా: చింతామణీ! అదేమి అట్లు మాఱిపోతివి?

చింతా: నామార్పున కేమిలెండు. నావలెనేమీారుకూడ మాఱిపో
వలెనని కోరుచు మీా యిరువురి నిమిత్తము జెరిపదివేల రూపా
యలను బురపాలకుల యధీనము చేసినాను, వేశ్యాసంపర్కము
వలన మీారుపొందిన ఫలితము లోకమునఁ జాటుచు నాటు

నెలలు తిరిగివచ్చిన మీఁదట మీ కాధన మొసఁగబడును.
అంగీకారమేనా?

వా: అంగీకారమేకాదు, అందులకీక్షణమే మొదలు (పరిక్రమించి)

సీ. ఇంట రంభలవంటి యింతు లుండఁగ సాని
సంపర్కముం గోరు చవటలార!
సానిపెంచినట్టి తక్కువజాతి ముండల
నెత్తిపై నిడుకొను నీచులార!
యెంత పెట్టినం దృప్తి యెఱుఁగని తొత్తుల
మెప్పుగోరెడు కొంగళప్పలార!
యిచ్చకంబులు నమ్మి యిండ్లు వాకిళ్ళు లమ్మి
కొంపోయి యర్పించు కూళలార!
స్వానుభవ మిది దెలుపుచున్నాను వినుఁడు!
చచ్చి బ్రతికినవాఁడును సానికొంప
జొచ్చి మిగిలిన వాఁడును మచ్చుకేని
వసుధ నెందును లేఁడు! దైవంబుతోడు,

సీ. వేశ్యల నిజ మనోవీథిఁ బ్రవేశింపఁ
గామునకైన శక్యంబు కాదు
వేశ్యాంగనల యింటి వెచ్చంబులు భరింప
ధనదునకైన సాధ్యంబు కాదు
వేశ్య యెత్తించిన వెఱ్ఱి నివారింపఁ
నమర వైద్యులకయిన నలవి కాదు
వేశ్యమాతలు నోరు విప్పిన మాయింప
వాణీశునకునైన వశము కాదు
స్వానుభవ మిది తెలుపున్నాను వినుఁడు
చచ్చి బ్రతికిన వాఁడును సానికొంపఁ
జొచ్చిన మిగిలినవాఁడును మచ్చుకేని
వసుధ నెందును లేఁడు దైవంబుతోడు.

(అని యఱచుచు నొకవైపునకు నిష్క్రమించును.)

సుబ్బి: ఇదిగో నేనుగూడా యిప్పుడే బైదెల్తున్నాను (అని కొంచెము నడచి) ఇనండోయి! యెట్టిమొగాల్లారా! యిటినండి!

సీ. కానిరోజులు వచ్చి కళ్ళునూసుకుపోయి
సల్లగా సానింటి కెల్లినాను!
కొంగైన తగిలితే కోటిలాబాలను
కొని దానిపాదాలు కొలిచినాను!
నీమీంద వలపంటె నిజవు కాంనోసని
బూరెలాగే పొంగిపోయినాను!
తల్లికూతుళ్ళు నా తలకాయ నున్నగా
గొరిగియేసిందాక తిరిగినాను
సివరకందువల్ల సిప్పసేతికివచ్చె
కోంవటోణ్ణి కనక కొంతనయంవు!
యెల్లబోకు డాళ్ళ యిళ్ళకెన్నండు, మన
కచ్చిరారు సానులమ్మతోడు.

సీ. ఇంటిలో కాలెట్ట నిచ్చిందె శానని
యేలుకు యేలు గుప్పేసినాను
పిల్లి సోంత్తాడింది పెట్టాలి తిళ్ళంటె
బళ్ళతో సావాన్లు పంపినాను
యేప్పూట కాపూట యెచ్చని సిరుతిళ్ళు
పట్టుకెళ్ళి యెదాన్ని గొట్టినాను
మేళాని కెల్లొచి మెదలక తొంగుంటె
బిడియం విడిసి కాళ్ళు పిసిగినాను
అరద రేతిరికాడ ఆరికీరికి సీట్లు
మొయ్యా మంటెకూడ మోసినాను

ఆ. యిన్ని చేసినోణ్ని యీడ్చిపారేశారు!
తక్కినోళ్ళమాట లెక్కయేంటి?
యేంవి లాబం పట్టె యెదవల కొంవల
కెల్లకండి, తుత్తె తల్లితోడు

(అని యంటచుచు ఇంకొకవైపునకు నిష్క్రమించును.)

చింతా : చిత్రా ! నీవింటికేగి ముసలిదానిని భద్రముగా జూచుచు నేను చెప్పినట్లు నడచుకొనుము.

చిత్ర : (నిష్క్రమించును.)

చింతా : ఇక్కడ కీకార్యమయినది. నేనిఁక సానివాడకరిగి వారిని మంచిదారిని బ్రవేశపెట్టుటకై ప్రయత్నింతును. (అని కొంచె మువక్రమించి యాకసమువంకఁజూచి)

సీ. జానెడు పొట్టకై – మానంబు నిండు బ
జారున నమ్ముకొం – జరులార !
పరులపిల్లలఁ గొని – పడపు వృత్తికిఁ దార్చి
జీవనం బొనరించు – చెడిపెలార !
పురుషులమధ్యను – బుగ్గను వ్రేలిడి
తెయి తెక్కలాడెడు – దెష్టలార !
యేలికలై యెల్ల – రోసి ! యోసీ ! యనఁ
జిత్తమనుచు మ్రొక్కు – తొత్తులార !
సీత సావిత్రి మున్నగు – శీలవతులు
పుట్టి పెరిగిన యీ – పుణ్య భూమికెల్ల
లజ్జకుం గారణంబైన – లంజవృత్తి
మానుఁడీ ! భూషణము – మానమే సుఁడీ !

సీ. ఎంతపోషించిన – నెల్లకాలంబు మీ
యొడలి బింకము నిల్చి – యుండఁబోదు
ఎంత మెప్పించిన – నెన్నడు జారుల
కొక్కచోటనె బుద్ధి – యుండఁబోదు
ఎంతటి యైశ్వర్య – వంతు డబ్బిన సాధ్వి
కుండెడు గౌరవ – ముండబోఁదు
ఎంత గడించిన – నేమి వార్ధకమున
నుదరంబునకుఁ గూడె – యుండఁబోదు

ఎందులకు మీరలు వివేక – మెడలియిల్లు
గోతఁబడిన యజ్ఞులంబట్టి గోత దింత్రు !
లజ్జకుం గారణంబైన – లంజవృత్తి
మానుఁడీ ! భూషణము స్త్రీకి – మానమే సుఁడీ !

తెరలో – శ్లో. చింతామణిర్జయతు సోమ గిరిర్గురు ర్మే
శిక్షాగురుశ్చ భగవాన్ శిఖిపింఛ మౌళిః
యత్పాద కల్పతరు పల్లవ శేఖ రేషు
లీలాస్వయంవరరసం లభతే జయశ్రీః

చింతా : (విని) ఎక్కడిదీ కర్ణామృతము (ముందునకుజూచి) అదుగో! మహాభాగుఁడు, కాదుకాదు, లీలాశుకయోగీంద్రుడు ఓహో! యీ ప్రశాంతవేష మెంత మనోహరముగా నున్నది!

బిల్వ : (కాషాయాంబరములతోఁ బైశ్లోకమును బఠించుచు ప్రవేశించి ఆకసమువంక జూచుచు) తండ్రీ ! యేదీ ! యేదీ ! నీజగన్మోహనాకార మింకొకసారి చూపుము ! ఆఁ !

శ్లో. కస్తూరీ తిలకం లలాటఫలకే, వక్షస్థలే కౌస్తుభం
నాసాగ్రే నవమౌక్తికం కరతలే వేణుంకరే కంకణం
సర్వాంగే హరిచందనంచ కలయన్, కంఠేచ ముక్తావళిం
గోపస్త్రీ పరివేష్టితో విజయతే గోపాల చూడామణిః
(కొంచెము పరిక్రమించి) కృష్ణా యేమిటి చేయుచున్నావు ?
(నిదానించి) ఓహో ! తెలిసినది ! తెలిసినది !

శ్లో. కాళిందీపులినే తమాల నిబిడచ్ఛాయే పురస్సంచర
త్తోయే తోయజపత్రపాత్రవిహితం దధ్యన్న మశ్నాతి యః.
వామే పాణితలే నిధాయ మధురం, వేణుం విషాణంకటి
ప్రాంతే గాశ్చవిలోకయన్ ప్రతికలం [illegible]తం బాలమాలోకయే.

చింతా : (తనలో) ఓహో ! యీమహానుభావున కీశ్వర సాక్షాత్కార మెంతలో సిద్ధించినది.

చ. వనముల పెద్దకాలముప–వాసములుం జపముం దపముం దపంబొన
ర్చిన మునివర్యు లేనియును – జేకుర నేరని వాసుదేవ ధ

ర్శనము ప్రతిక్షణంబును వి - శంకటలీల లభించుచుండె! నే
మని వినుతింప వచ్చు నవు - రా! సుకృతంబన నిద్దియే కదా !
(సమీపించి) స్వామీ! యెక్కడికి బయలు వెడలినారు.

బిల్వ : (దృష్టిమార్చుకయు) ఎవరుమీరు ?

చింతా : మీదాసిని చింతామణిని.

బిల్వ : (వెంటనే చేతులుమోడ్చి) హా! తల్లీ! నీవా! (అని "చింతా మణిర్జయతు" యను శ్లోకమును బఠించును)

చింతా : (ఆనందాశ్రులతో) మీ ప్రయాణ మెచ్చటికో సెల వీయలేదు.

బిల్వ : అమ్మా నా ప్రయాణము మథురానగరమునకు ! అది గదా ఆ శ్రీకృష్ణభగవానుఁ డవతరించిన పుణ్యస్థలము !

దామోదరునిచేఁ దండ్రిగారికిని ధర్మపత్నికిని సంస్కార విధులు జరిపించినాను. యానదైశ్వర్యమును సత్కార్యముల కర్పించినాను, తల్లీ ! నే నొనర్పవలసిన దింకేమేనియున్నచో నానతిమ్ము.

చింతా : అట్లయిన మీరింక నొనర్పవలసిన దాశీర్వాదముమాత్రమే

బిల్వ : నీ యభిప్రాయము తెలిసినది.

సీ. పాపకృత్యములలో - బహునికృష్టం బగు
వ్యభిచారము వినాశ - మందుఁగాక!
మన దేశమున కెల్ల - మచ్చను గల్గించు
గణికాకులము మార్పుఁ - గాంచుఁగాక !
విటులు దుర్వృత్తుల - విడనాడి భార్యలఁ
గూర్మి మీఱఁగ నేలు - కొందుగాక !
పతి పరకామినీ - రతుఁడయ్యె నను చింత
యువతులెన్నఁ డెఱుంగ - కుందురుగాక!

బ్రతుకు చంచలమన్ని, దైవ - భక్తిమోక్ష
సాధనం బని, యనుతాప - సంగతు లగు

వారిపై దేవునకు దయ – వచ్చునని, యె
ఱింగి మానవు లెల్లఁ ద – రింత్రుగాక !

శ్రీమజ్జగద్గురు శంకర భగవత్పాద ప్రసాదాసాదిత మహాకవి బిరుదాంక
భరద్వాజ గోత్రార్ణవ శశాంక, కవిఘంటా కలాపహస్త,
కాళ్ళకూర్యన్వయ ప్రశస్త; బంగారురాజ కవిరాజ
తనూజ, నారాయణరాయామాత్య బిడౌజః
ప్రణీతంబగు చింతామణీ ప్రకరణము
సంపూర్ణము.

విశ్వశ్రీ ప్రెస్, విజయవాడ-1.

చిత్రాభ్యుదయము.



మహాకవి

కీ॥ శే॥ కాళ్లకూరి నారాయణరావుగారిచే

రచియింపఁబడె.

తత్సోదరుఁడగు

కాళ్లకూరి భోగరాజుగారిచే

ప్రకటింపఁబడినది.

రెండవకూర్పు 1000 ప్రతులు.

కాకినాడ:

సిటీ ముద్రణాలయమున ముద్రితము.

1932.

[వెల రు 1—0—0

పాత్రముల వివరములు.

—♦ పురుషులు ♦—

రాజరాజనరేంద్రుఁడు— కథానాయకుని తండ్రి.

యువరాజు—కథానాయకుఁడు (సారంగధరుఁడు)

గుణదేవుఁడు—రాజరాజనరేంద్రుని ముఖ్యమంత్రి.

హరిశర్మ— ,, ద్వితీయమంత్రి.

సుబుద్ధి—కథానాయకునిమంత్రి (గుణదేవుని కుమారుఁడు)

విశారదుఁడు—చిత్రపటదర్శకుఁడు.

సువేగుఁడు—యుద్ధభటుఁడు.

వామనుఁడు—రాజసేవకుఁడు.

వైశ్వానరుఁడు— కథానాయకుని వేడుకచెలికాఁడు.

న్యాయాధిపతి - ముఖ్యన్యాయాధిపతి.

వామదేవుఁడు } న్యాయవాదులు.
విద్యాధరుఁడు }

పాలకుఁడు—న్యాయస్థానభటుఁడు.

దండపాశికుఁడు—రాజకీయోద్యోగస్థుఁడు.

రోషణుఁడు } రాజభటులు.
ఘోషణుఁడు }

దమనుఁడు .. మీననాథుని శిష్యుఁడు.

సూత్రధారుఁడు—అంతర్నాటకమును నడుపువాఁడు.

మీననాథుఁడు—ఒకముని (రాజగురువు)

—♦ స్త్రీలు ♦—

చిత్రాంగి—కథానాయిక.

లలితాంగి } కథానాయిక సఖులు.
సుందరాంగి }

రత్నాంగి—కథానాయకుని తల్లి.

పుష్పాంగి—రాజపరిచారిక.

పీఠిక.

ఈనాటక మిదివఱకే అనగా 1909 సంవత్సరమున మహాకవిచే రచియింపఁబడి ప్రకటింపఁబడెను. కాని యిందువచ్చు పాత్రములసంఖ్య హెచ్చగుటచేతను- కథాభాగము చాల హెచ్చుగా నుండుటచేతను ప్రదర్శనమున కనుకూలము గాక- చదువుకొనువారికి మాత్రము చాల యనుకూలముగా నుండెను. ఆకారణమున నాటకసామాజికులు చాల మంది నాటకప్రదర్శనమున కనువగునట్లీ చిత్రాభ్యుదయమును మార్పఁ జేయవలసినదని కోరగా- నామహాకవియే దీనిని గొంత తగ్గించియుఁ గొంత చేర్చియు మఱికొంత మార్పఁజేసియుఁ బాత్రముల యందును గథాభాగము నందును గూడ నాటకప్రదర్శనమునకుఁ జాల ననుకూలముగాఁ జేసెను. కాని దీని నచ్చొత్తించక పూర్వమే మత్సోదరులగు యామహాకవి యీలోకమును విడుచుటచే దానినే యిపుడు నే నచ్చొత్తించి ప్రకటించితిని. ఇంకను నిందుఁ బ్రదర్శనమున కనుకూలము లేవైనను న్నచో దయయుంచి తెలిపిన మూఁడవకూర్పునందు సవరించు కొందును.

☞ ఈనాటకమును లిఖితరూపకమైన నాయనుమతి లేనిదే ప్రదర్శింపఁగూడదు.

కాకినాడ,
3-4-32

ఇట్లు,
కాళ్లకూరి భోగరాజు.

అవతారిక.

రామచరితము వలెనే సారంగధరచరితము ప్రబంధము మొదలు గొల్లసుద్దులవఱకు ననేక రూపముల వెలసి మిగుల వాడుకలో నున్నది. కాని పవిత్రతయందు మొదటిదానికిని దీనికిని మిక్కిలి వ్యత్యాసము కలదు. రామచరితము సదా స్మరింప వలసినదిగా నుండ సారంగధర చరితము సర్వదా విస్మరింప వలసినదిగా నుండెను. తారాశశాంక-చిత్రాంగీరాజరాజనరేంద్రుల చరితములను, మొదట నేమహానుభావుఁ డెందులకుఁ గల్పించెనో- తరువాతవారైన దేశమునకెల్ల లజ్జాకరము లైన వీని నడఁగఁద్రొక్కక వివిధరూపముల నేల విస్తరిల్లఁజేసిరో- నే నూహింపఁ జాలకున్నాఁడను. తారచరితమునకుఁ బురాణాధారమైనఁ గలదు; చిత్రాంగి చరితమునకుఁ బుక్కిటిపురాణముదక్క మూల మేమి యుఁ గానఁబడదు.

మన కవులలోఁ జాలమంది యేదియో యొకవిషయమును మన సున నుంచుకొని- యితరానర్థముల నూహింపకయే- గ్రంథముల వ్రాయు దురాచారము మొదటినుండియుఁ గలదు. విప్రనారాయణచరితము ను విలోకింపుఁడు. తద్గ్రంథకర్త భగవంతుఁడు భక్తవత్సలుండని నిరూపింపఁబూనుకొని- విప్రనారాయణుఁడు వివేకమంతయుఁ బోఁగొట్టుకొని, వేశ్యావియోగమునకుఁ జింతించుచుండ భగవంతుఁడు చౌర్యము సలిపి మరల నతని నవ్వేశ్యకుం దార్చె నని కల్పించెను. ఇది యెంతనీతిదాయక ముగా నున్నదో విలోకింపుఁడు !

విమర్శించి చూచినచో, మన గ్రంథములలో ననేకము లీతరగతి లోఁ జేరునవియు, నింతకంటెను బాడుతరగతిలోఁ జేర్పఁబడఁ దగిన వియుఁ గూడ నైయున్నవి. కావుననే మన గ్రంథములయందు మనవారికి నయిత మాదరబుద్ధి తగ్గిపోవుచున్నది. సారంగధరచరిత్రముకూడ నాతర గతిలోనే చేర్పఁదగినదా ? లేక సమస్తజనాదరణీయమైన నీతి యెద్దియేని

చరిత్రకారులచేతను, అప్పకవిచేతను జెప్పఁబడిన రాజరాజనరేంద్రుఁడు వేఱనియు, దేశచరిత్రకారులచేతఁ జెప్పఁబడిన రాజరాజనరేంద్రుఁడు వేఱనియుఁ గాని- సారంగధరచరిత్రకారులకును. అప్పకవికినిగూడ రాజరాజనరేంద్రునింగూర్చి యించుకయుఁ దెలియదని కాని యూహింపవలసి యున్నది.

2 పద్యకావ్యమునందు:—

"క. కల రాయిలనాయకికిఁ
గులసతి రత్నాంగి భోగకుటిలశిరోజా
తిలకము చిత్రాంగియు నన
నెలజవ్వను లిరువు రంబుజేందునిభాస్యల్"

అని చిత్రాంగి రాజరాజనరేంద్రుఁ డుంచుకొనిన వేశ్యగాఁ జెప్పఁబడెను.

ద్విపదయందు:—

"చిత్రాంగుఁడను రాజశేఖరు కూర్మి, పుత్రిక చిత్రాంగి..."

అని యామె పాండ్యరాజపుత్రికగాను,

"పరికింప రత్నాంగి పట్టపుదేవి, మరిపెప్పుఁజిత్రాంగి ముద్దులభార్య"

అని యామె రాజునకు రెండవభార్యగాను జెప్పఁబడెను. దీనిచేతనే నీకవులకుఁ జిత్రాంగిసంగతికూడ సరిగాఁ దెలియ దని యెంచవలసి యున్నది.

3 పద్యకావ్యమునందు:—

"క. పేరుగల ఘూర్జరాధిపు
గారాబుకొమార్తెఁ బెండ్లి గావించెఁ దగన్
సారంగధరునకు న్మన
సారంగను మంజువాణి యను నలివేణిన్"

అని సారంగధరునకు మంజువాణి యనుభార్య యున్నట్లు తెలుపు బడెను.

ద్విపదయందు,

"పనివాండ్రఁబిలిపించిపటములోపలను, దనరారసారంగధరుచక్కఁదనము వ్రాయించి తగువిప్రవరుల కావించి...............

తగుభంగిసారంగధరునకుఁ దగిన, చిగురుఁబోఁడినిజూచి శీఘ్రంబ మీరు మగుడి వచ్చిన బహుమానంబు లిత్తు"

అని సారంగధరునికొఱకు వివాహాయత్నము సలిపి, యతని నిమిత్త మాబ్రాహ్మణులు సిద్ధపఱచుకొని వచ్చిన చిత్రాంగినే రాజు హరించె నని చెప్పంబడెను. దీనిచేత నీకవులకు సారంగధరునిగూర్చియు నేమియుఁ దెలియ దని తేలుచున్నది. ఇంతియే కాక,

పద్యకావ్యమునందు,

"గీ. కుటిల చటుల మలీమస • క్రూరవర్త
నాలి దుర్గుణగణజీవ•నాలి నాలి
నతివతలపూతనాలిఁ జి•న్నాలి నతఁడు
గూపమున నూకఁ బనిచెఁ బె•న్గోపమునను."

అని చిత్రాంగి చేసినదుర్ణయము వెల్లడి యైనవెనుక రాజు మె ను గూపమునఁ ద్రోయించి చంపించె నని తెలుపఁబడ,

ద్విపదకావ్యము నందు,

"కనలుచుఁ బలికె నీకష్టాత్మురాలి, నిందఱుఁజూడంగ నీక్షణంబునను బంధించి కొనిపోయి పట్టణమందు, బలిమిగాఁద్రిప్పి కూపంబులోపలను బడఁద్రోసి రండు.........."

అని రాజు భటుల కాజ్ఞాపింప,

"కత్తి కింతింతలు గసికండగాను, జొత్తుబావఁగఁ జేసి చూడఘోరముగ నుప్పుపాతరలోన నుంచి యూమీఁదఁ, గప్పిరి పైమన్ను గానరాకుండ."

అని భటు లామెశరీరమునఁ గత్తితో నాట్లుపెట్టి యుప్పుపాతర
లో నూరవేసినట్లును, సారంగధరుఁడు తల్లిదండ్రులం జూడవచ్చినపుడు;
'ఘనమైనసంజీవకరణిమోపఁగనె,జను లద్భుతముగముచ్చటఁబడుచుండ
వనిత దిగ్గనలేచి వచ్చి మ్రొక్కెనను"

అని మఱల నామెను బ్రతికించిపోయినట్లును జెప్పంబడియెను.

కాఁబట్టి ప్రధానులగు చిత్రాంగిరాజరాజనరేంద్రసారంగధరులఁ
గూర్చియే యసందర్భముగాఁ జెప్పంబడిన యీగ్రంథములే యీకథ
యసత్య మనుటకుఁ బ్రమాణము లగుచున్నవి.

అయినను దీనిని జాలకాలమునుండి యథార్థ మని నమ్ముచున్న
మనవారి కింతటితోఁ దృప్తి కలుగదు; కావున మఱికొంతదూరము
విమర్శింతము. ఇందులకుఁ గథావివరము తెలిసియుండఁదగుం గావునఁ
బ్రబంధము మొదటిదియైనను, జిత్రాంగివిషయమునందుఁదక్క మిగత
కథాకల్పనయందు దానికిని ద్విపదకును విశేషభేద మేమియు లేకపో
వుటచేతను, మనదేశమందు ద్విపదయందుఁ జెప్పంబడినప్రకారమె
చిత్రాంగి భార్యయే యని వాడుకలో నుండుటచేతను ద్విపద ననుసరిం
చియే యిచ్చటఁ గథను వివరించెదను.

రాజనరేంద్రునకు శివవరమున సారంగధరుఁ డనుకుమారుఁ డుద
యించెనఁట. రా జతనికి వివాహము సేయఁదలంచి రూపపటము వ్రా
యించి తగుకన్యను వెతకిరండని బ్రాహ్మణుల కాపట మొసంగి పంప,
వారు చిత్రాంగిని జూచి తగుదానింగా నెంచి యామెరూపపటముం గొ
నితెచ్చి రాజునకుఁ జూపిరఁట. రా జామెను మోహించి ఖడ్గ మంపి
వివాహము జరిపి రప్పించుకొని తానే చేపట్టెనఁట. చిత్రాంగి యు
వ్మోహ మెత్తింగి సారంగధరుని గవయఁగోరుచుండ, రా జూరలేనియొక
నాఁడు సారంగధరుఁడు పావుర మెగురవేసి యది యామెమేడపై వ్రా
లినందున సుబుద్ధి యనుమంత్రికుమారుఁడు పోవలదని యెంత చెప్పినను

వినక దాసికై యతఁ డామెమందిరమున కరిగెనఁట. అంతటఁ జిత్రాంగి యతనికడఁ దనమోహామును వెల్లడించి నిరోధింపఁగా నతఁడు తప్పించుకొని బయట బడెనఁట. ఆమె యందులకుఁ గోపించి వేఁటనుండి వచ్చినరాజుతో జరిగినది తారుమారుచేసి తెలుప రాజు కోపించి సారంగధరుని కరపాదములను ఖండనచేయించెనఁట. అంతట మీనానాథుఁ డను సిద్ధుఁడు వచ్చి యాతనిఁ దనయాశ్రమమునకుఁ గొనిపోయి మఱలఁ గరపాదములను గలిగించెనఁట.

దీనిననుసరించి మనము రాజరాజనరేంద్రుని స్థితియు నతని భార్యాపుత్రులస్థితియు విచారించినచో నిందలియథార్థము సమగ్రముగాఁ దేలును.

—• రాజరాజనరేంద్రుని స్థితి •—

1. ఇతఁడు తనకుమారునికొఱకుఁ గన్యను వెతకించి సౌందర్యలోభముచేత నామెను దానే వరించెననియుఁ, గుమారునిపేర వివాహము జరిపించి తానే చేపట్టెననియు నిందుఁ జెప్పఁబడుటచేత నితఁడు కాముకపురుషుఁ డనియుఁ, దురాచారుఁ డనియు, నధర్మవర్తనుఁ డనియుఁ జివరకుఁ బశుప్రాయుఁడనియుఁ దేలుచున్నది.

ప్రబంధము ననుసరించియే ద్విపదరచియింపఁ బడినట్లు ఆగ్రంథము నందే పెక్కులు నిదర్శనములుకలవు. అట్లయ్యు నమ్మహానుభావుఁ డేమి విశేషమూహించియో. మూలమునందు వేశ్యగాఁ జెప్పఁ బడిన చిత్రాంగిని గులకన్యగాను రాజునకు భార్యగాను మార్చి చెప్పెను.

వేశ్యయెడ సైతము విరుద్ధముగాఁ గానుపించెడు చిత్రాంగిచర్య కులకన్యయెడనా రోపించిన యాతని బుద్ధికి కావలయును దరువాతి వారందరు నీతనిపాతముననుసరించియే యిక్కథను నానా ముఖముల వెద జల్లిరి.

2. చిత్రాంగి తనకుమారునిపైఁ గొండెము చెప్పఁగానె విచారణము సలుపకయే కరపాదములను ఖండింప నుత్తరు వొసంగెననుటచేత మనము క్రూరు లనుచు వినుచు వచ్చిన కొందఱు తురుష్క ప్రభువుల కంటెను గ్రూరాత్ముఁ డనియు, యుక్తాయుక్త వివేకము లేక ప్రజలను హింసించు దురాగ్రహగ్రస్తుఁడనియుఁ, బాపభీతియొక్కింతయు లేనివాఁడనియుఁ దేలుచున్నది.

3. రత్నాంగి కుమారునితప్పులు మన్నింపుమని పాదములపైఁ బడి వేడినప్పు డతఁడు చూపిన కాఠిన్యతచేతను, బలికిన పలుకులచేతను, నతిమూర్ఖుఁ డనియు, విశృంఖలహృదయుఁ డనియు, నిర్దయాపరుఁ డనియుఁ దేలుచున్నది.

ఈపైన వివరింపఁబడిన దుర్గుణము లీతనియెడ స్థిరపఱచుట కేతరాధారము లెవ్వియైనఁ గలవా యని విచారింప నట్టి వెయ్యేడను గానరావు. కాని వీని నిరాకరించుటకుం దగినయవి పెక్కు లగపడుచున్నవి.

ఎట్లన:—

1. ఇతఁ డాంధ్రదేశమునందుమాత్రమే కాక చోళమండలము వఱకుఁ దనయధికారమును వ్యాపింపఁజేసి నలువదియొక సంవత్సరములు ప్రజాపరిపాలనము సలిపెనని చరిత్రకారులు వ్రాయుటచేత బాహుబల సంపన్నుఁడనియుఁ, బవిత్రుఁడనియుఁ దేలుచున్నది. ఇతనిం గూర్చి నన్నయభట్టారకునిచేత భారతమునందుఁ జెప్పంబడిన యీాదిగువపద్యముల చేత నీయర్థము స్థిరపడుచున్నది.

"ఉ. రాజకులైకభూషణుఁడు, రాజమనోహరుఁ, డన్యరాజతే
జోజయశాలి, శౌర్యుఁడు, విశుద్ధయశశ్శరదిందుచంద్రికా
రాజితసర్వలోకుఁ, డవరాజితభూరిభుజాకృపాణ ధా
రాజలశాంతశాత్రవ పరాగుఁడు రాజమహేంద్రుఁ డున్నతిన్.

కం. విమలాదిత్యతనూజుఁడు
విమలాచారుఁడు గుమార • విద్యాధరుఁ డు
త్తమచాళుక్యుఁడు వివిధా
గమవిహితశ్రముఁడు తుహిన•కరుఁ డురుకాంతిన్.

చ. ఘనదురితానుబంధకవి • కాలజదోషతుషారసంహతిన్
దనయుదయ ప్రభావమున • దవ్వగ జోపి జగజ్జనానురం
జనముగ రాజ్యసంత•తవసంతనితాంతవిభూతి నెంతయున్
దనరుజళుక్యమన్మథుఁడు • ధర్మదయార్ద్రనిబద్ధబుద్ధియై.

ఉ. ఆశ్రితపోషణంబున న • నంతవిలాసమున న్మహీశి వి
ద్యాశ్రమ తత్త్వవిత్త్వమున • దానగుణాభిరతి న్సమస్త వ
ర్ణాశ్రమధర్మరక్షణమహా • మహిమ న్మహి నొప్పు సర్వలో
కాశ్రయుఁ డాదిరాజనిభుఁ • డత్యకలంకచరిత్రసంపదన్."

2. ఇతనికిఁ బూర్వము వేగిదేశమును బాలించిన యిరువదియా
ఱుగురు చాళుక్యరాజులకును, నితని యనంతరము రాజ్యమేలిన పలు
వురు చాళుక్యులకుం గూడ నితనివలననే కీర్తిప్రతిష్ఠలు కలుగుటచేత
నీతఁడు తద్వంశమున కెల్ల నాయకమణి యని తేలుచున్నది.

"క. శ్రీమందిరబుధజనచిం
తామణి! కోదండపార్థ! • ధర్మవిచారో
ద్దామ! నలనృప భగీరథ-
రామచరిత్రాభిరామ • రాజనరేంద్రా!

అనియు, "ఉత్తమచాళుక్యుఁడు, విష్ణువర్ధనుండు, వంశవర్ధనుం
డు" అనియు భారతమునందుఁ జెప్పఁబడిన విశేషములచేత నయ్యర్థ
ము స్థిరపడుచున్నది.

3. నన్నయభట్టు, నారాయణభట్టు మొదలగు మహాకవుల కా శ్రయుఁడై పంచమవేద మనంబరగు భారతమును దెనుఁగుచేయించుట చేత విద్వాంసుఁడనియు, విద్యాలోలుఁడనియు, భారతాది యుద్గ్రంథ ములను సదా వినుచు ధర్మసూక్ష్మములం గ్రహించిన వాఁడనియుఁ దేలుచున్నది. ఈదిగువ నుదాహరింపఁబడు భారతమునందలి రాజ సభావర్ణనముచేతను, రాజు నన్నయభట్టారకునితోఁ బలికిన పలుకులచే తను, నయ్యర్థము స్థిరపడుటయేకాక, యతనికడ లేని సద్గుణములేదని యు, ధర్మరాజాదులతోఁ దుల్యుఁడుగా నెన్నఁబడఁ దగినవాఁడనియు విస్పష్టముగాఁ గానంబడుచున్నది.

"వ......శబ్దశాస్త్రపారగులైన వైయ్యాకరణులును భారత రామాయణాద్యనేక పురాణ ప్రవీణులైన పౌరాణికులును మృదుమధుర రసభావ భాసుర నవార్థవచనరచనా విశారదులైన మహాకవులును, వివి ధతర్కవిగాహిత సమస్తశాస్త్ర సాగరగరీయఃప్రతిభులైన తార్కికు లును బరివేష్టించి కొలువ,

చ. విమలమతిం బురాణములు ♦ వింటి ననేకము, లర్థధర్మశా
స్త్రముల తెఱంగెఱింగితి, ను ♦ దాత్తరసాన్వితకావ్యనాటక
క్రమములు పెక్కుచూచితి ♦ జగత్ప్రతిపూజ్యములైన యీశ్వరా
గమముల యందునిల్పితి ♦ బ్రకాశముగాహ్లాదయంబు భక్తితోఁ.

వ. అయినను నాకు ననవరతంబును శ్రీమహాభారతమునందలి యభిప్రాయంబు విన నభిలాష పెద్దదియై యుండు.

మ. ఇవియేను న్సతతంబు నాయెడఁ గరం ♦ బిష్టంబులై యుండు బా
యప్తు భూదేవకులాభితర్పణ మహీ ♦ యఃప్రీతియుం భారత
శ్రవణాసక్తియుఁ బార్వతీపతిపదా ♦ బ్జధ్యానపూజామహో
త్సవము న్సంతతదానశీలతయు శ ♦ శ్వత్సాధుసాంగత్యమున్.

చ. హిమకరుఁ దొట్టి పూరుభర♦తేశకురుప్రభుపాండుభూపతుల్
క్రమమున వంశకర్త లనఁగా ♦ మహి నొప్పిన యస్మదీయవం
శమునఁ ప్రసిద్ధులై విమల ♦ సద్గుణశోభితు లైన పాండవో
త్తములచరిత్ర నాకు సత♦తంబు వినంగ నభీష్ట మెంతయున్. ,,

కాఁబట్టి వీనిచేత సారంగధరచరిత్రమునందుఁ జెప్పఁబడిన ప్రకార మారాజు దుష్టాత్ముఁడు కాఁడనియు, ధర్మస్వరూపుఁ డనియు నెంచుట సముచితము కదా!

—♦ రాజరాజనరేంద్రుని భార్యాపుత్రుల స్థితి ♦—

రాజరాజునకు రత్నాంగి యనుభార్యయు సారంగధరుఁడను కుమారుఁడును గలిగియున్నట్లు సారంగధరచరిత్రమునందు కలదు. లోక ప్రతీతికూడ నట్లనే యున్నది. కాని తామ్రశిలాశాసనములయందును, జరిత్రములయందును వీనికి భిన్నముగా నతని అమ్మంగిదేవి యనుభార్య యు, రాజేంద్రచోళుఁ డనుకుమారుఁడును గలిగి యున్నట్లు కానంబడు చున్నది.

" ఈరాజరాజనరేంద్రుఁడు తన మేనమామ యగురాజేంద్రచో ళునికూతు రైన యమ్మంగదేవిని వివాహమాడెను. కుళోత్తుంగచోళ దేవుఁడు- ఇతఁడు రాజరాజనరేంద్రుని ప్రథమపుత్రుఁడు. ఇతఁడే రాజేం ద్రచోళుఁడు." (11 వ పుట- ఆంధ్రకవులచరిత్రము)

" ఇమ్మహారాజు (రాజరాజనరేంద్రుఁడు) తనమేనమామ య గురాజేంద్రచోళునికూతు రైన అమ్మంగదేవిని వివాహమాడి ... నలు వదియొక్కసంవత్సరములు రాజ్యపరిపాలనము చేసెను. ఇతనితమ్ముఁడు విజయాదిత్యుఁడు. కుమారుఁడు కుళోత్తుంగచోళదేవుఁడు."

(హిందూదేశకథాసంగ్రహము ఆఱవప్రకరణము. 199 వ పుట.)

ఈవిషయమునందు సారంగధరచరిత్రము విశ్వసింపఁబడఁదగిన దా? దేశచరిత్రములు విశ్వసింపఁబడఁదగినవా? పోనిండు. రత్నాంగికి

సారంగధరుఁడును- అమ్మంగదేవికి రాజేంద్రచోళుఁడుఁ బొడమి రనియు భావింతము. సారంగధరచరిత్రమునందుఁ జెప్పఁబడినయట్లు రత్నాంగి పట్టపుదేవి యైనచో, శాసనాదులయందు ఆమెను మాని రెండవభార్య నుదహరించుటకుఁగాని "దేవి" యనుబిరుద మీయామె కుండుటకుఁగాని కారణము లేదు. వీనిచేత నీమెయే పట్టపుదేవి యైనచో- సారంగధరచరిత్రమునందు రత్నాంగి పట్టపుదేవి యనుటకుఁ గారణము లేదు. మఱియు నమ్మంగదేవి యనువేఱుభార్య కలదని సారంగధరచరిత్రమునందు లేదు. రత్నాంగి యను వేఱుభార్య కలదని శాసనాదులయందు లేదు. కాఁబట్టి యీకారణములచేత నట్టినామములుగల యిరువురుభార్య లుండవచ్చు నని యూహించుట కేవల మసందర్భము.

అమ్మంగదేవికే రత్నాంగి యనురెండవపేరు కలిగియుండవచ్చు నని యూహింతము. అయినచో- రాజేంద్రచోళసారంగధరు లిరువురు నామెకుమారులై యుండవలెను గదా! సారంగధరచరిత్రమునం దామె కొక్కఁడే సుతుఁ డని చెప్పఁబడుటచే నది పొసఁగదు. రాజేంద్రచోళు నకే సారంగధరుఁ డను పేరుకూడ కల దని యూహింతము. అట్లయినచో, నతఁడు సంసారమును విడిచి సిద్ధులతోఁ గలిసిపోయె నని సారంగధరచరిత్రమునందును- రాజ్యపరిపాలనము సేయుచు నింటనే యుండె నని దేశచరిత్రములయందును బరస్పరవిరోధముగాఁ జెప్పఁబడుటకుఁ గారణ మేమియుఁ గానిపింపదు.

కాఁబట్టి మనము సారంగధరచరిత్రమునందుకంటె దేశచరిత్రము నందు విశ్వాస ముంచుట న్యాయము. కావున, నమ్మంగదేవియు రాజేంద్రచోళుఁడును యథార్థసతీసుతు లనియు, రత్నాంగిసారంగధరులు తచ్చరిత్రకారునిచేఁ గల్పింపఁబడినవా రనియు నెంచవలసి యున్నది. ఈక్రిందిసంగతు లీయూహను స్థిరపఱచును.

1. రాజరాజనరేంద్రునితండ్రి యగువిమలాదిత్యుఁడు రాజరాజు కూతురైన కుండలాంబాదేవిని వివాహమాడి తనమామగారియెడఁ గలగౌరవమునకు సూచకముగాఁ దనకుమారునకు రాజరాజని పేరు పెట్టెను. రాజరాజనరేంద్రుఁడు తన మేనమామ యగురాజేంద్రచోళుని పుత్రిక యైన యమ్మంగదేవిని వివాహమాడి తనమేనమామగారియెడఁ గలగౌరవమునకు సూచకముగాఁ దనకుమారునకు రాజేంద్రచోళుఁ డని పేరుపెట్టెను. రాజేంద్రచోళుఁడు- రాజేంద్రచోళుఁ డను నామాంతరము గలవిక్రమచోళునికూతురైనమధురాంతకదేవిని పెండ్లియాడి తన మామగారియెడఁ గలగౌరవమునకు సూచకముగాఁ దనకుమారునకు విక్రమచోళుఁ డని పేరుపెట్టెను. విమలాదిత్యునికాలముమొదలు- చాళుక్యులకును జోళులకును సంబంధబాంధవ్యములు వృద్ధికాఁగాఁ,- చాళుక్యులకంటెఁ జోళు లధికులగుటచేతఁ జాళుక్యులు తమకుఁ గన్యల నొసంగిన మామల నట్లు గౌరవించుచు వచ్చిరి. దీనిచేత రాజేంద్రచోళునిపుత్రత్వము పూర్ణముగా స్థిరపడుచున్నది. సారంగధరునిపుత్రత్వము త్రోసి వేయఁబడవలసిన దగుచున్నది.

2. లోకమునందుఁ దమపిల్లలకుఁ బేరిడువారందఱుఁ దమతాత తండ్రులపేరుగాని, తమవంశమునందుఁ బ్రసిద్ధిఁగాంచినవారిపేరుగాని యిడుట వాడుకయై యున్నది. సారంగధరునిపేరెం దేతరగతిలోఁ జేరినదియో విచారింపుఁడు. రాజనరేంద్రునిపూర్వులలో నీపేరుగలవాఁ డెవ్వఁడును లేఁడు. ఇతరులలోఁగూడ నీనామముచేతఁ బ్రసిద్ధుఁడైన వాఁ డెందును లేఁడు. ఏగ్రంథమునందును సారంగధరుఁ డనుపేరు గల కల్పితపురుషుఁడైన లేఁడు. చాళుక్యులు శివభక్తులు కావున సారంగధరశబ్దము శైవార్థప్రతిపాదక మైనదగుటచే నొకవేళ నిష్టదైవనామమే మో యని భ్రమపడుదు రేమో? వీరిపూర్వులను విష్ణువర్ధనుఁడు, విమలాదిత్యుఁడు, యుద్ధమల్లుఁడు నను నిట్టివే కాని, శివపర్యాయము

నామము గానున్నట్లే గానంబడదు గావున వీరిలో నట్టియాచారమే లేదని చెప్పవచ్చును. అయినను శివునకు సారంగధరు డనునామము కల దనుటకే శంకింపవలసి యున్నది. శివసహస్రనామావళిం గూర్చిన మహాపురుషులకంటె శివనామముల నెఱింగినవా రుండరు కదా! ఆయన సైతము సారంగధరశబ్దముకాని, తదర్థబోధక మైనశబ్దముకాని తన్నామావళియందుం జేర్చియుండలేదు. అందలి చిత్రశబ్దములం గొన్నిటిని విలోకింపుడు.

"1 సింహశార్దూలరూపాయనమః 2 వ్యాఘ్రరూపాయనమః 3 సృగాలరూపాయనమః 4 హ స్తీశ్వరాయనమః 5 హరిణాయనమః 6 వాయసాయనమః 7 సంవత్సరాయనమః 8 మాసాయనమః 9 ఆషాఢాయనమః 10 సముద్రాయనమః," ఇట్లు మృగములను పక్షులను సంవత్సరములను మాసములను గూడ శివునిగా మార్చినంగాని లెక్క పూర్తిచేయ లేకపోయిన తద్గ్రంథకర్తకు "హరిణాయ" యనునామమును వ్రాయునప్పుడైన "సారంగధరాయ" యని తోంచకపోయెంగదా? అట్టి దానిని శివపర్యాయ మనుటకంటె నసందర్భ మిం కేమున్నది! ఒకవేళ నెందే నుండిన నుండుంగాక, యింతకంటె మనోహరము లైనట్టియు, సుబోధకము లైనట్టియు రూఢపదము లనేకము లుండ నిట్టియౌగికపదము కొఱ కేల నెమకులాడవలసివచ్చినదో!

కాంబట్టి రాజరాజనరేంద్రునకు సారంగధరుం డనుకుమారుండు లేనేలేండని చెప్పవచ్చును. మఱియు రత్నాంగియుం జిత్రాంగియుం గూడ లేనివారే యని వారి నామముచేతనే గ్రహింపవచ్చును. చాళుక్యులయందును జోళులయందునుమాత్రమేగాక యించుమించుగా రాజలోకమునందు- రాజలోకమునం దననేల- లోకమునం దెచ్చటను రత్నాంగి, చిత్రాంగి యనిపిలువంబడినపడంతు లెవ్వరును లేరు. కనకాంగి, లతాంగి మొదలైననామములకుంబలె దీని కర్థవంతమైనయర్థమును లేదు.

3. అల్పాంశములపై తము వివరించు దేశచరిత్రకారులు చరిత్రములయందీసంగతి నించుకేనియు నుదాహరింప లేదు. అక్కాలము నందు సంస్కృతకవిత్వము మిక్కిలి వాడుకలో నున్నను సంస్కృతకవు లెవ్వరు నీకధను వ్రాయలేదు. తెలుఁగునందైన నెప్పు డీకథ ప్రవర్తిల్లెనని చెప్పఁబడెనో యట్టి రాజరాజనరేంద్రునితరువాత నించుమించుగా నా లువందలసంవత్సరములకు బయటఁ బడెను. అప్పుడైనను నెచ్చట నీకధ జరిగె నని వాడుకలో నున్నదో యట్టిగోదావరీమండలమున ననేకులు విద్వత్కవిశిఖామణు లుండఁగా దక్షిణదేశమున నున్న చేమకూర వెంకటకవియుఁ బశ్చిమదేశమున నున్న *కానుకూరి అప్పకవియు దీనికిఁ బ్రారంభకు లైరి.

---

* అప్పకవి కీకథతోఁ గలసంబంధ మిచ్చటఁ గొంత తెలుపవలసియున్నది. అప్పకవి తా నొకగ్రంథమును రచియింపఁబూనియుండ విష్ణుదేవుఁ డతనికి స్వప్నమునందుఁ గానిపించి, యాంధ్రశబ్దచింతామణిం దెలుఁగు సేయు మని చెప్పి, తద్గ్రంథకర్త యగు నన్నయభట్టునకును భీమకవికిని గలిగినవివాదమునందు భీమకవి దాని గోదావరిలోఁ గలిపి వేయుటచేత నది నామావశేషం బయ్యె నవియు, రాజరాజనరేంద్రుని యవివేకముచేతఁ గాలుసేతులు నఱకఁబడి మీననాథుఁ డనుసిద్ధునిచేత మఱల వానిం బడసి సిద్ధులలోఁ గలిసియున్న సారంగధరుఁడు మొన్న నీనడుమ మతంగగిరికడ బాలసరస్వతి యనుపండితునకుఁ గానుపించి తాఁ జిన్ననాఁడు నన్నయభట్టుకడఁ జదివినజ్ఞప్తిం బట్టిదాని నతనికి వినిపింప నతఁడు దానికిఁ దెనుఁగుటీక రచియించెననియు, నది నీకు మతంగాచలవిప్రునివలన లభించు ననియుఁ దెలిపి తిరోహితుఁ డైనట్లును, మఱునాఁడె యొకవిప్రుఁడు దానిం దెచ్చియిచ్చెననినట్లును నప్పకవీయము జెప్పఁబడెను. కాని టీకవ్రాసిన బాలసరస్వతి తన కామూలగ్రంథ మే విధముగా లభించెనో, దాని నించుకయుఁ దెలుపలేదు. అంతటసిద్ధుఁడు

ఈయసందర్భము లన్నియుఁ జక్కఁగా విచారించినచో నీకథ యంతయుఁ గల్పిత మని తేటగాఁ గానంబడుచున్నది. అయినను గథా కల్పనయందలి విరుద్ధములనుగూడఁ గొన్నిటి నెత్తి చూపెదను.

1. రాజు చిత్రాంగిని దనకుమారునకని రప్పించి తాఁ జేపట్టె ననికదా తెలుపంబడెను ? ఆమెయంగీకారముమీఁదనా బలవంతము మీఁదనా యనువిషయ మాలోచింపవలసి యున్నది. అంగీకారము మీఁదనే యని భావింతము. నవయౌవనసంపన్నురా లయినయామె వృద్ధుఁ డైనయతని నంగీకరించునా ? వృద్ధుఁడు కాఁడందురేమో ? మనుజుఁడు సంతానము లేదని చింతించుటయుఁ, దత్ప్రాప్తికొఱకుఁ బ్రయత్నించుటయు నేవయసునందు ? సాధారణముగా ముప్పదిసంవత్సరములకుఁ బైఁగా సంతానవాంఛయు, నలుబదిసంవత్సరములవఱకుఁ గలుగవచ్చు ననునాసయుఁ, బిదపఁ గలుగలే దనుచింతయుఁ, దరువాతఁ దత్ప్రయత్నమును స్వాభావికములు. కావున నతఁడు సంతానచింతచేతఁ గొంతకాలము శివునారాధింప నద్దేవుఁడు సారంగధరు నొసంగె నని తెలుపంబడుటచేత సంతానము కలుగునప్పటికి రాజునకు నలుబదిసంవత్సరములకుఁ బైఁగా నుండవలెను. అది యటుండనిండు. వివాహప్రయత్నము జరుగునప్పటికిఁ జిత్రాంగికి బదునాఱుసంవత్సరములప్రాయమైన నుండ

దర్శన మొసఁగి గ్రంథ మొసఁగుట యథార్థమేయైనచో నతఁడేల తెలుపక పోయెనో తోఁచకున్నది. రావుబహాదూరు కందుకూరి వీరేశలింగంపంతులవారు కవులచరిత్రమునం దీవిషయము విపులముగాఁ జర్చించి-యాంధ్రశబ్దచింతామణిని బాలసరస్వతియే రచించి గ్రంథప్రాశస్త్యము కొఱకు నన్నయపేరు పెట్టెననియు, సారంగధరుఁ డతనికిచ్చె నన్నమాట యసత్యమనియు సిద్ధాంతపఱచిరి. కాని యేలనో సారంగధరుఁడే యసత్యమని వ్రాయకపోయిరి. బహుశః యది నాచేత వ్రాయించుట కని తోఁచెద.

వలెను గదా ? పదునాఱువత్సరములకన్యకు వివాహము సేయనెంచిన సారంగధరున కిరువదిసంవత్సరములైన నుండవలెను గదా ? రాజునకు నలుబదిసంవత్సరములు దాఁటినవెనుకఁ బుట్టినకుమారున కిరువదిసంవత్సరములప్రాయము వచ్చునప్పటికి రాజు వృద్ధుఁడా ? పడుచువాఁడా ? అట్టివాని నామె యంగీకరించునా? అంగీకరించినచోఁ

“పటములో వ్రాసినబాలుండు కాఁడు, యెటువంటి దీనుద్ది ....
అటువంటివానికిల్లాలుగానైతిఁ, బటుగతిఁదలవ్రాఁతఫలమిట్టులుండె”

అని యేల చింతించును ? కాబట్టి బలత్కారముమీఁదనే యని భావింతము. అట్లయినచో నతఁ డంతకాల మామెను దనవశమున నుంచుకొని కాఁపురము చేయించుకొనఁగలుగుట కవకాశము కలదా ? ఆమె యిట్టిస్థితిలో నుంటి నని తనతండ్రి కెఱుకసేయక మానునా ? క్షత్రియకులసంజాతుఁడైనయతఁ డయ్యవమానమున కోర్చి యూరకుండునా ? కాఁబట్టి యిది కేవలము యుక్తివిరుద్ధము.

2. సారంగధరుఁడు పావుర మెగురవేయుటయు, నది చిత్రాంగిచేతఁ బట్టువడుటయు, నందులకై యతఁ డచ్చటి కరుగంబూన సుబుద్ధి వారించుటయు నెంతసందర్భశుద్ధిగా నున్నదో చూతము.

యుక్తవయస్సు వచ్చినట్టియు, నుచితానుచితజ్ఞుఁడైనట్టియు, యువరాజపదమునం దున్నట్టియు, సారంగధరుండు పావురముల నెగురవేసి పిట్టలవెంటఁ బరువులిడెనఁట ! ఈవిషయమునం దీకవియభిప్రాయమేమో కాని, అట్టివారిలో నిట్టియజ్ఞుఁ డుండఁబోఁ డని నాసమ్మకము.

అతనిపావురము చిత్రాంగిచేత నెట్లుపట్టువడెనో చూతము.

“... ... ... పాడైనఁ యామీఁదిపావురంబునకుఁ
జిలుకనూరకచూపిచిత్రాంగిదేవి. పిలిచినఁ జిలుకను వెంటిగానెంచి
మేలైన చిత్రాంగిమేడపై వ్రాలె, వ్రాలినఁ గైకొనివనితలుఁదాను”

ఆమె యొక్క యూఁడుచిలుకను జూపఁగా-నది తనపెంటిఁగా నెంచి యతని పావుర మచ్చట వ్రాలెనఁట! ఆకృతియందును రూపమునందును గొంచెమైన భేదము కానిపింపని కాకులును గొంగలునుసైతము వేలకొలఁది మందలో నున్న తమజతపిట్టను గడుదూరమునుండియైన గుర్తింపఁగలవు. భగవంతుఁడు పుట్టువులోనె దాంపత్య మేఱుపఱచుటచేతఁ బక్షుల కట్టిజ్ఞానము స్వాభావికముగా నుండును. అందును పావురము లధికజ్ఞానము కలవి. అట్టిపావురము చిలుకను జూచి తనపెంటి యని భావించి యచట వ్రాలె ననుటకంటె విరుద్ధ మిం కేమున్నది ?

ఇఁక సుబుద్ధి వారించినవిధము చూడుఁడు.

" రాణివాసమునకు రాజు లేనపుడు- పో నీవుఁ జెల్లదు బుద్ధి నూహింపు
గణుతింపరానిచక్కనిది చిత్రాంగి- జనులలోపల శౌర్యశాలివి నీవు
అదరిపాటున నొంటి నరిగితి వేని-ముదితనీపైఁ బడు మోహంబుచేత"

సుబుద్ధికి జరుగనున్నది ముందుగానె యెట్లు తోఁచెనో ! ఒకవేళ నతఁడు త్రికాలవేదియేమో ? అయినచో నిట్లు జరుగునుగావున మీరు వేఁటకుఁ బోవల దని చెప్పి రాజును వారించినచోఁ జాల బాగుండెడిది. లేదా, సారంగధరుని పావుర మెగురవేయునప్పుడే వారించినను నింతకంటె బాగుండెడిది. కవి తనకు ప్రౌఢిమ చాలనందున నిది ప్రౌఢమార్గమనుకొని ముం దేమిచెప్పఁదలఁచెనో దాని నిచ్చటనే స్పష్టముగా వెల్లడించెను ! ఈకథ కల్పిత మనుట కిదియొక్కటె చాలుఁ.

3. చిత్రాంగి సారంగధరునికడఁ దనయభిప్రాయ మేతీరున వెల్లడించెనో కనుఁగొందము.

" రానేమి పోనేమి రాజుతోనేమి ?- నేనె యొంతటికైన నీకేమిభయము
మచ్చికనినుఁగూడ్చిమనసునంజిల్ల- ముచ్చటాడఁగవలెమోహంబుమీఱ
జనపతి మును నీవునమ్మింకనాకు- ననుమాన మేల రమ్మనిచెట్టబట్టి

చూడుమా యని వ్రేలు సూటిగాబట్టి- మేడలోపలఁ దీఁగె మెఱుపుచందమునఁ

చిత్రజకేళిచౌశీతిబంధముల- చిత్రరువులఁ జూపి చిఱునవ్వు నవ్వి
చనుబంతులదరంగసారంగధరుని- బెనఁగుచునిట్లనిప్రియముతోఁబలికె
దీపింపఁగా బహుదినములనుండి- నీపైని నాప్రేమ నిలిచియుండెడిని
నాడఁబోయినతీర్థ మరుదెంచినట్లు- నేఁడు మోహము దీఱ నినుఁ జూడఁగంటిఁ

దప్పదు విరహవేదనకు నే తాళ. నిప్పటిపనిఁ దీర్పుమీ దిగొజవ్వాజి
వాపు లెంతు వదేల వలపున్నచోట- వావుల నెంచఁగ వలవదీపట్ల
గురుభామనంటఁడాకోరిచంద్రుండు- వరుసనుగ్రీవుండువదినెఁగైకొనఁడె
చలము సేయకుమవి చక్కనిమేడ- తలుపులు మూయంగ......
బాగాయె నీఁకఁజాలు పది వేలువచ్చె-సాగిపోనిమ్మని సారంగధరుఁడు
బిట్టాడఁగాఁజూచి వెలఁదిచిత్రాంగి- గట్టిగామొలదట్టికరములఁబట్టి
పెనచిపోనీయక పెనఁగులాడఁగను " అనిచెప్పఁబడెను.

పద్యకావ్యము నందింతకంటెను పచ్చిబూతులుకలవు. ఇది యెం తస్వభావ విరుద్ధముగా నున్నదో చూచితిరా ? ఎంత వలపుగలిగినను దనహృదయమును వెల్లడించు స్త్రీ సాధారణముగానుండఁ బోదు. అం దును జేష్టలచేతనే కాని వాక్కులచేత వెల్లడించు స్త్రీ బొత్తుగా నుం డదు. స్త్రీలయందిట్టి గుట్టు స్వాభావికముగా నుండుటచేతనే సహజ ముగాఁ బురుషులు వారికి వశులై యుండుట తటస్థించుచున్నది. ఇంత యేల, నూతనపురుషునితో మాటలాడునప్పుడు వేశ్యసైతము లజ్జ నుజ్జగింపఁ జాలదు. అట్టిచోఁ గులకన్యయగు చిత్రాంగి యింత సాహ సముగా మాటలాడఁ గలిగెననుటకే కవి యెట్లు సాహసింపఁ గలిగెనో నే నూహింపఁ జాలకున్నాఁడను.

ఆమెయిట్లు చౌశీతిబంధముల చిత్రరువులతో నలంకరింపఁ బడి

యుండెనఁట. వ్యభిచారమే జీవనముగాఁ గల వేశ్యలయిననుగూడ నింతసాహసముగా నుండరుకదా ! రాజాంతఃపురమిట్లుండెనని యాకవితప్ప మఱి యెవ్వరేని గనియేని వినియేని నుండురేని జిత్రాంగియునట్లు చేసియుండు నని నిశ్చయింపుఁడు. ఈవిధముగా నీగ్రంథ మాదినుండి యంతమువఱకు స్వభావవిరుద్ధములగు కల్పనలతో నిండియుండి యథార్థముకాదని తానె చాటుకొనుచున్నది. ఇట్టిదాని నింకను విమర్శించుట కాలమును వ్యర్థపుచ్చుటగాఁ దలంచి యింతటితో విడచితిని.

ఓచదువరులారా ! యిందుఁ గొంచెమేని యథార్థము లేకపోవునా యని మీమనసునందు శంకపొడమెనేని, భోజచరిత్రమును స్మరణకుఁ దెచ్చుకొనుఁడు. వేఱు వేఱు దేశములయందు వేఱు వేఱు కాలములయందు వెలసిన భోజరాజు, కాళిదాసుఁడు, భవభూతి మొదలగువారందఱు నొకచోట నొక కాలమున నున్నట్లు కల్పించిన తద్గ్రంథకర్త వాక్యములు నమ్మి పండితులు సైతము మొన్న మొన్నటి వఱకు మోసపోయి యుండలేదా ?- ఇప్పుడుసైతము సామాన్యులు కొందఱా మోసమునందే కప్పబడి యుండలేదా ? అట్లు బోధితలకును బాటన వ్రేలికిని ముడి బెట్టుట పూర్వాచారమే కాని మన సారంగధరచరిత్రకారుఁడొక్కఁడు మాత్రమే సలిపినది కాదు.

అట్లయినచో రాజమహేంద్రవర సమీపమున నున్న కాతేరుమెట్టను సారంగధరుని మెట్టయనుటయును- మండల న్యాయాధిపతి నివాసము సలుపు గోదావరీతీర సౌధమును జిత్రాంగిమేడ యనుటయును గారణమేమని మఱియొక శంకపొడమెనేని నీదిగువవాని నాలోచింపుఁడు భీముని పట్టణము పూర్వ మేకచక్రపురమనియు, భీముఁడు బకాసురుని కల్చి, యందలి ప్రజలను గాపాడుటచేత దాని కా నామము కలిగె ననియు, విజయనగర సమీపమున యున్న రణస్థలమను గ్రామము కడ భీమబకాసురుల యుద్ధము జరిగెం గావున నా చోటున కాపేరు కలిగెననియు

జెప్పుదురు. ఏకచక్రపురము పాంచాలదేశమునకు సమీపమున నున్న ట్లును, పాంచాలము కురుదేశమునకు సమీపముననున్నట్లును గానం బడుచుండఁగా నిట్లనుటకుఁ గారణ మేమి?

లోకమునం దిట్టి వెన్నియో కలవు. ఇట్టి మూఢసౌంజ్ఞల కర్థము గాని, కారణముగాని విచారింపఁ బూనుట కాలము వ్యర్థపుచ్చుటయే కాక యేమిలాభము ? కాఁబట్టి యిట్టి విపరీతశంకలం బడక దీని మర్మ మంతయు వెంకటకవి బాలసరస్వతి యప్పకవి యను నీముప్వు రిలో నుండఁబోలునని మనసున నుంచుకొని యథార్థమును గనిపెట్టుట కొఱకు యత్నింతురు గాక.

మాటవరుస కొకసారి తచ్చరిత్రాంశము లన్నియు సత్యము లని కూడ ననిచూతము. అయినను నట్టివానిని గ్రంథరూపమున వెలయింపఁ గూడదు. నాటకరూపమున బొత్తుగాఁ గూడదు. అయోగ్యులకు నీతిని బోధించుటకై యోగ్యుల చరిత్రములను వ్రాయుట యావశ్యకము గాని యెచ్చటఁ జూచిన ప్రత్యక్షమగు నయోగ్యులం గూర్చి వ్రాయుట యా వశ్యకము కాదు. వ్రాయఁ బూనినచో నెంద అయోగ్యులచరిత్రములను వ్రాయఁ గలము ?

దశరూపకాదిలక్షణగ్రంథములలో:—మూలకథయందుఁ బ్రి ధానులం గూర్చి యెందేని ధర్మవిరుద్ధముగఁ జెప్పఁబడినచో రూపక మునం దావిషయమును ధర్మ నిబద్ధముగా నుండునట్లు మార్చుట కాని, యాభాగమును విడచుట కాని సలుపవలె ననివిధియింపఁబడి యుండ నిట్టికథరూపకముగా వ్రాయఁబడుట కెట్లర్హ మైన దగును ?

మహాకవివిరచితములైన నాటకము లెన్నియో కలవు గదా ! వానిలో నొకదానియం దైనఁ బరకీయ (జారిణి) నాయికగాఁ జేయం బడినదా ? కాళిదాసుఁడు తన విక్రమోర్వశీయమునకు వేశ్యను నాయి కం జేసి పవిత్రురాలినిగా వర్ణించెను. ఆమె దేవవేశ్య కావున నట్లు చేసెనందు రేమో ? శూద్రకుఁడు తన మృచ్ఛకటికమునకు వసంతసేన

యనువేశ్యను నాయికగా నొనర్చి కులకాంతలంద ఱామెం జూచి నేర్చు కొనఁ దగినయోగ్యత లెన్నియో కలిగినదానినిగా వర్ణించెను.


కాఁబట్టి వీనిచేత నీతిబాహ్యలైన స్త్రీలను నాయికలుగా నుంచి నాటకములను వ్రాయుట బొత్తుగాఁ గూడదని స్పష్టముగాఁ గానంబడు చుండ నిప్పటి మనవారు సారంగధరను తారాశశాంకము మొదలగు నీతిబాహ్యములైన నాటకములను రచించి- ఖండాంతరపండితులుసైత ము గొనియాడునట్లు గ్రంథములను రచించి- మన పూర్వీకవులు మన దేశమున నాటిపోయిన కీర్తిలతను మూలచ్ఛేదము చేయుటకు యత్నిం చుచుండిరి. ఇట్టి నాటకములం బ్రదర్శించునప్పుడు వేశ్యలును వ్యభిచారి ణులును దక్క కులకాంతలు దత్ప్రసంగమును వినఁగలరా ? తన్నటన ముం గనఁగలరా ? మగవారిలోసైతముఁ దగువారు విలోకింప నొల్లరు.

అట్టి సందర్భమే నే నీనాటకమును రచించుటకుఁ గారణ మైనది. దీనికి సారంగధరనాటక మని పేరిడినచోఁ దగువారు ముట్టకపోదు రను భయముచేతనే ముట్టుటకైన నర్హత కలుగుటకుఁ జిత్రాంభ్యుదయ మని గూఢముగా నామకరణముఁ జేసితిని.

మత్సరహృదయు లిం దేవంకనైన దోషముం గ్రహించి యానం దింపఁ గలరు. నిర్మత్సరులగు పండితులు గ్రహింపఁ దగినగుణ మిం దెయ్యెడనైన వెలయించి నన్ను ధన్యుం జేయఁ బరమేశ్వరుం బ్రార్థిం చుచు దీనిని విరమించెద.

K. NarayanaRao,
Author.

గీ. ఎట్టిగుణవంతుఁ డేనియు నెల్లవారి
మెప్పు మగుమాడ్కి క్షితిఁ జరియింపలేఁడు;
ఎట్టిపండితుఁ డేనియు నెల్లవారి
మెప్పు మగుమాడ్కి కృతి రచియింప లేఁడు.



శ్రీ

మేధాదక్షిణామూర్తిపరబ్రహ్మణేనమః

చిత్రాభ్యుదయము.

ప్రథమాంకము.

ప్రదేశము—రాజమందిరము.

[రాజు, యువరాజు, సుబుద్ధి, హరిశర్మ, అర్హాసనములఁ గూర్చునియుందురు. విశారదుఁడు ఛాయాపటములను జూపుచుండును.]

రాజు—సందియ మేమి?

గీ॥ గానమును, జిత్రరచనయుఁ, ♦ గవితయు నను
మూఁడు వోలెను జగమున ♦ మోహపఱుపఁ
గలుగుకళ లేదు; కానసే ♦ గలుగు నవ్వి
పుణ్యమున నందు, రభ్యాస ♦ మునను గాక.

అందును జిత్రవిద్య కడుఁ జిత్రమైనది. ఏమా? భగవన్నిర్మిత రూపములకుఁ బ్రతిరూపములు గలిగియుండును. మఱియు సర్వజనులకు సంతోషము గలిగించునది కావున ప్రథమగణ్యం బనం దగు. ఈచిత్రవిద్యవలననే కదా:—

గీ॥ పూని పలునాళ్లు తిరిగినఁ ♦ గానరాని
రాచకన్నల నొకముహూ ♦ ర్తంబులోన
నింట నుండియె కనుఁగొంటి ♦ మింతకంటె
వింత వేఱొండు కలదె? యీ ♦ విశ్వమందు.

హరి—మహారాజా! అంతకంతకు నాగరికత హెచ్చుచుండుటచేత;

గీ॥ చదువులను నేర్చి, ప్రకృతిశా ♦ స్త్రముల నెఱింగి,
యన్యదేశాటనము సల్పి, ♦ యతికుశాగ్ర
బుద్ధులై కొంద ఱిప్పుడు ♦ పూర్వ మెందు
విని యెఱుంగనియవియెం గ ♦ ల్పింతు రధిప!

రాజు—సరి కాని- ఇట్టి సంతోషసమయమునఁ బెద్దమంత్రిగారు లేనందుకు చాల విచారముగా నున్నది. అయినను దీర్ఘయాత్రల కరిగిన గుణదేవుఁడుగా రిట్టిచిత్రములను దిలకింపక పోరు; కాని, యాయనతోఁ గలసి యనుభవించు వేడుకమాత్రము మనకు లేక పోయినది.

సుబు—మహారాజా! మాతండ్రిగారియెడఁ దమరు చూపిన దయకు మేము ధన్యులము.

హరి—(తనలో) ఔరా! అదృష్ట మన్న వీరిదే యదృష్టము. ఏమా? ఈమహారాజాదినుండియు వీరియెడ నిట్టి యాదరమునే చూపుచున్నాఁడు. ఇంత యేల? యీమధ్య గుణదేవుఁడు తీర్థయాత్రకేఁగ, నాయుద్యోగ మాతని కొమరుం డగు నీకసుగాయకే కట్టి పెట్టెను గాని తరువాతమంత్రి నగు నామాటఁ జలపెట్టనైన లేదు. ఈతని పక్షపాతబుద్ధి కింతకంటె వేఱునిదర్శనము కావలెనా? కావుననే తండ్రికొడుకు లిరువురు రాజు తమవాఁడు కదా యని నాపై జంకెలు వేయుచుందురు. కానిమ్ము, ఆవృద్ధజంబుక మరుదెంచులోపల రాజును వశపఱచుకొనకుందునా?

యువ—తండ్రీ! చిత్రవిద్యను గూర్చి తమరు సెలవిచ్చినది యథార్థమే. అయినను- యివి సృష్టివైచిత్ర్యము లయినచో నష్టము లేదు. కాని- కేవల యువతీరూపము లగుటచే నివి ప్రదర్శిం

చుటవలన లోకమునకుఁ గొంత యుపకారము కలుగునని నాయభి
ప్రాయము. ఏమందువా ?

గీ॥ కన్నుదోయిని వసియించి ♦ కామదేవుఁ
డంబుజాస్యల దర్శన ♦ మైనయపుడు
బుద్ధిని గలంప నెంతటి ♦ పురుషుఁడైనఁ
బాపపు వికార చేష్టల ♦ పాలు గాఁడె ?

సుబు—మేలు. యువరాజా ! మేలు !. లోకోత్తరమైన నీతివర్తన
ముచే నీవు లోకమున కుపాధ్యాయుఁడ వగుచున్నావు.

రాజు—కుమారా ! నీవు చెప్పునది నిజమే. సర్వజనులును సమాన
ముగ నాదరించునది సౌందర్యవతి యగు కన్యయే గనుక యాతఁ
డు దానినిమాత్రమే యిందుఁ జూపుచున్నాఁడు.

విశా—మహారాజా ! (పటమును జూపుచు) యీమెం దిలకింపుఁడు.
ఈమె మహేంద్రనగరాధీశ్వరుని కన్య. సమస్తవిద్యలయందును
యీమె సరస్వతి యనఁబడును. విద్యలోఁ దన్ను గెలిచినవానిఁ
గాని వివాహ మాడకున్నందున నెందఱో రాజకుమారులు యీ
సుందరాంగికై నోడి చనిరి.

రాజు—సర్వ శుభలక్షణలక్షితమైన యీమె ముఖసౌందర్యము
విద్యలకు నిలయమైనట్లు వెల్లడి యగుచునే యున్నది.

విశా—(వేఱొకటి చూపుచు) రాజశేఖరా ! యీజగదేకసుందరిని
జూడుఁడు.

ఈనవమోహనాంగి సొగ ♦ సెంతని వర్ణన సేయవచ్చు నీ
మానిని రూపచిత్రములు ♦ మానవనాథవరు ల్స్వకీయ శ
య్యానిలయాంబులందు వెల ♦ యఁ స్థటింతురు రూపగర్వముం
బూని నిజాంగన ల్మెలఁగఁ ♦ బోవ వటంచుఁ దలంచి శ్రీమాన్యులన్

అందఱు—(ఆశ్చర్యముతోఁ జూతురు)

యువ—(తనలో) ఓహో! యేమి యీయద్భుతము! లావణ్యస
ముద్రము పొర్వంగలేదు కద! ఈసర్వాంగసుందరిని సృష్టించుటచే
బ్రహ్మ తనప్రజ్ఞను బూర్తిగాఁ బ్రకటించుకొనెను. (ఆలోచించి)
కాదు- కాదు- నేనే పొరఁబడితిని. ఈజగన్మోహినిని జతుర్ము
ఖుఁడు సృష్టించి యుండఁడు.

చ॥ ఘనమతి నూర్వసీప్రముఖ ♦ కాంతలఁ జేసి యజుండు కీర్తినిం
గనుటలు చూచి చూచి, యల ♦ కాయజుఁ డెల్లవిధంబుల న్మనం
బునఁ దలపోసి పోసి, జగ ♦ ముల్ భళిరే యనఁ జేసి యుండు నీ
మెను; దమప్రజ్ఞచే నొరులఁ మించఁ దలంతురు కాదె? నేర్పరుల్.

రాజు—మేలు! విశారదా! మేలు! చూడఁ దగిన చిత్రమును జూపి
కన్నులపండువు గావించితివి.

చ॥ అనుపమ దివ్యరూప విభ ♦ వాన్విత యై తనరారు నీనెలం
తను సృజియించుట న్నలువ ♦ ధన్యుఁడు; తత్ప్రతిరూపము బ్రస్ఫుద
ర్శన మొనరింపఁ గల్గుట వి ♦ శారద! ధన్యుఁడ వీవు; నిట్టిదా
నిని గనుఁగొంట ధన్యులము ♦ నిక్కము మేమును నెల్లభంగులన్.

తెరలో—జయము, జయము, మహారాజా! దాక్షిణాత్యులపై దాడి
వెడలిన విజయసేన సేనానాయకులవారికడనుండి వచ్చిన సువేగుఁడు
ద్వారముకడ వేచి యున్నాఁడు.

రాజు—ఏమీ? సేనాధిపతికడనుండియా! శీఘ్రముగా రమ్మనుము.
విశారదా! నీప్రదర్శనము క్షణకాలము నిలుపుము.

సువే—(ప్రవేశించి) జయము, జయము, మహారాజా! సేనాధిపతిగా
రీలేఖను దమకు సమర్పింపు మనిరి. (లేఖ నిచ్చును)

రాజు—చదువుకొనును. (అది సుబుద్ధి కిచ్చును.)

సుబు—　　స్వస్తి శ్రీమన్మహామహీమండల మండనాయమాన రాణ్మహేంద్రపురవరాధీశ్వర చాళుక్య వంశవర్ధన విష్ణువర్ధనమహారాజ రాజపరమేశ్వరాదిబిరుదాంచిత రాజరాజనరేంద్ర ధరాతలేంద్రులవారి సన్నిధికి:—

సేనాధిపతి విజయసేనుఁడు కళ్యాణపురనగరతలమునుండి నమస్కారపూర్వకముగా వ్రాసికొను విజ్ఞాపనము:

ఏను దేవరవారిచే ననుజ్ఞాతుండనై సకలయోధనికరముతోఁ బురము విడచినది మొదలు నేఁటివఱకు భగవదనుగ్రహమువలనఁ జెక్కు చెమర్పకుండ నింతదనుక నేలినవారి కీర్తివల్లిని బ్రోఁకించితిని. ఇచ్చటఁ ద్రిభువనమల్లునకును మాకును బ్రవర్తిలిన దారుణసంగ్రామంబునఁ గాలవశమున నొక యమ్మొనకోల కాల నాట నిప్పుడు కొంచెమస్వస్థుఁడనై యున్నాఁడను. కావున సేనానియోగమునందు దక్షులైనవారి నేరి నైన శీఘ్రముగాఁ బంపఁ గోరెద.

కళ్యాణపురము　　}　　ఇట్లు విన్నవించు సేనాధిపతి,
శకము ౯౮౫ చైత్ర శు ౫ }　　విజయసేనుఁడు.

రాజు—ఏమీ? మా విజయసేనుఁడుకూడ గాయపఱుపఁబడెనుగా? ఓరీ! దాక్షిణాత్యహతకా!

గీ॥ ఘనతరాభీల నమదదంతి కర్ణ
కుహరపాటననిస్వాన ♦ ఘోరభీమ
రారవంబున గుండియ ♦ లవియఁ జేసి
కట్టి కొనితెచ్చెదను నిన్నుఁ ♦ గాఢికొమ్ము.

అమాత్యులారా! కదనతలంబున కరుగఁదలంచితిని; కావున సత్వరము సన్నాహముఁ గావింపుఁడు.

సుబు—ఈస్వల్పకార్యమునకుఁ దమరే యరుగవలెనా?

రాజు—ఏమి ? ఇది స్వల్పకార్యమా ?

సుబు—కాదా మఱి ? శత్రుకాననముల క్షణములో దహింపఁజేయు విక్రమోపేతు లని విఖ్యాతిని గన్న మీకు- అల్పు లగు యీ ద్విడవనాంకురములను సంహరించుట స్వల్పకార్యము కాదా ? ఇంతకును- పూర్వులబంతివలె నీపృథివి నంతయు మీచేతులఁ బెట్టఁజాలు సేవకు లెందఱో యుండ- మీరే యరుగవలెనా ?

రాజు—అట్లయిన సమరమున కనుపఁ దగినవారిని సత్వరమె నిర్ణయించి క్షణములమీఁద నచట వారిలు సన్నాహముఁ గావింపుఁడు.

హరి—(తనలో) ఇపుడు మంచిసమయము సమకూరినది. సుబుద్ధిని సమరమున కనిపినచో శాత్రవులచేతిలోఁ జచ్చినను జచ్చును. బ్రతికి వచ్చినను వచ్చులోపల రాజును వశపఱచుకొనవచ్చును. (పైకి) మహారాజా ! మన సుబుద్ధిగారికంటె సమర్థులు మఱియొకరు గలరా ? ఈసమయమునం దీయనకంటెఁ బనఁదగినవారు లేరు.

రాజు—(ఆలోచించును.)

సుబు—మహారాజా ! యూరకుంటి రేమి ?

గీ॥ తమకు మానమె సొమ్ముగాఁ • దలఁచువారు
బ్రాహ్మ్యమును క్షాత్రమును గల్గి • ప్రబలువారు
నారయ నియోగిభూసురు • లనెడువారు
వారి నని కంప శంకింప • వలెనె భూవ ?

రాజు—నేను శంకించుచున్నమాట సత్యమే; కాని- మీ సామర్థ్యము కొఱకు కాదు- మఱి యెందుకొఱకా ? "నే నూర లేనపుడు నాకుమారు ని ట్లనుపఁ దగునా? " యని మీనాయనగారును; "చిఱుతవయస్సువానిని సమరమున కె ట్లనిపె! " నని లోకులును గూడఁ గటకటపడుదు రేమో యని.

హరి—విచారింపఁ దగినది సామర్థ్యము కాని వయసు కాదు. ఈయన సామర్థ్య మెఱుఁగనివా రెవ్వరు కలరు?

సుబు—తమకు సమర్పింపఁబడిన దేహము తమకొఱకు వినియోగపడి నపుడు తండ్రిగారు గాని- తదన్యులు గాని వేఱువిధముగా భావించుటకు వీలు లేదు. కావున,

ఉ॥ ఆనతి యిచ్చి పంపుము నృ ♦ పాగ్రణి! యూరక నందియుంబులం
బూనక; కుంతలేశ్వరుచ ♦ మూతతితోడ తృణంబులోపలన్
సేనలు లేకయే, రణము ♦ సేయకయే గొనితెచ్చెద; న్భవ
న్మానస మద్భుతార్ణవనిమ ♦ గ్నము గాఁగ, జగంబు మెచ్చఁగన్.

రాజు—మంచిది, లోకాపవాదమునకు నేను లొంగిపోకుండ సమర్థత గలవారి నేగినైన సహాయమునకుఁ గొనిపోండు.

యువ—తండ్రీ! సరినో యన నేల?

గీ॥ నను సుబుద్ధిని జంటఁగా ♦ ననుపు మయ్య!
గాలియును, గీలియును బోలెఁ ♦ గాల్చి వైరి
వనము, లామసి యెరవుగా ♦ ననుపు పఱచి;
తమ యశోవల్లి నాటి వ ♦ త్తుము నృపాల!

హరి—(తనలో) ఈతఁడుం గూడఁ జనినచో నింక నా కేయడ్డము నుండదు, (పైకి) మహారాజా! యువరాజుగారి పలుకులు చాల యుక్తముగా నున్నవి.

రాజు—అవును. నాకును అట్లనే తోఁచినది. (యువరాజుతో) వెంటనే ప్రయాణమై పోయి, విజయసేనునితోడను, విజయలక్ష్మితోడను శీఘ్రముగా వెడలి రండు. మహామాత్యతనూభవా! తండ్రిగారుకూడ నూర లేరు; కావున నెంతత్వరలో వచ్చిన నంత సంతసించెదను.

సుబు—చిత్తము. (నిష్క్రమించును.)

యువ—(నెపడించుచు) నా కిప్పుడు సమరమునకుఁ బోవుట సంభవిం
చినందులకు సంతసముగానె యున్నది; కాని కడపటఁ జూచిన
కన్యాతిలక ముద్భవించుటచేత నేవంశము ధన్య మైనదో- యామె
యునికిచేత నేపురము పావన మైనదో- యీరెండువిషయములు
యెఱుఁగకమునుపే యిచ్చటనుండి యేఁగవలసివచ్చినందుకుమాత్ర
ము యించుక విచారముగా నున్నది. ఓహో! యేమి యా
సౌందర్యశోభ!

గీ॥ ఆకమలనేత్రి చిత్రావ • లోకనంబు
చేతనే యింత హర్షముఁ • జెందె డెంద
మామెనే చూచు భాగ్యంబు • నబ్బెనేని
యింక నెంత హర్షంబు వ • హింపఁ గలదొ?

రాజు—సువేగా! నీవు పోవచ్చును.

సువే—చిత్తము (పోవును)

రాజు—విశారదా! నీవు కడపటఁ జూపిన కన్యాతిలకము- యేయదృ
ష్టవంతుని తపఃఫలమో యెఱిఁగింప మఱచితివి.

విశా—ఆమె కళింగేశ్వరుని యనుంగుఁగొమరిత.

రాజు—ఏమి! కళింగేశ్వరుని యదృష్టము! క్షీరసముద్రుని దిరస్క
రించినాఁడే! ఆమె నామ మేమో యెఱుఁగుదువా?

విశా—చిత్రాంగి యందురు.

రాజు—సెబాసు! నిజముగాఁ జిత్రాంగియే!

గీ॥ శశి పయోజాతములు, భృంగ • చంపకములు,
జలద చంద్రికలుఁ, గురంగ • సర్పములును,
వారణ మృగేంద్రములు, నైజ • వైర మెడలి
యమరె నీచాన యెడలఁ జి • త్రాంగి కాదె?

హరి—(తనలో) కడపటఁ జూపిన చిత్రమునందలి కన్నియ- యీ

యన కన్నులకుఁ గడు నింపుగాఁ గనుపించినట్లు దోఁచుచున్నది. ఈసమయమునం దీయనకు వెఱ్ఱి యెత్తించితినో- క్షణములో స్వాధీన పఱచుకొన వచ్చును. పరులను వశపఱచుకొనవలె నన్న-వారిని దుర్వ్యసనములోనికి దింపుటయే. అందును స్త్రీవ్యసనము యొక్క చిత్రమేమో కాని, మిగిలిన వ్యసనముల నన్నిటిని మిం చినది. వయసు మీఱినవారు వలప్రసం దగిలిరేని యిఁకఁ జెప్ప వలసిన దేమి? ముదిసినవాని కామమును ముని క్రోపమును ముం దు వెనుక లెఱుఁగవు. కాఁబట్టి యీయనకుఁ గామవికారము కలి గింప వలెను. (పైకి) ఇప్పుడు మీరు అత్యంతలావణ్యవతిగా నెన్నిన యామె చిత్రమేది? పరధ్యానముగా నుండుటచే బాగు గాఁ జూడలేదు. మీరుకూడ మెచ్చఁదగినంత సుందరాంగి చిత్ర ముఁ జూపఁబడినదా?

రాజు—అయ్యో! మీరు సరిగాఁ జూడ లేదా? ఒక్క నాచేతనే గాదు- లోక మందఱిచేతను గొనియాడఁబడఁదగిన రూపవంతు రాలు. ఏది విశారదా! యాచిత్రాంగి ప్రతిచ్ఛాయ?

విశా—(చూపును.)

హరి—ఓహోహో! యీయామె యీలోకముచేతనే గాదు- ముల్లో కములచేతను గూడఁ గొనియాడఁబడఁ దగినది. మహారాజా! యీయామె కిట్టి నిరుపమానసౌందర్య మెట్లు సిద్ధించియుండును?

రాజు—పూర్వపుణ్యవిశేషమున.

హరి—ఈమె పూర్వపుణ్యవిశేషమునఁ గాదు. ఏధన్యాత్ముఁ డీమె కడ కంటిచూపులకు నోచినో నెనో యాతని పూర్వపుణ్యవిశేషము వలన.

రాజు—అదియును యథార్థమే. విశారదా! ప్రొద్దు పోయినది. నేఁటికి నీప్రదర్శనము నిలుపుము;

విశా—చిత్తము. (పోవును)

హరి—ఇట్టి సర్వాంగసుందరిని మీ రేల చేపట్టఁగూడదు ?

రాజు—ఇంతకన్న వివేకహీన మిం కేమైనఁ గలదా ?

హరి—అట్లనెద రేల ?

రాజు—నాయంతకొడుకు నట్టింట మసలుచుండఁగా- వానికి వివాహము సేయుట మాని- వయసుముదిరిన నేను తగుదు నమ్మా యని రెండవపెండ్లికి దారసిల్లవలసిన దేనా ?

హరి—మహారాజా ! అటులపిమ్మట అబ్బాయిగారికి మాత్రము వివాహ మొనరింపఁ గూడదా ?

రాజు—ఇప్పు డంత యవసర మేమి వచ్చినది? ఆఱువదిసంవత్సరములు హాయిగాఁ గడపి, సమస్తసుఖముల ననుభవించి, పాటిమాగిలో శహబా సనిపించుకొన్న నేను- మొదటిభార్య మొత్తో యని మొత్తుకొనుచుండఁ దగుదు నని రెండవభార్యకొఱకు తారు లాడుట న్యావని కాదు.

హరి—మీ రేమియుఁ దారులాడ నక్కఱ లేదు. పదిదినములలోఁ గన్యను దీసికొనివచ్చి మీపాదములచెంతఁ బడ వేయనా ?

రాజు—వివాహమునకు వ్యతిరేకము లగు విపరీతలక్షణము లన్నియు నాయందె వ్యక్తమగుచుండఁగాఁ గన్య నిచ్చుట కాకళింగేశ్వరున కంత కండ్లు మూసుకొనిపోయె ననుకొంటిరా యేమి ?

హరి—కళింగేశ్వరునకు మీకంటె గొప్పయల్లుఁడు లభించునా ?

రాజు—వరవిచారణ కైశ్వర్యమే ప్రధానము కాదు.

గీ॥ భాగ్యమున కీడుగాఁ గుల ♦ ప్రాభవంబు
దాని కీడుగ విద్యయు ♦ దాని కీడు
గా వయోరూపములు నున్నఁ ♦ గాక క్షితమ కు
మారికల నీయ నొల్లరు ♦ మహితమతులు.

హరి—అట్లనే కానిండు. అందు మీాయందు సమగ్రముగా లేని దెద్ది?

రాజు—కన్య ముఖ్యముగా నెద్ది కోరునో యట్టి యౌవనమే.

హరి—ఇప్పుడు మీావయస్సు జవరాండ్రచేఁ దిరస్కరింపఁబడునంత యధికముగా లేదు. అయినను, సందియము మీా కేల? సెలవిండు. సంబంధమును నిముషములో సమకూర్చుకొని వత్తును.

రాజు—ఇంత సులభముగా మీారు దీని నెంచుట నాకు వింతగా నున్నది.

హరి—గుణదేవునిపైఁ గల యాదరముచే నాప్రజ్ఞ నెన్నఁడు మీారు పరీక్షింప లేదు.

రాజు—(తనలో) ఇదియా వీని రాకడ! కానిమ్ము- చూతము (ప్రకాశముగా) ఆర్యా! మీారును గుణదేవుఁడుగారును మాకు సమానులే: అట్లు కాదని మీా రెన్నఁడును నాలోచింపకుఁడు. అదిగాక- యిప్పుడు మీా రేర్పఱచుకొన్న పద్ధతి నా కంత యంగీకారముగా లేదు. ఏమందురా? తనంతవాఁడు కొడు కుండఁగాఁ దాను వివాహమునకు సిద్ధపడిన వివేకహీనుఁడని లోకులచే ననిపించు కొనవలసిన లొచ్చుపని యేల చేయవలెను? అది యటులుండ, మీా రేగి యడిగినచో "ముదిమి హెచ్చినకొలఁదియు నీతఁడు మూర్ఖుఁ డగుచున్నాఁ" డని యాకళింగేశ్వరుఁడుమాత్రము న న్ననఁడా?

హరి—అయ్యా! అందఱిచేతను మిమ్ముల నవమానింపఁ జేయునంతటి యవివేకి గాఁడు యీా హరిశర్మ.

రాజు—(తనలో) వీని కెంతవిపరీతపుబుద్ధి పుట్టుచున్నది! (ఆలోచించి) కానిమ్ము- కళింగేశ్వరుఁడే తగినశిక్షఁ గావించును.

హరి—మహారాజా! ఆలోచించెద రేమి?

కం॥ సెల వొసఁగి చూడుఁ డాయలి
కులవేణిన్ క్షణములోనఁ ♦ గూరుతు; మఱి యం
దులకుం జాలనియెడ నా
తలఁ దరిగింపంగవచ్చు ♦ దయ మాలి నృపా !

రాజు—(తనలో) ఈయనపలుకు లతిచిత్రముగా నున్నవి. తా నీ పని చేయలేకపోయిన తలగూడఁ దరిగించుకొనునఁట ! పెండ్లిమాటల కరిగిన, నచట పరిభవ మందక వచ్చినచో నదియే పదివేలు. కానిమ్ము, తాఁ ద్రవ్వుకొనిన గోతిలో నవ్వాడు తానే దిగును; కాని, కూడ దన్నను యీతఁ డిప్పుడు వినుట లేదు. (పైకి) మంత్రివర్యా ! మీయిష్టము.

హరి—కృతార్థుఁడను. చాల ప్రొద్దు పోయినది. దయచేసి శయనింపుఁడు.

రాజు—మంచిది. (పోవును)

హరి—(ముందుకు నడచి తనలో) మహారాజునకు మదనావేశము గలిగించితిని. జయప్రదముగాఁ గార్యము చేసికొని రానియెడల శిరచ్ఛేదముఁ జేయించుకొనుటకుఁగూడ సిద్ధపడితిని. ఆగుణదేవు నవమానపఱుపవలె నని కదా నాయాశ? ఆతనిమాట యటుండ నిమ్ము. నాతల నాకుఁ దక్కినఁ జాలును. ఏవిధముగా నాలోచించినను యీసముద్రము దఱిలేనిదిగాఁ దోఁచుచున్నది. ఏమా ?

గీ॥ ఆయువతి యందకత్తెల ♦ నందకత్తె
వయసుఁ జాలఁగఁ గడపిన ♦ వాఁ డితండు
ఎట్లు కూటమి పొసఁగెడు ♦ నిర్వురకును
ముదిమి వలచిన నెవని నే ♦ ముదిత వలచు.

ఏటిబురదలోఁ దిగఁబడిన యాఁబోఁతువలెఁ గుడిచి కూరుచుండలేక యీకార్యపంకమునందుఁ జిక్కువడిన నేను బయటఁ బడుట


యెట్లో పరమేశ్వరునకే యెఱుక. (ఆలోచించి) కానిమ్ము యిప్పుడేమనుకొనిన నేమిలాభము ?

కం॥ ఔనో కాదో యని భయ
మానసుఁడై మొదలుపెట్ట ♦ మానిన నెవ్వరున్
కానేకా దేపనియును
గాన ధృతిన్ గార్యములకుఁ ♦ గడఁగఁగ వలయున్.

(నిష్క్రమించును)

ఇది ప్రథమాంకము.





శ్రీ

మేధాదక్షిణామూర్తి పరబ్రహ్మణేనమః

చిత్రాభ్యుదయము.

ద్వితీయాంకము.

ప్రదేశము—రాజవీధి.

వామనుఁడు—(ప్రవేశించి ఆశ్చర్యముతో) ఓహో! పట్టణ మెంత మనోహరముగా నలంకరింపఁబడినది! పెండ్లికుమార్తెతోఁ గళింగ నుండి బయలువెడలినది మొన్ననే కదా! అప్పుడే యీసంతోషవార్త పట్టణ మంతయుఁ బ్రాఁకినది కాఁబోలు!– కాని, దారి యందు మాకుఁ దటస్థించిన చిక్కు, వీరిపీనులయం దింకను బ్రవేశించి యుండదు. (కొంచెమునే పోఁగి) ఔరా! పౌరులు పంతము లాడికొనినట్లు ఒకరికంటె నొక రెక్కుడుగాఁ దమతమ వీధులను శృంగారించుటం జేసి, యెచ్చటఁ జూచినఁ గాచపాత్రముల వ్రేలాడుకాయమానములే; యంత్రపుత్రికల నమర్చిన దంతపు గంబములే; యెచ్చోట విలోకించినఁ బన్నీటిగొట్టములం దాపిన తోరణస్తంభములే. ఇఁక మహారాజుగారు కోటలోఁ జేయించిన యలంకారములకు మేరయే లేదు. ఈమహోత్సవమును జూచు వేడుకతో దూరస్థలములనుండి సైతము వచ్చిన ప్రజలచే నప్పుడే తోటలును దొడ్డు[illegible] నిండిపోయినవి. (సంతోషముతో)

ఇఁక వివాహదినములలో నెంతసందడిగా నుండునో! పెండ్లికంటె సంతోషకార్యము లేదు కదా ?

సీ॥ బహువిధభూషణాం ♦ బరసములంకృత
గాత్రులౌ బాంధవ ♦ వర్గములచేత
గాయక పాఠక ♦ కవి పరిహాసక
ప్రముఖవిద్యావినో ♦ దములచేత
వేణు మృదంగ ని ♦ స్సాణ వీణాముఖ్య
ఘనతర మంగళ ♦ ధ్వనులచేత
భక్ష్య భోజ్యాన్నాన ♦ పానీయ లేహ్యాది
సుమనోజ్ఞతర భోజ ♦ నములచేత
భవ్య పరిమళ ద్రవ్యసం ♦ పదలచేత
నవ్యతోరణ కాయమా ♦ నములచేత
నొప్పునట్టి వివాహ మ ♦ హోత్సవంబు
కరణి నేయుత్సవము ప్రీతిఁ ♦ గలుగఁ జేయు.

అయినను; యజమానులకు మాత్ర మంతగా సుఖ ముండదుం. ఏమన ?

సీ॥ మంతిలో నలిగి పోఁ ♦ జూచుచుట్టంబుల
మాటిమాటికి బ్రతి ♦ మాలలేక
పూఁటపూఁటకుఁ బంక్తి ♦ భోజనంబుల కతి
లౌక్యులఁ దిరిగి పి ♦ ల్వంగలేక
పాడి తొలంగి ప్రైఁ ♦ బడుధూర్తవైదిక
బృందంబులను దని ♦ యింపలేక
నగలుఁ గట్నములుఁ గా ♦ న్కలు నిచ్చుకొనువేళ
లం గల్గుతగవు లో ♦ పంగలేక

తలపఁ నేవారికిని రాక ♦ తప్పనట్టి
నాకబలినిష్ఠురములు వి ♦ నంగలేక
కార్యభారము తమపైని ♦ గలుగువారు
పడెడుశ్రమ మింత యనుచుఁ జె ♦ ప్పంగ వశమె ?

(క్రొంచముని పాఁగి) సంగతు లన్నియు సరిగా మనవిచేయుట్ట కుఁ ద్వరితముగా రమ్మని మహారాజుగారు వర్తమాన మంపుటచే ఆయాసము తీర్చుకొనుట కొక యఱక్షణమైనను వెసన్న పాల్చు కొనుటకు వీలు లేక వెంటనే పోవలసివచ్చినది. ఉస్. అబ్బ !

గీ॥ ఒడలు దాపక పని సేయఁ ♦ గడఁగునేని
సుఖము దక్కదు; కాసింత ♦ సుఖముఁ గోరి
యేమఱిన మాట దక్కదు; ♦ రామ ! రామ !
సేవకావృత్తికంటెను ♦ జేటు కలదె ?

ఇంకఁ గోటలోని కరిగి హారిశర్మగారికిఁ దటస్థించిన యాపత్తు ను గుఱించి మహారాజుగారితో మనవి చేసి, శీఘ్రముగాఁ బోయి రవంత శ్రమ తీర్చుకొనెదను. (నిష్క్రమించును)

(అంతటఁ దెర యెత్తఁగా నాస్థానమున రాజు కూర్చుండియుండును.)

రాజు—(తనలో) ఔరా! హారిశర్మసామర్థ్యము చాల ఆశ్చర్యముగా నున్నదే! కళింగేశ్వరు నొప్పించుటయేగాక కన్యనుగూడ వెంటఁ బెట్టుకొని వచ్చెనఁట ! కాని, యీదినము కూడనిదిన మగుటచేఁ బురప్రవేశమున కవకాశము లేనందున యూరివెలుపలి యుద్యాన వనమునందలి చతుశ్శాలాభవనమున విడియింపఁ జేసితిని. ఆహారి శర్మ యనినదానికంటె నతిశయముగానె చేసికొనివచ్చెను. కాని దారియం దేదో యాయనకు విపత్తు తటస్థించె నని చెప్పుచున్నా రు. ఆవిప త్తెట్టిదో యడిగి తెలిసికొనవలె నని కళింగ కరిగి

వచ్చిన వామనునికొఱకు వర్తమానమంపితిని; ఆతఁ డింతయాల
స్య మొనర్చుటకు హేతు వేమి చెపుమా?

వామ—(ప్రవేశించి) జయము, జయము, మహారాజా!

రాజు—వామనుఁడా! వచ్చితివా? దారిలో మీ కేమో చిక్కులు
తటస్థించిన వని వింటిమి. నిజమా?

వామ—మహారాజా! మేము పడినయవస్థ యేమని మనవి
చేయుదును?

రాజు—సంగతి యేమో సవిస్తరముగాఁ జెప్పుము.

వామ—హరిశర్మగారితో మేము యాకళింగ కరిగిననాఁడె కళింగే
శ్వరునితో మాటాడుట కవకాశము కలుగుటచే, మన మంత్రి
గారు మాటాడి సంబంధము సానుకూలపఱచిరి.

రాజు—ఆకళింగేశ్వరుఁడు తనతనయ నిచ్చుట కంగీకరించెనా?

వామ—ఏల యంగీకరించకుండును? కుమార్తెకు వరుఁడు దొరకక
కొట్టుకొనుచున్న కళింగేశ్వరుఁడు తగినసంబంధము దొరకినపుడు
తల యొగ్గకుండునా? తల యొగ్గుటయే కాదు; ఆలస్య మైనచో
సంబంధ మావలకు దాఁటిపోవు నని యామఱునాఁడె ఖడ్గవివాహ
ము గూడఁ గావించెను.

రాజు—(ఆశ్చర్యకోపములతో) ఏమి! ఖడ్గవివాహమా? అట్లు జరు
పు మని యాహరిశర్మ కెవ రాన తిచ్చిరి? తా నంతయాత్రిత
నొందవలసినయవసర మేమి వచ్చినది? ఈచాళుక్యవంశమునం
దెన్నఁడైన నేరికైన ఖడ్గవివాహము జరుగుట తా నెఱుఁగునా?

వామ—ఆసంగతి యాహరిశర్మగారే మనవిచేసికొనవలెను.

రాజు—మంచిది. తరువాత?

వామ—తరువాత నమ్మహారా జిచ్చిన ధన కనక వస్తు వాహన

దాస దాసీజనముతోఁ బెండ్లికొమరితను దోడ్కొనివచ్చుచు మొన్నటియుదయమున రత్నగిరికడ విడిసితిమి.

రాజు—తరువాత ?

వామ—అచ్చట మజ్జనభోజనాదు లొనర్చి, మార్గాయాసము తీఱుటకు సాయంకాలమువఱకు నిలిచి, మఱలఁ బయన మగుచుండఁగా జయపురాధీశ్వరుఁ డగు విజయభూపతి మమ్ము ముట్టడింపఁ దనసైన్యము నంపుచున్నట్లు స్కంధావారమునం దొకవదంతి కలిగినది.

రాజు—(ఆశ్చర్యముతో) విజయభూపతియా ? ఆతనికి మిమ్ము ముట్టడింప నవసర మేమి ?

వామ—ఈ రాజసుతను దన కిమ్మని విజయభూపతి పెక్కుసారులు వర్తమాన మంపఁగా- యీమె యిష్టపడనందున- కళింగేశ్వరుఁ డీమె నిచ్చుట కంగీకరించ లేదఁట ! అదిమొద లాతఁడు పగఁగొని యుండి, యిదియ యదన నని యూహించి, పట్టితెమ్మని లెక్కకు మించిన వీరభటులను బంపెను.

రాజు—ఔరా! ఏమి వీనిసాహసము! (ఆలోచించి) సరే. తరువాత!

వామ—హరిశర్మగా రావదంతిని విని, ఒక చెలికత్తెను నన్నును ఆ రాజకుమార్తెకుఁ దోడుగాఁ జేసి దాపుననున్న యొకకొండ చఱియలో దాచిరి· అనంతర మామెయాందోళికయందు, ఉచిత వేషముతో నొకపరిచారికం గూర్చుండఁబెట్టి, అది రక్షింపఁబడు చున్నట్లభినయించిరి.

రాజు—మంచిది- పిమ్మట ?

వామ—అంతలో సేనలు వచ్చి ముట్టడించినవి. అప్పుడు మనవారికిని వారికిని గొంత పోరు నడచినది. మనవారు మితముగా నుండుట చేతను, ఖాళీసైన్యఁ దగువిధముగా నడుపువారు లేకపోవుటచేతను

గొందఱు మడిసిరి; కొందఱు పాఱిపోయిరి; మిగతవారు పట్టు వడిరి.

రాజు—అన్నా! యెంతపని జరిగినది! హరిశర్మగా రేమయిరి?

వామ—పాఱిపోవుటకుఁగూడఁ బాలుపోక గాఁబోలు ముందుగానె పట్టుబడిరి! అట్లు పట్టుపడినవారి నందఱిని పాశబద్ధులం జేసి- పరిచారిక యున్న పల్లకితోఁగూడఁ- బట్టణమునకుఁ గొంపోయిరి-

రాజు—ఔరా! ఏమి విపరీతము! తరువాత?

వామ—పలువిధముల విలపించెను రాజకుమార్తెను బలుమాఱు లూఱడించుచు, సమీపగ్రామమున వాహకులం గుదిర్చి, శాత్రవులపహరింపఁగా మిగిలిన సామగ్రితో నెడనెడఁ దడవు మసలక పడి పడి వచ్చితిమి.

రాజు—(కోపముతో) విజయభూపతి యంతవిచ్చలవిడిగా సంచరించుచుండెనేమి? ఓరీ! కొండయెలుక! విజయభూపతీ!

ఆ॥ కొండవాండ్రు నిన్నుఁ ♦ గొలుచుచుండఁగ మాలఁ
గూరుచుండలేక ♦ కూళ వగుచు
బాట నేగువారిఁ ♦ బట్టి బాధించు నీ
కావరం బడంతుఁ ♦ గాచికొమ్ము.


వామనా! మంచిది. నీ వరుగుము.


వామ—చిత్తము. (పోవును)

రాజు—(తనలో) ఈవ్యవహార మిట్టులుండ- హరిశర్మ యాతని నె ట్లొప్పించెనో తెలియకున్నది. ఆకళింగేశ్వరుఁడో- అప్పుడప్పుడు నన్నవలోకించుచుండుటచే నావయోరూపముల బాగుగా నెఱిఁగినవాఁడే! తనకుమార్తెను నా కిచ్చుట కె ట్లంగీకరించెనో తెలియకున్నది! అంగీకరించుటయే కాదు- అప్పుడే ఖడ్గవివాహముకూడ జరిగినదఁట! ఔరా! ఇంతవఱ కేమచ్చరియా తెలుఁ

గని యీరాజరాజనరేంద్రుఁడు, యిప్పటికి యీవయస్సున లో
కులపెదవులకు లోఁగవలసినయోగము తటస్థించినది కాఁబోలు!
సంబంధ మొనఁగూర్చుకొనివత్తు నని తా నన. వయసు గడపిన
వానికిఁ గన్య నిచ్చుటకు వా రేల యంగీకరింతు రని నే నూ
హించి. అచ్చటికిఁ బోయి యడిగి, యాకళింగేశ్వరునిచే నామాట
యనిపించుకొనినఁ గాని యాతిక్క తిరుగ దని యెంచి. అటులే
కాని మ్మని హరిశర్మతో నంటిని. అదియే నాయనుమతిగా నెంచి
కొని, చూడఁ బోయి కాల్చి వచ్చినట్లు గావించుకొని వచ్చెను.
ఇప్పుడు నేచేయవలసిన దేమి? యీమెను వివాహ మాడుటయా?
వల దని నిరాకరించుటయా? వివాహమునకు నాయంతరాత్మ
యించుకంతయు నంగీకరించుట లేదు. నిరాకరించినయెడల
నామెజీవితమున కెంతయుపయశము కలుగును. ఇంతకును వయసు
గడపిననన్ను వరించుట కామె యెట్లంగీకరించెనో? (కొంచెము సే
పాలోచించి) నడచినవృత్తాంత మంతయు నామూలాగ్రముగఁ
దెలిసికొందమన్న నాతఁ డచ్చట చిక్కవడెను. (ఆఁగి) కానిమ్ము,
యీలోపున కళింగరాజసుతవలననైనను సంగతి గ్రహింపకుందు
నా? ముందుగా విజయభూపతిగర్వ మడంచి హరిశర్మాదులను
విడిపించుటకై వెంటనే ప్రయత్నించవలయును.

ఇది ద్వితీయాంకము.





శ్రీ

మేధాదక్షిణామూర్తి పరబ్రహ్మణేనమః

చిత్రాభ్యుదయము.

తృతీయాంకము.

ప్రదేశము — ఉద్యానవనము.

[చిత్రాంగియు లలితాంగియుఁ బ్రవేశింతురు]

లలి—భర్తృదారికా! నీవు పలికినది నిజమే; కాని యిట్టిసమయములందు విచారముగా నుండరాదు.

చిత్రాం—సఖీ! తలిదండ్రులను విడచివచ్చినందులకు నేను విచారించుట లేదు. ఆఁడుపుట్టువుఁ బుట్టినప్రతివారును అత్తవారింటి కరుగుట యెప్పటికయినను దప్పదని నే నెఱుఁగనా? మఱి యేమందువా? నానిమిత్తము శత్రువులచేఁ జంపఁబడినట్టియుఁ, బట్టుపడి కొంపోఁబడినట్టియుఁ బ్రియజనము మాటిమాటికి జ్ఞప్తికి వచ్చుటచే మనస్సునందు విచారముగా నున్నది.

లలి—దైవయత్నమునకు మన మేమి చేయఁగలము. అయినను, నీ తండ్రిగారును, మామగారునుగూడ విజయభూపతిని నామైకశేషుని గావింపకపోరు; కావున మన మాసంగతిని మఱచిపోవలెను.

చిత్రాం—మన మిల్లువిడచినవేళ మంచిది కాదు. దానికితోడుగాఁ గూడనిదినమునఁగూడ నిచటఁ బ్రవేశించితిమి. ఇందువలన ముందేమి కానున్నదో తెలియదు.

లలి—ముద్దరాలా ! ముం దేమి వచ్చునో యని యిప్పుడే బెంగఁగొనియెదవా ? ఈసందియము తీఱుటకే కాదా నీమామగారు నేఁడును రేపును మనల నిందే యుండుమనిరి ?

చిత్రాం—రేపుకూడ నిందే యుండవలెనా ?

లలి—(చిఱునవ్వుతో) ఇన్ని యేండ్లోర్చినదానవు యిఁక రెండుదినము లోర్చుకొనలేవా ?

చిత్రాం—నీవు పరిహాసములకు సమయాసమయము లెఱుఁగవు సుమా !

లలి—(వినుట నభినయించి తనలో) యెవ్వరో వచ్చుచున్నట్లు చప్పుడగుచున్నది. (చెట్లసందులనుండి చూచి) పోలికలనుబట్టి భర్తృదారకుఁడని తోఁచుచున్నది. (నిదానించి) సందియ మేమి? ఆయనయే. ఎంతయదృష్టము ! (పైకి) సఖీ ! యెవ్వరో వచ్చుచున్నారు చూడుము.

చిత్రాం—(చూచి) అయ్యో ! తెలివిమాలినదానా ! ఎవ్వరో యనెద వేమే ?

లలి—పోనిమ్ము-నీహృదయేశ్వరుఁడే యనెదఁ గోపింపకుము.(తనలో) ఓహో ! భగవంతుఁడు నాకోరిక నెంతలో ఫలింపఁ జేసెను!

చిత్రాం—చెలీ! ఆయన రాకముందే మనము పోవుదము నడువుము.

లలి—ఎంతచమత్కార మమ్మా ! ఇట్లుపలుకఁగానే నీకుఁ గలయభిలాష యొంతయు వెల్లడి కా దని నీయభిప్రాయము కాఁబోలు !

చిత్రాం—ఇందు చమత్కార మే మున్నదే ?

లలి—మఱి పోవుద మనెద వేల ?

చిత్రాం—నే నిప్పు డాయనకంటఁ బడఁదగిన వేషముతో నుంటినా ?

లలి—అట్లయిన నీవు పొమ్ము- నే నేపొదలోనో దాఁగియుండి చిరకాలమునుండి చూడఁగోరిన యీమహాభాగుని చూచియేవచ్చెదను.

చిత్రాం——(చిఱునగవుతో) నేనుమాత్రము నిన్ను విడచి పోఁగల
నా ? నీ వెచ్చటనుందువో నేను నచ్చటనే యుందును.
లలి——నేను మొదటనే చెప్పితిని కాదా ? (అని నవ్వును)
చిత్రాం——అదిగో ! పాదరక్షలచప్పుడు వినవచ్చుచున్నది. ఆయన
సమీపమునకు వచ్చినట్లున్నారు. అలసించక దాఁగియుండుటకుఁ
దగినతావు చూడుము.
లలి——అవు నవును. మన మీపూవుటీరమున దాఁగుదము రమ్ము.
ఇద్దఱు——(దాఁగుదురు)
యువ——(ప్రవేశించి) ఔరా ! ఆకుసుమాయుధుచరిత్ర మెంతయ
ద్భుతమైనది !

గీ॥ అతనుఁ డాతఁడు, కీరవా ♦ హనము, చెఱకు
విల్లు, తేఁటులగొనయము, ♦ విరులతూపు,
లాకుఁబాకులు, పక్షిసై ♦ న్యం, బదెట్లొ
సకలజగములు సాధింపఁ ♦ జాలు నొకఁడె.

(వేదనతో) అతని వాడిములుకులవేడిమి నా కప్పు డనుభ
వసిద్ధమే ; ఏమా ?

ఉ॥ అన్నము ముట్టరాదు, క్షణ♦మైనను గూరుకు రాదు, చంద్రుపై
వెన్నెలపైఁ జిరాకు, కడు ♦ విన్నది యైనఁ బరాకు, ధైర్యమా
సున్న, వివేకమా కరము ♦ శూన్యము, వీనికిఁ గారణంబు లా
గ్రొన్ననవింటివానివిరి ♦ కోలలె కా ? తలపోసి చూడఁగన్.

లలి——(జనాంతికముగా) సఖీ ! పటమునం దీమహాభాగుని బరికించి
నపుడు, అందు రచియించినవాని కరకౌశలముకూడఁ గల దే
మో యని సంశయించితిని; కాని యిప్పుడు ప్రత్యక్షముగాఁ జూ
చుటచేత, నాసంశయము నశించి, ప్రియసఖి కనురూపుఁ డగు
భర్త లభించె నని గర్వపడుచున్నాను.

చిత్రాం——నెచ్చెలీ ! వధూవరులకుఁ బరస్పరానురాగ మదృష్టాయత్తము గదా !

యువ——ఎల్లపుడు నెవ్వరో యొకరు వచ్చి యెందులకో యొకందులకుఁ బలుకరించుచుండుటచేత, వినువుపుట్టి యొంటిగా నుండవచ్చునని కదా యిచ్చటికి వచ్చితిని; కాఁబట్టి, యీచంద్రకాంతశిలావేదికపై నించుకఁ గూర్చుండెదను. (కూర్చుండి-ఆలోచించి) ఈ మనోభ్రమ మెన్నటికైన ఫలించునో లేదో మనసుకు గోచరింపకున్నది. (ఆలోచించి) ఔరా ! ఆలోచించి చూడఁగా సౌఖ్యము అదృష్టాయత్తము గాని భాగ్యాయత్తము కాదని పొడకట్టుచున్నది.

చ॥ కలవు సమస్తసంపదలు, ♦ కల్గును రెండవ ప్రాణమేని యీఁ
గలిగినవారు నాకొఱకుఁ ♦ గాని స్మరవ్యథచే మనంబులో
పలఁ గృశియించుచుంటి నొక ♦ పద్మదళాక్షిని గూర్చి; కావునన్
గలుములు గల్గిన న్సుఖము ♦ గల్గుట దుర్లభ మంచు నెంచెదన్.

చిత్రాం——సఖీ ! యీయనస్థితిఁ జూడఁగా నెక్కుడు సందియము కలుగుచున్నది. బహుపరివారసమన్వితు లయ్యు నిట్లొంటరిగా వచ్చుటకు హేతు వేమో తెలియదు. మఱియుఁ బటమునందు స్ఫుటముగా నగఁపడుప్రతియవయవము నిప్పు డింతకృశించుట కేమిహేతువో తోఁచదు. అదిగాక, విరహలక్షణము లనేకము లీయనయెడఁ బొడకట్టుచున్నవి. ఒకవేళ చిత్త మన్యాయత్త మగుటచే నీదృశావస్థం బొందలేదు కదా !

లలి——(జనాంతికముగా) నీమనోహరునకు నీయెడఁ గలయనురాగము నాకుఁ దెలియవలె నని కాఁబోలు నీయుపన్యాసము ?

చిత్రాం——(జనాంతికముగా) పరహృదయమును జక్కఁగాఁ గనిపెట్టఁ గలదానవు !

యువ — అయినను నావలపు నాకే వింతగా నున్నది.

గీ॥ ఊరుఁ బేరును దెలియని ♦ యువిద నోర్తుఁ
బటములోఁ గని మేలు ♦ పడితి; నీటఁ
బ్రతిఫలించిన చంద్రబిం ♦ బంబుఁ జేతఁ
బట్టి ముద్దాడఁ జూచెడు ♦ బాలునట్లు.

చిత్రాం — (జనాంతికముగా) చెలీ ! యెగతాళి మాని యొక్కట చెప్పుము. ఈయన యొంటరిగా వచ్చుటకు హేతు వేమై యుండును ?

లలి — (జనాంతికముగా) ఒంటరిగా నెట్లు వచ్చెను ? మనసునందు నీవు లేవా ?

చిత్రాం — (జనాంతికముగా) ఎంత చెప్పినను నీయసందర్భప్రలాపము లు మానవు.

లలి — (జనాంతికముగా) ఇం దసందర్భ మేమున్నది ? నీ విచ్చటికి వచ్చుట విని నిన్జూడఁ గోరి పరిజనముతో వచ్చిన లజ్జచే నీవు కనఁబడుటకు శంకింతు వనుకారణమున నొంటరిగా వచ్చెను.

చిత్రాం — (కోపముతో, జనాంతికముగా) ఊఁహూ ! ఆలాగునసా ! నీపాండిత్య మంతయు నాకడఁ జక్కఁగా వినియోగపఱచుచు న్నావులే!

వైశ్యా — నామితుత్రిం డిం దున్నాఁడని శేశవుఁడు చెప్పెను గదా ! నన్ను సైతము పిలువకుండఁగా నొంటిగా వచ్చుట కేమి హేతువో? ఈనడుము నీతనిస్థితి యంతయు మారుతీరుననే యున్నది.

చిత్రాం — (జనాంతికముగా) చెలీ ! యెవ్వరో కాని యావకుశవృక్ష ముదాపున నున్నకాలిబాటనుండి యిటు వచ్చుచున్నాఁడు.

లలి — (జనాంతికముగా) వేషమునుబట్టి శుద్ధశ్రోత్రియవటువ్రువలె నగుపడుచున్నాఁడు.

యువ— అకటా! నామిత్రులు నావలపువిన్న నవ్వుదురుకదా! ఏమూ?

గీ॥ ఊరుఁ బేరు నెఱుంగని • యువిద నోర్తు
వలచి యే మని వారితోఁ • దెలుపఁ బోదుఁ
దెలిపినను వార లేమిటి • సలుపఁ గలరు
నావివేకశూన్యతకు నై • నగుటకంటె.

వైశ్యా— అమగో! మిత్రుఁడు స్తంభింపఁబడినట్లు-చిత్రింపఁబడినట్లు-రోగముపట్టినట్లు- తాపినట్లు— నిశ్చలముగాఁ గూరుచుండి, క్రొత్రగాఁ గావ్యము ప్రారంభించుకవివలె నేకాగ్రచిత్తుఁడై యేమో ఆలోచించుచుండెను. ఒకవేళ మన్మథావస్థ కాదు గదా! (నిదానించి) సందియ మేల? మదనజ్వరమే సోఁకినది. అన్నన్నా! వేసవికాలపుగంధపుమోఁకవలెఁ గృశించుటయే గాక, ఎంతగా మాఱిపోయెను! కావున వెంటనే ప్రతీకారము సలుపకున్న నపాయము సంభవించును. (సమీపించి) వయస్యా! నీకు శుభ మగుఁ గాక!

యువ—(చూచి) ఓహో! వైశ్వానరుఁడా? చెలికాఁడా! రమ్మ! కూర్చుండుము! నే నిచ్చట నుంటి నని నీ కెవ్వరు చెప్పిరి?

వైశ్వా—మకరందము ముందుతావు తుమ్మెద కెవ్వరు చెప్పుదురు?

యువ—నిజముగా నీ వటువంటి సూక్ష్మబుద్ధి కలవాఁడవే.

వైశ్వా—ఏమిలాభము; నాబుద్ధి నీకడ వినిరోగపడకున్నది.

యువ—అట్లనెద వేమి?

వైశ్వా—ఈనడుమ నీవు బొత్తిగా మాఱుపుఁ జెందు- నందులకుఁ గారణ మిది యని తెలిసికొనఁ గలిగితినా?

యువ—(తనలో) ఈతఁడు నాస్థితి గొంతవఱకు గ్రహించినాఁడు. (పైకి) నీ కట్టియనుమాన మెందుచేతనో కలిగినది.

వైశ్యా—అనుమానమే కాదు; ప్రత్యక్షమే- చూడుము!

ఉ॥ మేను కృశించె, భోగములమీఁద నుపేక్ష జనించెఁ, గన్నులెం
తేనియు నెఱ్ఱవాఱెఁ దను వెప్పుడుఁ బుల్కలు మీఱె, నెద్దియో
ధ్యాన మెద న్ఘటిల్లె,హితు లందును సందియ మావహిల్లె,మున్
లేనివి మార్పు లిక్కరణి లెక్కకు మించెను గాదె నీయెడన్.

యువ—(తనలో) కొంతవఱకే కాదు- అంతయుఁ గనిపెట్టినాఁడు.
బడబానలము నైన దాపవచ్చును; కాని మదనానలము దావ శ
క్యము కాదు కదా!

వైశ్యా—చెలికాఁడా! స్నేహ మనఁగా నెట్టిదో నీకడ మేము నేర్చు
కొనినవారము. అట్టి నీవె యిట్లు భేదబుద్ధితో నున్న- నింకఁ జెప్ప
వలసిన దేమున్నది.

చిత్రాం—(తనలో) ఆర్యపుత్త్రుఁడు తనమనోభిప్రాయ మిప్పుడు
బయటఁ బెట్టక తప్పదు.

యువ—మిత్త్రుఁడా! నామనోరథము నీకడ దాచితి ననుమాట నిజ
ము; కాని, నీయందలి భేదబుద్ధితోఁ గాదు. మఱి యే మందువా?
మనుష్యప్రయత్నమునకు మార్గము లేని దగుటచేత. అయినను
నాయం దీనింద యేల? తెలిపెద వినుము. నేను గుంతలమున
కేగెడునాఁ డొకయంత్త్రకారుఁడు వచ్చి, యనేక రాజకన్యలపటము
లను యంత్త్రములమూలమునఁ బ్రదర్శించెను. అం దొకసుందరీ
మణిపటము విలోకించినతోడనే నాహృదయ మామెలావణ్యాం
బుధియందు మగ్నమై పోయెను.

చిత్రాం—(జనాంతికముగా) ప్రపంచమున నీకుఁ గలసంబంధ మం
తయు నింతటితో ముగిసినది.

లలి—(జనాంతికముగా) సఖీ! యింతలోఁ దొందరపడెద వేమి? శేష
ముకూడ వినుము.

వైశ్యా—మిత్రుడా! తరువాతసంగతిఁ జెప్పుము.

యువ—ఇంకఁ జెప్పుట కే మున్నది? ఎప్పు డామనోహరాకారము విలోకించితినో యాక్షణము మొదలు-

చ॥ నిలచినఁ, గూరుచున్న, శయ ♦ నించిన, మేల్కొనియున్న, నన్యులన్
గలసి చరించుచుండిన, నొ ♦ కండనె యుండిన, నెద్దియేనియున్
బలుకుచునున్న, నూరకొని ♦ న స్వలపెట్టిన, మానిన, న్సదా
కలికిమనోహరాకృతియె ♦ కన్నులఁ గట్టినయట్లు గన్పడున్.

ఆ కారణముచేత:—

చ॥ వినుతునొ, విందునో, నిశల ♦ వేగుదునో, నిదురింతునో, మిము
న్గనెదనొ, కానకుందునొ, సు ♦ ఖంపడుచుంటినొ, స్రుక్కుచుంటినో
చనెదనొ, నిల్చియుండెదనొ ♦ సొపడుచుంటినొ, మానుకొంటినో
మనెదనొ, లేనొ, నేనెఱుఁగ ♦ మానస మామెయెడ న్లయించుటన్.

చిత్రాం—ఓహృదయమా! నీ వింకను బ్రిద్దలు కా వేమి?

వైశ్యా—దీనికై లోలోపల నింత కృశింప నేల? ఆమె యెవ్వరికన్ని యమో తెలిసిన నిమేషములోఁ గార్యము నెఱవేర్చుకొని రానా?

యువ—అయ్యో! అంతవఱకుఁ దెలిసిన నింక లేని దేమి?- ఆసమయమునఁ దండ్రిగారుకూడ నచటనే యుండుటచేత- నామెంగూర్చి యాయంత్రికారునితో మాటాడ వీలు లేకపోయినది. అంతలోఁ గుంతలమున కరుగవలసి వచ్చినది.

లలి—(జనాంతికముగా) సఖీ! యాపలుకునదియెల్ల నిన్నుఁగూర్చి యేల కాఁగూడదు.

చిత్రాం—(జనాంతికముగా) సేభ్రాంతి కేమి లే! రోగి కడ తేరువఱకు నమ్మికఁ జెప్పుచుండు వైద్యునివలె మాటిమాటికి నాకు జీవితాశఁ గలిగింపకుము.

వైశ్యా—అట్లయినఁ జూచినయాకృతిని యథాస్థితిగా లిఖించియున్నా.

దానిచే నే నామెం దెలిసికొనుటకు యత్నించెదను.

యువ—నీయాలోచన సరియైనదే; కాని-

గీ॥ చిత్తమునఁ దోఁచురూపంబుఁ • జిత్రమందు
భావమునఁ దోఁచుభావంబుఁ • బద్యమందుఁ
బూర్ణముగఁ గూర్పఁ జాలిన • ప్రోడ లెందుఁ
గలరు ? నూటికిఁ గోటి కొ • క్కరుఁడు గాక !

వైశ్వా—చిత్రలేఖనమునందు నీకుఁ గలసామర్థ్యమే నెఱుంగనిది కాదు. లేఖనసామాగ్రిని దెచ్చెదను; సంశయపడక లిఖింపుము.

యువ—మంచిది. కొనిరమ్ము ! ప్రయత్నించి చూచెదను.

వైశ్వా—(నిష్క్రమించును)

చిత్రాం—(జనాంతికముగా) ఈతఁడుకూడఁ దగినవాఁడే దొరకెను.

వైశ్వా—(లేఖనసామాగ్రిని దెచ్చును)

యువ—(ఎడనెడ నాలోచించుచు లిఖించును)

వైశ్వా—(చూచి) ఓహోహో! ఇది నీవ్రాఁతనేర్పా, లేక నిజముగా నీమె యింతటి సౌందర్యవతియేనా ?

యువ—బుద్ధి వినియోగపఱచి పోలికలుమాత్రమె వ్రాయఁ గలిగితిని.

చిత్రాం—(జనాంతికముగా) ఓకుచ్ఛితబ్రాహ్మణుఁడా ! ఆయనపాట కుఁ దగినతాళము నేర్చుకొని చక్కఁగాఁ బొట్ట పోషించుకొను చున్నావు.

యువ—చెలికాఁడా ! యీామెను జేపట్టునదృష్టమునకుఁ బాత్రుఁడ నగుదు నని నమ్మకముమాత్రము నాకు లేదు. ఏమందువా ?

గీ॥ ఆపదలయందుఁ దోడ్పడు • నట్టిహితుఁడు,
సత్సభారంజనముఁ జేయుఁ • జాలువిద్య,
మతివరించినమానినీ • మణియుఁ బుణ్య
వంతులకుఁ గాక యబ్బునే • మనుజులోన ?

(తెరలోఁ గలకలము)

యువ—(విని) ఏమిది ? అసమయమందు రణభేరి మ్రోయుచున్నది!

వైశ్యా—ఏదియో సంభవించినది ! వామనుఁడు రోజుచుఁ బరువెత్తు కొని వచ్చుచున్నాఁడు.

యువ—అట్లయిన నీచిత్రము నెచ్చటనయిన దాచుము.

వైశ్యా—(ఒకలతాగృహమున దాచును.)

వామ—(తొందరతోఁ బ్రవేశించి) కుమారమహారాజుగారికి జయమగుఁగాక! కళింగరాజనందనను దోడ్కొని హరిశర్మామాత్యులవారును పరివారమును వచ్చుచుండఁగా, విజయభూపతిసైన్యము ముట్టడించి, కొందఱను హతము గావించి, మిగిలినవారిని పాశబద్ధులం జేసి కొనిపోయిరి. ఆసమయమున నేను ఆరాజసుతతోఁ దప్పించికొని వచ్చితిని. ఈవృత్తాంతమును విని మహారాజుగారు లయకాలరుద్రునివలె మండిపడుచు, విజయభూపతిని రూపుమాపి హరిశర్మాదులను విడిపించుకొనివచ్చుటకుఁ బయనము కాఁగా, సుబుద్ధిగారు వారించుచున్నారు. ఇంతలో నీసంగతిఁ దమకు విన్నవింప వచ్చితిని.

యువ—ఔరా ! విజయభూపతిసాహసము ?

ఆ॥ వె॥ రొట్టకట్టుచోటఁ ♦ బుట్టగోచిని బెట్టి
నతఁడు పట్టభద్రుఁ ♦ డనినయట్లు
కొండ్రవాండ్రు తన్ను ♦ గొండంతవాఁ డన
నాకసమును ముద్దు ♦ లాడఁ జూచె.

కానిమ్ము, తనమూర్ఖతకుఁ దగినఫలమును వెంటనే యనుభవించును. సఖుఁడా! నీవు క్షణ మాఁగి, చిత్రమును గొనిరమ్ము.

వైశ్యా—అచ్చట జరుగుముచ్చటలను నేనుమాత్రము వినవలదా ?

ఇప్పటికి నీతో రానిమ్ము; చీఁకటిపడినవెనుక వచ్చి, చిత్రమును గొనిపోయెదను.

యువ—మంచి దట్లనే కానిమ్ము. (నిష్క్రమింతురు)

లలి—సఖీ! వారు చిత్రమును గొనిపోయి చనిరి. అందు లిఖింపఁబడిన దెవ్వతెయో పోయి చూతము రమ్ము.

చిత్రాం—ముందు నాజీవితమును బోఁగొట్టుకొనుటకుఁ దగినసన్నాహము గావించి,తరువాత నీవు పోయి సావకాశముగాఁ జూడుము.

లలి—(విసుగుతో) అబ్బబ్బా! అమంగళములు పలుక కమ్మా!

చిత్రాం—పోనిమ్ము; పోయి కొనిరమ్ము. ఆధన్యాత్మురా లెవ్వతెయో యరసియే ప్రాణముల విడచెదను.

లలి—(పోయి చిత్రమును జూచి) ఆశ్చర్య మాశ్చర్యము! పూలదండను భుజంగ మనుకొంటిమి, సఖీ! యిందు లిఖింపఁబడినయదృష్టవంతురాలవు నీవే!

చిత్రాం—మూర్ఖురాలా! యిటువంటిస్థితిలోనా యెగతాళి?

లలి—మొదటినుండియు నే నెంతమొత్తుకొనుచున్నను, నాపలుకుల నిట్లే పాటించుచుంటివి. ఎగతాళియో-నిజమో-యిది చూడుము.

చిత్రాం—(చూచి, తటాలునఁ గౌఁగిలించుకొని) సఖీ! యేమియాశ్చర్య మిది? మనకన్నులు మనలను మోసపుచ్చుట లేదు కద?

లలి—హృదయ దౌర్బల్యముకలవారి కన్నియు సందియము లే.

చిత్రాం—సరి కాని- సంగతి సందర్భానుసారముగా లే దేమి?

లలి—ఎందుచేత?

చిత్రాం—ఎందుచేతనా? తమవారు తమనిమిత్తము నన్నుఁ గొని వచ్చియుండఁగా- ఆర్యపుత్రుఁడు నాపేరుసైతముఱుంగ నని పలుకుచుండ నేమి?

లలి——ఊరకుండుము. ఎవ్వరో వచ్చుచున్నారు.

పుష్పాంగి——(ప్రవేశించి) అమ్మా! మీకు శుభ మగుంగాక! నేను మహారాజుగారి పరిచారికను. పేరు పుష్పాంగి. మహారాజుగారు మిమ్ముఁ జూడ వచ్చి- తోఁటవెలుపల నిలచి- తమరాకఁ దెలుపుటకు నన్నుఁ బంపిరి.

చిత్రాం——(వెల్లఁదనముతో లలితాంగివంకఁ జూచును)

లలి——మహారాజుగారా? యువరాజుగారా?

పుష్పాం——యువరాజుగా రేల వత్తురు? నిరంతర మేమహారాజుగా రీమెకొఱకు సంతాపస్వాంతులై యుండి పాణిగ్రహణమున కెదురు చూచుచుండిరో- యామహారాజుగారే- మీ కపకార మొనర్చిన విజయభూపతిని రూపు మాప వీరభటుల నంపి మిమ్ముఁ బరామర్శింప దయచేసినారు.

లలి——మంచిది; దయచేయఁ గోరుచున్నా మని మనవిచేయుము. మేమును జతుశ్శాలకడకు వచ్చుచున్నాము.

పుష్పాం——(పోవును)

చిత్రాం——(భయముతో) సఖీ! ఇది యేమివింత?

లలి——విచారించిచూడఁగా నీమహారాజు మనల మోసముచేసిన ట్లు తోఁచుచున్నది. మన మెవరికొఱకు వచ్చితిమో యాయన మనల నెఱుఁగకుండుట కేమి కారణ మైయుండును. కాని యేమి జరుగునో చూతము; నీవుమాత్రము ధైర్యము వహించి యుండుము.

చిత్రాం——(రొమ్ము కొట్టుకొనుచు) అమ్మయ్యో! యింక నెక్కడి ధైర్యము? హా పరమేశ్వరా! ఎంతవంచన చేసితివి! (విలపించును)

లలి——(తనలో) అకటా! గొప్పవిపత్తు సంప్రాప్త మైనది. మృగ ములు వేటకాని మొఱ కాసించి- యురుల నెఱుంగలేకపోయి

నట్లు. యీధూర్త నృపాలుని దుష్టంత్రి మించుకయుఁ దెలిసికొన లేకపోతిమి! (ఆలోచనతో) దీని నేమార్గమునఁ దప్పించుకొన నగును? (సమాధానముతో) కాని మ్మిట్లు చేసెదను. అశుభ కార్యములకుఁ బ్రతిక్రియ కాలయాపన మని కదా పెద్దలు చెప్పు దురు? కాఁబట్టి యీయుపాయముచేత నిప్పటికిఁ దప్పించుకొనిన-పైసంగతి పిమ్మట విచారించుకొనవచ్చును. (పైకి) సఖీ! యింత లోనే యేల బేల వయ్యెదవు? భగవంతుఁడు- శూరులను యుద్ధ ముచేతను; దాతలను లేమిచేతను, బుద్ధిమంతుల నాపదలచేతను గదా పరీక్షించు నని చెప్పుదురు? నేను బ్రాణముతో నుండఁ గా నీ కించుకయేని లోపము సంభవించునా? నీవు రాజుకంటఁ బడక లోపల నుండుము; నే నాయనకుఁ దగురీతిగా సమాధానము చెప్పి పంపివేసెదను.


చిత్రాం—(దుఃఖముతో) అంతమాత్రమున నేమిప్రయోజనము? మరణమే శరణముగా మానము కాపాడుకొనవలసినదే; కాకు న్న మన మీచిక్కుఁ దొలఁగించుకొని బయటఁ బడఁగలమా?

లలి—వెఱ్ఱిదానా! విధి యనుకూలుఁ డైనచో నెంతటికష్టములైన మంచువలె విడిపోక మానవు. జాలరివానివలలోఁ జిక్కుపడిన మత్స్యము లెన్ని బయటఁబడి బ్రతుకవు?

చిత్రాం—గీ॥ పన్నగమునోటిలో నిల్చి ♦ పట్టువడిన
కప్పనుం జూచి చిరఁజీవి ♦ క మ్మటంచుఁ
బలికినటువలె లలితాంగి! ♦ పలికె దీవు,
మానరక్షణ మగునె నీ ♦ మాటవలన?

(ఆలోచించి) కానిమ్ము, నడువుము.

ఇది తృతీయాంకము.



శ్రీ

మేధాదక్షిణామూర్తి పరబ్రహ్మణేనమః

చిత్రాభ్యుదయము

చతుర్థాంకము

ప్రదేశము—చతుశ్శాలాభవనముకడ నొక చిన్నయిల్లు.

[లలితాంగి పురుషవేషముతోఁ బ్రవేశించును.]

లలి—ఔరా! ఎంతదారుణ మెంతదారుణము! యేమిపాపమో కాని రాజులలోఁ జాలమంది యిటువంటియకృత్యములనే సలుపుచుందురు; కావుననే రాచసిరి లేఁడివలె దాఁట్లు వేయుటయు, వారిగృహములు శరత్కాలమేఘములవలె నీరసములవుటయుఁ దటస్థమగుచుండును. (ఆలోచించి) సాధ్యమైనంతవఱకు యీరాజుమోసము సాగకుండుటకే గదా నే నిట్టివేషమునుగూడ వేయవలసివచ్చినది! నా ప్రయత్నమున కింకొకరుగూడ సాయ ముండిన నెంతయో యనుకూలముగా నుండును.

తెరలో—(తలుపుఁ దట్టుచు) లలితాంగీ! లలితాంగీ!

లలి—(తనలో) ఎవ రది? కంఠస్వరము శుభాంగిదివలె వినిపించుచున్నది. అవును, ఆమెయే. (పైకి) ఆఁ! వచ్చె; వచ్చె; (పోయి

పాగాయును జోళ్ళాయును దీసివేసి తలుపుతీయున ట్లభినయింపఁ గా- శుభాంగి ప్రవేశించును).

లలి—(తటాలునఁ గౌఁగిలించుకొని) శుభాంగియే! యెప్పుడు వచ్చితివే? యెట్లు రాఁగలిగితివి? యింతకాల మెం దుంటివి?

సుంద—మమ్ము విడిపించుట కీమహారాజు పంపిన పరివారమునకును విజయభూపతి సైన్యమునకును గొంతకాలము ఘోరమైన యుద్ధము జరిగినది. ఆకల్లోలములో నే నెట్లు బయుటఁబడుదునా యని యాలోచించి చివరకు పురుషవేషముతో సైనికులలోఁ గలసితిని. అంతట నాముట్టడిలోఁ గాలికిఁ గత్తి వ్రేటు తగిలి మూర్ఛిల్లఁగా నన్నుఁ జచ్చినట్లుగా భావించి వారు విడిచిరి. తరువాతఁ గొంత సేపటికి తెలివి రాఁగా నే నొకపల్లెం జేరుకొని, యెవరో పుణ్యాత్ము లు చికిత్సఁ జేయఁగాఁ గ్రమముగా నారోగ్యముఁ గాంచి, యీ పూఁటనే వచ్చి రాజకన్యం జేరుకొంటిని. వచ్చినప్పటినుండియు నిన్నుఁ జూడవలె నని యాతురపడి యిటు వచ్చితిని. సరికాని- యీవిధముగా రాజు చేసినమోసము తేటపడినను మీ రిచ్చట నుండి యేల కదలిపోలేదు?

లలి—వెఱ్ఱిదానా! వేటకాఁడు తనయుదులలోఁ దగుల్కొనినమృగ మును దప్పించుకొని పోనిచ్చునా?

సుంద—పోనిమ్ము; మనమహారాజున కీవృత్తాంత మేల తెలియఁజేయ లేదు?

లలి—అందువలనమాత్ర మేమిప్రయోజనము కలదు? ఆయన యి య్యవమానమునకు సహింపలేక ప్రాణత్యాగమైనఁ జేసికొనును. వీరితో యుద్ధమునకైన ఢీకొనును. సంగరమునందు జయాపజయ ములు దైవాధీనములు కదా! ఒకవేళ మనవారే గెలిచి మనలను విడిపించుకొనిపోదురే యని యూహింపుము. ఒకరిచే వరింపఁ

బడిన యీామెను మఱియొకరు వరింపరు. ఒకరిని వరించిన యీా
మె మఱియొకరిని వరింపదు.

సుంద — నీవు పలికిన వన్నియు యథార్థములే; కాని యీావిపత్స
ముద్ర మేవిధముగా దాఁటనగునో నాకుఁ దోఁచకున్నది.

లలి — వజ్రమును వజ్రముచేతనే భేదింపవలసినట్లు తంత్రమును దంత్ర
ముచేతనే భేదింపవలెను. నేను చేసినది తెలిపెద వినుము. రాజున
కీమె నగపడకుండఁ జేసి "మారాజనందన కన్యాగౌరీవ్రతము సలు
పుచున్నది. వ్రతము ముగియుట కింకను నెలదినములు పట్టును.
తావత్పర్యంతము పాణిగ్రహణము కాని, పురుషదర్శనము కాని
కాఁగూడదు. కావున నంతవఱకు వ్రతభఁగము కలుగకుండుటకై
మాకుఁ గోటలోఁగాక వేఱుచోట నివాస మేర్పఱుపుఁడు" అని నేను
బొందికగాఁ దెలుప నందుల కాయన సమ్మతించి మా కాసౌధ
మొసంగెను.

సుంద — అప్పటికి తప్పించుకొనుట కది మార్గమే; కాని యిప్పటి కా
నెలదినములుంగూడఁ గావచ్చెను గదా! యిఁకఁ జేయవలసిన
దేమి?

లలి — యువరాజుగారి నెట్లయిన నాసౌధమునకు రప్పించవలె నని
ప్రయత్నించితిని.

సుంద — రప్పించిన ?

లలి — తెలియవచ్చినసంగతులఁబట్టి యూహింపఁగా. నీమెఛాయాపట
మును విలోకించి, తండ్రికొడుకు లిరువురును వరించి రనియుఁ, గు
మారున కీమెయూరుపేరులు తెలియకపోవుటచేత విరహపీడచేఁ
గృశించుచుండె ననియుఁ, దండ్రి యీామెవివరము తెలిసికొని తా
ను వృద్ధుఁ డగుటచేఁ గార్యసాధనముకొఱ కీదుస్తంత్రముఁ బన్నె

ననియుఁ దోఁచుచున్నది. కాఁబట్టి యువరాజుగారికి జరిగినదంత
యు వినిపింతుమేని ఆయన యే యున్నియుఁ జక్కఁబఱచును.

సుంద—మేలు! మేలు! నీయోజనము కొనియాడఁ దగియున్నది.
సరి కాని- భర్తృదారికస్థితి యెట్లున్నది?

లలి—ఎట్లున్నదని చెప్పుదును? గడువు కాలముకూడఁ గావచ్చినం
దునఁ గంటికిమంటికి నేకధారగా నేడ్చుచున్నది. నిన్నటినుండి
బొత్తుగా నన్నము ముట్టుట లేదు. రెప్ప వాల్చుట లేదు.

సుంద—నీప్రయత్న మెంతవఱకు నెఱవేఱినది?

లలి—దాదాపుగా నంతయు నెఱవేఱిన దనియే చెప్పవచ్చును.

సుంద—ఏమిప్రయత్నము చేసితివి?-ఎట్లు చేసితివి?

లలి—ఇదిగో వినుము:- పురుషవేషముతో సాకల్యుఁ డనుపేర నే
నీయింట నివసించుచు, యువరాజుగారితో నే నొకదూరదేశపు
మంత్రిపుత్రుఁడ ననియు, దేశాటనము సలుపుచు నిచటికి వచ్చితి
ననియుఁ జెప్పి, ఆయనతో స్నేహముఁ జేసితిని. ఆమహాభాగు
నితో నాకుఁ గలిగినచెలిమి నానాఁటి కభివృద్ధి యయి, ఇప్పు డా
యన-నేను లేకుండ నిమేషమేనియుఁ గడపలేనిస్థితిలోనికి వచ్చినది.
వేయేల?

గీ॥ కుడుచునప్పుడు పంక్తిని ♦ గూర్చుఁ డెందు
నపుడు ప్రక్కను విహరించు ♦ నపుడు తోడ
నున్నచో నారగించును ♦ గన్ను మూయు
నడుగు వేయును లేకున్న ♦ నన్ని రోయు.

కాఁబట్టి కొంచెము వీలు చూచి యాయనను మనరాజనందన
సౌధమున కెట్లయిన రప్పించుతంత్రమును బన్నవలెనని యోజించి
చివర కీదినమున నది నెఱవేఱునట్లు చేసితిని.

సుంద—ఎట్లు?

లలి—యువరాజగారును నేనును యుద్యానవనమున కరిగి విహరించు చుండఁగా- నొకపుష్పగుచ్ఛ మాయనకిందఁ బడినది. దానియం దాయనకుఁ గలయభిలాషను గనిపెట్టి యాగుచ్ఛమును గోయుట కరిగి యటఁ బాముకఱచి పడిపోయిన ట్లభినయించితిని.

సుంద—ఔరా! ఎంతపని చేసితివి?

లలి—కళింగరాజనందన సౌధమున నొక యోగిని కలదనియు, నామెకు మంత్రతంత్రము లనేకములు తెలియు ననియు, నామెకుఁ దెలిపిన నౌషధ మొసంగు ననియు నేమూర్ఛఁబోవునపు డాయనకుఁ దెలిపి యుంటిని. ఆయనకు నాయందుఁ గలయభిమానము ననుసరించి స్వయముగా నాయనయే మనసౌధమున కరుదెంచు నని నానమ్మకము. అందుచే- ఆయన యాచోటినుండి బయలువెడలఁగానే దగ్గరతోవను నే నిట కరుదెంచి పురుషవేషమును దీసివైచి- భర్తృదారికకడ కరుగఁదలఁచినంతలో నీవు వచ్చితివి. నీసహాయము కూడ నిపు డత్యవసరము.

సుంద—అట్లయిన ధన్యాత్మురాలను. నీయిష్టానుసారము నన్నుప యోగించుకొనుము.

లలి—నీవు యోగినీవేషముతో భర్తృదారికకడ నుండుము. ఆయన వచ్చువేళకూడ యయినది, కావున నాలసించక ఆపెరటిదారిని భర్తృదారికకడ కరుగుదము పద,

(నిష్క్రమింతురు-)

[అంతటఁ దెర యెత్తఁగాఁ గళింగరాజనందన సౌధము]

యువ—(ప్రవేశించి) ఆతని యునికిం దలఁచుకొన నాకు మిగుల దిగులుగా నున్నది.

తే॥ కలిగెం జెమ్మట దేహమంతటఁ గడుంగంఠంబు మారొందెఁ జే తులఁగాళ్ళన్నివశంబులయ్యె మతియొంతో మాంద్యముం జెందెఁగ

న్నలు మూతల్వాడేఁ జొంగలువ్వతిలె నే♦ను నాౖకమున్నే। కటా!
చెలికాఁ డేస్థితినుండెనో యిపుడు! నా ♦ చిత్తంబు కంపించెడుక్.
దేనివలన నేదిసంభవించునో తెలియదుకదా !

గీ॥ అతిముదంబునఁ బూలు గో ♦ యంగ నతఁడు
పాదపం బెక్క సంతలోఁ ♦ బాము కఱచె;
మహిని సద్భక్తిచేత న ♦ మూజు చేయఁ
గడఁగిన మసీదు విఱిగి పైఁ ♦ బడినయట్లు.

(నిట్టూర్పుతో) ఆకాంచన పుష్పగుచ్ఛముపై నాకుఁ గలిగిన యభిలాష యింతటికష్టమునకుఁ గారణ మైనది.

గీ॥ ఏను జెలికాని నేల చె ♦ ట్టెక్కమంటి !
నెక్కఁబోఁ బాపపుంబాము ♦ దేల తొంటట
నుండె ! నక్కట ! కుడిచి కూ ♦ ర్చుండ లేక
చెట్టుఁ గొట్టి పై వేసికొ ♦ న్నట్టు లయ్యె.

(కొంచమునే పాఁగి) ఇదియే కళింగరాజనందన నివసించు సౌధము. ఇచటనేకదా యోగిని యుండు నని నాప్రియమిత్రుండు సాకల్యుఁడు చెప్పెను. కాని, నారాక యోగినికిం దెల్పువా రెవ రైన నిచట దొరికిన బాగుండును. ఆలస్య మైనచో నాతనిస్థితి యెటు లుండునో? (విని) మట్టెలచప్పుడు వినవచ్చుచున్నది. మందిరములోనుండి యెవరో వచ్చుచున్నారు.

లలి—(చూచి, ఆశ్చర్య మభినయించుచు) కుమారమహారాజుగారికి శుభ మగుఁ గాక !

యువ—(చూచి) నీ వెవరవు ?

లలి—మహాభాగా ! నేను కళింగరాజనందనకుఁ బ్రియసఖిని; పేరు లలితాంగి యందురు.

యువ—ఆలాగునా! లలితాంగి! యిచట నొకయోగిని కల దని వింటిని; నిజమేనా?

లలి—నిజమే.

యువ—నే నొక యత్యవసరమైనకార్యము గురించి యామెను దర్శింప వచ్చితిని; కావున నా రాక యామెకుఁ దెలిపెదవా?

లలి—చిత్తము. ఇచటనే యుండుఁడు; ఆమెకుఁ దెలిపి యిప్పుడే వచ్చెదను. (పోవును)

యువ—కటకటా! విధి యీతని నిందులకే యిటకు రప్పించెను గాఁబోలు! సందియ మేమి?


గీ॥ గ్రుడ్డివానిని జేపట్టు ♦ కొని యొకండు
ముందు నడచుచు దారిఁ గొం ♦ పోవురీతి;
విధి పురోగామియై నడి ♦ పించుచుండుఁ
బావఁగఁ బ్రాణికోటుల ఫల ♦ భూమికడకు.

లలి—(ప్రవేశించి) ఆమె యిప్పుడే గీతాపారాయణము ముగించి కూర్చున్నది. రండు.

ఇద్దఱు—(నిష్క్రమింతురు)

ఇది చతుర్థాంకము.





శ్రీ

మేధాదక్షిణామూర్తి పరబ్రహ్మణేనమః

చిత్రాభ్యుదయము

పంచమాంకము

చిత్రాంగి భవనము.

[యువరాజుతో లలితాంగి ప్రవేశించును]

లలి—తమ రీయాసన మలంకరింపుఁడు. తమరాక యామెకు విన్నవించెదను. (నిష్క్రమించును.)

యువ—(ఆసనముపైఁ గూరుచుండును.)

చిత్రాం—(యువరాజున కెదురుగా నున్న తెరమరుగునఁ బ్రవేశించి జనాంతికము) ఆహా! నాజీవితమున కాధారభూతుఁడైన యార్యపుత్రుఁ డదృష్టవశమున మఱలఁ గంటఁ బడినను నాకన్నులను నేను నమ్మలేకున్నాను.

తాపసి— (ప్రవేశించును.)

యువ—(లేచి) భగవతి, నాప్రణామములను స్వీకరించుఁగాక.

తాప—వత్సా! నీకుఁ గళ్యాణసిద్ధి యగుఁగాక! కూరుచుండుము!

యువ—పూజ్యురాలా! నాకుఁ గూరుచుండుటకుఁ దగినయవకాశము

లేదు. ఒకానొక మహత్కార్యముకొఱకు మీయనుగ్రహముఁ గోరి వచ్చితిని. నావేగిరపాటునకు మన్నించినచో మద్వాంఛిత మును విన్నవించుకొందును.

తాప—(ధ్యానించి) నీవు చెప్పనక్కఱ లేదు. నీమిత్రుఁ డొకఁడు సర్ప దష్టుఁడు కాఁగా సతని బ్రతికింపు మని కోరి వచ్చితివి.

యువ—(ఆశ్చర్యముతోఁ దనలో) ఈమె నామనోగతము నెంతలో నెఱుంగఁగలిగెను. తపస్సిద్ధి కలవారిచరిత్రము లత్యద్భుతములుకదా!

మ. జలధు ల్గుక్కఁకు లోఁబడుణ్, ♦ జమునిపాశంబు స్వభ్రష్టమైచనుణ్

వెలయు న్రెండవస్వర్గము న్నడచు నె♦న్వంట న్నదు ల్పైనతముణ్

గలుగు న్సంతతి వంధ్యకు న్దరియు మే♦ఘంబుల్ సువృష్టి న్మహా

త్ములకు న్సాధ్యము కాని దొండుఁ గలదే ♦ బుద్ధి న్విచారింపఁగణ్.

(పైకి) ఓపూజ్యురాలా!

కం. తొలిఁ జేసికొన్న పున్నెము

వలన న్నీదర్శనంబు ♦ వాటిలెఁ గానణ్

వెలయించి యతనియసురులు

కలిగింపుము నాకు మిత్రుఁ ♦ గారుణ్యమునణ్.

తాప—వత్సా! మే మిటువంటిపనులలోఁ బ్రవేశింపరాదు. అయినను నీమాటఁ ద్రోసివేయఁజాలక సమ్మతించితిని. (మఱల ధ్యానించి) వత్సా! నీమిత్రుఁడు విషవిముక్తిం జెందెను. ఆతనికడనుండి యిప్పుడే వర్తమానము రాఁగలదు.

యువ—ఈమెమహిమకు నిదర్శనము కనఁబడినను నా కీవిషయమున నమ్మకము కుదురకున్నది. ఏమూ?

[illegible] మగు నేరిపలుకేని ♦ నొక్కొకపుడు

[illegible] నట్లు ♦ గాన వారిఁ

దఱిచి చూడక సమ్మటఁ ♦ దగవు కాదు
జగతిలో మిడసంభట్లు ♦ చరిత వినమె.

లలి—(ప్రవేశించి) మహాభాగా! విషబాధ నివారణ కాఁగా సాకల్యుఁడుగారు లేచి కూర్చుండి, సంతోషముతో మిమ్ముఁ గాఁగిలింపఁ గోరుచుండి రని మనవి చేయ వచ్చి సేవకుఁ డొకఁడు ద్వారముకడ వేచియున్నాఁడు.

యువ— (ఆనందముతోఁ దనలో) ఇప్పుడు సందియము తీఱినది. (పైకి) లలితాంగీ! భగవతియనుజ్ఞ వడసి యిప్పుడే వచ్చెద నని చెప్పి వచ్చినవానిని బంపివేయుము.

లలి—చిత్తము. (పోవును)

యువ—ఓహో! భగవతీ!

చ. కరుణమెయి న్మదీయసఖుఁ ♦ గావఁగ యోగినిరూపుఁ దాల్చి, చె
చ్చెరఁ జనుదెంచినట్టి శ ♦ శేఖరుపత్నివి నీవు కానిచో
నరు దగు నిట్టిదివ్యమహి ♦ మాతిశయంబులు కల్గనేర్చునే
నరులకు? నీయనుగ్రహమున ♦ న్జరితార్థుఁడ నైతి నెంతయున్.

తాప—తపస్సిద్ధికలవారి కిది యొకఘనకార్యము కాదు; దీని కేమి? నీవినయసంపత్తికి చాల సంతసించితిని. మావంటివారి సంతోషము వృథకాఁగూడదు. కావున నీ కొకయోషధిం దెచ్చి యిచ్చెద; దానిం ధరించుటచేత నిన్ను విషబాధ లంటకుండుటయే కాక, అంటిన వారిని నీవు ముట్టినను తత్క్షణంబ తద్విషము హరించును.

యువ—భగవతీ! గొప్పవారియనుగ్రహమునకుఁ బాత్రుఁ డైనవాని కేమి సిద్ధింపదు?

తాప—ఇప్పుడే వచ్చెదఁ గూరుచుండుము. (నిష్క్రమించును)

లలి—(ప్రవేశించి తనలో) ఇక్కడ కీతంత్రద్రుమము చక్కఁగా ఫలించినది. ఇఁక ముఖ్యాంశమునఁ బ్రవేశింపవలెను. (పైకి) ఓహో! యువ

రాజుగారి కామినిపై నెంతయనురాగమో కదా! కావున్న నింతగా శ్రమ పడుదురా?

యువ—లలితాంగీ! ఇందు నేను పడినశ్రమ మేమున్నది?

లలి—ఉపేక్ష సేయక యిచటికి స్వయముగా వచ్చుటయే.

యువ—ఇంతే కదా!

గీ. తనకతంబున నొకనికిఁ ♦ దనువుఁదోఁగు
నంతటివిపత్తు సంప్రాప్త ♦ మైనయప్పు
డెవఁ డుపేక్షించుఁ? బ్రాణంబు ♦ లేని నొసఁగి
వానిఁ గాపాడుయత్నము ♦ మాని ధరణి!

లలి—నాయభిప్రాయ మట్టివారు లేరని కాదు.

యువ—మ రేమని? నేను వారిలోఁ జేరినవాఁడను గా ననియా?

లలి—(చిఱునవ్వుతోఁ దల వంచుకొనును.)

యువ—ఏమిది వినరానిమాట వింటిని! (కొంచె మాలోచించి తనలో) కాని మిన్నమెనే యడిగెదను. (పైకి) లలితాంగీ! నీపలుకులు నాహృదయమును గలఁగించుచున్నవి. నావలన నెవరి కేమియపకృతి యావహిల్లెనో చెప్పుము. సాధ్య మగునేని సవరణ చేయుదును.

లలి—మహాభాగా! మందభాగ్యురాలను నే నంతపలుకు సాహసింపఁ గలనా?

యువ—కాదు కాదు; ముఖ్యముగాఁ జెప్పఁదగును.

గీ. తనదుకన్నులు తనమోముఁ ♦ గనఁగలేని
యప్పు డద్దంబు తోడ్పడి♦నట్లుగాను
తాను దనదోషము లెఱుంగ ♦ లేనియపుడు
పరులు తోడ్పడి వానిఁ బో♦వంగవలయు.

లలి—తెలిపెదననుకొందు; ఏమిలాభము? నానోరు వెలియగుటయే కాని వీరు కర్తవ్యమునకుఁ గడంగరు.

యువ___అట్లనెద వేమి ?

గీ. తనకు దుష్కీర్తి రానున్న ♦ తఱి నెవండు
దాని వారించుకొన మదిఁ ♦ దలఁపకుండు
మును శమంతకమణిఁ గూర్చి ♦ మురవిరోధి
పడినపాట్లెల్ల నపకీర్తి ♦ నడపఁ గాదె ?

లలి___పోనిండు. న్యాయం దీనింద యేల? తెలిపెదను వినుఁడు. ఒకా నొక సుందరీమణి మిమ్ము వరించి___తన యభిప్రాయము మీకుఁ దెలుపుట కవకాశము చిక్కనందున___మనోవ్యథచేఁ గృశించుచుఁ-జివఱకుఁ బ్రాణత్యాగము సేయుటకుఁగూడ సిద్ధముగా నున్నది. పరులకు మీవలన బాధ కలుగరా దనుతలంపు మీకు గలదేని, మీ యామిత్రుని ప్రాణములవలెనే యామె ప్రాణములను గూడ నిలుపుటకు వేగిరింపుఁడు.

యువ___(తనలో) ఈమె హాస్యకర్త్రే కాదు కదా ? (పైకి) లలితాంగీ! ఏమి యింత అసందర్భముగా మాట్లాడుచున్నావు ?

లలి___సహ్యాములు కానవు డట్లనే తోఁచును.

యువ___అనృత మెవ్వరికి సహ్యాముగానుండును ?

లలి___మీవంటివారితోనా యనృతము ?

యువ___ఏమి నీవు పలికినది సత్యమేనా ? మంచిది అట్లనే కానిమ్ము ! నాకుఁ దెలియకుండ నన్ను వరించి- ప్రాణత్యాగముఁ జేసికొనఁదలఁచిన యామెఁ గూర్చి నే నేమిచేయఁగలను.

లలి___గతమున కేమి ? యిప్పుడు తెలిసెను గదా !

యువ___ఇప్పుడు తెలిసిన నేమి లాభము? నాచిత్త మింతకుఁబూర్వమే యొకమత్తకాశినికి దత్తమైనది.

విలాసిని___(అపరిపాటుతోఁ దనలో) ఓ దైవమా! నన్ను మఱల సందియపుటుయ్యాలలోఁ బెట్టి యూఁపుచున్నావు.

లలి—అట్లం... సంకసు నామె నేల సూచింపలేదు ?

చిత్రాం—(తనలో) ఈయన నిశ్చితార్థ మిప్పుడు తేలవలెను.

యువ—ఆవిషయ మతిరహస్యమైనది. అందుచే నీ నడుగరాదు. నేఁ జెప్పరాదు.

లలి—ఓహో ! యింతకంటె నన్యాయము మిం కేమున్నది ! తా మడుగునది నేను దెలుపవలెనఁట! నే నడుగునది తాము తెలుపరాదఁట !

యువ—పోని మ్మట్లనే తెలిపెద. ఒకానొక సుందరీమణిని జిత్రమునఁ జూచి వరించి, యామె నామముకాని గ్రామముకాని తెలియనందున నందులకై యత్నము సేయుచుంటిని.

లలి—(నవ్వుచు) ఓహో ! మీయత్నము కలలో నిల్లుకట్టి మేలుకాంచి గృహప్రవేశమున కాలోచించుచున్న ట్లున్నది. చిత్రమునఁ గనఁబడిన యొకతెపైఁ జిత్తము నిలిపి- అప్పుడేవిరిసిన పూవుతావివంటి మీయౌవనము వ్యర్థము సేయుటకంటె, మీకొఱకుఁ బరితపించుచు, మీపేరిటఁ బ్రాణత్యాగము సేయుటకు సిద్ధముగా నున్న కన్నియం జేపట్టి సుఖించుట మేలు కాదా ?

యువ—అది సరి కాదు. ఏ మందువా ?

గీ. ఒకతెను వరించి మున్నె వే ♦ ఱొకతె నవలఁ
బెండ్లియాడుట యనఁగను ♦ బెండ్లియాడి
నట్టిపడఁతుక విడచుట ♦ యగును గాదె
మహితచిత్తుల కాత్మ ప్ర♦మాణ మగుట.

చిత్రాం—ఈయన కిట్టిధర్మబుద్ధి కలుగుటచే నే నదృష్టవంతురాలను.

లలి—ఈయనచిత్తస్థైర్యము పూర్ణముగాఁ దెలిసినది. ఇఁకఁ బ్రియసఖిని [illegible] (ప్రకాశ) మహాభాగా ! తనుచిత్త మంతగా నాటుకొనుట కావున [illegible]చక్కనిది.

యువ——లలితాంగీ! ఒకరిపై నొకరి కనురాగ ముదయించుట కీశ్వర సంకల్పమే కారణము కాని సౌందర్యము కాదు. అయినను, ఆమె యి ట్లుండు నని తెలుపుచున్న, ఆమె కామెయే సాటి. అంత కంటెఁ దెలుపుట కవకాశము లేదు. ఏ మందువా?

గీ. లేవు పదములు వర్ణింప ♦ లేనలేవు
గుత్రికి బారెఁడుగా నైనఁ ♦ గువలయాక్షి
యవయవంబులతోఁ బోల ♦ నర్హము లగు
నట్టియుపమలు తెలుపుట ♦ యెట్టు లింక?

చిత్రాం——ఎవరికినచ్చినవారిని వా రెంతగానైన మెచ్చుకొందురు.

లలి——మీ రామెను గామించుట కీశ్వరసంకల్పమే కారణ మనుట సం దర్భముగానే యున్నది. కాని సౌందర్యమునం దామెకు సాటివారు లే రనుటమాత్రము మీపక్షపాతమును సూచించుచున్నది.

యువ——ఆమెను జూడఁగూడినచో నీవు నట్లే పలుకుదువు.

లలి——(నవ్వుచు) తమకన్నులతోనా?

యువ——సాహసురాలా! అసంగతముగాఁ బరిహాసోక్తు లాడెద వేమి?

లలి——కోపగింపకుఁడు! నే నింతకుఁబూర్వము విన్నవించినకన్నియకన్నఁ జక్కనివా రుండ రని నాయభిప్రాయము.

యువ——అట్లయిన వారిరువురి నెఱింగినవా రది నిర్ణయింపవలెను.

లలి——అందులకు మీరే సమర్థులు. (అని వెనుకటిచిత్రమును గొని తెచ్చి సగము పైఁటచెరఁగుతో మూసి) ఏమెహ్యాత్పలకముసందుఁ దమరు లిఖింపఁబడితి రని తమకు విన్నవించితినో యామె యీమె యె! ఈమెకుసాటి ఎందేని గలరేని నిర్వచింపుఁడు.

యువ——(చూచి విస్మయముతో) ఆశ్చర్య మాశ్చర్యము!

చ. విను మిటు మేలుకొన్న, నొక ♦ వేళ నొకించుక కూర్కుగన్న, నే వనితముఖారవిందమును ♦ వాల్గనులు న్నునుజెక్కులు న్గదుఁగ

పసరుతనూవిలాసమును ♦ దద్దయుఁ గన్నులఁ గట్టినట్లుగా
ననయముఁ దోఁచుచుండెడునొ♦యీయమెయి యీయమెసుమీ తలోదరీ!
లలితాంగీ ! యేదీ ? ప్రియురాలిచిత్రమును మఱల నొకసారి చూపుము.
లలి—(మఱల వెనుకటివలెనె చూపును.)
యువ—(చూచి) ఓహో ! యిది నాచేత లిఖింపఁబడినదే. ఫాలభాగ
మునఁ దిలక ముంచునపుడు మనసుతోఁబాటు చేయికూడఁ గొం
చెము సంచలించుటచే నది యిదిగో ! కొంచెము స్థానము తప్పి పడి
నది. (జ్ఞాపకము నభినయించి) సరిసరి- తెలిసినది! దీనిని మేము వెను
క నుద్యానవనమున విడిచితిమి; నీకు దొరకెనుగాఁబోలు! దాని నాధా
రముగాఁ జేసికొని నన్ను వృథాగా నాసలపాలు గావించితివి.
లలి—ఇంతలోనె యనుమానమా ? మీ రామె నెంతశ్రమపడి లిఖించి
తిరో అంతకంటె నెక్కుడుశ్రమపడి యామె లిఖించిన మీయాకృతిని
జూచియైన నాపలుకుల నమ్మఁడు. (కప్పిన చెఱఁగుఁ దొలంగించును)
యువ—(చూచి సంతోషముతోఁ దనలో)
ఓహో! ఏమి నాయదృష్టము !
గీ॥ ఏమెకారుణ్యదృష్టి నా♦యెడ నొకింత
యైనఁ బ్రసరించిన న్జాలు ♦ నని తలంతు
నామె తనపజ్జ నన్ను స్వ♦యంబుగా లి
ఖింపఁ దక్కువ యేమి? త♦లంప నాకు.
లలి—ఇప్పటికేని మీసందియము తీఱినదా ?
యువ—ఎట్లుతీఱును ? దీనిని నీవే లిఖించియుండరాదా ?
లలి—అట్లయిన నామెచేతనే తెలిపించెదను. (భయలజ్జాకంపిత యగు
చిత్రాంగిని దోడుకొని వచ్చి) ఎవ్వరు లిఖించిరో యీయమెనే యడు
గుఁడు.
యువ—(చూచి విస్మయానందములతోఁ దనలో) ఓహో! యీయమెయే

కద మదీయ నయనచకోరచంద్రికాసారము! బహుజన్మతపఃఫల పరిపాకము! జీవితము! (ఆలోచించి శంకతో) ఒకవేళ నిది స్వప్నము కాదు కద!- ఏమన?

గీ. ఎన్నిసారులొ స్వప్నమం ♦ దీమెఁ గాంచి
కలసి భాషింపఁ బోయి య ♦ వల క్షణంబు
లోన మేల్కాంచి నాలోన ♦ నేన త్రపను
గలఁగ బారుట యలవాటె ♦ కా కరంబు.

(సస్మృతితో) కాదు కాదు-నేను మిత్రకార్యముపై నిచ్చటికి వచ్చుటయు, మొదలగునవి తలంపునవే యున్నవి కదా! అట్లయిన నిది కళింగరాజనందన సౌధము కద! ఒకవేళ యీమెయే యామె కాదు కద! కాదు కాదు. ఏమా? ఆమె పురుషదర్శనము చేయదు; కావునఁ బ్రియురాలె.

లలి—మహాభాగా! ఏమి యాలోచించుచున్నారు?

యువ—ఈమె యిచ్చటికెట్లువచ్చె నని.

లలి—చిన్నగ కిదియా సందియము? భర్తృదారికా! నీమనోహరునకుఁ గలసంశయమును నీవే తీర్పవలెను.

చిత్రాం—సఖి! నీవుమాత్ర మెఱుఁగవా? మీతండ్రిగారి దుర్ణయము చే నని చెప్పరాదా?

యువ—పాపము శాంతించుఁగాక! మాతండ్రిగారు వరించినది కళింగ రాజపుత్రిని గదా?

లలి—కళింగసామ్రాజ్యలేశ్వరున కీమె కాక వేఱొకపుత్రిక యెక్కడిది?

యువ—(భయముతో) ఆఁ. (క్షణకాలము నిశ్చేష్టుఁడై తనలో)

చ॥ జనకునిచే వరింపఁబడు ♦ చానను నేను వరించినాఁడ నా
జననము కాల్పనే? యపయ♦శంబును బాపము మోసికొంచు నే

మని జరియించువాఁడ నీక • సంసారలోపల సిగ్గుమాలి ; ఛీ !
మనుజవిరుద్ధ మైన చెడు•మార్గమునం బడెఁ జిత్త మక్కటా !

చిత్రాం—(తనలో) మబ్బుక్రమ్మిన వెన్నెలవలె నీయన ముఖవికాసము క్షణములో మాఱిపోయినది. కారణ మే మైయుండును ?

లలి— మహాభాగా ! క్షణములో మాఱుటేమనిఁ గనఁబడుచున్నారేమి? క్రొత్త పెండ్లికొమరులహృదయములందు సహజముగాఁ బొడముసిగ్గుచేత కాదు కదా ?

యువ—(కోపముతో) ఓదుస్స్వభావురాలా ! నీచెలిసిటుబొత్తము క్రొత్త పెండ్లికొమరుల నెమకుదుర్వ్యాపార మిఁకఁ గట్టిపెట్టుము.

గీ. దాసి పరిచర్యసేయను, దాటి • తనియసాగిను
దప్పుటయును, జూచి పాలయిల్లుఁ • గీర్చుటయును,
సఖియ సఖ్యగ్రాసము బోధ • సల్పుటయును
గాదె యుండుట రాచఁగిళ్లయందు.

సఖి వగు నీ నందులకు నిరుద్ధముగా—

గీ. చెడుగు నేసి యీజేల • శీల మెల్లఁ
గాల్చి యీకీర్తి గంగను • గలుపఁ దగునె ?
పాలమునకుఁ గాఁపుగా నుంచు • వెలుగ దాని
మేయఁ జూచిన రక్షణ • మేయ వశమె ?

లలి—పాపము శాంతించునుగాక! నాదురదృష్టముచేఁ దమ కిట్లు తోఁచినది.

యువ—ఛీ! నీ సక్కవినయము లిఁకఁ జాలింపుము.

చిత్రాం—భర్తృదారకా ! తమ రకారణముగా నాగ్రహించుచున్నారు. ఒకవేళ మాఱెడ నేమేని క్రోధము కలదేని తెల్పుఁడు దిద్దుకొందును.

యువ—నేను మీపై నకారణముగా నాగ్రహించుట లేదు. మీ
యందు గొప్పదోషమే కలదు. అయినను ధిక్కరింతు మని పలికి
తివి కావున సంతసముతోఁ దెలిపెదను. స్త్రీలకు శీలమును బురు
షులకు ధీరత్వమును ముఖ్యాలంకారములు. వివేక ముభయులకు
సమానావశ్యకము లే. శీల మన నుపవాసాదులచేఁ గృశించుట
కాదు. ధీరత్వ మనఁ బ్రతిపక్షులయెదుట నిర్భయుఁడై నిలుచుట
కాదు. స్త్రీ ప్రప్రథమమునఁ దన కెవనిపై ననురాగ ముదయిం
చునో జన్మాంతమువఱకు నాతనినే మనోవాక్కాయకర్మముల సే
వించుచుఁ దదితరపురుషలోకముపై నిరనురాగ యుండుట శీల
ము. పురుషుఁడు పరవనితాపరీక్షణములయందు విముఖుఁడై తనకుఁ
బ్రాప్తించినదానితోఁ దృప్తుఁ డగుట ధీరత్వము. ఇప్పటి నీచరిత్రము
దయామయుఁడైన యీశ్వరునకుసైత మాగ్రహము కలిగించునది
గా నున్నది. నీవు నాతండ్రిగారిచే వరింపఁబడి, నీవును వరించి, తద్వి
వాహార్థ మిచటికి వచ్చితివి. ఇప్పు డేకారణముచేతనో నీహృదయ
ము మార్చుకొని నీతిబాహ్యమైన మఱియొకమార్గ మనుసరింపఁ
జూచుచున్నావు. నీవంటిసత్కులప్రసూతల కిది తగునా? కాఁబట్టి
నాపలుకులు పాటించి—బహుదూరము యోచించి— నీతిభంజక
మైనచాంచల్యము విరమించి నీచరిత్రమును పాతివ్రత్యమున కుదా
హరణముగాఁ జేయుము.

చిత్రాం—(వినయముతో) శ్రోత్రపేయమగు మీధర్మోపన్యాసము
ను బరమాసక్తితో వింటిని. కాని, పాపము! నాకు సంభవించినయ
న్యాయము లేశము నెఱుఁగనివా రగుటచేత నన్నుఁ గూర్చి మఱి
యొకలాగున నభిప్రాయ పడితిరి. పోనిండు- దాని కేమి?_విషయ
మంతయు విన్న వెనుక నాగుణదోషములు విశదపడక మానవు. మీ
రూహించినట్లు నేను మీతండ్రిగారిని గామించి, తద్వివాహార్థమి చటికి

వచ్చి, బుద్ధిచాపల్యముచే నీచిత్రమునకుఁ బాల్పడినదానను గాను. మీయమాత్యుఁ డగుహరిశర్మ మీతోఁ దన సంబంధ మొప్పించి నన్ను ను నాతలిదండ్రులను వంచించి నన్నిటకుఁ గొనివచ్చెను. వచ్చిన నాఁటే మీతండ్రిగారు నన్నుఁ జూడ వచ్చినందున వీరిమోసము మాకు వ్యక్తమైనది. నే నందులకు సహింపలేక తత్క్షణమే ప్రాణత్యాగమున కుద్యమించియు సఖులచే ధృతిగొలుపఁబడి యెప్పటికేని మీదర్శనము లభింపకపోదనియు, జరిగిన వృత్తాంత మంతయు విన్నవించిన నాదరింపకపోరనియు నన్నుఁ గన్నవారిపై భారమునైచి వ్రతమిషచే నన్యదర్శనము గాక తృణములు లెక్కించుకొనుచు నిందు వసించుచుంటిని. పూర్వపుణ్యవిశేషమున నాయదృష్ట మిప్పటికి ఫలించినది.

యువ—నీవు పలికినప్రత్యుత్తరమును సన్నిపాతముకంటె శూలముకంటె నధికశ్రమము కలిగించుచు నాచెవులం జొచ్చెను. ఎవ్వారు సద్ధర్మనిరతు లని లోకప్రసిద్ధి గాంచిరో యట్టివారిపై నధర్మ మారోపించుటకంటె సాహసకార్యము మఱియొకటి లేదు.

చిత్రాం—నిజ మొకానొకప్పు డనిజముగాఁ దోఁచినను నిదర్శనములు దానిని స్థిరపఱుపకపోవు.

యువ—ఏమి ? నీపలుకులకు నిదర్శనములుకూడఁ గలవా?

చిత్రాం—సందియ మేమి ? చెలీ ! యాఛాయాపట మిటు తెమ్ము.

లలి—(అట్లు చేయును)

చిత్రాం—ఇందలియాకృతి యెవ్వరిదో నిర్ణయింపుఁడు.

(పటము నిచ్చును.)

యువ—(చూచి) నాయాకృతియే.

చిత్రాం—తమయాకృతి గలపటము నాకడ కెట్లు వచ్చియుండును ?

యువ—అది నీవే చెప్పవలెను.

చిత్రాం—సకలజననయనోత్సవకర మగు దీనిం జూపియే మీవారు మమ్ము వంచించిరి.

యువ—ఇట్టిమహద్విషయమును సమర్థించుట కిది యొకనిదర్శనమా ?

చిత్రాం—ఇంతటితో నామాట విశ్వసింపరని నే ననుకొనకపోలేదు. అది యట్లుండనిండు. మీయింట వివాహములు జరుగునప్పుడు పెండ్లికొమరుండు తరలిపోవునా ? లేక ఖడ్గమును బంపునా ?

యువ—పెండ్లికొమరుడే తరలిపోవును.

చిత్రాం—ఔను గద ! యీవ్యవహారమునందు మీతండ్రిగారేల తరలిరాక ఖడ్గము నేల పంపిరి ?

యువ—(తనలో) ఇది కొంతవఱకు విచారింపఁ దగినవిషయమే. (పైకి) సౌభాగ్యవతీ ! ఇది యొకనిదర్శనముగా నంగీకరింపఁదగును గాని గొప్పవారు చేయుకార్యములకుఁ గారణములు సులభముగా స్ఫురింపవు. కావున నాతండ్రిగారు రాచకార్యాభ్యంతరముచేతనో మఱి యేకారణముచేతనో తాము వచ్చుటకు వీలు లేక యట్లు కావించి యుందురు.

చిత్రాం—మంచిది. అట్లయినఁ బంపవలసిన దెవ్వరిఖడ్గము ?

యువ—ఆయనఖడ్గమునే.

చిత్రాం—సఖీ ! ఆఖడ్గ మిటు తెమ్ము.

లలి—(అట్లు చేయును.)

చిత్రాం—ఈఖడ్గ మెవ్వరిదో తిలకింపుఁడు.

యువ—(చూచి ఆశ్చర్యముతోఁ దనలో) అన్నన్న ! ఎంతపని జరిగినది! నేఁటికి మాకులమునకుఁ గలుగరానియప్రతిష్ఠ కలిగినది. ఎట్టివారిబుద్ధియు నొకొక్కప్పుడు పెడత్రోవం బడుచుండును.

ఉ. శ్రీమతు లయ్యుఁ గొందఱు క్షితి న్గడు నెగ్గగువానినేనియుం
బామరులట్లు సల్పుటకుఁ బాల్పడుచుందు రొకొక్కవేళ; శ్రీ

రాముని యంతవాఁడును గురంగము వెంబడి నేగలేడె? సు
త్రాముని యట్టివాఁడు మునిదారను గూరిచి తారులాడఁడే!

పాపము! నాకతమున నీమె కిట్టి విపత్తు సంప్రాప్తమైన దని వినుటకు మిగుల లజ్జగా నున్నది.

చిత్రాం — పలుక నేమి. యీభగ్న మెవ్వరిది?

యువ — నాయదిగో యని యుందలి నామాక్షరములే తెలుపుచున్నవి.

చిత్రాం — ఈనిదర్శనములు చాలునా?

యువ — ఓకళ్యాణీ! యీమందభాగ్యునికొఱకు నీవు చాల శ్రమపడితి వనుటకు సందియము లేదు. నే నెట్టియుపచారము సలిపియు నీ ఋణముఁ దీర్చుకొనలేను; కావున నింతటితో దీనిని విరమించి నీయభిప్రాయ మేమో తెలుపుము.

చిత్రాం — తేటతెల్లముగా నున్న నాయభిప్రాయమును నాచేతనే పలికింపవలె ననియా? పోనిమ్ము. తమయభిమతమే తీర్చెదను. మీచే వరింపఁబడి, మిమ్ములను వరించి వచ్చి, యిప్పుడు మీపేరిట ప్రాణత్యాగమునకు సిద్ధముగా నున్న యీదీనురాలిని జేపట్టుటయే న్యాయము. ఇదియే నాయభిప్రాయము.

యువ — నీయభిప్రాయమునందు ధర్మవిరుద్ధ మేమియు లేదు; కాని-యట్లు సేయుటవలన లోకముమాత్రము మనల గర్హింపక మానదు.

చిత్రాం — ఎందుచేత?

యువ — దుర్జనులకు నాలుకలు పెక్కులు. అందుచే వారు మంచిపలికిన నోటనే చెడుగును, చెడుగు పలికిననోటనే మంచియుఁ బలుకుచుఁ దమజీవితములను బరులజీవితముల నెంచుటతోనె గడపెదరు. అందుచే మనుజు లంతఃపురములలో నున్నను వారిచరిత్రములు వీథులలో నుండును. కావునఁ గీర్తిని గోరువారు దుర్జనుల పెదవులసందునఁ జిక్కుపడక జాగ్రత్తగా నుండవలెను.

లలి—(తనలో) ఈసమయమునలో నే నిట నుండరాదు. (పైకి) భగవతి యింకను రాలేదు. (పోవును.)

చిత్రాం—మూఢు తెగత్రాఁచి చేయుదురని విహితమైనదాని నొనర్పక నన్యుల దుఃఖపెట్టుట న్యాయమా ?

యువ—నీవు పలికినది సామాన్యగృహస్థులకుఁ గాని మావంటివారికిఁ గాదు.

గీ. అవనినాథుల కెల్లఁ బ్రజానురంజ
నంబె ముఖ్యంబు తత్కారణంబుచేత
నే కదా మున్ను రాముఁ డనింద్యచరితు
రాలి నాలిని బనిచె నరణ్యమునకు ?

చిత్రాం—(రోషముతో) అది రామునిహృదయదౌర్బల్యము నే సూచించును గాని ప్రజానురంజనమును సూచించదు.

యువ—ఈవాక్యార్థములవలన నేమిప్రయోజనము ? కొంచె మోరిమి గలిగించుకొని మంచికాలముకొఱ కెదురు చూచుచుండుము నేనును గర్తవ్య మాలోచించెదను.

చిత్రాం—ఇల్లుకాలుచుండె నని విలపించువారితో "నెప్పటికైన వర్షము కురియక మానదు. మేఘముకొఱ కెదురు చూచుచుండుము" అని పలికిన వారికి నూఱట కలుగునా ? (విచారముతో) అయ్యయ్యో ! మీతండ్రిగారు అపమృత్యువువలె నన్ను హరింప నున్నారు. మీపై ననురాగ ముంచి మీతండ్రిగారితోఁ గాఁపురము సేయుటకంటెఁ బాపము కలదా ? నాశీల మొకరు హరింప నుండఁగా శరణు జొచ్చిన నన్నుఁ బరిత్యజించుట మీబోటివారికి న్యాయమా ? ఓమహాభాగా ! ఇఁక వేఁడుపలుకు లేల ? మీకు సమర్పింపఁ బడినయీశరీరముపై నిచ్ఛ కలదేని చేపట్టి రక్షించుకొనుఁడు;

లేచిపోయి యతనికంఠముఁ బట్టుకొంచు మాటఁ గలిపివేయుచును. (పాదములపైఁ బడును.)

యువ—(తప్పించుకొని,) కటకటా! అగ్నిజ్వాలలకంటె నతిదారుణము లైన నీపలుకులు వినుచు నిచట నిలువఁజాలను. దయచేసి నన్నింతటఁ బోనిమ్ము. (అని మఱలి నడచును.)

చిత్రాం—(శోకముతో) హా! మనోహరా! హా! దయావిదూరా! చివఱకు నాపలుకులు కూడ మీకు వెగటుగాఁ దోఁచినవా? ఔరా! నాదురదృష్టము! నేను మీతండ్రిగారిచేఁ బొందినపరాభవముకంటె మీచేఁ బొందిన దెక్కుడు. ఛీ! మీ రాదరింపని యీమొండిశరీరమును నేనుమాత్ర మేల యిఁక పెంపవలెను. ఓహృదయమా! నీవిప్పుడీజీవనము విడుచుటకు వెనుదీయకుము. కాని, అనురాగకవచముతోనే ప్రయాణము కమ్ము. అట్లు చేయుటవలనఁ బరలోకమునం దైన నీమనోరథము సిద్ధింపక మానదు. కానిచో నీ కింతటికష్టములే సంభవింపకపోవును. రాత్రి మూఁడవజామున గాఢాంధకారము ప్రబలి వెలుఁగు చేరువలోనె యున్నదని సూచించునట్లు- కష్టములలోఁ గష్టములు ప్రబలి సమీపించుశుభమును సూచించును; కావునఁ గష్టభూయిష్ఠ మైన యీశరీరము సంతోషముగానె విడువుము. ఓమాతాపితలారా! మీసంతానమువలన మీ రేమి పడయఁ గోరుదురో దానిని మీకుఁ గలిగింపలేకపోవుటచే సంప్రాప్త మైనలజ్జచేత మీకంటఁ బడనొల్లక-నమస్కారపూర్వకముగా మిమ్ము స్మరించుచున్నాను. ఓ ప్రియసఖులారా!-కాదు! కాదు!-ఓప్రాణసఖులారా! మీరు నాకొఱకుఁ బడిన శ్రమయంతయు నడవిఁగాచినవెన్నెల యగుటచే- భరింపరాని యావేదనవలనఁ బద పద మని గెంటఁబడుచుండుటచేత- మీసెల వడుగక యే చనుచున్నందుకు క్షమింపుఁడు. మఱియు నాకు సంభవించిన యీవిపత్తు నాతలిదండ్రులకేనియుఁ

జెప్పవలదని మీ కాన వెట్టుచున్నాను. ఈలోకమునకును నాకును సంబంధ మింతటితో సరి. (బిగ్గఱగా) ఓమహాలహరీ ! ఓగోదావరీ ! నీకు నమస్కారము. అపవిత్ర మైన నాశరీరమును బవిత్రముఁగావించి నాకు మంచిగతియు నభీష్టవస్తుసంగతియు ననుగ్రహింపుము.

(అని నడచును.)

యువ—(తిరిగి చూచి) ఆఁ! ఆఁ !- వలదు, వలదు; సాహసింపకుము ! సాహసింపకుము! (బిగ్గఱగా) అయ్యో లలితాంగి! ఎందుఁ బోతివి ? మీరాజపుత్రి గోదావరిలోఁ బడుచున్నది ; శీఘ్రముగా రమ్మా. ఓకళ్యాణీ !


గీ. నిరుపమానస్థితి న్వెల్గు • నీశరీర
మిట్లు గోదావరిం ద్రోపి • యేల మమ్ము
నందఱిని దుఃఖవార్నిధి•యందుఁ ద్రోతు
వాగు మాగుము నాపలు • కాలకించి. (అని నడచును.)

(తెరలో) హా భర్తృదారకా ! నా యీ బలవన్మరణమునకు మీరే కారణభూతు లైనను, అట్టిదుర్యశము మీకుఁ బ్రాప్తింప కుండుఁగాక !

లలి—(అొమ్మ బాదుకొనుచు) అయ్యో ! అయ్యో !! యిం కేమున్నది ? యువరాజుగారు సమీపింపకపూర్వమే యామె గోదావరిలో దుమికినది. కటకటా ! ఎంతకష్ట మెంతకష్టము ! ఆమెపాటు చూచి హృదయము చెదరికావలయును యువరాజుగారు మొదలు నఱుకఁబడినవృక్షమువలెఁ గ్రిందఁ బడిరి.

(అని సత్వరముగాఁ బోవును. తెర పడును.)

ఇది పంచమాంకము.



శ్రీ మేధాదక్షిణామూర్తిపరబ్రహ్మణేనమః

చిత్రాభ్యుదయము.

షష్ఠాంకము.

న్యాయస్థానము.

[న్యాయాధిపతి, వామదేవుఁడు, విద్యాధరుఁడు ప్రవేశింతురు]

వామ—ఆర్యా! యీవ్యవహారమునందు వాది యెవరు?

న్యాయా—మహారాజుగారే.

వామ—మహారాజుగారి కేమి సంబంధము కలదు?

న్యాయా—మహారాజుగారామెను వివాహమాడుటచేత.

వామ—వివాహ మింకను గాలేదే?

న్యాయా—ఖడ్గవివాహము జరిగినది కాదా?

వామ—ఖడ్గవివాహ మష్టవిధవివాహములలో లేకపోవుటచేత శాస్త్రసమ్మతమైనది కాదనియు, నందుచే మహారాజుగారి కాశౌచము లేదనియు నిన్నటి వైదికసభలో నిర్ణయింపఁబడినది.

న్యాయా—అట్లయిన మన మిపుడు చేయవలసిన దేమి?

విద్యా—ప్రాణహానిఁ జేయు దురాత్ములు, గ్రామనాశనముఁ జేయున [illegible], సతులశీలముఁ బాడుచేయు పాపాత్ములు—ఇట్టివారిని వాది

తటస్థముకానప్పుడు రాజు స్వయముగా విచారించి శిక్ష విధింపవలె నని యున్నది.

న్యాయా——అవును. పాలకా! సాక్షులు సిద్ధముగా నున్నారా?

పాల——చిత్తము.

యువ——(ప్రవేశించి) కటకటా!

చ. తలఁపున నాతలం పెఱిఁగి • దైనము కేలను బట్టినట్టి య
వ్వేలఁదుకఁ గోలుపోయిన వి•వేకవిహీనత కై కృశింపనా?
నలుపునెనోళ్లలోఁ బడఁగ • న్యాయసభాస్థలి నిల్పినట్టి య
బ్బలితపుఁ గర్మపాశమును • భావమున న్దలపోసి కుందనా?

తులసివనమందుఁ బుట్టిన గంజాయిమొక్కవలెఁ బరమపవిత్రమైన సీకులమునందుఁ బాపి నగు నేను జన్మించితిని. (ఆలోచించి) కాదు, కాదు. నేను పొరఁబడితిని. దిగంతవిశ్రాంతకీర్తివంత మైన యీపావనవంశము నాకతమున నెట్లు దూష్య మగును?

గీ మంచికులమునఁ బాపి జ•నించెనేని
వాఁడె చెడుఁ గాని చెడు నెట్లు • వంశమెల్ల?
చెట్టునను నొక్కచెడుకాయ • పుట్టెనేని
నదియె చెడుఁ గాని చెట్టు పా • డగుట యెట్లు?

కావున నిదియెల్ల నాచారిత్రమునకే గాని వంశమునకుఁ గాదు. (పైకి) ఆర్యులకు నమస్కారములు.

(అందఱు లేచి నిలుతురు.)

న్యాయా——మీకు స్వస్తి యగుఁగాక! దయచేసి యయ్యాసన మలంకరింపుఁడు.

యువ——(కూర్చుండును.)

న్యాయా——(దండపాశికునితో) మీరు తెచ్చినసమాచారమును మఱల వినిపింపుఁడు.

దండ—చి త్తము. కళింగరాజపుత్రి గోదావరిలోఁ బడి బలవన్మరణము నొందె నని మహారాజుగారికిఁ దెలియవచ్చినందున- మహారాజుగారి చే నాజ్ఞాపింపఁ బడినవాఁడనై నే నారాజపుత్రిమందిరమున కరిగి తిని. అచట నా మెసఖి యగులలితాంగిసాక్ష్యమువల్లను, నాయింట దొరకిన చిత్రఫలకమువలనను, రాజపుత్రి యవసానకాలమందుఁ బలి కినవాక్యమువలనను యువరాజుగారే మరణమునకు హేతుభూత మైన ట్లెంచి యీసమాచారమును మహారాజుగారికి నివేదించితిని.

న్యాయా—వా రేమనిరి ?

దండ—“ అర్థిప్రత్యర్థు లెట్టివారైనను వ్యవహారము విధ్యుక్తముగా నడుపవలసినదే. దోషి యగునేని యతఁడు నాకుమారుఁడైనను దం డనార్హుఁడే. నిర్దోషియేని నతనిఁగపూజనైనను వాఁడదు ” అనుచు నాసమాచారపత్రికపై నెద్దియో వ్రాసి తమకడ కంపిరి.

న్యాయా—మంచిది. పాలకా ! లలితాంగిం బిలువుము.

పాల—(అట్లు చేయును.)

లలి—(ప్రవేశించి తనలో) ఎంతశ్రమపడినను మాల దక్కినది కాదు సరి కదా ! వాడిపోవు ననుశంకచేఁ బూవునుసైతము ముట్టనంతటి దయామయు లగుయువరాజుగారిపైఁగూడ నేర మారోపింపఁబడిన దఁట ! దండపాశకుఁడు దరియాప్తునకు వచ్చినపుడు అతిదుఃఖ వివశతనై యేమేమో చెప్పియుంటిని. అందుచేతనే యింత మూఁడి యుండును. (పైకి చూచి) మహాభాగా ! నీపట్ల నే నొనర్చినయప రాధములకు లెక్క లేదు కద !

సీ. మాఱువేషంబున ♦ మసలుచుఁ గైతవ
స్నేహంబుఁ బెంపుగాఁ. ♦ జేయు టొకటి
విరిదోఁటబాటల ♦ విహరింపఁగా వేడ్కఁ
బుట్టించి నిన్నుఁ గొం♦పోవు టొకటి .

కూర్మిఁ గల్గించి పూ•గుత్తికై చెట్టెక్కి
పురువు ముట్టె నటంచు • బొంకు టొకటి
యోగినిమిషచేత • నొంటిగాఁ జిత్రాంగి
భవనంబునకు నిన్నుఁ • బంపు టొకటి

గీ. అవి యివి యనంగ నేల నా•యంతరాత్మ
యెఱుఁగు నే నాచరించిన • వెల్ల ; నిట్టి
మివుల ని న్నేచఁగా నెంచి • మిత్రవేష
మూని వచ్చినపగదానఁ • గాన నేను.?

వైద్యముఁ గ్రొత్తగా నేర్చుకొనినవానిచేతిమందువలె నాయాలోచన మొకరిని జంపి మఱియొకరి నాస్థితికిఁ దెచ్చినది. ఇప్పు డెంత యేడ్చిన నేమి లాభము ? ఇఁక ముందుసంగతి నాలోచింపవలెను. రహస్యము బయటఁ బెట్టవల దని యువరాజుగా రెంతయూత మో చెప్పిరి. కావున, నిచటనైనఁ దెలివిగా నుండవలెను.

(అని ముందుకు నడచును.)

న్యాయా—పాలకా ! ప్రమాణవచనముఁ జెప్పింపుము.

పాల—చిత్తము. (లలితాంగిని సమీపించి) ఈసువర్ణమును జేతఁ బట్టుకొని నేఁ జెప్పినట్లు చెప్పుము. భగవంతునిసన్నిధానమందువలెనే-యీ యధికృతులసన్నిధానమందును సత్యముఁ బలికెదను. అబద్ధము పలికితినేని పంచమహాపాతకములుఁ బొందుదును.

లలి—(అట్లే పలుకును.)

న్యాయా—నీ పే రేమి ? తండ్రి పే రేమి ?

లలి—నాపేరు లలితాంగి- తండ్రి కామపాలుఁడు.

న్యాయా—ఓ లలితాంగీ !

గీ. సత్యము వచింపవేని ని•స్సంశయముగఁ
జేసికొన్నపున్నెం బెల్లఁ • జెడుటె కాక

ఘోరనరకంబునం బడి • కుందుచుందు
రష్టచంద్రము లుండునం • త్యంత మీను.

లలి___మొన్నటిసాయంకాలము యువరాజుగారు- తమమిత్రులోకరు
సర్వదష్టులు-కాఁగా- యోగినికోటకు మామందిరమునకు వచ్చిరి.

న్యాయా — (వ్రాసి) తరువాత ?

లలి___యోగిని సర్వదష్టున కారోగ్యముఁ గలిగించి- యువరాజుగారి
కొకమూలికఁ దెచ్చియిచ్చెదఁ గూరుమండుమని చెప్పి చనియె.

న్యాయా___(వ్రాసి) పిమ్మట ?

లలి — అంతలో రాజపుత్రి నన్నుఁ బిలిచి సాయంకాలపుపూజాద్రవ్య
ములు సిద్ధపఱుపు మని సేను గ్రిందికి కరిగితిని.

న్యాయా___(వ్రాసి) తదనంతరము ?

లలి___అంతఁ గొంతసేపటికి - "లలితాంగీ ! యెందుఁ బోతివి ? మీరా
జపుత్రి గోదావరిలోఁ బడుచున్నది ; శీఘ్రముగా రమ్ము" అని యు
వరాజుగారు కేక వేయఁగా మఱలఁ బై కేగితిని.

న్యాయా — (వ్రాసి) అనంతరము ?

లలి___అప్పటికే సిద్ధముగా నున్నరాజపుత్రి- "వలదు- వల" దనుచు
మేము సమీపించుచుండఁగానె గోదావరిలో దుమికెను. ఇంతకన్న
వేమియుఁ దెలియదు.

వామ___యువరాజుగా రచటి కెన్నిగంటలకు వచ్చిరి ?

లలి___సాయంకాల మైదు గంటలకు.

వామ___యోగిని విషనివారణ మెట్లు చేసెను ?

లలి___క్షణకాలము ధ్యానించి- స్వస్థత కలిగె నని చెప్పె. అంతట
ఆయనకడనుండి వర్తమానము కూడ వచ్చె.

వామ___ఆయోగిని యెచ్చటనుండి వచ్చెను ?

లలి___తెలియదు.

వామ—ఎందుకొఱకు వచ్చెను ?

లలి—రాజపుత్రిచే కన్యాగౌరీవ్రతము జేయించుటకు.

వామ—రాజపుత్రి గోదావరిలో దుముకునప్పటి కెన్నిగంట లగును?

లలి—సుమారు రేడుగంట లగును.

వామ—ఈచిత్రము దండపాశికునకు మీయింటనే దొరకినదా ?

లలి—(తనలో) చీ ! దురదృష్టము ! దీనిని కాపాడలేకపోతిని. (పైకి). చిత్తము.

వామ—ఆమె గోదావరిలోఁ బడునప్పుడు. "భర్తృదారకా ! నా యీబలవన్మరణమునకు మీరే కారణభూతులు" అని పలికినదా ?

లలి—(ఊరకొనును.)

వామ—మాటాడ వేమి ?

లలి—చిత్తము.

వామ—(కూర్చుండును.)

విద్యా—ఆమె గోదావరిలోఁ బడునప్పుడు "నా యీబలవన్మరణమునకు మీరే కారణభూతులు" అని యూరకొనెనా ? మఱి యేమేని పలికెనా ?

లలి—"అయినను అట్టిదుర్యశము మీకుఁ బ్రాప్తింపకుండుఁగాక" అని పలికెను.

విద్యా—దండపాశికునకు దొరకినచిత్ర మెవ్వరిచే లిఖింపఁబడినది ?

లలి—నాఁడును నేఁడును దప్ప దీని నెన్నఁడును నేఁ జూచియుండలేదు.

విద్యా—వ్రతనియమముచేత మీరాజపుత్రికిఁ బురుషదర్శనము కాఁగూడదు కదా ! యువరాజుగారి నెట్లు తోడ్కొనిపోతివి ?

లలి—ఒకరికొకరు కనుపడని స్థలమునకే.

విద్యా—ఆయన వచ్చిన ట్లామెకుఁ దెలియునా ?

లలి—తెలియదు.

విద్యా — ఆమె గోదావరిలోఁ బడునప్పుడు యువరాజుగారు వారింపఁ బ్రయత్నింప లేదా?

లలి — ఆమెను వారించుట కాయన యతివేగముగాఁ బరుగెత్తిరి ; కాని అప్పటికే యామె గోదావరిలో దుమికినది. ఆమెపాటును జూచిన తోడనే యాయన యచటనే మూర్ఛిల్లిరి.

విద్యా — (కూర్చుండును.)

న్యాయా — మహారాజకుమారా! ఆమెను మీ రేమేని యడిగెదరా?

యువ — అయ్యా! నేను భగవంతునిదప్ప యితరుల నడుగవలసినపనిలేదు.

న్యాయా — లలితాంగి! దీనిం జదువుకొని యిందు చేవ్రాలుఁ జేయుము.

లలి — చిత్తము. (అట్లు చేయును.)

న్యాయా — ఇఁక నీ వరుగవచ్చును.

లలి — చిత్తము. (పోవును)

న్యాయా — మహారాజకుమారా! వ్యవహారవశమున మి మ్మొకటి యడుగవలసియున్నది ; కావున మమ్ము మన్నింత్రుగాక!

యువ — (తనలో) ఓహృదయమా! నీధైర్యసాహసములను జూపవలసిన సమయ మిదే.ఏమా?

క. ఒక్కఁడు తనకై నిర్దయుఁ
డెక్కండ్రను జంపఁ దగునొ, ♦ పెక్కండ్రకుఁ దా
నొక్కఁడు జావం దగునో
చక్కఁగ నాలోచనంబు ♦ సలుపుము పేర్మిన్.

అది యెట్లందువేని ;

సీ. ఇంతలితా స్తవ ♦ మెల్ల వెల్లడి సేయఁ
తండ్రి దుష్కీర్తికిఁ ♦ దావలేక
తమ్ముఁ బ్రాణాలు త్యజించుఁ ♦ దనదుప్రాణంబుల
నవ్వార్త విని దుఃఖ♦తాత్మ యగుచుఁ

జగ్నియుఁ దోఁకనే ♦ తనువు విసర్జించు
　　నావెన్కఁ గులవృద్ధు ♦ లధికశోక
వివశు లై యుసురులు ♦ విడతు రస్వాల నాత్రి
　　తావళి కృశియించు ♦ నండ లేక

గీ. కాన నిందలఁ గడతేర్చి ♦ కాని బ్రతుకు
బ్రతుకకంటెను బుద్ధ్యుడ♦ప్రాయు షహా శ
రీర మిందఱకొఱకుఁ ♦ బరిత్యజించి
శాశ్వతసుఖంబుఁ గాంచుట ♦ చనును గాదె ?

అనన్నియు నటుండనీ !

ఉ. ఆసకియ స్వరించి వసు♦ధాధిపుఁ డీక్రియఁ జేసి నంచు, న
మ్మోస మెఱుంగలేక సన♦బోఁడి సను స్వరియించి వచ్చె నం,
చానడి యే నెఱింగి వల ♦ దం చన నాయమ వచ్చె నంచుఁ జీ
చీ ! సభలో స్వయంబుగ వ♦చించుటకంటె నసహ్య మున్నదే ?

పోని మ్మదియు నటుండనిమ్ము !

గీ. ఏమొ భవదీయసుఖముల ♦ కెల్ల యిక్క
యక్కమలనేత్రఁ గోల్పోయి♦నట్టి నీవు
బ్రతికియుండిన క్షితి నేమి ♦ బొవుకొందు,
వార్యజనములఁ గడతేర్తు ♦ వంతె గాక !

(పైకి) ఆర్యా ! అపహితుండనై యున్నాను.

న్యాయా — శరత్కాలపూర్ణిమాచంద్రునకుఁ గాలవశమున గ్రహబాధ గలిగినట్లు కళంకరహితు లగు మీపైన సాహసవ్యవహారము సంభవించినది ; కావున మీవలన నుత్తరము విసఁగోరుచున్నాము.

యువ — ఆమెమరణమునకు నేను హేతుభూతుండ నగుట యథార్థము.

విద్యా — ఏవిధముగా ?

యువ—ఆవివరము మీరు రచమున దగినది కాదు. నేఁ జెప్పఁ దగినది కాదు.

విద్యా—అడుగుచున్నది వ్యవహారము కదా !

యువ—వ్యవహారమునకుఁ దగునుత్తరము మీయనేయిచ్చితిని.

విద్యా—అట్లయిన మీచిత్తము. (కూర్చుండును.)

న్యాయా—ఇక్కడికి విచారణ పూర్తియయినది.

వామ—పరిష్కార మగువఱకుఁ బ్రత్యర్థిని విడువకూడదు.

విద్యా—వ్యవహార మెట్లయినను బ్రత్యర్థి గౌరవకుటుంబములోనివాఁడైనచోఁ బ్రతిభువుఁ గొని విడువవచ్చును.

న్యాయా—అవును. మహారాజతనూజా !

సుబుద్ధి—(ప్రవేశించి) అందుల కాయనను బ్రశ్నింప నక్కఱ లేదు. ప్రతిభువుగా నుండుటకు నేను సిద్ధముగా నున్నాను.

న్యాయా—రాజకీయోద్యోగమునం దున్న మీ రెట్లు బూటకాపులుగా నుందురు ?

సుబు—అట్లయిన నాపాశమునుండి యిదిగో యిప్పుడే విముక్తుఁడ నగుచున్నాను. (ఒకకాగితముపై వ్రాసి) పాలకా ! యీవిన్నపమును మహారాజుగారికి సమర్పించి వారొసఁగు నానతిం గొనిరమ్ము.

(ఇచ్చును.)

పాల—చిత్తము.

యువ—మిత్రుఁడా ! యీమందభాగ్యునికొఱకు నీయుద్యోగ మేల విడచెదవు ?

సుబు—అయ్యో ! అట్లనెద వేమి ? ప్రాణముకంటెఁ బ్రియుఁడైన నా ప్రభువున కిక్కట్టు కలిగినపుడు, నా కీమంత్రిపదవి యేల ? చివర కీశరీరముకూడ నవసరము లేదు.

పాల—(తిరిగివచ్చి సుబుద్ధికి కాగితము నిచ్చును.)

సుబు —(చదివి న్యాయాధిపతి కొసఁగును.)

న్యాయా — (చదివి) అట్లయిన నీపత్రముపై వ్రాలు చేయుఁడు.

సుబు—(అట్లు చేయును.)

న్యాయా—(సుబుద్ధి యువరాజులతో) ఇఁక మీరు దయచేయవచ్చును.

యువ—(లేచి తనలో)

చ. జనులు నను న్గుతించి తమ ♦ స్వాంతములం దెటులేని నెంచనీ
వినిి యిది శత్రుభూపతులు ♦ వేగతుల న్నను గేలి సేయనీ
మును నను యోగ్యుఁ డంచుఁ దల♦పోసెడుబంధు లసహ్యమొందనీ
జనకునికీర్తి నిల్చె నదె ♦ చాలును నాకు సమస్తభంగులన్.

(సుబుద్ధితో నిష్క్రమించును.)

న్యాయా—వామదేవా! యీవ్యవహారమున మీయభిప్రాయ మేమి?

వామ—(లేచి) "ఆర్యపుత్ర! నా యీబలవన్మరణమునకు మీరే కారణభూతు" లని పల్కిన యామె యవసానవాక్యముచేతను, నేనే కారణభూతుఁడ నని యువరాజుగా రంగీకరించుటచేతను, యువరాజుగారి ప్రతిబింబముకూడఁ గలఛాయాపట మామెయింట దొరకుటచేతను, యువరాజుగారియెడ దోషము స్థిరపడుచున్నది. ఆయన యిట్టి యకార్య మేల చేయవలసివచ్చిన దనఁగా- మహారాజుగా రామెను బెండ్లియాడుదు రేని తమతల్లిగారియెడఁ బరాఙ్ముఖు లగుదు రనుతలంపున నావివాహమునకు విఘ్నముఁ గలిగింపఁ దలఁచి యిట్లు చేసి యుందురు. మహారాజుగా రాచిత్రపటమును జూచుటచేతనో లేక దానినిగుఱించి వినుటచేతనో, యారాజపుత్రి వర్తనముగుఱించి యనుమానించి యామెను బరిత్యజింతు రనుతలంపునఁ దాము స్వయముగా వ్రాసియో, పరులచేత వ్రాయించియో యుందురు. ఇఁక నా పటమును ఆ మెయింటఁ దాము స్వయముగానె యుంచుట మంచి దని యెంచి, తమమిత్రుఁడు సర్పదష్టుఁ డయ్యె నను వంకఁ బెట్టి, యో

గినిజోలు కేగినట్లు అయింటం గ్రహించి, అభిప్రాయపు పతంగముం దేర్చిరి.
వ్రతనియమములలో నున్న రాజపుత్రి అనుమానమును నెల్ల యూయన
కంటం బడుటచే సహించలేక తత్క్షణమే ప్రాణత్యాగ మొనర్చికొని
యుండెను. అందుచేతనే ఆమె యవసానవాక్యములందుం గడపట
“నష్టదుర్భాగ్యముః మీనుం బ్రాప్తించకుండుంగాక !” యనిపలికెను.
అందుచే యువరాజుగారు దోషులనియు, దండనార్హు లనియు నాయ
భిప్రాయము. (అని తాను వ్రాసినకాగితము నిచ్చును.)

న్యాయా.—విద్యాధరా ! మీయభిప్రాయ మేమి ?

విద్యా.—ఆర్య ! వారుచెప్పుడు పలికిన దంతయు హేతుకము గా నుండలేదు.
ఏమన- సచ్చారిత్రు లగుతిరువతండ్రిగారు రెండవవివాహముం జేసి
కొన్నంతమాత్రమునం దమతల్లిగారియెడం బరాఙ్ముఖు లగుదు రని
బుద్ధిమంతు లగుయువరాజుగా రూహించి రనుట యసందర్భము. ఆ
కారణముచే నామెను జంపందలంచినయెడల “లలితాంగీ ! మీరాజ
పుత్రి గోదావరిలోం బడుచున్నది; త్వరితముగా ర”మ్మని యనుట
కుం గాని, ఆమెను వారింపం దామె ప్రయత్నించుటకుం గాని, ఆమె
పాటువలన నాయన మూర్ఛనొందుటకుం గాని యవకాశము లేదు.
అపనిందకలిగిన దనుదుఃఖముచేతనో- మఱియొందుచేతనో- యువరా
జుగారు ‘నేనేకారణభూతుండ’ నని యొప్పికొనినంతమాత్రమున మన
మంగీకరింపరాదు. మఱియుం బత్రికపై మాయన వ్రాసినట్లు గాని- ఆ
యనయే నాయింట నుంచినట్లు గాని- చూచినసాక్ష్యము లేదు. అది
గాక, ఆమె యువరాజుగారికంటం బడినచో వ్రతభంగ మగును గాని,
అంతకంటె నష్ట మేమియు లేదు. వ్రతభంగ మైనచో- వ్రతమును
మఱలం బ్రారంభించి పూర్తి చేసికొనవలెను గాని ప్రాణత్యాగ మెం
దులకు ? ఇంతకును రాజపుత్రి మృతశరీర మగుపడలేదు. మృతశరీర
మగుపడనప్పు డామె మృతిం జెందె ననుట కవకాశము లేదు; కావున

యువరాజుగారు దోషు లని యెంచుట సమంజసము కాదు. ఇఁక నా
మె యట్టిసాహస మేల చేసె ననఁగా—

స్త్రీలు సామాన్యముగాఁ జంచలస్వభావలు. జగన్నయనోత్స
వకర మగుయువరాజుగారి యాకృతిని యామె యెప్పుడో చూచి
యుండును. అందువలన నామెమనస్సు విరుద్ధమార్గము ననుసరించి
యుండును. దానిని నెఱవేర్చుకొనుటకు సాధనముగా నాచిత్రపట
మును ఆమె వ్రాసియుండును. తనమిత్రుఁడు సర్వదష్టుఁడు కాఁ
గా- యోగినియందలి నమ్మకముచేత- నితరులను బంపుటవలనఁ
దృప్తి లేక తామె స్వయముగా వెళ్లి, విషబాధ నివారింపఁ జేసిరి.
మూలికనిమిత్తము యోగిని లోని కేగినపిమ్మట రాజపుత్రి మెల్లో
యాయనం జూచియుండును. యౌవనము- ఏకాంతము- స్వాతంత్ర్య
ము—యీమూఁడును నాసమయమున నామెకడఁ గలవు. అట్టియెడ
సుందరుఁడైనపురుషుఁడు కంటఁబడినప్పుడు స్త్రీలు ఏమిచేయుటకు
సాహసింపరు ? కావునఁ జిత్రఫలకమువలనను, తన యితరచే
ష్టలమూలమునను, మాటలమూలమునను, రాజపుత్రి తనభావము
నాయనకడ వెల్లడించియుండును. యువరాజుగారు నీతివర్తనులు
కావున నందుల కంగీకరింపక యుందురు. అందుపైఁ దనయభిమత
మీఁడేరలేదనియో- అది క్రమముగా మహారాజుగారివఱకుఁ బ్రాఁకు
నని భయపడియో- ఆమె ప్రాణత్యాగముఁ జేసికొనియుండును.
అందుచేతనే "అట్టిమర్యాదము మీకుఁ బ్రాప్తింపకుండుఁ గాక!"
అని యామె పలికెను. మఱియు నారహస్యమును వెల్లడించుట కిష్ట
ము లేకనే యువరాజుగారు- కారణభూతులు తమరైనట్లు అంగీక
రించి, తద్వివరమును జెప్పరైరి. కావున యువరాజుగారు నిర్దోషు
లని నాయభిప్రాయము. (అని కాగితము నిచ్చును.)


న్యాయా—(పుచ్చుకొని) నాయభిప్రాయమునుగూడ వినుఁడు:

కళింగరాజపుత్రి యద్వితీయసౌందర్యవతి యనియు, విజయ భూపతియంతవాఁడుకూడ నీమెను మోహించి నిరాకరింపఁబడె ననియు విని యుండుటచే యువరాజుగారు, ఆమె నెట్లయినఁ జూడవలె నని తలంచి- మిత్రునకుఁ బాము కఱచె ననుమిషచే యీమెయింటికడ మున కరిగియుందురు. అదివఱకే తమవశము జేసికొనిన లలితాంగి సహాయమువలన రాజపుత్రిం జూచియుందురు. యువరాజగారు సద్వ ర్తను లనుట కేమియు సందియము లేదు ; కాని యౌవనదోషముచే నామెను మోహించి తమయభిప్రాయము నామెకడ వాగ్రూపము గాను- క్రియారూపముగాను వెల్లడించి యుందురు. అందుపై నామె యయ్యవమానము సహింపలేక ప్రాణత్యాగమునకు సాహసించి యుండును.

విద్యాకరులవారు చెప్పినట్లు రాజపుత్రియే యాయనను గా మించె ననుట యసందర్భము. ఏమనఁ, గ్రొత్తపురుషునికడ నేస్త్రీయును అట్లు వెల్లడించి యుండదు. రాజపుత్రి గోదావరిలోఁ బడునప్పుడు యువరాజుగారు లలితాంగిని గేకవేయుట- తమ్మొ నొరు లనుమానింపకుండుటకే గాని- యామె వచ్చి రక్షించు నని కాదు. ఏమందురా? దగ్గఱనున్న తమరే రాజపుత్రిని వారింపలేనపు డు, ఎక్కడనోయున్న లలితాంగి వచ్చి వారించునా? కావున యు వరాజుగారు దోషు లనియు, దండనార్హు లనియు నాయభిప్రాయము.

లిఖితరూపములతో నున్న యీ మనయభిప్రాయములను మహా రాజుగారికి పంపెదను.

ఇది షష్ఠాంకము.



శ్రీ మేధాదక్షిణామూర్తిపరబ్రహ్మణేనమః

చిత్రాభ్యుదయము.

సప్తమాంకము.

[ప్రవేశము: వధ్యచిహ్నములతో యువరాజు, ఆయుధముతో రోషణుఁడు, డిండిమతో ఘోషణుఁడు]

ఘో — (డిండిమము వాయించుచు)

సీ. ప్రవిమల చాళుక్య♦వంశంబునందు ను
దంచితస్థితి నుద♦యించి రెవరు
శ్రీవిష్ణువర్ధన♦క్షితిపాలశేఖరు
పౌత్రులై సత్కీర్తిఁ ♦ బడసి రెవరు
రాజరాజనరేంద్ర♦రాజదేవేంద్రకు
మారులై సంపద ♦ మలసి రెవరు
నన్నయగురుదయా♦భ్యున్నతి సర్వవి
ద్యాపరిపూర్ణులై ♦ దనరి రెవరు

గీ. అట్టి యువరాజుగారు చి♦త్రాంగిగారి
ప్రలయమునకుఁ గారణు లని ♦ ప్రభువువారు
మరణశిక్ష విధించి రే♦మరక దీని
సాధువర్తనఁ గనరయ్య ♦ జనములార!

యువ—(విచారముతో) చూచునంతవఱకు హృదయమునగా నుంచు టచే నవుర్యా! సారంగధరచరిత్రమా! ఇంతలో ముగింపునకు వచ్చితివి?

సీ. ఎన్నఁడో రాజ నై ♦ యెల్ల ప్రజల సౌఖ్య
కష్టంబులను బొందఁ ♦ గల్గుదు నని
కన్నబిడ్డలవలెఁ ♦ గనుఁగొంచుఁ గాఁపులఁ
గూరిమిఁ బాలింప ♦ నేరుతు నని
విద్యావిహీనులు ♦ విత్తహీనులు నాదు
క్షితిలోన లేకుండఁ ♦ జేయుదు నని
ఘోరదురాచారము ♦ లండించి సంఘసం
స్కారము గ్గావింపఁ ♦ జాలుదు నని

గీ. తలఁచితిని గాని సుంతయుఁ ♦ దెలియ నైతి
బహుతరం బైన దుష్కృత్యపాలు జేసి
దైవ మదయాత్ముఁ డై కన్న♦తండ్రిచేత
నిట్లు నాతలఁ దరిగింప ♦ నెంచు ననుచు.

మ. జననీ! నాయెడఁ బ్రేమ వీడకు ము; మనస్తాపంబుఁ జాలింపు మో
జనకా! స్నేహితులార! నాకొఱకు లే♦శంబు న్విచారింపఁగా
జన; దోసేవకులార! న న్మఱువుఁడీ; ♦ శ్రీశుకమాభర్తలా
ర! నిరాటంకముగా మెలంగు చిఁక ని♦ద్రాసౌఖ్యము న్బొందుఁడీ.

కోప—అయ్యా! తొలఁగుఁడు! తొలఁగుఁడు!

గీ. జనవిభుని శాసనము దైవ ♦ శాసనంబు
కంటె నెక్కుడ దెట్లనఁ ♦ గానఁబడక
యెపుడొ బాధించు నయ్యది ♦ యిద్ది కానఁ
బడుచు నిప్పుడ బాధించు ♦ భయదలీల.

యువ—ఎంతటివారి కయినను గష్టములు దొంతరదొంతర లై వచ్చుట యుంగూడఁ గలదు; కాని నావలె దుర్యశోమునకు లోనై, దుర్మరణము నొందువారుమాత్రము ప్రపంచమున నొక్కరును నుండఁబోరు. నిరపరాధి నగు నా కీదుర్భరకష్టము లేల కలుగవలెను ? (ఆలోచించి) అయినను నిరపరాధి ననిమాత్ర మె ట్లనఁదగును ?

గీ. ఎవరియుసురులు గొంటినో ♦ యెవరి కేమి
యెగ్గు సలిపితినో తొల్లి ♦ యెఱుకమాలి
కాకయుండిన నూరక ♦ కరము చిన్న
నాఁడె యీరీతి నాయువు ♦ మూఁడఁబోదు.

(స్మృతి నభినయించి) ఏదియో యన నేల ?

గీ. అన్నమును బున్నము నెఱుంగ♦నట్టి గోల
ననుపమసుశీల నావేళ ♦ నట్లు గంగ
పాలు గావించితిని దయ ♦ మాలి యదియ
చాలదే కట్టి కుడుపంగ ♦ జడుని నన్ను ?

రోష—పౌరులార్గా ! పొండు ; పొండు. ఇది క్రొత్తసంగతి కాదు.

గీ. లేవడి భరింపఁగా లేక ♦ జావఁ గోరు
పేదసాదల కేలనో ♦ రాదు చావు ;
కలుములుం గల్గి యోగ్యత ♦ కలిగి ప్రజల
కిష్టుఁ డగువాఁ డదేలనో ♦ యిట్టె చచ్చు.

యువ—

చ. సిరులకు నాటపట్టు లయి ♦ చేరలకంటెను బెద్ద లై, మనో
హరరుచు లీనునేత్రముల ♦ నల్లన విచ్చి, సవిభ్రమంబు లై,
సరళము లై, స్థిరంబులయి ♦ సాంద్రము లై నకటాక్షపంక్తులం
బరపుచు నామె న న్ననుపు ♦ భాగ్యము వెండియుఁ గల్గఁబోదుగా !

అయినను, సంతోషింపవలసినసమయమున విచారించుచుంటినేమి !

గీ. ఆమె లే దనుచింత పు•త్రాగ్ని నుతము
సందిలిపదార్థమును బోలె • దెంగమును ద
హించు గ్రసియించి కృశియించి • యెపుడో చచ్చు
కంటె నిప్పటిచావె సు•ఖంబు నాకు.

కోశ—ఔనయ్యా ! మన మేమి చేయఁగలము ? పోంద ; పోంద ;
యీపాటికి తిరిగి పోంద !

యువ—ఓహో పౌరులకు నాయం దెంత యనురాగ మోశదా ?

సీ. కన్నీరు మున్నీరు • గాఁ గారి నలువలఁ
దుడుచుకొంచును నెంట • నడుచువారు
గుంపుగాఁ గూడి నా • గుణముల నెన్నుచుఁ
బోఁడిమి వాయ వా•పోవువారు
క్రొత్తగా విని వింతఁ • గొని మొత్తబారుణ
మనుచు బొమ్మలు మోదు•కొనడువారు
కటకటా ! మనరాజు•గా రింతసిగ్గయు
లా యని గుడగుద • లాడువారు
పరుగుపరుగున వచ్చి నా • పాటుఁ జూచి
వెలవెలం బోయి రాతిబొ•మ్మలవితాన
నట్టె నిలిచెడువారు ; నే • మందు నెల్ల
రిన్నిరూపుల వగ నొందు • చున్న వారు.

కోశ—ఓరీ ఘోషణా ! మఱల నొకసారి ఘోషింపుమురా !

ఘోష—(డింఢిమము వాయించి)

సీ. పరిమలచాళుక్య•వంశంబునందు ను
వంచితస్థితి నుద•యించి రెవరు
శ్రీవిష్ణువర్ధన•క్షితిపాలశేఖరు
పాత్రులై సత్కీర్తిఁ•బడసి రెవరు

రాజరాజనరేంద్రు♦రాజదేవేంద్రుకు
మారులై సంపద ♦ మలసి రెవరు
నన్నయగురుడయా♦భ్యస్నతి సర్వవి
ద్యాపటిష్ఠులై ♦ తనరి రెవరు_
అట్టి యువరాజుగారు చి♦త్రాంగిగారి
ప్రియమునకుఁ గారణు లని ♦ ప్రభువువారు
మరణశిక్ష విధించి రే♦మరక దీని
సాధునర్తనఁ గనరయ్య ♦ జనములార !

(తెరలో) ఛీ ! ఛీ ! మూఢుఁడా ! మఱియొకసా రిట్లు ప్రేలు దువేని; నీ నాలుకను వాలుకలు గావింతును సుమా ! ఒకవేళ రాజ శాసన మందువేమో ?

ఆ. ఎంతదనుక ధర్మ ♦ మెద నిల్పు ధరణీశుఁ
డంతదనుక సతని ♦ యాజ్ఞ చెల్లుఁ,
గడచె నితఁడు దాని ♦ గాన నేను నడుమఁ
గట్టినాఁడఁ గత్తిఁ ♦ బట్టినాఁడ.

రోష—(విని యులికిపాటుతో) అయ్యా ! విలోకింపుఁడు ! ఒఱనుండి లాగఁబడినకరవాలము కేలం గ్రాల- లయకాలకంతునివలె సుబుద్ధి గారు భయంకరాకారులై యిటు వచ్చుచున్నారు.

యువ—(తనలో) నావృత్తాంతము వినికావలయు నీతఁ డీదృశాకార ముఁ దాల్చినాఁడు. ఔరా ! స్నేహమహిమ! (ఆలోచించి)

చ. పడయఁగవచ్చు నేరుపున ♦ భాగ్యము ; భాగ్యముచేత బంధులన్
బడయఁగవచ్చు ; నట్లనె ప్ర♦పంచమునందు సమస్తవస్తులం
బడయఁగ మార్గము ల్గలవు ♦ ప్రాణసఖుం బడయంగమాత్ర మె
య్యెడలను దారి లేదు ; పర♦మేశ్వరుఁడే సమకూర్పఁగావలెన్.

సుబుద్ధి—(ప్రవేశించి) ఓ ఖడ్గరాజమా !

చ. కలన మదీయశత్రుజన•కంఠవిలుంఠన మాచరించి, ప్ర
జ్వాలదురుకీర్తిదీధితులఁ ♦ జాల నను న్వెలయించి తీవ్ర మున్ ;
గలిగెను నేఁడు వెండియు న•ఖండతరం బగుకార్య మొంతు ని
స్తులగతి మించు నీతెగువఁ ♦ జూపి కడుంజరితార్థుఁ జేయుమా !

(యువరాజుం జూచి) కటకటా ! యితఁడేనా ? నాప్రియమి
త్రుఁడు !

సీ. దుష్టజంతువు నైన • ద్రోహింప నొల్లని
యతులితభూతద•యామయుండు
పగవారి కైనఁ ద్రో•వ్పడి మేలు గావించు
పరమోపకారనం•భరితగుణుఁడు
నవ్వుల కైన నె•న్నఁడు బొంకులాడని
యత్యంతనిత్యస•త్యవ్రతుండు
కలనైనఁ బరకల•కఁతకంతులఁ గంటఁ
బరికింప నొల్లని ♦ భద్రయశుఁడు
అట్టి సారంగధరుఁడు రా ♦ జాజ్ఞచేత
వధ్యభూమికిఁ గొంపోవఁ ♦ బడుచునుండ
నడ్డుపడ వేమి ? రక్షింతు ♦ నన వదేమి ?
దైవమా ! యింతనిర్దయా•త్వంబు తగునె ?

యువ— మిత్రమా ! అసమయమున వీరరసముం గురియుచుంటి వేమి ?

సుబు— ఇది నీశాంతరసమున కసమయము - కాని నావీరరసమునకుఁ
గాదు.

యువ— వీలుగానిపట్టున వీరరసమున కెడ మీయరాదు కదా ?

సుబు—(క్రోధముతో) సుబుద్ధి జీవించియుండఁగా వీలుగాని పట్టన
నెట్టిది ?

ఉ. చిన్నటనాటనుండియును • జేసినసంగిడికిన్ ఫలంబుగా
మన్ననమీఱ నీవు నను • మంచినదానికి సార్థకంబుగాఁ
గ్రన్నన నాదుపాటవముఁ • గన్పఱుప న్సమయంబువచ్చె; నా
విన్నప మాలకించి కడు • వేగమె యానతి యిచ్చి పంపుమా!

యువ—ఎచ్చటికి ?

సుబు—ఎచ్చటకా ? మహారాజుకడకు.

యువ—ఎందులకు ?

సుబు—ఎందులకా ?

చ. మనమున నించుకేని నను•మానము లేక నిజాపరాధమున్
గనఁబడకుండ దాచి; నినుఁ • గల్మషహీను వృథా వధింప శా
సన మతఁ డేక్రియ న్సలుపఁ • జాలెనొ ! యె ట్లది చెల్లునో ! కనుం
గొనియెద; నాదుప్రజ్ఞ బుధ•కోటికిఁ దెల్లముగా నొనర్చుచున్.

యువ—పాపము శాంతించుఁ గాక ! (తనలో) ఆదుఃఖసమయమున సర్వము నీతనికి వినిపించితిని. అది గొప్ప పొరపాటు. (పైకి) నా మీఁదిప్రేమ నిన్ను మర్యాద నతిక్రమింపఁజేయుచున్నది సుమా !

సుబు—ఇం దయుక్త మే మున్నది ? నేను భృత్యుఁడను, నీవు నా కధిపతివి. కావున, సర్వవిధముల నిన్ను వర్ధిల్లఁజేయుట నాకు విధి.

యువ—నీవు పలికినది యథార్థమే ! కాని. జరిగినసంగతులను దాచి తప్పుచేసినట్టు లనుమతించినందున. తండ్రి నా కీవిధిని శిక్ష విధించెను. ఇం దాయనత ప్పేమి యున్నది ?

సుబు—నే ననేకవిధముల బోధించినను వినక నీ వట్లు దోషము పైన వేసికొనుట తగునా ? మంత్రి వారించినకార్యము మహీపతి యాచరింప వచ్చునా ?

యువ—నీపలుకులను మీఱరాదని యెఱుంగుదును; కాని తండ్రిగారికి దుర్యశము దాపరించు నని యిట్లు చేయవలసి వచ్చినది.

సుబు—అది యేటిమాట ? మిగతసంగతుల నాలోచింప వలదా ? అటు
చూడుము. నీసాహసంబుం జూచి యెందఱెన్నివిధముల వాపోవుచున్నారో !

యువ—(చూచి) అవును. అయినను మించినదాని కిప్పుడు వగచిన నేమిలాభము ?

సుబు—(రోషముతో) ఏమి మించినది ?

గీ॥ సమ్మతింపుము నే [illegible] ♦ [illegible]ముల్లోన

యువ—(చెవులు మూసికొని) శివ ! శివ ! ఇట్టిమాట నీ వనఁదగినది యుం గాదు నే వినఁదగినదియుం గాదు.

సుబు—పోనిమ్ము—

ఇందఱియెదుర్థ [illegible] ♦ [illegible]జేసి
జనులఁ ద్రిప్పుదు [illegible] ♦ [illegible]
సిగ్గుపడి పోఁడు నిను పిదప ♦ శీఘ్రముగను.

యువ—ఏమి నీవెఱ్ఱి ? ధర్మసభయం దీసంగతిసంతయు దాచి- కత్తి మెడమీఁదఁ బడునప్పుడు వెల్లడించిన-నోరువెలితియే గాని నమ్మువా రెవరు ? ఒక వేళ నమ్మును రని యూహింపుము ! అయ్యపకీర్తి కోడి తండ్రిగా రాత్మహత్యఁ జేసికొనక మానరు. అప్పు డావిధముగా నామెను గోల్పోయియిప్పు డీవిధముగాఁ దండ్రినిగోల్పోయి, నే నొకండనుమాత్రము బ్రతికి యనుభవించున దేమి ?

సుబు—నీ యీసాహసము నీతండ్రిగారికిని నీకునుగూడ ననర్థకమే ! ఏ మందువా ? దోషములేని నిన్ను దండించుటవలన నీతండ్రియును లేనిదోషమును మీఁదవైచికొని యాత్మఘాతి వైన నీవునుగూడ నధోలోకమున కేగుదురు.

యువ—అది సరికాదు.

గీ. తప్పుచేసితి నన నాకు ♦ దండనంబు
నలిపి[illegible]గోవునఁ దండ్రికిఁ ♦ గలుగ దఘము,

ఁడఁగి జనకుని కై మేను • విడచుచుంటిఁ
గాన నాకును బాపము • కలుఁగిఁబోదు.

సుబు—వెఱ్ఱివాఁడ ! నీవు దాఁచినంతమాత్రమున నిది దాఁగునటు

గీ. దారుగతవహ్నియును సముద్రంబులోని
బాడబంబును పైటకు • వచ్చుచుండ
మానవుని చంచలం బగు • మానసమున
నుండు రహస్య మెట్లు రాకుండు పైకి.

(తెరలో) గీ. విని తనకుమారు సంగతి • విపులదుఃఖ
భారమున దేవి ప్రాణముల్ • బాసె నకట !

యువ—(విని) హా ! జననీ ! (అని మూర్ఛపోవు)

సుబు—(పట్టుకొని) కటకటా ! ఎంతకష్ట! మెంతకష్టము !

యువ—(లేచి) హా తల్లి ! సాధ్వీమతల్లి !

సుబు—నే ననలేదా ? ఇంకను నీకొఱకు రెండవ ప్రాణములు విడుతువ
రో యోచించుకొని యిఁకనైన నీబుద్ధిని మఱల్చుకొనుము.

(తెరలో) గీ. ఈశ్వరానుగ్రహంబున • నెట్టు లెటులొ
పడసె నాయమ వెండియుఁ • బ్రాణములను.

సుబు—వయస్యా ! మన మదృష్టవంతులము. అమ్మగారికి మఱలఁ
బ్రాణములు వచ్చినవఁట !

యువ—మిత్రుఁడా ! ఆమెకు నీవు రెండవకుమారుఁడవు గదా ! కాఁ
బట్టి శీఘ్రముగాఁ బోయి యోదార్చుము.

సుబు—(తనలో) ఎంతచెప్పినను యీతఁ డంగీకరించునట్లు తోఁచదు.
వ్యవధియు లేదు. కాఁబట్టి, యీతనియంగీకారముకొఱకుఁ జూడక
కర్తవ్యమునకుఁ గడంగెదను. (ముందుకు నడచును.)

యువ—మిత్రమా ! నాకొఱకుమాత్ర మేమియుఁ దొందర పడవలదు
సుమా ! (అని తెరలోనికిఁ బోవును.)

సుబు—(తనలో) తండ్రిగారు తీర్థయాత్రకై పోవుచు- నను సాగనంపి సెలవుగైకొని మఱలి వచ్చునప్పుడు- నన్ను వెనుకకుఁ బిలిచి,

గీ. తరతరంబులనుండి యీ • ధరణిపులకు
మనకుఁ గలదు సంబంధము • మఱియు వీరి
కొఱకు మనవార లుసురులు • గూడ లెక్క-
సలుపలే దిది మనముసఁ • దలఁపు మెపుడు.

అని సెల విచ్చిరి కద ! ఆయన వచ్చి నాకొఱకు లజ్జపడకుండ సలుపవలెను.

గుణదేవుఁడు— (మాలువేషముతోఁ బ్రవేశించి తనలో) ఓహో ! ఏమి నావేషమై పుణ్యము ! ఈతఁడుసైతము చేరువకు వచ్చినను నన్ను గుర్తింపలేకపోయెను. (జనాంతికముగా) కుమారా ! ఒక రహస్యము (చెవిలోఁ జెప్పి పోవును.)

సుబు—ఓహోహో ! యిఁకఁ స్వస్థపడవచ్చును. (నిష్క్రమించును.)

యువ—రోప—భీమ—(ప్రవేశింతురు.)

(తెరలో) హా కుమారా ! హా సుకుమారశరీర ! పాపపువిధి నీపట్ల నెంత పగఁ బూనెనురా తండ్రీ !

యువ—అమ్మగారి కంఠస్వరము వలె నున్నదే ?

రోప—చిత్తము. దండన విధించినవెనుక మహారాజుగారు- సాంప్రదాయాను సారముగా- మిమ్ములను బిలిచి "నీవాంఛిత మేమని యడుగ "మాతల్లిగారి నొకసారి దర్శింపఁ గోరెద" నని తెలిపితిరి. అందువలన మిమ్ము నమ్మగారి భవనముకడకుఁ దోడుకొని వచ్చితిమి.

యువ—ఈస్థితిలో నే నిచ్చటకు రాఁదగినది కాదు. (ఆలోచించి) కాని [illegible] మించినదాని కిప్పుడు విచారించిన నేమిలాభము. అన్నిటి [illegible] భగవంతునిదే భారము. (పైకి) బంధనములును, వధ్యచిహ్న

ము లును అమ్మగారికంటెఁ బడకుండ నానడుమునకుం గట్టిన యుత్త రీయమును విప్పి భుజములమీఁదనుండి కప్పుడు.

శీప —(అట్లు చేయును.)

అందఱు —(ఒకవై పునుండి తెరలోనికిఁ బోవుదురు.)

రత్నాం—(రెండవవై పునుండి ప్రవేశించి) శోకముచేత లోక మంధ కారబంధురమై పోయినది. నాముద్దులపట్టి నిటు దోడ్కొనివచ్చు చున్నా రని కనకాంగి చెప్పినదే—యేడి చెపుమా ?

యువ —(ప్రవేశించి) అమ్మా ! మందభాగ్యుఁడ నైన నే నిదే తుదినమ స్కారముఁ జేయవచ్చితిని. (అని పాదములపైఁ బడును.)

రత్నాం—(కౌఁగిలించికొని దుఃఖముతో) హా వినయప్రచార ! చాళు క్యవంశాలంకార ! నీకొఱ కెంతకాలమో నోచిననోములు పాము లయ్యెనే ! నీజన్మకాలమున జోస్యులు చెప్పినకథ లన్నియు వ్యర్థ లయ్యెనే !

యువ—తల్లీ ! నేను పుట్టలేదనియో- పుట్టినవెంటనే గిట్టితిననియో యె నుకొని దుఃఖము మానుము.

రత్నాం—నీవివాహమహోత్సవాదులను జూడవలసిన నేను-నీమరణోత్స వమును జూడవలసివచ్చెనుగా ? ఓ పరమేశ్వరా ! నన్ను గొడ్రాలిని గానైనఁ జేయకపోతివి కదా !

యువ—మనశరీరములు బుద్బుదముల వంటివియు, మెఱుపులవంటివియు నై యున్నవి. అన్నియు నెఱిఁగిన నీ విఁత యజ్ఞానమునఁ బడుచున్న నే నేమి చేయఁగలను.

రత్నాం—కటకటా ! నోరుమాలిన జంతువులపై తము నిన్నుజూఁచి వా పోవుచుండ- నీతండ్రిగారికి నుంతయైనఁ గనికరములేక పోయెనే ?

యువ—తల్లీ! నా కెందఱో మిత్రులుకలరు. వారందఱు నీకుఁ బుత్రులే! వారిం జూచుకొని నన్ను మఱచిపొమ్మా.

రత్నాం—కటకటా! కన్నబిడ్డలయందుఁ గూడ కనికరము లేకుండఁ జేసెడి కలికాలమా! నీ వెక్కడినుండి దాపరించితివి? (తొడ్డ బాదుకొనుచు) హరహరా! ఎంతదారుణ! మెంతదారుణము!

యువ—అమ్మా! యేమి నీవెఱ్ఱి—

గీ. కనుఁగొన నిమిత్తమాత్రమే • గాక యొకనిఁ
జంపుటకుఁ గాని మఱియుఁ బ్రో•సన్న దృష్టి
గాఁచుటకుఁ గాని యెవ్వఁడు • కర్త సర్వ
శక్తి సంపన్నుఁ డైన యీశ్వరుఁడు దక్క.

కాఁబట్టి నీవు తండ్రిగారిని, గాని మఱియొకరిని గాని నిందించుట కేవల మన్యాయము.

రత్నాం—హా! తండ్రి! కన్న దేవతలకెల్ల మ్రొక్కి కనిపెంచినది నిన్నిట్లు కత్తిపాలు సేయుటకేనా? అయ్యో! యెంత చెమటపట్టినదిరా తండ్రీ! (పైఁటచెఱఁగుతోఁ దుడిచి) ఇఁక నొకక్షణమునకు నేలపాలగుదునను విరక్తిచేతనా యేమి నేల జీరాడుచున్న తలవెండ్రుకలను ముడుచుకొన వైతివి? (తల ముడువఁ బోవుచు) నాయనా! చేతుల నిట్లు వెనుకకు ముడుచుకొంటివేమి? (పైబట్టఁ దొలఁగించి చూచి) హా తండ్రీ! యిదికూడనా? (మూర్ఛిల్లును.)

యువ—హా! యెంతకష్ట! మెంతకష్టము!

రత్నాం—(తెలివిఁరాగా లేచి) అయ్యో! తండ్రీ! నీతండ్రిగారు నిన్ను పెండ్లికొడుకును జేయించిరా? అబ్బా! నాకన్నులు కాలిపోను. అక్కటా! నాపట్టపుదేవితనము పాడుగాను—నాపట్టిని నేను గాపాడుకొనలేక పోతినిగదా! శివ శివా! నే నింక సహింపలేను.

యువ—(తనలో) కట కటా! యెంతకష్టకాలము సంప్రాప్త మైనది!

క. స్వామిమిత్తంబ ప్రాణముల నవ్విధమునఁ
బాసినయువతికై • వగతు నొక్కొ—

వాసిఁ గాంచినయట్టి ♦ సంగడంబున కెల్ల
వచ్చిననిందకై ♦ వగతు నొక్కొ
కంటికి మంటికిఁ ♦ గన నేకధారగా
వాపోవుతల్లికై ♦ వగతు నొక్కొ
చిన్నటనుండి చే♦సినచెల్మికతమున
వందురుహితులకై ♦ వగతు నొక్కొ
అఖిలభంగుల లోకహి♦తార్థముగను
సలుపఁ దలఁచినకార్యముల్ ♦ సలుపకుండ
మిత్రుల వ్యర్థుండ నై యిట్లు ♦ మేను విడువ
వలసివచ్చుటకై మది ♦ వగతు నొక్కొ ?

రత్నాం.—ఓ ప్రాణేశ్వరా ! ధర్మవిధులు పెక్కువిధములు కదా ? యీతని దేశాంతరమునకు వెడలఁగొట్ట రాదా ? అచట దిక్కుమాలినవారిలో నొక్కఁడుగానైన నుండునే ! అయ్యో ! తండ్రీ !

సీ. తాతపేరిట నీవు ♦ తగ నెలకొల్పిన
పాఠశాలలను నేల♦పాలు చేసి
స్వయముగా శంకువు ♦ పాతి కట్టించిన
చిత్రశాలలను జాలఁ ♦ జిన్నబుచ్చి
పెరసీమజనుల ర♦ప్పించి యేర్పఱిచిన
వట్టడశాలలను ♦ బదటఁగలిపి
పిన్నతనము నాఁడె ♦ ప్రీతితో నిలిపిన
వ్యాయామశాలను ♦ వ్యర్థపుచ్చి
యెంతయును వింతగా వెల♦యించినట్టి
క్రొత్తనాటకశాలను ♦ గూల్చఁద్రోసి
స్వప్నగతభాగ్యముం బోలె ♦ జనులఁ దుదకుఁ
జింతలో ముంచి పోయెదే ♦ చిన్నితనయ !

(భటులతో) అన్నలారా! నాయజ్ఞకూఁత మీ కవిలంఘనీయము గనుక ముందుగా నన్నుఁ గడతేర్పుఁడు.

యువ— అమ్మా! అంతకంతకు నీవు కడు వెఱ్ఱిదాన వగుచుంటివి.

గీ. కలనఁ దనయుఁ డుక్కుసుతుఁ డస్త ♦ గాఁగ నలసు
భద్ర తా నేమి చేసె? న♦ప్పగిదిఁ దనకు
మారశత మొక్కతటి యమా♦గారమునను
జేర గాంధారి తా నేమి ♦ చేసెఁ జెపుము?

కాఁబట్టి మనకు ఋణానుబంధము తీఱెన దని భావించి—

సీ. తల్లిరో! నన్నిటు ♦ దండన మొనరించె
నని నాదుతండ్రిపై ♦ నలుగకమ్మ
తనయుఁడు లేనట్టి ♦ తను వేటి కని యువ
వాసము లొనరించి ♦ వాడకమ్మ
పరులబిడ్డలఁ గంటఁ ♦ బరికించి నను దల
పోసి లోలోనఁ ♦ బొగలకమ్మ
పలుమారు నాదువ♦స్త్రులు దుస్తులుం గాంచి
యూరక వెత బొందు ♦ చుండకమ్మ
తొంటివాడుకచే మన ♦ యింట నుండు
చిలుకలును శారికలు నన్నుఁ ♦ బిలువ నాల
కించి మది కించఁ గొంచు దుః♦ఖించకమ్మ
కొడుకునే కనలే దను♦కొనఁగదమ్మ!

రత్నాం— అబ్బబ్బా! నే నీపలుకులు వినఁజాలను. అయ్యో! నాహృదయము మండిపోవుచున్నది. ఓ పరమేశ్వరా! నామొఱ నీ కింకను వినఁబడ లేదా! పుత్రశోకసమాకుల మైన యీసంసారమునం దింక నా కేమిసుఖము కలదు. ప్రాణవాయువులారా! యీపాడుశరీరము నింక విడిచిపెట్టుఁడు. ఓప్రాణేశ్వరా! నాబిడ్డయందువలెనే నాయం

దును గారుణ్యము వీడుఁడు. ఓపౌరులారా! మీ రేక నీపట్టపు దేవిని మఱచిపొండు. అయ్యో! నా కిప్పుడు నిజముగానే కనులు పోయినవి అయ్యో! అయ్యో! నాకుమారుని విడిచి నే నెక్కడికో పోవుచుంటిని భూచక్రమంతయు గిరగిరఁ దిరిగిపోవుచున్నది. అబ్బా! యింతచీఁకటి యెక్కడనుండి వచ్చినది! హా! కుమారా! (వెడగు నవ్వుతో) నాకుమారుఁడు యింతచీఁకటిలో నెంతచక్కఁగాఁ బ్రకాశించుచున్నాఁడో! (గుండెబాదుకొనుచు)కాదు—కాదు—అదిగో. కుమారుని వధ్యశిలపై నెక్కించిరి. ఓరోరి పాపాత్ములారా! చంపకుఁడు!—అదిగో నాతండ్రి నన్ను రమ్మని పిలుచుచున్నాఁడు! నాప్రాణము లెక్కడికో పోవుచున్నవి. హా! తండ్రీ! హా!· నా - రం -(అని మూర్ఛపోవును).

యువ—కట కటా! యీకరుణారసముద్ర మెవ్వఁ డీఁదఁగలఁడు. "ఓకనకాంగీ! యీమె మిక్కుటమైన మూర్ఛంబొందినది; సత్వరముగా వచ్చి యంతఃపురమునకుఁ గొనిపోయి తగినయుపచారముఁ జేయుము" ఓభటులారా! నన్ను వధ్యభూమికి శీఘ్రంబుగాఁ గొనిపొండు.

రోష—చిత్తము. (యువరాజుతో ముందుకు కొంచెము నడువఁగా వెనుక తెరపడును)

యువ—(తనలో) అవసానకాలమునందు దేనిని జింతింతుమో దానిని బడయుదు మని కొందఱు చెప్పుదురు.; కాఁబట్టి నే నింక నితర చింతలు విడిచి,

ఉ. "చాలును సిగ్గు నీప్రియుని • సన్నిధిఁ జేర్చెద ర" మ్మటంచుఁ గే
ల్కేలను బట్టి లాఁగు సఖి • కే ల్విదలించుచు ; వేలుకేలితోఁ
జేలము దిద్దుకొంచు, నొక • చెంపకు మో మిడి—తా స్రిసహార్ద్రము
ల్లాలిచినట్టి యామె తొలి • దర్శన మెల్లప్పుడున్ స్మరించెదన్.

అందఱు—(నిష్క్రమింతురు.)

ఇది సప్తమాంకము.

విష్కంభము

మీననాథాశ్రమప్రాంతము.

దమనుఁడు—(ప్రవేశించి) పుత్రవియోగసంతాపస్వాంతుఁ డగు రాజరాజనరేంద్రునకు వినోదార్థముగా నాటక మాడింపఁ దలఁచి సమస్తపౌరజానపదసమేతముగా నమ్మహారాజును రప్పించి-భగవత్స్వరూపులగు మీననాథమహర్షులవారు నన్నుఁ బిలిచి "గోదావరీతీరమున నాటకశాలను నిర్మించి సామాజికులకుఁ దత్తదుచితాసనముల, గూర్పిర" మ్మని యాజ్ఞాపింపఁ జక్కఁగా రంగభూమిని గల్పించితిని గదా! ఇఁక నాసనములను వేయింపవలసియున్నది. అది యెల్లవారిఁ నెఱిఁగినవారితోడ్పాటునఁగాక నెఱవేఱదు. కాఁబట్టి యట్టివారి నెవరి నైనఁ బంపుమని మహారాజుకడకు వర్తమాన మంపితిని. కావున నతఁడు వచ్చునరి కిచ్చటనే యుండెదను.

వామ—(ప్రవేశించి) మునికుమారా! మీ రెవరికొఱకుఁ జూచుచున్నారు?

దమ—సామాజికసన్నివేశమునందాసనముల నేయేక్రమమున వేయింపవలెనో యది తెలుపఁ గలుగువారికొఱకు.

వామ—అట్లయిననవినుఁడు. మహారాజుగారి కిరుపక్కల సుబుద్ధిగారును, హరిశర్మగారును.

దమ—హరిశర్మగారా! ఆయన విజయభూపతికడ- కారాగారమునందున్నారు కదా?

వామ—లేదు. లేదు. విజయసేనుఁడు కొంతపరివారముతో నేగి విజయభూపతిని నామమాత్రావశేషుని జేసి- హరిశర్మగారిని దోడ్కొని యీదినమే వచ్చినారు.

దమ.—అట్లయిన నిరుపస్కృలవీరయాసనము లున్న దేవియాసన మెచ్చట ?


వామ.—దేవిగారా ? ఆమె శయ్యనుండి లేవఁగలిగినఁ గదా?

దమ.—పాప మ్మాలాగుననా ! మన మిచ్చటఁ దడయరాదు. నాటక శాలకుబోవుదము. అచ్చట మీరు తెలుపుచుండఁగా నే నాప్రకార మాసనములను వేయించెదను.

(నిష్క్రమింతురు.)

ఇది విష్కంభము.





శ్రీమేధాదక్షిణామూర్తిపరబ్రహ్మణేనమః

చిత్రాభ్యుదయము.

అష్టమాంకము.

మీనానాథాశ్రమము నందలి నాటకశాల

[ప్రవేశము:—యథోచితాసనములయందు రాజు, సుబుద్ధి, హరిశర్మ, మున్నగువారు కూర్చుండియుందురు.]

అంతర్నాటకము.

♦ నాంది ♦

గీ. అరసిచూడ నదీప్రవాహంబు కాష్ఠ
ములకువోలె, నెవండు జీవులకుఁ గూర్చు
చుండు నెపుడు సంయోగ వియోగములను
గరుణ నీశ్వరుఁడా తఁడు గాఁచు మిమ్ము;

ప్రస్తావన.

సూత్ర—(ప్రవేశించి) ఓ సభాసదులారా! "మే మొక గతవృత్తమును గరుణాద్భుతరసనిగుంభితమగు రూపకముగా రచించి దానినేఁడు మా శిష్యవర్గముచేత మీయెదుట యథోచితముగాఁ బ్రయోగంబుసేయిం పసంకల్పించితిమి; కావున మాయందువలెనే యీరూపకమునందును గౌరవముంచి సావధానముగా విలోకింతురుగాక" అనిభగవాను లైన మీనానాథమహర్షులవారు మీ కాజ్ఞాపించుచున్నారు.

(తెరలో) ఓగోదావరీ ! నీకు శరణు జొచ్చిన నన్ను- నీలోఁ- జేర్చుకొన వేమమ్మా ?

ధృవకోకిల. పతియనాదరణంబు సేయఁగఁ ♦ బ్రాణధారణమేటికిం
చతిర-సంబుగ నీదుగర్భము ♦ నందుఁ జొచ్చిన దాన నీ
మతి దురాత్మగ నెంచి లోఁగొన ♦ మానకమ్మ యిదే నమ
స్కృతు లొనర్చెద నాదుకష్టము ♦ లెల్లఁ దీఱెను నింతటన్.

సూత్ర—గంగరాజనందన గోదావరిలో మునుఁగుచుఁ దేలుచుఁ బల్కిన వాక్య మిది.

రాజు—అయ్యో ! అయ్యో ! అమాత్యవర్యా ! లెండు ! లెండు ! మనముపోయి వెలికిఁ దీయుదము !

హరి—మహారాజా ! యిది నాటకము. ఆతఁడు గతమును దెలుపుచున్నాఁడు.

రాజు—(తెల్లఁబోయి) ఆలాగుననా ! వ్రణముపై క్షారోదకము జల్లినట్లు నాహృదయమునం దీవఱకే రవులుకొనుచున్న దుఃఖాగ్నిని మండించుటకుఁ గావలయును గురువుగారీనాటకమును బ్రదర్శించుట ?

తెరలో—ఓశబరనాయకుఁడా ! ఆమె రెండుసారులు మునిఁగినది. నీవు పడవను శీఘ్రముగా నడిపింపవేని మనము చనిన ప్రయోజనము లేక పోవును.

సూత్ర—గుణదేవామాత్యులవారు. ఆమెను రక్షించుటకై సత్వరముగాఁ బడవను ద్రోయించుకొని పోవుచున్నారు.

రాజు—గుణదేవులవారా ! ఆయన తీర్థయాత్రల కరిగిరి కదా ? ఇంతటి మహానుభావులు రచించిన గ్రంథముకూడ నింత యసందర్భముగా నున్న దేమి ?

హరి—తమకుఁ దెలియని దేమున్నది. ఇది యొక కల్పన. కల్పనలేని కావ్య ముండదు కదా?

తెరలో—ఓయీ ! నీ వెవ్వఁడవు ? తెగి నేలం గూలిన చంద్రబింబము
వలె నున్న యీమె యెవ్వతె ?

సూత్ర—అదిగో ! గుణదేవుల వారామెను గోదావరినుండి యుద్ధరించి
మీనవనాథమహర్షి వారి యాశ్రమమునకుఁ గొనిపోఁగా- నమ్మ
హర్షి వారిం గూర్చి ప్రశ్న చేయుచుండెను. ఇది గతవృత్తాంతము.
ఇఁక వారు ప్రవేశింతురు కావున నేను జనవలెను.

(నిష్క్రమించును.)

ఇ ది ప్ర స్తా వ న.

[మీనవనాథుఁడు, పరుండఁబెట్టఁబడిన చిత్రాంగి,
మాఱువేషముతో గుణదేవుఁడు ప్రవేశింతురు.]

గుణ—మాఱువేషమున నుంటచే నన్ను మీరు గుర్తింపలేదు. నేను గుణ
దేవుఁడను. ఈమె యెవరో ఆపన్నురాలు- ఆత్మహత్యఁ గావించు
కొనుటకు గోదావరిలోఁ బడఁగా - పైకి దీసి యిచటికి దోడుకొని
వచ్చితిని.

మీన—నాయనా ! నీవటోయి ? యెప్పుడు వచ్చితివి ? ఏల యిట్లు
మాఱువేసమును దాల్చితివి ? యీమె యెట్లు నీకంటఁ బడినది?

గుణ—మహాత్మా ! నేను సమస్త పుణ్యక్షేత్రములఁ సేవించి స్వదేశాభి
ముఖుండనై వచ్చుచు- మహారాజుగారు కళింగరాజనందనను వరిం
చి- యామెను వివాహమాడ దప్పించిరనియు- నామె వ్రతదీక్షలో
నుండుటచేత నింకను వివాహము జరుగలేదనియు- విని- వార్ధక్యము
నం దీయన కిట్టికోరిక యేల పుట్టెనా యనియు- పుట్టెఁబో- నిరుప
మానసౌందర్యాపసంపన్నురాలగు కళింగరాజపుత్రి యీయన నెట్లను

మతించెనా యనియు- అనుమతించెఁబో-వివాహమున కీయన యేల
చనలేదనియుఁ-జనకుండెఁబో- వివాహమునకుఁ బూర్వమె హరిశర్మ
గా రెట్లామెను దీసికొనిరా సాహసించిరనియు- సాహసించెఁబో-వ్రత
దీక్షలోనున్న యామె దీక్షానంతరమే రాకముందుగానే యేలవచ్చె
నాయనియు మొదలగు పెక్కు సందియములఁ బొందితిని.

రాజు——(కోపముతో) ఏమిది ? ఆమెను నే వరించితినా ? అందులకై
వివాహమూడ రప్పించితినా ? అమాత్యవర్యా ! ఏమిటి యీయ
సందర్భము ? అనాఁడు జరిగినది మీప్రయత్నమా ? నాప్రయ
త్నమా? అదియైనను మీరు కళింగేశ్వరునితో మాట్లాడి వచ్చెద
నంటిరా ? కన్యకనే గొనివచ్చెద నంటిరా ?

హరి——మహారాజా ! కల్పనయని మొదటనే మనవిచేసితిని గాదా ?

మీన——తరువాత ? తరువాత ?

గుణ——అందువలనఁ బరివారమును వెనుక దిగవిడచి నేనుమాత్రము
చనుదెంచి- యిచ్చటి క్షత్త్రమున నున్న చెంచుపల్లెలో మారువేస
మున నివసించుచు నాసందియములం దీర్చుకొనుటకును- నేను లేని
సమయమునఁ బ్రజలచిత్తము లెట్లున్నవో తెలిసికొనుటకును - ప్రతి
దినము సూర్యుఁడ స్తమించుటతోడనే గూఢముగా రాజధాని కరు
గుచు రేయెల్ల నచ్చటఁ గ్రుమ్మరి వేసవజామున మఱల నునికిపట్టుఁ జేరు
కొనుచుంటిని.

మీన——కావుననే నీవంత్రిశక్తిని లోక మన్త్రితగాఁ గొనియాడు చుం
డును. తరువాత ? తరువాత ?

గుణ——అట్లు నేఁడును జనియావలియొడ్డునఁ జేరనున్నతఱి- మహా మహా
రాజుగారు గోదావరీతీరమునఁ గొత్తగాఁగట్టించిన సౌధమునుండి మ
బ్బునుండి జాఱినమించువలె నీమించుఁబోఁడి గోదావరిలోఁ బడెను.
అంతట నేను యీయామెను నావపై కెత్తి యావలియొడ్డునఁ జేర్చి- తోఁట

ము శబరాంగనయోర్తు నాకు సాయపడి మ్రింగినసీరు వెలువరించి పోడిపుట్టనుగ గట్టినది. పై సంగతి నాకేలియు స్ఫురింపనందున నిచటికిఁ దోడ్కొని వచ్చితిని.

నిరా—(పరిశీలించి) శ్వాస మంతగా క్షీణింపలేదు. చైతన్యము త్వర లోనే కలుగవచ్చును. ఇందులకుఁ జికిత్స యాయుర్వేదమునం దిట్లు చెప్పఁబడియున్నది.

సీ. గాలిలో వెలికిలఁ ♦ గాఁ బరుండఁగఁ బెట్టి
బాగుగా నాలుక ♦ పైకిఁ జాపి
ప్రతినిమేషమునకుఁ ♦ బదియాఱుసారులు
వంతున నఱగంట ♦ నఱకు నొగి
నెత్తి దాకను జేతు ♦ లెత్తుచు మఱలఁ బ్ర
క్కల కంటసప్పులఁ ♦ గదియలాఁగి
కాళ్లేతికోనలను ♦ గంబళితో రాచి
వేడియిసుకమూట ♦ తోడమేను
గాచి లోపలకు వెట్టఁ ♦ గలుగఁ జేయు
మందులోనఁగంగవలయును ♦ ముందుగానె
కడుపులోనున్న నీరెల్ల ♦ వెడలఁజేసి
నీటఁ బడువారి బ్రతికించు ♦ సూటియిదియె.

ఇద్దఱు—(అట్లు చేయుదురు.)

చిత్రాం—(కొంచెము తెలివి రాఁగా) ఓగోదావరీ! నీకు శరణుజొచ్చిన నన్ను నీలోఁ జేర్చుకొనవేమమ్మా?

గుణ—అమ్మయ్యా! నేను కృతార్థుఁడను.

చిత్రాం—(విని యులికిపడి కన్నులువిచ్చిచూచి) ఆ! యెవరుమీరు? (కోక సద్దుకొనుచు నెమ్మదిగా లేచి నిలచును.)

రాజ—జీవితేశ! యాహా! బ్రదికితివే!

హరి——(తనలో) ఓహృదయమా! నీవింకజీవితమునకు నీళ్లు విడువుము. ఓభగవంతుఁడా! యిచ్చట నాకీ ముప్పు సిద్ధముచేసియే నన్నుఁ గారాగృహమునుండి విడిపించి తెచ్చితివి కాఁబోలును!

మీన——బిడ్డా! భయపడకుము. మేము తపోధనులము. ఇతఁడు రాజరాజనరేంద్రుని ప్రధానామాత్యుఁడగు గుణదేవుఁడు. నీ వెవ్వరిదానవో యిట్టిగతి యేలపట్టినదో దాపక చెప్పుము.

చిత్రాం——(ఆశ్చర్యముతోఁ- దనలో) ఏమహాత్ముని ప్రజ్ఞావిశేషముల నెల్లదేశములఁ గథలుగాఁ జెప్పుకొనుచుందురో- అట్టి గుణదేవుఁడా యీయన! అట్లయిన నాకుపకరించినను లేకున్నను మీరాజిట్టి దుర్ణయమును జేసెనని యీయనచెవిలో వేయుట యుక్తము. (పైకి) తండ్రులారా! మందభాగ్యురాలనైన నాదుర్దశ మీతో నేమని చెప్పుకొందును. ఒకవేళ నందులకుఁ జెగించినను దానిచేత మీహృదయముల కాయాసము కలిగించుటయే కాని- నాకష్టము మాత్రము తీఱదు. కాన నన్ననుగ్రహించి యింతటనైన నీలోకమును విడువనిండు.

గుణ——(తనలో) సందియ మక్కఱలేదు. నిశ్చయముగా నీమెఁ కళింగరాజనందనయే. (పైకి) ఓసౌభాగ్యవతీ! కష్టము లెంతటివారికైనను గలుగుచుండును. అయినను ఓర్పుకలిగి సహించుకొనవలెను కాని యంతమాత్రమున నాత్మహత్యకుఁ బాల్పడుదురా?

చిత్రాం——ఆత్మహత్య పాప మని యెఱుఁగనిదానఁ గాను. మఱి యేమందురా? కులకన్నెలు చావునకైన నోర్తురు గాని శీలభంగమున కోర్వఁగలరా?

గుణ——(ఆశ్చర్యకోపములతో) శీలభంగమా? యెవరివలన?

చిత్రాం——ఎవరివలననైనచో నది నివారింపఁ(?)దుట కవకాశము లేనిదగునో అట్టి మీమహారాజువలననే.

రాజు—అమాత్యకుమారా! జ్వరవికారముచేతనే కదా యీయన యిట్లుపలుకుట!

సుబు—జ్వరవికారముచేత కాదు. బుద్ధివికారముచేత యీయన నిజముగానే యింతటి సాహసమునకుఁ గడంగెను. తమరు మన్నింపవలెను.

రాజు—అట్లయిన నిండలి పగవాడు మిదియని చిరంజీవి—హా! చిరంజీవియా?—సారంగధరుఁ డేల చెప్పలేదు?

సుబు—ఈమస్త్రంత్రము మీరు చేయించితిరను తలంపున మీకపకీర్తి కలుగునని వెల్లడింపలేదు.

రాజు—హా! కుమారా! హా! వినయపాత్రా! (మూర్ఛిల్లును)

సుబు—ఓర్చుకొం డోర్చుకొండు

రాజు—(తెలివిరాఁగా లేచి) ఓ బ్రాహ్మణాధమా! కాదు! కాదు!

గీ. బ్రాహ్మణాకృతిఁ దాలిచి ♦ పరఁగునట్టి
యధముఁడ! దురాత్ముఁడ! కృతఘ్నుఁ ♦ డా! మదీయ
కులమునకు నెల్లఁ జేట్పాటు ♦ కలుగఁజేసి
తిదిగో దానికిఁ బ్రతిఫల ♦ మిపుడె కొనుము.

హరి—(మెడచాపి) మహారాజా! కాలము మిక్కిలి సమీపించినగాలము వలెనన్నుఁ బట్టి లాగుటచే నిట్టి యకార్యము నాచరించితిని కావున నన్నుఁ జంపుఁడు.

గుణ—(వచ్చి ఖడ్గమును బట్టుకొని) మహారాజా! శాంతింపుఁడు.

గీ. ఉర్విలో నెట్టి యపరాధ ♦ మొనరిచినను
బడఁతులను శిశువులను గో♦బ్రాహ్మణులను
జంపఁ దగదండ్రు కావున ♦ శాంతమూని
భూమిసురు నీతనిం గృపఁ ♦ బోవనలయు.

రాజు—హా! శాంతమా?

గీ. ప్రేమమీరగ శుకమును • బెంచి పెంచి
పిల్లికర్పించినట్లు నా • ప్రియకుమారు
నిట్టి యీతనిపాల్టను • బెట్టినాఁడ
నెట్లుశాంతంబు వొడము నా • హృదయమందు.

అయినను మీపలుకులను బట్టి ప్రాణదానము సలిపితిని. మీరు దయయుంచి రాజ్యమును దేవికిని గోడలకిని సమముగాఁ బంచి యిచ్చి- నన్ను కంటె నెక్కుడుగా నాయుభయులను నరయుచుం డుడు.

గుణ—తమరు?

రాజు—గీ. కొడుకు నక్రమముగఁ జంపు • కొన్న దుష్కృ
తంబు వాయగ నాశరీ•రంబు నేఁడు
వహ్నిలో వ్రేల్తుఁ గాశన్నఁ • బ్రజలమోము
లెట్లుజూతును దేవిమో • మెట్లుజూతు.

హాకుమారా!

గీ. జరిగినదిదాచి లేని దో • షంబు పైన
వేసికొని నాదుకుత్తుకఁ • గోసితేల?
నిజముఁ దెలిపిన నాకిట్టి • నిందసీకు
నట్టిమరణము రాదు క • దా కుమారా!

(ప్రక్కకుఁ జూచి) సేవకులారా! యింకను నాలస్యమేల? శీఘ్రముగాఁ గట్టెలుతెచ్చి ప్రజ్వలింపఁజేయుఁడు. (నిరూపించి) ఏమిది! యూరకున్నారు? పోనిండు నాఖడ్గమే చాలును. (ఖడ్గముఁదీయును.)

గుణ—మహారాజా! యిందుకింతసాహసము?

రాజు—విడువుఁడు! విడువుఁడు!

గీ. నిక్కమువచించునెడ నాకు • నిందవచ్చు
ననెడి తలపునఁ దనదు జీ • వనమువిడచి

నట్టి సద్గుణసము పేతు ♦ నాత్మజాతుఁ
గలసికొనకుండ నిఁక బ్రతుకఁ ♦ గంగ జాలఁ.

అయ్యో! నాయవివేకము కాని నేనాతనిఁ గలసికొననేర్తునా? అతఁడు పితృభక్తితత్పరుఁడు, నేను పుత్రఘాతకుఁడను, అట్టి మా యిరువురకును సంఘటన మెట్లు కలుగును? కాని యింతవలనఁ గష్ట సమాప్తి యగును గదా! నాకిఁక నేమి నాలుగు. ఆహా! విధుడుఁడు! ఖడ్గమును విడువుఁడు! మీయాపేక్షచేత నే నాకిట్టి విపత్తు సంభవించినది!

గుణ — (చిఱునగవుతో) అదెట్లు?

రాజు — కళింగరాజనందన మీకంటఁ బడినతోడనే- తోడుకొనివచ్చి-జరిగిన సమాచారము తెలిపియుందురేని-నిట్లు జరిగియుండకపోవును.

గుణ — మఱెట్లు జరగియుండును.

రాజు — గీ. కొడుకుఁ గోడలి నొకటిగాఁ ♦ గూర్చి రాజ్య
మఖిలమును వారి కైవస ♦ మాచరించి
నిర్వి చారపరుండనై ♦ సర్వదా ప
రాత్పర ధ్యాన బుద్ధిచే ♦ బ్రతుకువాఁడ.

గుణ — అట్లయిన నదియిప్పుడు జరిగింపుఁడు! (తెఱవంకఁ జూచును.)

మీన — (చిత్రాంగి సారంగధరునితో బ్రవేశించును.)

రాజు — హా! ఏమిది! స్వప్నమా? లేక. యింద్రజాలమా?

మీన — రెండును గావు. గుణదేవుని నీతి లతాఫలము.

యువ — తండ్రీ నమస్కారము.

రాజు — (తటాలున కౌగలించుకొని) తండ్రీ!

గీ. జాగుసేయుఁగ వలదు మ ♦ త్సకల సుకృత
రాశి వైనట్టి యనుఁగు సా ♦ రంగధరుడు
మారుఁడవు నీవయేని నా ♦ మనసులోని
చింత వాయఁగ నిక్కముఁ ♦ జెప్పుమయ్య.

యువ — తండ్రీ! మీకింత వ్యసనముఁ గలిగించిన యామందభాగ్యుఁడను నేనే.

రాజు—మహాత్మా ! ఖండింపఁబడిన యీాతఁడెట్లు బ్రతికెను ?

మీాన—ఖండింపఁ బడనేలేదు. అట్లు చిత్రాంగినిగాపాడి నాకడనుంచి గుణదేవుఁ డెప్పటియట్ల మాఱువేసమున రాజధానిం గ్రుమ్మరుచు, యువరాజునకు నీవు శిక్షవిధించు నఱకు వేచియుండి- చీకటిపడు నప్పటికి వధ్యస్థలమునకుం గొనిరాబడిన యువరాజుం గలసికొని భటులను సమాధానపఱచి- రహస్యముగా నిచటికిఁ గొనితెచ్చె.

రాజు—(గుణదేవునితో) అమాత్యశిరోమణీ ! నాకులమునిలిపి నన్నుద్ధరించిన నీమహోపకారమునకు మేఱయున్నదా ?

గుణ—నాయందు మీాకుఁగల ఆదరమట్లు తోఁపించెనేగాని విశ్వాసముగల ప్రతిభృత్యుఁడు చేయు దానికంటె నెక్కువగా నేనేమియుఁ జేయలేదు.

రాజు—మహాత్ములకు వినయమే విభవము. (చిత్రాంగితో) పుట్టినదాది కష్టములెట్టివో యెఱుఁగని నీవిట్లు మమ్ములగుఱించి వెతలపాలగుటకు నాకు మిగుల సిగ్గుగానున్నది

చిత్రాం—(లజ్జావినయములతో) పెద్దలు తమరట్లు వచింపఁ దగదుఁ నిష్కళంకులైన మిమ్ము వేఱుగాఁ దలంచిన నాకించజ్ఞతను మన్నింపుఁడు

మీాన—మహారాజా ! యీామె శీలముచేత స్త్రీలోకమున కెల్ల శిరోభూషణము:. కావుననే నడుమ యెన్ని విపత్తులను బొందినను తుదకుఁ బొందగోరిన వానినే పొందఁగలిగెను.

రాజు—ఓ పౌరులారా ! యీాపవిత్రురాలిని నాకుమారునకు వివాహము సేయఁదలఁచితిని మీాయభిప్రాయమేమి ?

తెఱలో . తథాస్తు ! తథాస్తు ! తథాస్తు !

రాజు —మహాత్మా ! శయ్యాగతురాలై యున్న దేవికిఁ గోడుకును గోడలిని జూపవలెనని నాకు మిగుల నాతురముగా నున్నది. శిష్యమండలితో మీారును దయచేసి వీరికి వివాహమును బట్టాభిషేకమును జరిగింపుఁడు.

మీాన—మంచిది. (చిత్రాంగితో) బిడ్డా నీయభిప్రాయమేమో తెలుపుము !

మిత్రాం—ఇట్లు ప్రసాదింపుఁడు.

క నీ క ం ఠ భూ ష ణ ము

తమచిత్తవృత్తికి హి • తంబౌనట్టి గూర్పునరు సర్వేశ్వరా
దరముఁ గల్గితజ్జనుని • గ్రాహ్యవతులను బొందఁజాలు భా
గ్యముగల్గి యాతని సు • ఖింపఁజేసెడి సత్పుత్రగణ శీ
లముగల్గి చెల్వలు చె • లంగుచు నుండురుగాత నిచ్చలున్.

సూన—తథాస్తు. ఆయుష్మంతుఁడా ! నీయభిమతమేమి ?

యువ—ఈభరతవాక్యము సిద్ధించుఁ గాక.

మ ం గ ళ మ హా శ్రీ.

క్ష్మాతలపతుల్ప్రజల • స్వాంతము తెలిసిగితగు
చందమున నేలుదురు గాతఁగా
క్ష్మాతలపతి ప్రజలు • చాలగ విధేయ తన
జన్మిముభజింపుదురు గాతఁగా
దాతలు దరిద్రులను • దంచితకృపాకలన
దాలిమి భజింపుదురు గాతఁగా
దాతలకు నాయువును • వద్దయు ధనంబులును
దైవమొసఁ గూరిచెడుగాతఁగా.

సూన—తథాస్తు ! తథాస్తు ! (అందఱు నిష్క్రమింతురు.)

శ్రీమద్గ్రింథ పఠనరచన చతురాస్యాది బిరుదాంక- భారద్వాజస
గోత్రార్ణ వంశాంక- నిఖిల విద్యానిదాన- నిరుపమానధాన-
శాల్లకూర్యన్వయ పవిత్ర- వీరనమంత్రిపాత్ర- బంగారు
రాజ కవిరాజ తనూజ- నారాయణరాయామాత్య
విరచితంబగు చిత్రాభ్యుదయ సమాఖ్యం
బగు నాటకంబు.



(సాంఘిక నాటకరాజము)



చింతామణీ చిత్రాభ్యుదయాది గ్రంథకర్త

మహాకవి

కాళ్ళకూరి నారాయణరాయ

ప్రణీతము.

—:o:—

ప్రకటనకర్త:

కురుకూరి సుబ్బారావు సన్

ప్రొప్రయిటరు సరస్వతీ బుక్ డిపో,

విజయవాడ (కృష్ణా)

ఆరవ కూర్పు : 1000 ప్రతులు

విజయవాడ:

భ్రమరాంబ ముద్రాక్షరశాలయందు

ముద్రితము

1954

 Reprint [వెల రు. 1-8-0.

ఇందలి పాత్రములు

—o—

1 రఘు - రఘునాథరావుగారు - కథానాయకుడు
2 విశ్వా - విశ్వాసరావు - రఘునాథరావుగారి మేనేజరు
3 శర్మ - రఘునాథరావుగారి పుట్టస్నేహితుడు
4 నిర్మ - నిర్మల రఘునాథరావుగారి భార్య
5 కస్తూ - కస్తూరి - వేశ్య
6 చిన్న - సిపాయి చిన్నయ్య - రఘునాథరావుగారి నవుకరు
7 రంగ - రంగడు. ఒక త్రాగుబోతు
8 వెంక - వేంకటేశము - కస్తూరి తమ్ముడు
9 కాసిం - కాసింసాహేబు - కస్తూరి రహస్య విటుడు.
10 ఇన - ఇనస్పెక్టరు
11 మేజి - మేజిస్ట్రేటు
12 ప్రాసి - ప్రాసిక్యూటరు
13 పంతు - పంతులు - రఘునాథరావుగారి వకీలు
14 నాయు - నాయుడు - కస్తూరీ శర్మల బారిష్టరు



డిస్ట్రిబ్యుటరు: సరస్వతీ బుక్ డిపో, విజయవాడ



ప్రథమాంకము

★━━━★━━━★

ప్రవేశము : రఘునాథరావుగారి మేడమీఁది కచేరిచావడి

ప్రవేశము :- రఘునాథరావుగారు పడకకుర్చీలోఁ గూర్చుండి పత్రిక చదువుకొనును

రఘు—(చదువు నిలిపి, యొక్కనిట్టూర్పు పుచ్చి) మొత్తముమీఁద బరిస్థితు లన్నియు బహు భయంకరములుగా నున్నవి!

చ. కఱ వొకవంక! జాతి మతకక్ష లొకానొకవంక! హత్యలున్
మరణము లొక్కవంక! దయమాలిన ధర్మవిరుద్ధ చర్యలున్
జెఱ లొకవంక! నోటికిని చేతికిఁ గట్టడు లొక్కవంక! ఇ
త్తెఱఁగున దేశ మెల్ల నతిదీనదశావశ మయ్యె నేమనన్!

చ. తలకని స్వేచ్ఛతోఁ, బటువు తప్పి యెఱుంగని పౌరుషంబుతో,
నెలకొను శాంతితో, దిశలు నిండిన కీర్తితొ సమష్టితోఁ
దొలఁగని భోగభాగ్యములతోఁ దులతూఁగిన దేశ మిప్పు డి
ట్టులు తలక్రిందులై, కుడిచెడు నిష్కృతిలేని విపత్పరంపరల్!

(క్షణమూరకుండి) మన దేశమున కెన్నఁడైన మరల మంచి యోగము పట్టునా!...ఎక్కడి యోగము...ఎక్కడి లోకము!

సీ. కొంపలు తెగనమ్మి కోర్టుల, రైళ్ళఁ గా
ఫీ హోటెళ్ళ, వకీళ్ళఁ బెంచువారు
పండిన సరకెల్లఁ బరదేశముల కంపి
కఱవున కిర వేఱుపఱచువారు
మూఁడుప్రొద్దుల ముష్టి మూన్సిపల్ మెంబరు
పదవిలోఁ గనులు కప్పడనివారు

ఆస్తి భార్యలసేర అప్పులు తనువేరఁ
బెంచి, ఐ. పీ. లను బెట్టువారు
బట్టకొట్టునఁ, జుట్టుకొట్టును, బ్రాందికొట్టును
సిరులు పరదేశములపాలు సేయువారఁ
బూర్తిగా నెల్లెడల బట్టిపోవుదనుక
దేశమునకీ యరిష్టము తీఱఁ బోదు !

(ఉలికిపడి) ఏమిచెప్పుమా యోగోల! (అని లేచి గవాక్షము గుండ వీధివంకఁ జూచి) ఎవనినో తప్ప త్రాగిన దౌర్భాగ్యుని నందభటులు, చచ్చిన గేదెదూడనుబలెఁ జరచర యీడ్చుకొని పోవుచుండ సోమరులు కొందరు చోద్యముగ్రిందఁ జూచుచు వానిని వెంబడించినారు! సిగముడి వీడ, సింగారించిన ఫుట్టు మాసి, ఒడ్డునఁబడ్డ చేపవలె ఓడ దిగిన నావికునివలె, తేపతేపకుఁ దెయితక్కలాడుచు, అనువు తప్పిన యవయవములతో, అలుకుసొంతలైన యుడుపులతో, వెంట లూడ్చిన తలతో, పెచ్చు రేగాడిన యొడలితో మద్యపానమువల్ల నీ మందభాగ్యుఁ డేమి యానంద మనుభవించుచున్నాఁడో!

చ. జలములు గ్రోలి కుంజరము సత్త్వసమృద్ధి మెలంగ నేర్చు, నా
జలములె త్రావి సింహ మతిశౌర్యబలప్రతిభాస్థితి న్మదా
వళ ఘన కుంభయుగ్మమును బ్రద్దలు సేయును; వీని నాత్మలోఁ
దలఁపక, మానవుండు సురఁ ద్రావఁగఁ గోరు నిదేమి వెఱ్ఱియో!

చిన్నయ్య—(ప్రవేశించి) బాబూ! రంగఁడీపూట కొంచెం దమ్ముక్రనీళ్లు బద్దకించి, పెళ్ళాన్ని కొట్టబోతే, ఆ దెబ్బ, అడ్డఁవెళ్ళినఅత్తగారికి తగిలిందంటండి. అందుకోసము పోలీసువా రాయెదవను టేశను కీడ్చుకుపోతున్నారంటండి. యేల్నివారితో యీసంగతిచెప్పమని ఆడిపెళ్లాం వొచ్చి అగోరిస్తోందండి.

[illegible]—ఏమీ, యిప్పుడు పోలీసువారిచే యీడ్చుకొని పోఁబడుచున్న వాఁడు రంగఁడా! ఇటువంటి విషయములో మానవుకర్లకు [illegible] సాయపడువారము కామని చెప్పుము!

చిన్న—చిత్తం బాబూ! చిత్తం. ఇదే మా పటాలంలో అయితే యీపాటికి చీకటికొట్లో యేశారన్నమాటే తెల్లోడు తాను తాగడంవేకాని, యెదటివాడు తాగడాని కెన్నడూవొప్పకోడు.

రఘు—సరే, నీసోదె చాలుంగాని. వీలుగా నున్నయెడల నొకసారి పయికి రమ్మన్నా నని విశ్వాసరావుగారితోం జెప్పి క్రొత్తగుఱ్ఱమునకు జీను పెట్టకొని తెమ్మని గుఱ్ఱపువానికి వర్తమానమంపుము

చిన్న—చిత్తం బాబూ! చిత్తం (అని నిష్క్రమించును)

విశ్వా—(ప్రవేశించును)

రఘు—మామగారూ! రంగని సంగతి విన్నారా?

విశ్వా—విన్నాను బాబూ! విన్నాను.

రఘు—తోడనే వీనిని కొలువునుండి తొలంగించుట మంచిది కాదా?

విశ్వా—మంచిదే కాని, యొకసారి మందలించి చూతము.

రఘు—ఏమి వెఱ్ఱి! గుగ్గిళ్ళు పెట్టిన గూనివంపు తీఱునా?

ఆ. మూదిబారంగ నరుఁడు దుర్వ్యసనములకు
నివుఱులేని చింత నిప్పు రవలు
స్పర్శమునకు దారి సంఘటిల్లిన నంతు
చూడకుండ వీడనాడు లేడ!

ఆపయిని

గీ. అంటురోగంబులకును, దుర్వ్యసనంబులు
లేదు పరికింప భేదము లేశమేని;
దరికి రానిత్తు మేని, తథ్యముగ ప్లేగు
పోలిక, క్షణంబులోం జుట్టుముట్టితీఱు!

విశ్వా—నిజమే నిజమే. కావుననే దుర్వ్యసనములకును మనకును దూర మెంతయున్న నంతమంచి దని పెద్దలు చెప్పుదురు. తమ సెలవుప్రకార మీరంగని తత్‌క్షణమే తొలగించెదను.

రఘు—(నవ్వుచు) సరి కాని, మామగారు! సాహసించి యడుగుచున్నాను. మీ కేమియు దుర్వ్యసనములు లేవు కదా?

విశ్వా—ఈశ్వరానుగ్రహమువల్ల నింతవఱకు లేవు!

రఘు—ఆఁ మామూలుగా రిప్పుడు నా చేతిలో మత్స్యము గాలమునఁ
చిక్కినట్లు చిక్కినాను! మీకు నశ్యవ్యసనము లేదా?

సీ. నశ్యంబు దృష్టిని నాశంబు గావించు
పొగచుట్ట పెదవుల పొలుపు చెఱచు
బీడీలు జిహ్వ కప్రియ మాచరించు
సిగరెట్లు గుండెను శిథిలపఱచు
మద్దతు బుద్ధికి మాంద్యంబు గల్గించు
గంజాయి పిచ్చిని గలుగఁజేయు
కాఫీ నరంబుల కాపత్తుఁ గలిగించు
టీ పైత్యవృద్ధి ఘటిల్లఁజేయు
మానుము వివేక మెల్లను మంటఁ గలుపు
భంగు జ్ఞాపకశక్తిని భంగపఱచు
అభిని రక్తమాంసముల నార్చివేయుఁ
గాంచ దుర్వ్యసనంబులు కావె యివ్వి?

విశ్వా—నశ్య మంతకూడనిదని నా కెన్నఁడుఁ దోఁచలేదు.
రఘు—ఆలాగుననా! అట్లయిన నాలకింపుడు ...

సీ. ఎంతటివానిచే నేమియు బిడియంబు
వెడలించి, చేయి చాపించితీవు!

విశ్వా—ఆమాట నిజమే. వెలమదొరగారుకూడ పొడుము ముష్టికి
వెనుతీయరు!

రఘు—తఱుచుగా నేడనో దాఁకొని వెట్టియె
త్తించి తైతక్కలాడించితీవు!

విశ్వా—ఏడనో కాదు, ఎదుటను నుండినా కంటికి గనపడదు!

రఘు—ముందుగాఁ దన్నెత్తి మూర్కొనకున్నఁ, జే
యంగబూను పని కడ్డు తగిలితీవు!

విశ్వా—సందియ మేమి, భోజనసమయమునఁగూడ పొడుము పీల్చనఁ
గాని కథ నడువనివారు కావలసినంతమంది!

రఘు:—ముక్కును ముఖుగు తూముగఁ జేసి, దేవుని
తిన్నదైనన చీదించుతీరు!

విశ్వా—దేవుని తిన్నె మీఁదనే కాదు - దేవుని తలపైగూడ నా యూటతో నష్టదష్టాదభిషేకము జరుగుచునే యుండును!

రఘు—ఊటమరకలతో మేని యుడుపులెల్ల
చించి-చాకలిచేత దిట్టించితీరు!

విశ్వా—చాకలిచేతనే గాదు - వాకిలి యూడ్చు దాసీదానిచేఁగూడ చావుతిట్లు తినవలసినదే!

రఘు—పలుపలుకు లేల-వెలయాలుపగిది - నెత్తి
నెక్కి, కట్టు కుండల చేతి కిచ్చితీరు!

విశ్వా—నిజమే బాబూ! - నిజమే! ఇదిగో-నా పొడుముబుట్ట నిప్పుడె పప్పుక్రింద కొట్టెద! (అని యట్లు చేయును)

రఘు—సెబాసు! నాజన్మ మిప్పుడు చరితార్థమైనది! ఏమా?

ఏటవాలుగఁ బాఱెడి యేటినుండి
వ్రణమువలె సల్పు తలమించు ఋణమునుండి
నాటుకొనినట్టి దుర్వ్యసనములనుండి
యొకనిఁ గాపాడినను జన్మ మొప్పు నంద్రు.

చిన్న—(ప్రవేశించి) బాబూ, గుఱ్ఱఁ వొచ్చిందండి.

రఘు—మామగారు! నే నొకసారి మనతోటవఱకుఁ బోయి వచ్చెద. ఈపూట వచ్చిన యుత్తరములివిగో, యిచ్చట నున్నవి (అని బల్లమీఁది యుత్తరములుచూపి, బట్టలువేసికొని చిన్నయ్యతో నిష్క్రమించును)

విశ్వా—(ఉత్తరములం దీసికొనుచు) అవురా! అబ్బాయిగారి యోగ్యత! ప్రభువు లందఱు నిట్టి వారైనచోఁ బ్రజల భాగ్య మెట్లుండెడిదో గదా!

సీ. కోళ్లతో, గొఱ్ఱపొటేళ్ళతో. సీమ కుం
దేళ్ళతోఁ గొలువులు తీఱువారు!

వేలును లక్షలు నెచ్చించి, కుక్కలం
గొని మూతి నాకించుకొనెడి నాగ!
ఇంటిదాసీలకు బంటులై, భార్యల
మోము లన్న నెగాలు మూసికొనారు!
పాడువేశ్యలకై బ్రాంది సీసాలకై
యెస్టేట్లనే విక్రయించువారు!
నై, జమీందారు లెందఱో నైజకీర్తి
గంగలోఁ గలుపుచున్న యిక్కాలమందు—
భాగ్యవశమునఁగాక, యిప్పగిది పరమ
పావనుండైన ప్రభువు సంప్రాప్త మగునె!

చిన్న—(వడిగాఁ బ్రవేశించి) అయ్యా! అయ్యా! రండి!-రండి!-రండి!
పాడుగుఱ్ఱం బెదరి బాబుగార్ని పడదోసిందంట!

విశ్వా—(ఉలికిపడి) అరెరే! యెంతపని జరిగినది! అబ్బాయిగారి
కేమియు దెబ్బ తగుల లేదు గద!


చిన్న—అమ్మయ్యో! అంతగుఱ్ఱంమీదనుంచి పడితే దెబ్బ తగల్దా!
తల పగిలిందంట. తరువేసి ఆసుపత్రికి తీసుకు పోతున్నారంట!
పోలీసువారు జామీను తీసుక పొమ్మంటే, ఆసఁవయానికి రంగ
డెల్లాగో ఆదారి నొస్తున్నాడంట, పాపం. బాబుగార్ని వాడే
పట్టి లేవనెత్తాడంట!

విశ్వా—(ఆందోళనముతో) అన్నన్నా! యెంత ప్రమాద మెంత
ప్రమాదము! దైవమా! నీవింత దారుణమున కొడిగట్టితివేమి!

ఆ. సకలగుణరాశి, శాంతి పయోరాశి
వినయ భరితుఁ, డతివివేకకలితుఁ;
డట్టివాని కిట్టి యాపద కలిగింప
బుద్ధి యెట్లు నీకుఁ బుట్టె నయ్యొ!

(అనుచు సత్వరముగా నిష్క్రమించును.)

ఇది ప్రథమాంకము.



ద్వితీయాంకము

మొదటి రంగము

ప్రదేశము : రాజవీధి

— పాట —

రంగడు : (గొడుగు చేతఁబట్టుకొని ప్రవేశించి)

1. సారా కల్లూ సల్లగవుంటే-లోకమంతా బుల్లిలా గంతులేస్తుంటే
లోకంతో నాకేంవి పని! యీలోకంతో నాకేంవి పని!

2. కాలవలన్నీ కల్లే అయితే-సంద్రమంతా సారా అయితే
కడుపునిండా తాగేస్తే నాకేంవి బయం! కాటికెల్లిపోస్తే రోగాల బయం!

3. సారా సీసా సంకనుండగా, సేతను సుక్కైనా సీసా లుండగా
హాయిగ పేణం పోవాలి, అప్పుడు సొర్గం రావాలి!

సందేయం వేంవి? సారా తాగినోడ్లే సొసుకు; కల్లుతాగి నోడేఘనుడు. కాదన్నవాళ్లు నా కాలిగోటికిందనుంచి బెరాసాసు! అయితే, ఒక్కటిమాత్రం నిజం: తాగేవాళ్ళ ఆమునుష్యం వంతా తాటిసారాతో పెంచాయింది. అందులోనూ సీమసారా పోసడం, సిరి పోసడంవే! అమాంబిచికిగురు రంగూ—ఆ సరే సంపెంగ వాసనా, ఆ అగ్గిసివ్వ నిషా హో! హో! గ్లాసుకు పోస్తే, పోళ్ళు గరిపొడుస్తుంది! పాడు సిమ్ము, ఈ సిమ్ముచ్చి పెమ్ములు తినేస్తోంది! అయిదుబుడ్లు తాగినా, అగ్గిపుల్ల ముంటుకోగా, అంతలోనే సల్లు! పల్లోన్ని తాళ్ళకు నాలుగ్లె వ్యాడి వొచ్చాక, కల్లుకూడా కంగాళీ అయిపోయింది. కల్లు తాగితే

మనుష్యు, [illegible]! [illegible] కల్లు [illegible]
[illegible] సై [illegible]
లేదు! కల్లు సముద్రం [illegible], [illegible]
[illegible]!
(పరిక్రమించి) [illegible]
[illegible]. [illegible]
[illegible]. [illegible]
[illegible]. కల్లు [illegible],
[illegible] లేదాయి! [illegible] కల్లు
[illegible]! [illegible]
[illegible]! [illegible]!
[illegible]! [illegible], [illegible]
[illegible]! [illegible]
[illegible]! (ముందుకు
చూచి) [illegible]! (పరిక్రమించి
[illegible]! [illegible]?

చిన్న: (ప్రవేశించి) [illegible] [illegible]?

రంగ: [illegible]!

చిన్న: [illegible]! [illegible]?

రంగ: [illegible]! రంగం [illegible], [illegible]
[illegible]! [illegible], [illegible]!
[illegible] బ్రాందీసారాలు, [illegible]
బ్రాంది సారాలు తాగితే బర్మ్మా[illegible] తాగాలి. అయితే
[illegible]; రంగాన్ని [illegible] తగ్గించటు

చిన్న: [illegible] రాలేదు.

రంగ: [illegible]! అయితే నువ్వు రంగం [illegible]!

[illegible]? రంగం [illegible], [illegible]
[illegible], [illegible], [illegible]. అసలు [illegible]

రాణువ పట్టుకొన్న దెవరు? మేస్త్రి కాదా? అప్పుడేగా ఆనా
శానుంచి [illegible]! మాపటాల [illegible]
[illegible] బొంకేదా! [illegible] సిపాయినాన్ని [illegible]
రాలున్నాయి! కోట్లలో యెటు తిరిగినా కోడిపుడ్డు [illegible]
నాకు [illegible] తగ లేదు!

రంగ: కత్తి నాకేనా! నమ్మిసారా మొదటైనా పుండేదా?

చిన్న: [illegible] గా లేవన్నాగా? ఇట్టా ఇచ్చినంత యిప్పసారా
పట్టాదాం [illegible].

రంగ: అయితే పట్నం సేనాపారాలు సూశావన్నమాట!

చిన్న: సూశాను గాని, 'సావ్రమంతరం' నేర్చుకున్నాక, పత్తి సేన
మొదలెట్టి, కల్లు సారాలు కంటు సూట్టం మానేశాను.

రంగ: సరేగాని, బాబుగారెలా వున్నారు?

చిన్న: బాబుగారు బంగారంలా వున్నారు. అన్నట్టు చెప్పలేదు!
బాబుగారు పట్నంలో నువ్వు సేసిన సేవకు, బహుమతి యివ్వ
దానికి పిలుస్తున్నారు, నువ్వు రంగా వెళ్ళినట్టు నేనే సెప్పాను. అన్నట్టుగా
నువ్వొస్తే అడిగిన యినాం ఇచ్చేవారు. నిజంగా బాబుగా
రిప్పుడు సిమాలన్ని బతికాయి!

రంగ; తప్పు తప్పు. నామూలాన్ని కాదు, సమయానికి నా చేతుల్లో
ప్రన్న సారాయి ముఠాలన్న బతికాయి! ఆపద్దపాటుకే [illegible]
సుక్క పడకపోతే, ఆ వాళ్ళు కుక్కు మనవలసిందే!

చిన్న: అయితే బాబు! అయ్యగారు సీసాకి తెచ్చింది నీ సేతి
కోసమేనా!

రంగ: అదేంటదేంటి? సీసాకి తెచ్చిందేంటి?

చిన్న: సీసాకి, (సెల్లా) తాగినోడంటే తరిమేశేకాణ్ణుంచి తాగు!
మొహమ్మాటాన్ని సూట్టూ కూకుండపెట్టుకుని, తప్పతాగేకానికి
[illegible] వొళ్ళింత పొమ్ములో కలకల్లాడేకాణ్ణుంచి, అరవయ్యేళ్ళకా
[illegible] సీసాకి! ఈపాలి తెలిసిందా?

సంగ: (ఆశ్చర్యంతో) నిజంగా [illegible]?

చిన్న: అమ్మతోడు! [illegible] వాడితోనా!

సంగ: ఆహా [illegible]! [illegible] నామ్మ[illegible] [illegible] [illegible]? [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కుంది. [illegible], బాబుగారికి [illegible]

చిన్న: [illegible] జరిగింది. [illegible], [illegible] [illegible]?

సంగ: [illegible] సేనా [illegible]. [illegible] నాకా [illegible] [illegible] [illegible] [illegible] [illegible]ంది.

చిన్న: [illegible] [illegible]! [illegible] [illegible]?

సంగ: [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

చిన్న: సరే, సరే అమిగో సెగ్మెంతా [illegible]స్తున్నా[illegible]! ఆడికంట పడితే యేదో పని సెప్పక మానదు. [illegible] కంట కొస్తానుపద

సంగ: సెరనుగా[illegible]?

చిన్న: బాబుగారికి దాపరించిన బాటిల్ మేష్ట్రిలో [illegible]! [illegible] మాటలు తరువాత సెబుతాలే!

[ఇద్దరు నిష్క్రమింతురు]

—♦—

రెండవ రంగము

ప్రదేశము: రఘునాథరావుగారి మేడమీఁది గది.

ప్రవేశము: బ్రాందీసీసాలును, గ్లాసులును గల బల్లకుఁ జెరియొక వైపున గూర్చుండి... రఘునాథరావు, శర్మ.

రఘు: సరికాని, యొకసందేహము—

చ. మనసు నటూలుక న్నొప్పు మాదిరి రెప్పి సహించు; బుద్ధి యు
య్యాలకిరాణులం గనుల మొట్టులో యుల్లె వికాస మొందు; జ
యిన్ని నింగిలాంగరంబులను యంత్రమునం ఘటియించినట్లు క్రా
లును, మనసేఁ జేయు కీలులోన నిషేధ మొనర్చిరో బుధుల్!

శర్మ: ఈడౌటు (Doubt) నే నిట్టె క్లియరాఫ్ (Clear off) చేసెద
ను గాని, ఇంకొక గ్లాసు కానిండు.

రఘు: (నవ్వి) దానికేమి దానిచేతనే కాని తీరదు కావలయును!

ఇద్దరు: (బ్రాందితో గ్లాసులు నింపి, పానము చేయుదురు)

రఘు: ఇంతతో నీకెన్ని గ్లాసులు?

శర్మ: ఎన్నియో యెక్కడ? అన్నియుఁ గలిసి మూడేగా! మీకో?

రఘు: నేను మూడే కాని నాకప్పుడే ముచ్చెమటలు పట్టుచున్నవి?
ఏమి చిత్రమో కాని, యెన్ని గ్లాసులు పడినను నీ వేమియు
జలింపనే చలింపవోయి!

శర్మ: అదియో యిదియో నాకొద్ద నున్న యతిశయము

ఉ. త్రాగుట నేర్పు నాకు పది డ్రాములు ద్రాగిన మూలమూలలన్
దాఁగక, సొలుగక, నస త్రాగిన సిట్టువిధాన నెత్తిగా
వాఁగక, యొద్దకుంజరిన వారన గొట్టుక నీక ఏఘులన్
ఏఁగక, పెంటకుప్పలను బోరక యొప్పుమెఱు గొప్ప నా దగున్.

రఘు: సరే కాని, నాసందేహము తీర్చినావు కావు

శర్మ: శాబాసా! మనపెద్దల తెలివితేటలు మనకుఁ బూర్తిగాఁ దెలి
సిన తరువాతఁ గూడ మన కీసందేహ మెందులకు?

చ. దినకరుఁ డంబరస్థలిని డిగ్గిపోయెం జను చున్నవాఁడు; ఆ
వ్వానకుమార బాంధవాదుల నవారిగ నగ్నిము గ్రింగు చున్నవా.
రనుప్రగ నప్తవాగ్ధులను మాన్దులు చెప్పినవారు మద్య గం
టిన దురితం బటంచుఁ బ్రకటించుచు నో సఖా నమున్నదే!

రఘు: నాన్సెన్సు (Nonsense) నా కామాట నచ్చలేదు.

ఉ. మానమునిందు, సాస్త్రపరిమాసమునందు, వివేకమందు, వి
జ్ఞానమునందు, నాగరిక సంపదయందుఁ గవీంద్రసాన్య సం
ధానమునం గదేష వసుధాస్థలికి న్ననదేశమే గురు
స్థాన మటంచుఁ దెల! మని సంగతి మనవారెఱుంగ రే?

శర్మ: అట్లయిన నొకటికాన లెను. అట్టి భయమే పెట్టకపోయినచో.
నంవరు నదే మనగి, మనవంటివారి కందకుండఁ జేయుదు రని
యట్లు నిషేధించి యుందురు. అయినను, మనవారేమన్న నేమి,
అనుభవజ్ఞులైన యింగిలీషు వారొక్కమాట యిది.

★హేం మస్టు డ్రింకు విస్కీ ఆఫ్ ది స్ట్రాంగెస్టు కైండు
టూస్టెడి హిజ్ నర్వ్సు అండు స్ట్రెంగ్తెన్ హిజ్ మైండ్

రఘు: సరేకాని, ఆదిలో నీకీ యలవాటెట్లు సంప్రాప్తమైనది?

శర్మ: అబ్బో! ఆ గ్రంథముఁ అరేబియన్ నైట్సంత యున్నది.
మరియొక గ్లాసు వేసుకొని మనవిచేసెదను. (అని యట్లుచేసి)
నేను స్కూలులోఁ జదువుకొనుచుండగా, మాటీచరు గారొక
సారి మాచేత నొకనాటక మాడించినారు. అంతట, నాదృష్టి
చదువుమీఁదినుండి, సరాసరి నాటకములమీదికి నడిచినది.
ఆపాటున మాయూరు నందలి ఆంధ్రయువజన సంతోష
సంగీత సరస్వతీ హిందూనాటక సమాజ సంఘ సభలోఁ
జేరినాను. నాటకసంఘము యొక్క నామమునకుఁ గాఁబోలు
నవ్వుచున్నారు! ఇప్పటిపేరు లింకను లమడగొయ్యా, గత్తర
... కొకిబిక్కి కొల్లేటి చేంద్రాడ్యులుగా!

రఘు: [illegible] ? [illegible]. [illegible] చేసినావు.

శాస్త్రి: [illegible] [illegible] [illegible], [illegible] [illegible]. [illegible] స్త్రీ [illegible] [illegible] [illegible]. [illegible]! [illegible] [illegible]! [illegible] [illegible] [illegible]? [illegible]

సీ. మార్నింగు (Morning) [illegible] (T[illegible])
[illegible] (Washing) [illegible] (Sitting)
కార్కు (Cork) [illegible] [Removing] [illegible] [Filling]
గడగడ త్రాగుట [Drinking] [illegible] [Gambling]
[illegible] [Fighting] [illegible] [Marching]
[illegible] [Reaching] [illegible] [C[illegible]mbling]
[illegible] [Losing] [illegible] [P[illegible]]
వెంటనే త్రాగుట [Drinking] [illegible] [W[illegible]]
[illegible] [Repeating] [illegible] [Mutt[illegible]]
[illegible] [Starting] [illegible] [Plundering]
[illegible] [Dancing] [illegible] [Thundering]
[illegible] [Rolling] [illegible] [Slumbering]

రఘు: (పకపక నవ్వి) [illegible] నీ పద్యము కాల! ప్రాణములు తీసినావు!

శాస్త్రి: ప్రతిరోగమునకు బ్రాందిమక్క పరమౌషధ మని యాయన సిద్ధాంతము. ఆసిద్ధాంతమునుసరించి యొకనాఁ డాయన నా రోగమున కొరకు యుప్పుడు బ్రాంది త్రాగించెను. అప్పటి [illegible] యాట చెప్పా తొక్కినకోతిని నీచా నేనా యనునట్లు [illegible] అంతవల్ల, నాఁడు మొదలు నాకది మందైనది. అయన [illegible]

హెచ్చినకొలఁది నాచురుకుదనము హెచ్చినది. నాచురుకు
దనము హెచ్చినకొలఁది యాయనచుక్కయు హెచ్చినది. ఈ నా
డావిధముగా నాయనపెట్టిన బిచ్చ మవిచ్ఛిన్నముగ నేఁటికిని
సాగుచున్నది. నాకథ యిది. దయచేసి మీకథకూడఁ జెప్
పితిరా వినియానందించెదను. మీరుప్రక్రమించులోపల నొకసారి
మరల నోరు తడుపుకొనెద. (అని మరల నొక గ్లాసు త్రాగును)

రఘు: నాకథ నాకే వింతగాఁ దోఁచునంత విచిత్రమైనది! మొన్న
మొన్నటివరకును, మద్యపానమును నాకంటె నిరసించువారు
మనయిండియాలో లేరు. అట్టిస్థితిలో, నొకనాఁడు నేనొక క్రొత్త
గుఱ్ఱము నెక్కి షికారుపోవుటయు నొకచోట నది బెదరి బెగ్గోలు
పడుటయు నేను దత్తరిల్లి తల క్రిందగుటయు, తల పగులు
టయుఁ దటస్థించినది. అప్పాటనే, త్రాగినంతులకై నాచే
గొలువునుండి తొలగింపఁబడి, దైవయోగముగ, నాసమయమున
నాచేరువకు వచ్చియున్న నాపరిచారిక యొకఁడు నాపాటు
చూచి, చప్పునఁ దనకడనున్న సారాయి యింతనోటఁబోసెను!
అమ్మగతలోఁ గిమ్మనకుండ నాచుక్కలు మ్రింగితిని! అప్పు
డెరిఁగిన దంతవరకే. మరునాడు మధ్యాహ్నమునకు మరలఁ
దెలివి వచ్చినది. కాని, తాళవశముకాని తలపోటు! డాక్టరు
నాబాధచూచి గ్లాసుతో నింత యరఖు తెచ్చి పోసెను.
దానిచే మరల మైమరచి నిద్రించితిని. కాని మెలకువరాఁగానే
తలపోటు మరల దాపురమైనది! మరల డాక్టరు మందు తెచ్చి
పోసెను. ఈ విధముగాఁ దెలివివెంబడినే తలపోటు... తలపోటు
వెంబడినే డాక్టరుగారి పరమౌషథము.

శర్మ: సరే, సంగతి బోధపడినది. ఆ పరమౌషతము బ్రాంది!

రఘు: యూ ఆర్ రైట్! (You are right) కాని యీ సంగతి
నాకిప్పటికి తెలియదు. గాయముమానినపిమ్మటఁగూడ గ్రహచా
[illegible] పోఁగా, డాక్టరు తానిచ్చుచువచ్చిన యర

తాగి యాది చెప్పి కోళ్ళాకార వృత్తి యొసగజాలదు ప్రారంభించిన
తప్పిదని చెప్పెను! ఇంక చేయవలసిన దేమున్నది?—

చ. పదలముగా గవాక్షమును మూసి, యెంకంటక కొంపలో నిగా
నగ కొంత కొన్నినాళ్ళ - నిట్లు కాదని మాగవారి కోత ప్ర
యోగులకు కొన్నినాళ్ళు - పరిప్రాంతుల మందులు కొలిచి, యా!
తుద కిటు చేప పాపులను దుర్గ్రహ ప్రారంభదాక నిట్టిలిక్!

శిష్యు: ఇంక చెప్పవలసినదేమి. ప్రపంచమునంతటి వైద్యుల ప్రాణ
బోధములో – నందుకు మొదలిడి యుండి వైద్యులవల్ల వచ్చింపినవారే!

సీ. తథ్యము వచింతు - మద్యసుందరికి గన్న
తండ్రి వైద్యుడు, వెలపూలు తల్లి; జ్యేష్ఠ
పుత్రుడు చలిజ్వరము; తిప్పతీగ కూతు;
జాపలు, రోగులు, పిశాచములు, మంత్ర
వాదులు, జ్యోతిషులు, సకుటుంబ బలగములు!

నాయకు: అయినను, నేనాయన చెప్పగానే పుచ్చుకొనలేదు. అనేక
సాధనములుచేసి చూచినాను. కాని, దానితో రోగము తొలగపోవు
తప్పదని కాదు! చివరకొక సంవత్సరముగా ఇది సేవించబోయినది.
అయినను అప్పటికి యది వెన్నముకవలెనను వేరుతన్నినది!

శిష్యు: (తనలో) కనుకనే, మావంటి వాండ్ర కింత ప్రాసము దొరకు
చున్నది! (పయికి) అయిన, నందులకు మీరన్యథా భావింప
నవసరము లేదు.

★ నలిటిల్ విస్కీ, నౌ అండ్ దెన్,
యీజ్ రెలిష్డు బై ది బెస్టు ఆఫ్ మెన్.

అని కోరికలే యున్నవి. అదిగాక - మీరు గ్రామముమీది
నుండి పనిచేప్పట వారు సేవనము పోసినచుక్కలే మీ ప్రాణములను
నిలిపినవి. కానున్నగోడనే వాళ్లు సేతులు పల్లబడెడివి. మద్యము
యొక్క మహిమము నెరయున్నదా!

★ A little whisky, now and then, Is relished by the best of men.

సీ. కసుగందువాఁడొకఁ డ్రాగుసు నెసినలోన
నానుమానించును గింగురొంటు నేత్రు
మూఁగవాఁడొక్కఁడు ద్రాగుము గొన్నమాత్రాన
వేనోళ్ళ లేఖిని నెక్కగిలుము
పిఱికివాఁడొక్క డాగ్రాసన్న పిల్లిగాయుగాన
యుత్తుగు దెంపపై నురికొట్టు
పుంస్త్వహీనుండు తాఁ బ్రుచిసెను గొనఁగానె
సింహబలుని బట్టి చిన్నుచేయు
పరమలోభి యొక్కఁడ త్రాగెడు సేవింప
దానకర్ణుఁ దరిమి తరిమి కొట్టు
శోకభరితుఁ డొక్కఁడ సోలెడు ద్రాగిన
నొడలు మఱచి స్వర్గజలధి మునుఁగు!

రఘు: (నవ్వి) ఇదిగో—యీ శిరోగణిదో యిందులను సిద్ధాన్తము!

దిన్న: నామాటలు మీరాగట్లు నవ్వులఁ బుచ్చఁదగినవి కావు. జగత్ప్రఖ్యాతి వడసిన. షేక్స్పియర్ త్రాగుబోతు. బైరన్ త్రాగుబోతు; మిల్టన్ త్రాగుబోతు, నెల్సన్ త్రాగుబోతు; మనలో వ్యాసుఁడు త్రాగుబోతు; వాల్మీకి త్రాగుబోతు; కాళిదాసు త్రాగుబోతు; కబీరుదాసు త్రాగుబోతు; ముప్పదిమూఁడుకోట్ల దేవతలు త్రాగుబోతులు, మునులందఱు త్రాగుబోతులు. ఇప్పటి నాగరిక ప్రపంచములో త్రాగనివానికి తావే లేదు! త్రాగినవాఁడే యూరికెల్లమానికము—త్రాగినవాఁడే వేలుపురిలో తగవరి! త్రాగినవానికే యూరిలో దాక్షిణ్యము—త్రాగినవానికే యింటిలో ధర్మపిండము! త్రాగినవానికే సభలో తాంబూలము త్రాగినవానికే మేజువాణిలో దండము! ప్రభువు త్రాగక పాలిం

లేదు! పూజారి త్రాగక పులికాపు పెట్టలేడు — అర్చకుండు త్రాగక హారతి పట్టలేడు! వంటవాడు త్రాగక వండలేడు— వడ్డనవాడు త్రాగక వడ్డింపలేడు! పెండ్లిలో త్రాగుడు, పేరంటములో త్రాగుడు. విందులో త్రాగుడు. పేడకోలుపులో త్రాగుడు. క్లబ్బులో త్రాగుడు, గ్రంథపేటిలో త్రాగుడు రచ్చలో త్రాగుడు, రైళ్ళలో త్రాగుడు, భోగములో త్రాగుడు రోగములో త్రాగుడు, చావులో త్రాగుడు. శ్రాద్ధములో త్రాగుడు, ఈవిధముగా త్రాగుడు ఇష్టదైవమువలె నిహపర సాధనమై—వదుగు పేకలవలె ప్రపంచమంతయు నిండి — గాలి వెలుగులవలె గౌరవాదములను బడసినది. పడయున్నది. పడయు నున్నది!

రఘు: (పకపకనవ్వి) ఓకీ నీ లెక్చరు కాల! టెంపరెన్సు సొసైటీ వారి (**Temperance Society**) దుంప తెంపెదు నట్లున్నావే! సరికాని యీదుర్వ్యసనమున కిందఱులోనగుటకుఁగారణమేమి?

శేష్మ: దాని మహిమయే దానికిఁ గారణము. ఆమహిమను కంతున్నదా!

సీ. బ్రాందిసీసా కంటఁ బడఁగానె వరహాల
పాతు కాన్పించిసపగిదిఁ దోఁచు!
తప్పు మంచును గార్కు చప్పుడైనంతనె
జయభేరి విన్నంత సంబ్ర మొదవు!
దొడదొడ గ్లాసులోఁ దొలికించు సమయాన
నమృతంబు పడుచున్నయట్టులుండు!
చుఱచుఱ గొంతులోఁ జొచ్చెడు తఱి, పోయి
నట్టి ప్రాణము వచ్చినట్లు లొప్పు!
అవల, నానందవార్ధి నోలాడునట్లు
స్వర్గభూమి విహారము సలుపునట్లు
రంభ యొడిలోన నిద్దుర గ్రమ్మినట్లు
తన్మయావస్థలోనఁ జిత్తము సుఖించు!

రఘు: అసహాయవాదులు దాని నంతఱ మొందింపఁ జూచుచున్నారే.

శాస్త్రి: [illegible] నాయకులు కాను. సరికదా — [illegible] కూడా కాని [illegible]! [illegible]? — వారి వద్దకొనం గల మహానుభావులు [illegible] సభలో [illegible] గలరు! [illegible] పైని ఎవరైన నాలో దాన [illegible] ప్రాముఖ్యతయుం గలిగినవి! [illegible] మతలబు సందర్భమున [illegible] [illegible]లినా [illegible]! [illegible] — [illegible] సభయందు — వచ్చియుమా?

రఘు: [illegible] మిందియు [illegible] — [illegible] సభ [illegible]!

శాస్త్రి: అసలు మీరాసు, సంగీతమునందు [illegible]?

రఘు: సంగీతమునందుం జమితే [illegible] గాని

వ. [illegible], [illegible], [illegible], [illegible] [illegible] [illegible] [illegible] సభ [illegible]!

శాస్త్రి: [illegible], [illegible] [illegible]!

రఘు: అందముగా యున్న [illegible]. [illegible] [illegible] పాడినది గదా, [illegible]

శాస్త్రి: స్వరమాధుర్యమేనా — దాని సౌందర్యమాధుర్యమునుగూడ చిత్తగించినారా?

రఘు: అంతవరకు జరుగుట కవకాశము లేకపోయినది.

శాస్త్రి: (తనలో) సెబాసు! [illegible] అవకాశానికి (Opportunity) [illegible]రికినది! ఈసంకల్పములో [illegible]కి మమతకలిగించి, దాని యింటికి దార్పంగలిగితినా — నా యదృష్టము నాలుగు [illegible]

నడచినదన్నమాట! బహుకాలమునుండి దానిపై నాకుఁగల భ్రమయుఁ దీరును—ఈ యొక చేతి నీతఁడు నా చేతికీలుబొమ్మయు నగును! ఏమిఛ్ఛాన్సు (Chance)! టూబర్డ్సు విత్ వన్ స్టోన్!
(To birds with one Stone)

రఘు: ఏమిటి ఆలోచించుచున్నావు?

శర్మ: ఏమని చెప్పుదును! దాని యందము చూడలేదనఁగానే నా డెందము భ్రమించిపోయినది!

రఘు: అదేమి?

శర్మ: అదేమిటి?— ఆ సౌందర్యరాశిని చూడనివి చూపులా!

రఘు: ఎవతె యా యువతి?

శర్మ: దానితల్లి దాని పేర్లు చెప్పెను: కస్తూరి— దాని సౌందర్యమును బట్టి లోకులు పెట్టిన పేరు: సెర్చిలైటు! (Search light)

రఘు: ఆ కంఠస్వర మా కస్తూరిదే యని నీ వెట్లు చెప్పఁగలవు?

శర్మ: ఆ సమయమున నేనుగూడ నా మేడవాకిలిలోనే యున్నాను. ఊహింపకపోయినను జెప్పఁగలను. ఆ కంఠస్వరముగల దీయూరిలో నది తప్ప యింకొకతె లేనేలేదు.

రఘు: (స్వగతము) అట్లయిన, ఆ పె యూరిలోని ఆటకత్తెల సంఘము నెరుఁగుదు వన్నమాటయే!

శర్మ: ఎంతమాట! అంతో యింతో చేయునది వైద్యముకదా!

రఘు: అట్లయిన, నేనొకసారి యామె సౌందర్యము వీధిని వచ్చినప్పుడు — నన్ను గారవించిన వసరు (Camouflage) కలసి చూచెదనెప్పుడు.


శర్మ: అట్లయిన మీ కామెను నేనే చూపఁగలను!

రఘు; అదెట్లు?

శర్మ: ఎట్లా!— మీరుగల నొకసారి రమ్మంత మధుసేవ చేసి మనవి చేసెదను. కాసింత మీరుగూడ కానిండు.

ఇద్దరు: (గ్లాసులు నింపి నోటఁ బోసికొనుచుండఁగా— తెర పడును)

ఇది ద్వితీయాంకము.



తృతీయాంకము

ప్రదేశము — కస్తూరి యిల్లు.

ప్రవేశము: కుర్చీపైఁ గూర్చుండి శర్మ. యెదురుగా నిలుచుండి కస్తూరి

కస్తూ: పంతులుగారికి నామీఁద నేడు [illegible] మనసు వచ్చినది.

శర్మ: ఇదిగో! మొదలే నేను పుణ్యుడు నొుగి మోటునితో వచ్చినాను! అట్టి పెద్దమాటలు విసిరి నన్ను కలంగొట్టకు!

కస్తూ: ఎంతమాట! శాయారుమీఁద మీకు ఆగసబ్బు మసినాడుక. అందుచేత నట్లన్నాను,

శర్మ: నిజమే కాని — నీచపుముండ నిలుపుకొనలేక పోయినది! కులమువానిని మరగి కూటమిగా మన్ను వేసికొన్నది!

కస్తూ: అట్లయిన. దానియింటికి మీరు దయచేయుట లేనన్నమాట?

శర్మ: నీతోడు! నీతో నేనబద్ధమాడుదునా? కులమువాఁడు పొగలివెళ్ళిన ప్రక్కమీద—కుక్కవలె నేనువలెఁ గూలఁబడవలసి వచ్చినప్పుడాగుమ్ముము క్రొవ్వుకట్టకం కూడ సిపసియున్నదా? ఒక్క శాయారే కాదు— ఇప్పు డెక్కడఁ జూచిన నిదే కర్మము! కులము వాఁడు ముందు—కిలము వాఁడు వెనుక!

సీ. సోమయాజులుగారి శోభనాంగికి, దాని
మద్దెల కాఁడె కా మాటు మగఁడు!
ఆచారిగారి సింహాచలంబునకు గ
జ్జెల మోఁతగాఁడె కా వలపు మగఁడు!
పంతులుగారు చేపట్టిన యిందిరా
స్వామికి ఫిడేల్ కాఁడె కా చాటుమగఁడు!

నాయఁడుగారు ప్రాణముపెట్టునట్టి ర
త్తికి తిత్తిగాఁడౌ కా తేరమగఁడు!
పెద్దకోమటి సొమ్ముతోఁ బెరిగినట్టి
మురహరికి తాళిగాఁడౌ కా ముద్దుమగఁడు!
ఇది యది యనంగ నేల యే యింటఁ గనిన
కులమువారలె విటులు సానులకు నేఁడు!

ఆ దోష మెవ్వరి దని మీ యభిప్రాయము?—

సుబ్బిసెట్టి తెనాలి సుందరి యింటను
పక్కలు వైచి దీపములు పెట్టు!
పొట్టిపంతులు విరిబోణి మేళములకు
వెడలిన యూరెల్ల వెంబడించు!
కామశాస్త్రిలు పూల కనికి కూఁతుండ్రకు
మగలఁ వెదకుటకు రేపగలు దిరుగు!
స్వామినాయఁడు తన సాని నన్యుల కప్ప
గించి, తా వీధివాకిటఁ బరుండు!
కొండమీఁద నున్న కోఁతి కావలెనన్నఁ

జచ్చియైనఁ దెచ్చి యిచ్చువారె
పాడుపనుల కిట్లు పాల్పడుచుండఁగ
సానిముండ లేమి సలుపకుండ్రు?

ఎట్లయిననేమి, ఎక్కడనో నీవంటిది తప్ప, యే యింటఁ జూచి నను. కులమువాని కుక్క కానిది లేదు!

సరి సరి. నామాటకేమిలెండు, నామీఁది దయచేత నన్నిట్లు పొడిగించుచున్నారు!

నీతోఁడు! నీ సంగతి నీ యెదుటఁ జెప్పవలసినది కాదు. నిశ్చయముగా నీవంటివాండ్రు కోటికి నూటికిఁ గొందఱైన నుండుట చేతనే ప్రపంచము నిలిచినది. అందుచేతనే, నిన్నాకాశమున

కొత్తపరిచయను తలంపులో, మంచి స్కీ- మొకటి మనసులో స్థిర
పరచుకొని వచ్చినాను! సంతోషం, ప్రయోగించటమే తరువాయి.

కస్తూ: ఏదో విశేషము లేకున్న మీరు సేవించమన్నారు కావని నేను
మొదటనే యనుకొన్నాను. ఏమిటి యా స్కీము (Scheme)?

శర్మ: జమీందారు ఘనశ్యామరావుగారికిని నాకును. జన్మించినది మొదలు
బ్రతికిన బ్రతుకును గనుక ప్రగాఢ స్నేహము (Friendship)

సీ. సుఖము నాకప్పుడు నేను సుఖమవలయు
ముదమునప్పుడు నేనును ముదమవలయు;
కాయములు మాత్రి వేరుగా గానబడిన
మానసం బొక్కటియె కాని మారు లేదు.

కస్తూ: అంతవరకు నే నాలకించినదే.

శర్మ: అట్టయిన నింక నంతగా చెప్పవలసిన పని లేదు. ఆ (Influence)
యున్ శ్లాఘ్యస్నేహితయు సౌమిత్రము వినియోగించి, నిన్ను
బంగారు పిచ్చుకను జేయుటకు నిశ్చయించుకొన్నాను!

స్తూ: ఏ విధముగా?

శర్మ: ఏ విధముగా నేమిటి?-ఆయనకును నీకును వివాహము చేసి.

కస్తూ: [తనలో] ఇతనిరాక నా కిప్పుడర్ధమైనది. తనుకనే నేనిప్పుడు
కాసింత గడుసుతనముగా నెల్లవలెను.

శర్మ: ఏమిటి యాలోచించుచున్నావు?

కస్తూ: అనుకొన్న దొకటియు, ఆలకించినదింకొకటియునైనదని.

శర్మ: నీ వే మనుకొన్నావు?

కస్తూ: [మొగము చిట్లించి] సరే, నేనే మనుకొన్ననేమి! అందని
మ్రాని పంమున కఱ్ఱులు చాచుట యవివేకము కదా!

శర్మ: అనగా?

కస్తూ: అనగాను లేదు, వినగాను లేదు. కాని, ఆ రాత్రి మీ
రాయపూరేగింపులోని కెందఱు వచ్చినారు?

శర్మ: అందరు నిందలకు వచ్చినారో, నేనందుల కే.

కస్తూ: అబ్బా గునన్నా! ఆ మాట తెలిసినచో—అందమును జూచిన కన్ను లనేసు మన్నలను జూచియుండెనుదానను! (అని చరాలున మరలును)

శేష్మ: వెళ్ళను— వెళ్ళను — వెళ్ళిననొట్టు! (అని చటాలున లేచి, చేయి పట్టుకొని) ఇప్పుడన్నమాట యేమిటి?— అందమును జూచిన కన్నులనే నన్నును జూచియుండునా? అట్లయిన, స్పెషల్ (Special) కంటితోఁ జూచినా వన్నమాటయే! నిజముగా నామీఁద నీకట్టి యభిమానమే యున్న చో - నీపాదములపైఁ బ్రాణములు విడువనా!

కస్తూ: అన్నయ్యా! - అపని మాత్రము నలదు! బ్రతికియున్నచోఁ బై చూపులతోనైన భ్రమ తీర్చుకొనెదను.

శేష్మ: (సంతోషముతో) నన్నా! వన్నా! నన్నుమోర్! నన్నమోర్! ఏమి తెలియనీ? భ్రమా? - ఎవరిమీఁద? నామీఁదనే! ఆ బంగారునోట—అముక్తులమాట మరియొకసారి యను!

కస్తూ: పిల్లికి చెలగాటము, ఎలుకకు ప్రాణపోకడ యనునట్లు- నామాట మీ కంతె నవ్వులాటగా నున్నది! అదిగో - మరల నవ్వు చున్నారు! పోనిండు. నేనిఁక జెప్పనే చెప్పను! (అనిమరలును)

శేష్మ: [మరలపట్టుకొని] నాతోడు! నన్ను చంపుకొని తినవ్వే! ఏదేది? - ఆరాత్రి నన్నుఁజూచినది మొదలు? - చెప్పు మరి!—

కస్తూ: చెప్పుటకేమున్న దేమిటి?—

ఉ. అన్నము తిన్న నొట్టు! నిదుర న్నది పోయిన నంతికన్న నా! కన్నులను నిట్టిపంత వినియేని యెరుంగను! సిగ్గు సిగ్గు! నా కన్ను లికెంత చూడగపుఁ కన్నులలో-మీ వదనారవిందము న్నక్షణంబునుండి యిముఁ గాంచుటకే పలవించు నిచ్చలున్!

శేష్మ: హాయి హాయి! హాయి హాయి! అదృష్టమనఁగా నాది! ఏదీ [illegible] నొక్క-ముద్దుపెట్టు! [అని కౌగిలించుకొని ముద్దాడి] [illegible] యిప్పుడు నా సంగతి చెప్పెదవిను. నీకు నామీఁద నిన్ననో మొన్ననో కలిగినది. కాని, నీమీఁద నామనసు చిటినుండి పుట్టినది! అయిన నాస్థితిలో నీయింటిఁ గాలుపెట్టుట కిష్టము లేక

మ. కనులారా నిన్నుఁ గాంచియైనఁ దనియంగా వచ్చు నం చెంతయో
పసి యున్నట్టులె, నెట్టికష్ట వరుసల్ బాధింపఁగా మీ యింటివం
కను దారాడుచు-నీవు మేళముల కేగ న్వెంట నేగుంచుచుం
దినముల్ పుచ్చితి. నామొఱల్ వినుమయా నాతీ! పైబడినా వటే నిన్!

కస్తూ: అందుదానికేని మగవారికేని గల యంతర మెంతయో చూచి
తిరా! చిరుతనమునుండి నీవు నన్ను గాంచిన నిప్పటివఱకు-నిన్నుఁ
గాక మున్నుఁబుట్టిన నాతలపు నేనెట్లు బయటఁ బెట్టుకొన్నాను.

శర్మ: ఇదిగో-నన్నుకుండ, నా మొగమునకుఁ దిన్నగఁ జూచి చెప్పు
నీవు నిజముగా నన్ను వలచితివా!

కస్తూ: (చిరాకుతో) ఇదిగో యిదే పురుషుల పెద్దనున్న పుండు!

శర్మ: నీతోడు నీతోడు. ఆమాట మరియొకసారి విని యానందింప
వలెనని కాని-నిజముగా నీయందు నమ్మకము లేక కాదు. ఏ
మాట నమ్మనివాఁడు నీయింటఁ గుక్కయై పుట్టునుగాక!
నచ్చినదా? నచ్చినచో, నావంక నొకసారిచూచి పక్కున నవ్వు!
ఆఁ! చాలును! ఇక్కడి కొకరిమనసొకరికిఁ దెలిసినది. కనుక, నింక
ముందుసంగతినిగూర్చి మున్నాలోచింతము. నీకడ నింక దాఁపరిక
మేల-నా మెడికల్ ప్రాక్టీసువల్ల నాకువచ్చునది నాసిగరెట్లకు
జాలదు. అట్లుగాక, నిన్ను నేనే భరింపఁ గలిగినయెడల
చక్రవర్తికైన నీ సాన్నిధ్యము దొరకనిచ్చువాఁడను గాను.
అందువల్ల, రఘునాథరావుగారిని నీకతుకుపెట్టి, ఆయనద్వారా
పిన్నాకాశమున కెత్తుటకును-ఆయనచాటున నీతో నానందించు
టకును నిశ్చయించుకున్నాను. నీవుఁగూడ దీనికి 'ఎస్' (Yes)
అంటివా-నీకు నా మీఁద నిజముగాఁ బ్రేమయున్నట్లే లెక్క.

కస్తూ: ఎస్సోనొస్సో నా కేమియుఁ దెలియదు. మగవారి యాలోచన
మగవారికేగాని - అభము శుభము నెఱుఁగని యాఁడుదాని
కేమి తెలియును? అందుచే నేను వట్టి యమాయకురాలను.
నాకంటికి నల్లని వన్నియునీళ్ళు, తెల్లని వన్నియుఁబాలు. నీట

ముంచినను తేలముంచినను మీఁదే భారము. ఆవగింజంతకూడ
మీ మాట కెన్నఁడు నడ్డుచెప్పఁదానను మాత్రము గాను.

శాస్త్రి: అదిగో అదే మాట! ఆమాటమీఁద నీవు నిలువఁబడితివా—
యెల్లుండికి నీయొంటికి ఏడువారముల నగలు తగిలించి, ఆవ
లెల్లుండికి అయిదంతస్థుల మేడమీఁదఁ గూర్చుండఁబెట్టు
భారము నాది. ఈ రాత్రి రఘునాథరావు గారి నిచటి కీడ్చుకొని
వచ్చెద. ఒక రహస్యము ఆయనకుఁ గొంచెము చుక్క యల
వాటున్నది. సరే నాసంగతి నీవు వినియే యుందువు. అన్నట్లు,
నీ కేమయిన నంత యలవాటున్నదా?

కస్తూ: (తనలో) నంత కర్మమేమి? పూటకు బుద్ధిచాలదు.
(పయికి) నా కంతగ నలవాటు లేదు—మీవంటివారు తటస్థ
మగునప్పుడు మితముగాఁ బుచ్చుకొను వాడుక కలదు.

శాస్త్రి: సరి యిఁక నేమి—చాలును. ఇంకొకటి. ఇంతవఱ కాయన
బ్రాంది విస్కీలే కాని—పయిరుమ లెరుఁగడు, పడదీసి నే
విప్పుడు పయిగ్రంథములోనికి దింపవలెను. అప్పుడు కాని మన
కాయన యంకెకురాఁడు, తెలిసినదా?—సోడా విస్కీలు నేను
బంపెదను. తక్కిన పదార్థములు నీవు తయారుచేసి సిద్ధముగా
నుంచుము. నేను పోయిరానా?

కస్తూ: అమ్మయ్యో! అప్పుడే వెళ్లెదరా! శీఘ్రముగా వచ్చెదనని
నాచేతిలోఁ జేయి వేసినఁ గాని, నేను వెళ్ళనీయను.

శాస్త్రి: ఓసి వెఱ్ఱిముండా! నిన్ను విడిచి నేను మాత్రము నిమిష ముండ
గలనా! అమ్మతోడు—తొమ్మిది కొట్టుసరికి ఆయనయు నేను
నిక్కడ నుందుము. ఒక్కటే మాట— ఆయాస మాయనది.
అనుభవము మనది. ఈమాట మనసులో నిడికొని, యెట్లు
మసలవలెనో యట్లు మసలుము. ఒక్క ముద్దేదీ? (అని ముద్దు
పెట్టుకొని, నిష్క్రమించును)

కస్తూ: (కుర్చీపైఁ గూర్చుండి) మొత్తముమీఁద నీతనికి నాపై మోజు
గానే యున్నది. రఘునాథరావుగా రీతనిచేతి రాట్నపుఁ

[illegible] నన్నుద్ధరింపక [illegible] యున్నావు. [illegible]
రి [illegible] దేవా! [illegible]
[illegible] భాగ్యము పట్టలేదా!

సీ. [illegible] నుడ్డు [illegible] [illegible]
మీనాక్షి యుద్గా[illegible] మోహనిత్తు!
[illegible] సమయు నీ [illegible] దిరిగిన
[illegible] యమ్మ!
[illegible]
[illegible] మూటలు [illegible]!
పగలు [illegible] రాత్రి [illegible] నగ
[illegible] [illegible] [illegible]!
[illegible], [illegible], [illegible] —
యనుచు నీ [illegible] [illegible];
అదినో, [illegible], లేక [illegible]
[illegible] [illegible]
[illegible] విశేషము.

గీ. [illegible] మీదయు; [illegible]
[illegible], న్యాయ[illegible], [illegible]
[illegible] [illegible]
[illegible], [illegible], [illegible].

కాని, నేను [illegible] [illegible] [illegible]
[illegible]. [illegible] [illegible]. [illegible]
[illegible] [illegible] [illegible]. నా [illegible] [illegible]?
అందును, [illegible] — [illegible] [illegible]
[illegible]. నా తల్లి ముండ — [illegible], [illegible]
[illegible] [illegible] జచ్చినదే కాదు! నా[illegible], [illegible]

చ. తలఁపఁగ వారకాంతలకు దాగుడు; పాములకున్ సుషుప్తి; యో
షల కమితవ్యయెచ్చ గల పుత్రులు; చోరులకుం బణంబు; కా
పుల కెడ లేకపోట్టుతగవుల్; పసివాండ్రకు బద్ధకంబు; బా
పల కసమృష్టిదోషమును బ్రాప్తిలఁ జెండినఁ బట్టశక్యమే!

వెంకటేశము (సత్వరముగాఁ బ్రవేశించి) అక్కయ్యా! అక్కయ్యా! అగ్గిగారులాంటి బేరం తగిలింది, అదేఁవి టల్లా వున్నావు?

కస్తూ: నా యుంపుడు కేమి గాని, ఏమిటా బేరము?

వెంక: శాసింసాహేబు నీమీద కన్నేశాఁడు.

కస్తూ: ఏ శాసింసాహేబు? సిరంవారి మేడలో నిసిలుక్కబట్టలవర్తకుడా?

వెంక: అతఁడే అతఁడే! చిన్న గుమ్మంలో నుంచుండగా నిన్ను చూశాట్ట—అప్పణ్ణుంచీ, అట్టుడికి నట్టుడికిపోతున్నాఁడు. వట్టి వాజమ్ముంపాకోమకు! నేలచూపు చిత్తి గొట్టొచ్చును. ఇదిగో యీనోక్కా అత డిచ్చిండే. చెబితే నవ్వుతావు. చేతి కెముక లేదు! రవంత నువ్వు రింగు చేశానంటే నిన్ను పీల్చినట్టు పీల్చి వెయ్యొచ్చును. వీధిలో నుంచోబెట్టి వచ్చాను. ఏం వంటావు?

కస్తూ: అట్లయిన, నొక సంగతి చెప్పెద నాలకింపుము. ఈరాత్రి జమీందారు రఘునాథరావుగారు మనయింటికి రాఁగలరు—

వెంక: (ఆత్రముతో) ఏఁవిటీ! జమీందారుగారే! అబ్బో! అబ్బో! అయితే యింకేఁవి! అదృష్టదేవత మా అక్కయ్య చుట్టూను [illegible] నిప్పంటించిందన్నమాటే! [illegible] [illegible]! [illegible]! [illegible] [illegible]. అయితే అక్కయ్యా! యీసాటు [illegible]?

కస్తూ: ఆసంగతి [illegible] [illegible]. [illegible] సంగతి [illegible]; [illegible] సరి కింట నొక పట్టుచీరయైన లేకపోయినది. నా కేదైనను నొక

సొక్కచీర సంగ్రహింపఁ గలవా?

కస్తూ: సురాపానసమునకు నవంతి చూసినవన మనసరము. గురువు గవముసకు నవంత మిక్కి యువనసము. (అని యలమారులోన ఫ్రాంగది సీసా తీసి కొంచెము త్రాగును)

వెంక: (కాసింసాహేబుతో ప్రవేశించును)

కస్తూ: (మందహాసముతో) సలాం మాడి — సాహేబుగారు! సలాం!

కాసిం: (సంతోషంతో) సానివాళ్ళూ మాకీ సలాం సెప్తే — సానివాళ్ళకేం — సలాం మీరాదా సలాం సేస్తాం! (అని సలాం చేయును)

వెంక: అన్నయ్యా! సాహేబు గారయ్యగారికి సీమలోని చాలా సరదా పుట్టింది. నిన్నట్నుంచి సరసం - నిన్నటి నుంచే కోతిలా గున్నారు. [illegible] మరి యేం బావయ్యగారూ!

కాసిం: ఛీ ఛీ! మనుషులోని మాటలు - బయటికి బాగా బోసి — మీ ముంగలా చెబితే. ఘుమ్మంలో నిమ్మళ్ళీ సూశాం — ఘుమ్మనా మెరుగుల్ని ఖద్యాన్ని గుణశాం - ఘుంటల్లో, ఘుబుల్ ఘుబుల్ బయల్దేరింది. నాకుకీ సెల్లాం సంగరాలాడా కాలకున్నాం ఘుంటల్లో, ఘుబుల్, ఘుబుల్, ఘుబుల్! నమాజ్ సేసుకున్నాం - నాస్తా [illegible] తున్నాం - గుండెల్లో. ఘుబుల్ ఘుబుల్! ఘుబుల్! [illegible] న్నాం. [illegible] మీదా [illegible] న్నాం. ఘుంటల్లో, ఘుబుల్! ఘుబుల్! ఘుబుల్! కింటికీ గెస్తా తగిత్తే - నాష్టే మాదీ ఖుషీ!

కస్తూ: మీ గుబులు నేను విన్నాను గాని యిటు వచ్చి యీ కుర్చీపై కూర్చుండుడు.

కాసిం: మాకీ కుర్చీ మంచేది కాకుంటాం. మల్లీ — గులామల్లీ కమ్మంటే గులాముల్లీ అవుతాం.

వెంక: బలే! బలే! మా బావయ్యగారి మాటే పయ్యాడింది!

కాసిం: (సంతోషంతో) అరే! అరే! అరే! మాదీ మాట - మీరాదా ఆడింది నోయ్! మంచిమాట సెప్పించడానికి మలీ — యీనా

విస్తా ప్రచోట! [అని జేబులోని రూపాయలు తీసి] ఏక్, దో తీన్, చార్, పాంచ్,! [అని చేతిలో వేయును]

వెంక: [తనలో] నాది నాకు ముట్టింది! ఇప్పుడు నా పనేమీ లేదు. ఇంతలో వోసారి కొట్టుకాడికిపోయి వస్తానొస్తాను [నిష్క్ర]

కస్తూ: ఇటువచ్చి కూర్చుండరేమి? [అని చేయిపట్టి లాగును]

కాసిం: [పారవశ్యముతో] హాయ్! హాయ్! క్యామజారేబాబా! క్యామజా!

కస్తూ: అయ్యో దేవుడా? అదే మరి కన్నులు తేలవేయుచున్నాడు! కొంపతీసి గోవింద కొట్టడుగదా! [చేయి విడచును]

కాసిం: అరే! అరే! సచ్చిపోయాం సచ్చిపోయాం! సానివారూ! మీకీ సలాం సెస్తాం—సెయ్యికీ సెయ్యి తగిలిపిచ్చి—సెనవ్వారు కోండి. మీదిక్కై తగిలేతలేక—మాదిపానం మరకావెల్లింది!

కస్తూ: అలాగుననా! అట్లయిన, ఈసారి రెండుచేతులు తగిలించెద లెండు [అనిరెండుబుజములమీదను రెండు చేతులు వేయును]

కాసిం: [పారవశ్యముతో] అచ్ఛా అచ్ఛా! అల్లా మీ సేతుల్లో అవల్ ఖుషి—బలె సాఖ్యం పెట్టాడండి! అందుకుశాత — బలే బలే వోళ్ళంతా-మీ పాదాల్ మీదా పాపం వేస్తాన్.

కస్తూ: మా చేతులకు మీ అల్లా మరియొక గుణముకూడ పెట్టి నాడు. మీ జేబాలలో ప్రవేశించువఱకును మిలమిల లాడక మానవు. [అని జేబులుతడివి, యందలినోట్లుతీసి] అఁటఁ,నోట్లు నాకొఱకే తెచ్చియుంటారు. నబాబు దర్జా యనగా ఇది.

కాసిం; అదీ మాట! అపాక దయా మాకీ వల్లంగా వుంటే, కుక్కల్ సేతా నోట్లూ కుప్పల్ కుప్పల్ రక్కిస్తాం.

కస్తూ; అంతవారే మీరు. అన్నట్టు కూర్చుండరేమి? [అనిలాగును]

కాసిం; వొస్తాం! వొస్తాం! జర్రానిలండి! [అని కాళ్ళ చెడావులు తీసి చేతఁబట్టుకొని] బస్ చెలో!

కస్తూ: [నవ్వు బిగఁబట్టుకొని] చేతిలో చెడావు లెందుకు?

కాసిం: క్యా! చెడావ్ చోడ్దేనా? అచ్ఛా [జోడు క్రింద వైచి కూర్చుండి] మళ్ళీ మీరూకకోంది మాపానం వోరుస్తాదండి?

కస్తూ: అట్లయిన నిదిగో సంస్కారము. (అని [illegible] సంస్కారము)

కాసిం: (సాగనమ్రతలో) [illegible]! [illegible]! [illegible]
యిప్పుడు అంగుసుంది! అనరాదా [illegible] దేశంలో [illegible]
సమేసి, [illegible] సలాం సేసి, [illegible] మేసి, [illegible]
కోర్కె. [illegible], [illegible], [illegible] గుంది.

కస్తూ: సరి కాని, సాహేబుగారు, మీకీ గడ్డ మొగములకు?

కాసిం: [illegible]? [illegible], [illegible]; [illegible]
సీకీ, [illegible], [illegible], [illegible] ప్రతీ
[illegible], [illegible], [illegible], [illegible], [illegible]
ముఖం. మీ అందానికి [illegible] మీసగానికి [illegible],
[illegible] మీ పాదాలకు [illegible] సచ్చింది మాటు.

కస్తూ: అయితే, హిందువులను మీ గడ్డల వ్యతిరేక ముట్టకా?

కాసిం: అదీమాటూ! హిందువాడూ మీదా పెంచీ కిందా గొర్గితే,
మాదీ కిందా పెంచీ, మీదా గొర్గతాగు. హిందువాడు
[illegible] [illegible], మాంది [illegible] [illegible]
రాస్తాగు. హిందూవాడు [illegible] నమ్మితే, మాకీ [illegible]
[illegible]. హిందూవాడు [illegible]సంచేస్తే, మాంచి నమాజ్
సేస్తాము. హిందూవాడూ కాసీయెల్తే, మాటీను [illegible]

కస్తూ: హిందువులు కాళ్ళలో [illegible]! మీరు తలలో [illegible]?

కాసిం: మాకీ తలా నేలకి తగిలిపిస్తే మాసిపోదండీ?

కస్తూ: మాసిపోయినచో, సబ్బు నీళ్ళతో శుభ్రపరచుకొనవచ్చునుగా?

కాసిం: వుత్కితే దాటి పూసి పోదండీ?

కస్తూ (పక పక నవ్వి) అదా వచ్చినచిక్కు? (తనలో) అప్పరా!
అమాయికత్వము! కనుకనే, యంతసామ్రాజ్యమును గంగలో
గలిపి, కుట్టుసనిని, [illegible] సిద్ధముయినారు. (పయికి)
సాహేబుగారు! మీ పూర్వు లెంతటవారో యెరుగుదురా?

[illegible] జప్తా సెప్పండి యింటాం.

[illegible] [illegible] మసదరా? [అని లేచి]

సీ. భరతఖండంబెల్ల పాలించి సిరులతోఁ
దూఁగినవారు మీ తురకవారు

కాసిం—అదీమాట, యిందండి యినాం. (అని యుంగర మిచ్చును)

కస్తూ—వీరులై పోరుల వీరాధి వీరుల
దునిమినవారు మీ తురకవారు

కాసిం—అచ్ఛా! అచ్ఛా! మాసేత్కి కత్తియిస్తే-మజా సూస్తాం.

కస్తూ—నవరత్న సింహాసనంబులఁ గూర్చుండి
తోడరినవారు మీ తురకవారు

కాసిం—(దిగ్గునలేచి) ఛూ, కుర్చీమీాదా కూకుండి-కుక్కా అయ్యాం.

కస్తూ—భోగంబునందును త్యాగంబునందును
తులలేనివారు మీ తురకవారు

కాసిం—బరాబర్! పండగా దిస్తే, పలావ్ మీాదా పడీ చచ్చిపోతాం!

కస్తూ—శూరవరులకు జాగీరు లూరి కొలువు
కాండ్రకెల్ల మిరాసీలు కవుల కగ్ర
హారములును, పండితులకు మాన్యంబు లొసఁగి
తుఱఁగలించినవారు మీ తురకవారు?

కాసిం—అదీమాటా! అంతా సెప్పిందాన్కి సానీ వాళ్కి మేం సం
తోషం సేస్తాం, కోరండి, అఫ్కా ఖుషీ; కోరండి!

కస్తూ—మాట తప్పరుగద?

కాసిం—మాట తప్తే, తురకా బిడ్డా మానీ, దూదేక్ బిడ్డా బోలో!

కస్తూ—అయితే, యీరాత్రి సిల్కు-చీర కట్టుకొని హాయిగా మీాతో
నుండవలెనని యున్నది. పంపెదరా?

కాసిం—యిస్కా మాకీ తుఖ్డా-యిదా సెప్పిందీ. కాకిమీాదా యేసీ,
కట్టా సీరల్ పంప్తాం-తమర్కీ నచ్చీఅయింది తారీఫ్ సేస్కోండి

కస్తూ—కాకిమీాఁదను వలదు. గాడిదమీాఁదను వలదు. అదుగో మా
తమ్ముఁడు వచ్చుచున్నాఁడు. అతనిచేతఁ బంపుడు.

కాసిం—అదీమాటా! హోదాగంటా హవ్వేతల్కీ, హక్డా సీరల్ హిక్డా హుండక్పోతే—మాదీ బాత్-మంజూర్ సెప్పకండీ.

వెంక—ఏఁవి టక్కయ్యా! యేమిటి?

కస్తూ—మీతురకబావగారు సిలుకుచీర లిచ్చెదరట. వెంట వెళ్లుము

వెంక—వో! రండీ బావయ్యగారూ, రండీ! (అని పట్టి లాగును)


కాశిం అరే! హుండూ వోయ్ హుండూ! హుకుం తీస్కోనీ! సలామండీ సానీవాఁహూ. సలాం వున్నా మీకీ తగిల్పిచ్చి - మాదీ పెరీళం సాపుకీ యెల్తాయ్. సీరా కట్టి మీార్ సిద్ధంగా హుంటే మళ్ళీ వచ్చి మేం మజాఖాసూస్తాం! చెలో - సాలా!-చెలో, (అని వెంకటేశముతో నిష్క్రమించును.)

కస్తూ—ఇక్కడికి చీరబెంగ దీఱినది!

సీ. ఆఱిపోయిన చుట్ట కగ్గి చేకురినట్లు
ఆఁకటితఱి నన్న మమరినట్లు
లేవడిలో లాటరీవచ్చి పడినట్లు
పొరుగూరులో నప్పు పుట్టినట్లు
నట్టేటఁ జేతికి నావ చిక్కినయట్లు
కఱవులో వర్షము కురిసినట్లు!
బగ్గువేసఁగి నింట బఱ్ఱె యీనినయట్లు
పై బేస్తులో నాట వడినయట్లు
సమయమున కేగుదెంచి యీ సాహెబయ్య
పయికమూ యిచ్చె, చీరలుం బంపుచుండె,
మంచిదినములు కడు సమీాపించెననుట
కింతకన్న నిదర్శన మేమి వలయు! [తెర పడును]

ఇ ది తృ తీ యాం క ము

—০—



చతుర్థాంకము

★━━━★━━━★

మొదటిరంగము

విశ్వా—[కాగితములు చేతఁ బట్టుకొని ప్రవేశించి] సందియ మేమి!

> గీ. మూర్ఖభూపతి సేవయు, మూర్ఖరోగి
> వైద్యమును; మూర్ఖ భృత్యుని పాలనంబు;
> మూర్ఖ శిష్యుని చదివింపు, మూర్ఖ భార్య
> పొత్తు-పగవాని కేనియుఁ బొసఁగరాదు!

మా ప్రభువు మూర్ఖ ప్రభువు కాకపోయినను, మధుసేవా పిశాచ మావహించినది మొదలు - ఊసరవెల్లివలె - ఉదయ మొకరంగు, సాయంకాల మొకరంగులోకి దిగినాఁడు! ఆ పయిని, శనిగ్రహమువలె నీశర్మ యొకఁడు దాపురమై-మఱింత మాపివేయుచున్నాఁడు!

> చ. పడుచుతనంబు, స్వేచ్ఛయును, భాగ్యము, త్రాగుడు;దుష్టమైత్రియే
> ర్పడ నివి యొక్కటొక్కటియె బ్రహ్మను సైతముఁ బ్రక్కదారికి
> న్నడపి, వివేకముం గెడపి, నాశ మొనర్పఁగఁ జాలియుండ-ని
> య్యెడ నవి యన్నియుం గలిసె; నెంతకునేనియుఁ దేక మానునే!

[పరిక్రమించి] దివాణపు వ్యవహారములను దిలకించుటలేదు, జాగు సేయందగని కాగితములపైఁగూడ సంతకములు చేయుట లేదు-క్షణము మాటాడుటకు సమయ మిచ్చుటలేదు! ఆపైని పయికమునకు హద్దులేని చీట్లు - అడిగినవడ్డీల కూరిలో నప్పులు ఇంతకు వచ్చినతరువాత నింకఁ దరువాయి యేమిటి!

సీ. సమధికంబైన పుచ్చాయగ్రహార మీ
మార్గంబుననెకదా మాసిపోయె?
ఘనతరంబగు వినుగంటి సంస్థాన మీ
తీరుననే గదా తిరుగఁబడియె
కోమలమైన కొచ్చెర్లకోట ప్రభుత్వ మీ
విధముననే గదా శిథిలమయ్యె
రెపరెపలాడు మారెళ్ళ దివాణ మీ
చందంబుననె గదా సన్నగిల్లె

ప్రభువు దుర్వ్యసనంబుల పాలఁ బడిన
వర్తకుడు కాఫీహోటలు వంకఁ గనిన,
తరుణవిద్యార్థి నాటకస్థలిని బడినఁ
జిల్లచల్లఁగ ముప్పు వాటిల్లి తీఱు!

అందును, బ్రాహ్మణ సంస్థానముల కస్తమయకాలమొచ్చినది.

మ. వ్యభిచారంబు, దురోదరంబును సురాపానంబు సాగించి; జా
త్యభిమానంబు త్యజించి, యన్యమత వేషాచారములూని, పా
పభయమ్మూడ, సిరుల్ తొలంగ, ఋణముల్ పైఁ బూడఁగా బ్రాహ్మణ
ప్రభుల్ పుచ్చిన చెట్టులంబలె నశింపఁజొచ్చి రత్యంతముఱ్!

బ్రాహ్మణ సంస్థానములకే కాదు; బ్రాహ్మణ జాతికే శని
గాఁడు పంచ్రెండింటఁ బ్రవేశించినాఁడు!

సీ. చెప్పినట్టులు నడచిన కాలమున కర్త
వారి కుండయ్యెను బ్రాహ్మణుండు
నిన్నటిదనుక మన్నించిన దొరలకు
ప్రాణగొడ్డంబయ్యె బ్రాహ్మణుండు
ప్రేమతోఁ బూజ సల్పిన శూద్రజాతికి
పల్లేరు ముల్లయ్యె బ్రాహ్మణుండు
కొమిటిపీటనుండియు స్వాస్థ్యముగ నున్న యుద్యోగ
పదవికి పీడగయ్యె బ్రాహ్మణుండు

నేర్చి సకలకళలు నేర్పి లోకుల కవి
బ్రహ్మదేవుఁ డనఁగఁ బరఁగి నట్టి!
బ్రాహ్మణుండు నేఁడు బాపనోఁడయ్యెను!
కాలమహిమ కాక కతమిఁ కేమి!

అయినను, దీని కన్యుల ననవలసిన పని లేదు.

౨. ముద్దినుసులు పండి ముంగిళ్లు నిండించు
మళ్ళు మాన్యములు కవుళ్ళ కిచ్చి
తోటలుం దొడ్లు మస్తుగ శాకటులు పెట్టి
పెళ్లిన నిండ్లఁ బెండ్లిళ్ళొనర్చి
కొంపలుం గోడులుఁ దెంపుమై తెగనమ్మి
యేండ్ల కొలంది వ్యాజ్యములఁ జొచ్చి
పుస్తెలుం బూసలుఁ బుణికి కర్చులకిచ్చి
పుత్రులం బెర చదువులకుఁ బుచ్చి
సౌఖ్యముల కాకరములైన స్వస్థలములు
వీడి, పొరుగూళ్ళ బానిసవృత్తి నమరి
తమదు వ్రేల్పెట్టి తమకన్ను తామె పొడుచు
కొనుచునున్నారు బ్రాహ్మణ కులమువారు!

(కొంచెము నడచి) ఈ కాగితములపై సంతకములు చేయిం
చుట కిప్పుటఁ టైన సమయము అయ్యెనో లేదో! అడుగో
సిపాయి చిన్నయ్య బయటనే యున్నాడు. (పరిక్రమించి
చిన్నయ్యా! బాబుగారేమి చేయుచున్నారు? ఏ మంటివి
"బాబుగారును శర్మగారును కలిసి బయటికి కెక్కడికో
వెళ్ళినా"రనియా? ఇదివర కెన్నడుఁ జీకటి పడిన వెను
నిల్లు కదలు నాచారము లేదే! కొంపతీసి క్రొత్తనాటకమే దే
ప్రారంభము కాలేదుగద! సరే, కానిమ్ము సాహిణులవల్ల సంగ
తెలియకపోదుగదా! [అని నిష్క్రమించును]

—o—

రెండవ రంగము

ప్రదేశము—కస్తూరి గది.

ప్రవేశము:—రఘునాథరావుగారు, శర్మ, వెంకటేశము.

వెంక—అయ్యా, దయచెయ్యండి. యియిగో కుర్చీలు. [ప్రక్కకుం జూచి] అక్కయ్యా! అయ్యగారు దయచేశారు. ఆలశ్యం చేశా వంటే ఆగ్రహం వొస్తుందిసుమా! బాబూ! మా అక్కయ్యకు! మా సిగ్గండి. మా సంగతి మేంచెప్పకోకూడదు కానండి! మం చోరుకనక మనవిచేస్తున్నాను. ఆటకేం; పాటకేం; అందానికేం చందానికేం; సరసానికేం; సల్లాపానికేం; మా అక్కయ్యపాటి చెయ్యి మనజిల్లాలో లేదండి! కళాయిసేస్త్రం వంతాకంటో పాటం వండి. యెనభైనాలుగు రకాలూ యేకబిగిని నమపుతుందండీ. కోనసీమకు మేళం వెళ్ళాం వంటే కోతుల్లాగ చుట్టుకుంటారు! పేరూర్లో, మాఅక్కయ్య యీాల్ను పట్టి పెళ్ళిమూర్తాలు పెట్టించు కుంటారు. సాధారణంగా వోపాటివారికి సరేఅనేమనిషికాదండి. తుని జమీాందారుగారు కబురంపిస్తే త్తూ పొమ్మంది. విజేనగరం మహారాజుగారు పాట వినడానికొ స్తే, వీల్లేదు వెళ్ళమంది. అల్లాంటిది, తమరొస్తున్నారంటే, అంటుమామిడి పండులాగ తయారయింది. చిన్నవాణ్ణయినా నా మాట చిత్తగిస్తారని మనవి చేస్తున్నాను. సాన్నంచితే, విన్నవారు శబాసనే సాన్నంచాలి. కూటికి తగ్గా కూర - సరసుడికి తగ్గా సానీ సమకూడ్డం మాకష్టం. [మరల ప్రక్కకుజూచి] ఏమక్కయ్యా. రావేం? నువ్వు రాలేదని బావయ్యగారు నుంచునే వున్నారు

కస్తూ—[ముస్తాబుతో, తళుక్కున ప్రవేశించి] అయ్యా! దండములు

రఘు—[తనలో] ఓహో! యేమి సౌందర్యము.

ఉ. ఆ. కురులేమి! ముంగురుల నంగగు నా నొసలేమి! వీనులన్
చేరువం దాకొనం గొనలు తీరిన యా కనుదమ్ములేమి! వ్రా

సోకినఁ గందుచందమున శోభిలు నా నును చెక్కు లేమి! యౌ
రా! కనుదోయి నేఁడు గదరా! చరితార్థమునొందె నెంతయున్!
దీని లావణ్యము తిలకించుటకుఁగూడ శక్యము గాకున్నదే!

ఉ. కన్నులె చూతమన్నఁ దమకంబునఁ జెక్కుల వ్రాలుఁజూడ్కు! లం
దున్నను మేలె యన్కొనిన నుండక, ఫాలముమీద సోలు! నం
దున్నను జాలు నన్కొనిన నుండక, వాతెరవంకఁదూలు! నీ
యన్నులమిన్న! జూడ వశమా యిరుకన్నులవాని కొక్కటన్!

శర్మ—[తనలో] నిజముగా, దీనిగుమ్మములోఁగుక్కయైపుట్టిననుజాలును!

ఉ. ఎండయు లేరు సానులిదియేమి తపం బొనరించి పుట్టెనో!
కుందన మా శరీరమునకుం దిగదుడ్చున కేని మాఱునే!
చందురుఁ డా మొగంబునకుఁ జాకిరి సేయుటకైన నర్హుడే
పొందిన నిట్టిదానిఁ గద పొందవలెం దల యిచ్చి యేనియున్!

వెంక—[కస్తూరి వెనుక నిలచి, మెల్లగా] కొంచెం ముందు కెళ్ళ
వమ్మా! దీపం మొహంమీద కానేటట్టు తిరిగి నుంచో,
పయిట కాస్త పక్కకు జారనీ! కంగారు పడితే కార్యం లేదు.
చొరవ చుక్కా నన్నాడు! కూచున్న పాళాన్ని గుమ్మెం
పోవాలి! అబ్బా!- నే నాడదాన్నయి తేనా!-

కస్తూరి—[మెల్లగా] సరేకాని-నీవిఁక వెళ్ళి సాహేబు సంగతి చూడు.

వెంక—అదెంతపని కానీ బ్రాంది చుక్క నోటికి తగిలి పదిరోజు
లయింది. నాలుగుబుడ్లూ వొంచెయ్యక నావంతు నాకుంచు!
[అని నిష్క్రమించును]

శర్మ—వెంకటేశ మేమిటి వెనుకనుండి గొణుగుచున్నాడు?

కస్తూరి—మరేమియు లేదు-అయ్యగారట్లు నిలుచుండియే యున్నారు-
కూర్చుండుఁడనవే యని నన్నుఁ కూకలు వేసినాఁడు. వారికిఁ
దగిన కుర్చీ వేయలేకపోతిని గదా యని వాక్కు రాక నేను
జూచుచున్నాను. అయినను, గొండంత దేవరకుఁగొండంతపత్రి
తేఁగలవారుండరు గదా?-వారి చిత్తము, నా భాగ్యము.

శర్మ—మాబాబుగారి మత మెఱుఁగక నీవట్లు నీళ్ళునములుచున్నావు.
ఇంత నిగర్వచూడామణులు, ఇంత రసికాగ్రేసరులు లేరనుకో.
కస్తూ—ఆసంగతి యనుభవంమీదగాని బోధపడునదిగాదు.
రఘు—(తనలో) అచ్చా! అందముగా వేసినదిముక్క!(కూర్చుండును)
శర్మ—కాపిటల్! నీ డౌటిప్పుడైన నివారణమైనదా?
కస్తూ—ఒకసాక్ష్యము సాక్ష్యమా? ఇంకొకటియైన జూడవలెను.
శర్మ—అట్లయిన, నదికూడ కానిమ్ము.
కస్తూ—చిత్తము-చిటికెలో వచ్చెదను. (అని నిష్క్రమించును)
శర్మ—(ప్రక్కకుర్చీలో గూర్చుండి) ఏమి బాబూ-ఎట్లున్నది కస్తూరి?
రఘు—ఎట్లుండవలెనో యట్లున్నది!

గీ. పసిఁడిబొమ్మ చైతన్యము పడసినట్లు
మానికము ముద్దుగుమ్మగా మాఱినట్లు
మించు స్త్రీ రూపమును ధరియించినట్లు
నాదు కనులకుఁ దోఁచె నీనాతి సఖుఁడ!

శర్మ—ఈయింట నింకొక విశేషము-విటుల నమూంతముగా విఱుచు కొని తిను వేయినోళ్ళ వేశ్యమాతా పిశాచమొకటి లేదు!

గీ. అన్నమున వెంట్రుకయు; సున్నమందు తాయి;
పానకములోనఁ బుల్లయు, పాలఁ జీమ;
సానియింటను దల్లి మంచమున నల్లి-
సర్వసామాన్యముగఁ దటస్థంబు లగును!

రఘు—ఐననాలోటులేదు. వేంకటేశము వేయిమందివేశ్యమాతలపెట్టు
కస్తూ—(ప్రవేశించి, సోడాబుడ్లు తెచ్చి బల్లపైనుంచి, మరల వెళ్ళును)
రఘు—[వెఱుగుపాటుతో] సరి కాని - యీ సన్నాహమేమిటి! దీనికి
దివ్యదృష్టికూడఁ గలదా యేమిటి!
శర్మ—తక్కిన సానులకును దీనికినిగల తారతమ్యమిదుగో యిదియే.

ఆ. ఎదుటివారి చిత్తమెట్లో యట్టె మెఱుంగు
నచ్చెనేని ప్రాణ మిచ్చివేయు

పరువె కోరి నమ్మి పడియుండు నొక్కని
తోనె - దీనివంటి సాని కలదె!

రఘు—ఇంటియొద్దఁ బూర్తిగాఁ బుచ్చుకొనికూడ వచ్చితిమి కదా - ఇప్పుడు మనము చేయవలసిన దేమిటి?

శర్మ—గాజులచేతులతో నది యందించు గ్లాసులు గబగబ గైకొని - గడగడ నోటఁ బోసికొనుటయే. అన్యథా యొనర్చిన నామముండ చిన్నబుచ్చుకొనదా? అదిగాక - ఆర్నాల్డేమన్నాఁడు? -
*వెల్, ఐడోన్టు కేర్ యిఫ్ ఐ పార్టేక్
జస్టు ఫర్ మానర్సు అండ్ పొలైట్ నెస్ సేక్
అన్నాఁడు. ఆపాలసియే (Policy) మనకథార్టి (Authority)

కస్తూ—[పళ్ళెరములో భక్ష్యములును, గ్లాసులును దెచ్చి బల్లపై నుంచి యొక సోడాబుడ్డి కొట్టి రెండుగ్లాసులలోఁ బోసి, బ్రాందితో నా రెండుగ్లాసులు నింపి, యొకగ్లాసుతో రఘునాథరావుగారిని సమీపించి] చేతి కీయనా?-నోటి కీయనా?

శర్మ—కాపిటల్! ఆముక్కకు ముందాన్సర్ (Answer) చెప్పండి!

రఘు—మాకుఁ గావలసినది గానరసము కాని మధురసము కాదు.

కస్తూ—చిత్తము. కాని, కామశాస్త్రవిధ మదికాదు. మొదట మధు రసము-పిదప గాన రసము-పిమ్మట నధర రసము.

శర్మ—హియర్! హియర్! ఇప్పుడు చెప్పుడు సమాధానము.

రఘు—ఇఁక నిదిగో యిదే సమాధానము! [అనియందుకొని త్రాగును]

కస్తూ—[రెండవగ్లాసు నెత్తి] నాకుఁ గుడిచేతులు రెండు లేనందువ, మీకు వెనుక నీయవలసి వచ్చినది. [అని శర్మకిచ్చును]

శర్మ—నాకు ముందు వెనుకలతోఁ బనిలేదు. నాలుగు చుక్క లెక్కుడుగాఁ బడుట ప్రధానము. [అని త్రాగును]

కస్తూ—[చిన్న పళ్ళెరములోఁ గొన్ని భక్ష్యములం బట్టుకొని] తమ చేతులకు చము రంటు నేమో-నేను దినిపింతునా?

*Well I don't care if I partake just for manners and politeness sak

రఘు—ఏమిటవి?-సరిసరి తెలిసినది. మా చదువంతవఱకు రాలేదు,

కస్తూ—అబ్బే. అదేమిన్యాయము? దక్షిణలేని దానము శ్రుతిలేని గానము, నంజుడు లేని పానమునా?

రఘు—అదికాదు. నామాట విను. ఆకంపు నేను భరింపలేను!

కస్తూ—గసగసా మసాలాతో కమ్మగా వేఁగిన కైమాలడ్డూలుకంపా? మంచిది, మీమాట యటులుండనిండు. [శర్మతో] మీరో?

శర్మ—నామాట యడుగవలెనా? సర్వభక్షకుఁడను నేనును సవతి యన్నదమ్ములము [అని మెక్కుచు] హాయి! హాయి! ఫ్రెంచి ప్రెపరేషన్సు [French Preparations] వీనిమీఁద నిలాదూరు!

కస్తూ—[మరల గ్లాసునింపి] ఇదిగో-యీసారి నోటికిచ్చెద.

రఘు—ఇప్పుడేగా ద్వైనది? మరల నింతలో నేనా!

కస్తూ—అయ్యో నాయిల్లు బంగారము గాను! అధరపానమునకును మద్యపానమునకును హద్దేమిటి! [అని నోటి కీయఁబోవును]

రఘు—ఇటిమ్ము [అని యందుకొని, కొంచెము కొంచెము త్రాగును]

కస్తూ—[రెండవగ్లాసునింపి] ఇదిగో మీా గ్లాసు [అని శర్మ కిచ్చి రహస్యముగా] మీరు వెళ్ళి యామిద్దెగదిలోఁగూర్చుండుఁడు. మీకుఁగావలసినవన్నియు నచ్చట నుంచినాను. ఈయననిచ్చట జోకొట్టి, మీయొద్దకువచ్చెదను.

శర్మ—[బ్రాందినోటఁబోసికొని లేచి] ఇక్కడ నాకేమో యుక్కగా నున్నది. ఒకసారి పెరటిలోకేగి యొడలార్చుకుని వచ్చెద. [అని నిష్క్రమించును]

కస్తూ—[బ్రాందిసీసా యెత్తి] ఇదిగో యింక రవంత పోయనిండు.

రఘు—నో నో! యిక వలదు. ఇక్కడికే ఎక్కువైనది!

కస్తూ—నాలుగు చుక్కలు. నన్ను చంపుకొని తిన్నట్టే. నామనవి వినక తప్పదు! [అని బలవంతముగా గ్లాసునిండపోయును]

రఘు—[గడ గడ త్రాగివేసి, గ్లాసు క్రిందఁబాఱవేయును]

కస్తూ—మీకుఁగూడ నుక్కగా నున్నదేమో! విసరుదునా?

రఘు—[మైకముతో] విష్కర్ధునా అంటావా? విషిర్తే - వి-షి-ర్తే-
విష్కీ- మంచిదా-షాంపేను మంచిదా-అని-విశ్వనాథం నేనూ
తగువు పడ్డాం! తెల్సిందా? విష్కీ- మంచిదంటాడు విశ్వనాథం-
షాంపెయిను మంచి దంటాడు పెర్మ-నువ్వే మంటావు?

కస్తూ—[తనలో] అయ్యగారి కందుకొన్నది. ఈ యుండలు తినిపిం
చుట కిదే సమయము. [ఉండలుచేతఁగాని, చటాలున నొడిలో
గూర్చుండి] నామాట విన్నచో-మీమాటకుత్తరము చెప్పెద-

రఘు—ఓ! వింటా! పెళ్ళికొడుకు విన్నట్టు వింటా! పెయ్యి మీఁద
వెయ్యమంటే వేస్తా! (అట్లుచేసి) పెక్కిలి ముద్దు పెట్టుకో
మంటే పట్టుకుంటా! ఎదిగో-పెట్టుకున్నా! (అని యటు ముద్దు
పెట్టుకొని) ఈపారి చెప్పు.

కస్తూ—నేను గన్నులు మూసినచో, మీరు నోరు తెరువఁ గలరా?
ఏదీ చూతము—(అని యెడమచేత నతని కన్నులు మూయును)

రఘు—ఓ! ఒక్క దెబ్బని! తెఱవనా? ఇదిగో (అని నోరు తెఱచును)

కస్తూ—(కై మాయుండ నోటకుక్కి, నోరు మూసి పట్టుకొనును)

రఘు—తెలిపింది! తెలసింది! హాబ్బా! కంపు! కంపు! హాక్!

కస్తూ—నాతోడు-నన్ను చంపుకొని తిన్నట్టే! కసబిస నమిలితివా-
కమ్మని వాసన బయలుదేరును. (అనుచు నోటికి చేయియడ్డు
పెట్టును.)

రఘు—(కొంచెము నమలి) ఔనౌను-అనుకొన్నంత కంపు లేదు!

కస్తూ—ఈసారి చూడుఁడు! (అని యింకొకయుండ నోటవేయును)

రఘు—(ఇష్టముతో నమలుచు) నిజమే-నిజమే! ఈపారి గాఁడిముక్క-
కంటె కమ్మగావుంది! ఏదీ-యింకోటందుకో!

కస్తూ—అదిగో-అదీ అందము! (అని పెళ్లెరము చేతి ప్రక్కనుంచును)

రఘు—(ఉండలు మెక్కుచు) అన్నట్లు, నీవేమీ పుచ్చుకోలే దేమీ?

కస్తూ—నాకొక వ్రతమున్నది. ఎవరైనా గ్లాసునింపి యందింపవలెను.

ఘు— అయితే, నే నందిస్తా! (అని గ్లాసునింపి, నోటి కిచ్చును)

స్తూ —ముందు మీరు కొంచెము పుచ్చుకొని, శేషమునాకీయవలెను

రఘు——సెబాష్!-అది షోకు! [అని య్గ్లు చేయును]

కస్తూ——ఈసారివంతు నాది. [అని గ్లాసు నింపి, కొంచెము త్రాగి, అతనినోటి కీయఁబోయి] ఏమిటి యాలోచించుచున్నారు? ఎంగిలి యనియా?

గీ. బ్రాందీ సారాలకును, పానపాత్రములకు
బిత్తరుల మోవులకును, కాఫీ సోడా టీళ్ళ
చిప్పలకు, బూటకూళ్ళిండ్ల చెంబులకును-
నెంగిలియు; నెగ్గు నను న సెందేని గలవె!

రఘు——ఎవడన్నాడు ఉన్నాయని, ఎవడైనా ఉన్నాయంటే ఏమన్నావు పొమ్మందాం! ఆ! [అని నోరు తెఱచి, నోటఁబోయఁగా మ్రింగును]

కస్తూ——నాకిప్పుడు నచ్చినారు! ఇంతటినుండి యూశరీరం మీది!

రఘు——నీ శరీరం నాదైతే-నా శరీరం నీది! నా ప్రాణం నీది! నా యెస్టేటునీది! నా గుఱ్ఱాల్నీవి! నా కుక్కల్నీవి! -నా-వ-న్నీ-నీవి!

కస్తూ——మిగిలినవానిమాట కేమి కాని-మీ శరీరము నాదన్నారు గదా-మీ శరీరమునం దున్నవికూడ నావేనా?

రఘు——ఓ! సర్వ నీవేనీవే సర్వం-సర్వాంగకే నీకూ షాంసేను ఫస్టు!

కస్తూ——అట్లయిన, మీ వ్రేలి యుంగర మొకటినా వ్రేల నిడుకొననా?

రఘు——అన్ డౌటెడ్లీ! (Undoubtedly) ఇదుగో యిడి రవ్వ-ఇడి కెంపు-ఇది పచ్చ-ఇది నీళం. ఇందులో నీకిష్టమయినది తీసుకో!


కస్తూ——[చూచి] అన్నియు నా కన్నుల కందముగానే యున్నవి. ఇం దేది తీసికొనను!

రఘు——అయితే, అన్ని తీసుకో! [అని యన్నియుఁ దీసి యిచ్చును]

కస్తూ——[వ్రేళ్ళ నుంచుకొని] ఈసారి యీ యుంగరముల చేతితో నిచ్చునది పుచ్చుకొని చూడుఁడు! [అని గ్లాసు నింపి త్రాగించుచుండఁగా తెరఁపడును]

ఇది చతుర్థాంకము.

—o—



పంచమాంకము

★━━━━★━━━━★

మొదటిరంగము

ప్రదేశము:—రాజవీధి.

రంగఁడు—[మధుపాన మత్తతచేఁ దూలుచుఁ బాడుచు, ప్రవేశించి]
సుక్కా! నీ బొడ్డుపొక్కా! సురుకు సెయ్యవే!-రమ్మా-సుక్కా
కక్కా-ముక్కా,సికుముక్కా-కాల్చి పెడతానే-రమ్మా-సుక్కా!
ఇళుగు పొరుగు నవ్వనీ-యీడువాళ్ళు తిట్టనీ
పరుగు పరుగూ వొచ్చి నీదు-పాలబడతానే-రమ్మా-సుక్కా?
పిల్లా జెల్లా మాడనీ-పెళ్లాం దెబ్బ లాడనీ
కల్లుకిందా నీకిందా-కర్చు పెడతానే-రమ్మా సుక్కా!
ముక్కూ మూతి పగల్నీ-ముంగలిపళ్ళూ రాల్నీ
తొక్కలూడి పోయిందాకా-దొర్లుతానే-రమ్మా-సుక్కా!

[చటాలునఁ దిరిగిచూచి] ఎవడానవ్వేవాడు! నన్ను షూసి నవ్వినోడు నా మీదనుంచి బలాదూరు! ట్రాగినందుకు నవ్వారంటే-దవడపళ్ళు రాల్తాయి! కులాసా కోసం సుక్కేషూ-షోక్కోసం షోలెడూ-దర్జాకోసం తవ్వేషూ-ట్రాగితేమాట్టరం ట్రప్పేఁటి? ఎవడు త్రాగనోడు? నాతాత ట్రాగాడు-నాటండ్రీ ట్రాగాడు! నీ తాత ట్రాక్కపోతే నిలువునా కొరతెయ్యి తెల్లిందా? నీటండ్రి ట్రాక్కపోతే-నిడవోలుమడుగులో ఫూరెయ్యా! మళ్ళీ మాట్రాడావంటే మరామేకు! ఆగు! ఆపాట్నాగు! దగ్గిరి కొచ్చావంటే తన్తా! పాగదీసి టన్నానంటే-పాకిరేవులో యెల్లిపడాలి! అయితే, కాషుకో మరి! అప్పా! యిడుగోటన్ను!

(అని యెదుట నెవరో యున్నట్లు తన్నఁబోయి, పెలకిలఁబడి) కా లేదు–షిత్తు కాఁ లేదు! కావలిస్టే ఘూపు షూషుకో! కూకుంటే కుక్క–పిల్ల – లెగిస్టే లేడిపిల్ల – కాదన్నావోడు గాడ్దిపిల్ల ఇదిగో లేస్టున్నా–లేశా! (అని లేవబోయి మరలఁ గూలఁబడి) బలే! పల్టీ కొడ్తే యిలాకొట్టాలి! పైల్మాన్లోళ్ళంతా – నామీద నుంచి బలాదూరు! దీనిమీదింకో డ్రాంపడితే – దివిటీలాగెలగా నన్నమాటే! (అని యెట్లో లేచి)

ట్రియ్యాని మాఁవిడి పండ్రమా పండ్రమా–
తినబోతే డొరకాదు–ట్రీపూలు మెండ్రమా . ॥ట్రియ్యా॥

ట్రీపులు మెండ్రము – ట్రీ–పు–లు మెండ్రము! ఎందులో వుంది ట్రీపి? పెప్పమంటే–పేరుసారా పెజెంటు! మాఁవిడి పండ్రు ట్రీ పన్నావోడు–మాదిగాడి కొడుకు! ఇష్టఁవొచ్చినంత ట్రీపియాత కల్లులో వుంది! టాటికల్లు–టల్లి; యీటకల్లు–పెళ్ళాం! ఇహిహి హీ! ఇహిహిహిహీ! ఇహిహిహిహిహీ! ఈటకల్లు ట్రాగే– యిందురుడు – పెందురు డయ్యాడు! ఈటకల్లుట్రాగే–యిష్ట మిత్తురుడు–యీరబద్దురుడయ్యాడు! ఇహిహిహీ! ఇహిహిహిహీ!

ఇప్పు డెల్లి ట్రాగుటాను – యీట కల్లు,
తరవా తెల్లి ట్రాగుతాను – తాటి కల్లు;
పగ లెల్లి ట్రాగుటాను – పట్టసారా.
రాత్రి రెల్లి ట్రాగుటాను – రమ్ముసారా

(చరాలున బ్రక్కకుఁ జూచి) ఎవడా యెక్కిరించేవోడు! ఎక్కిరించినోడి గుండి మీద–యెగిరితన్నా! జైదులో కెళ్ళొచ్చా ననా – కళ్లుమిడకరిస్టున్నావు? కన్నఁ వేళ్లానా – జైదులోకి? ట్రాటడానికి డబ్బులివ్వకపోతే – ట్రలకాల పగిలే శెళ్ళాను! ఆర్నెళ్ళకూకుండి–హాయిగా తినొచ్చాను! మల్లి కొడ్తాను–మల్లీ దెల్తాను! షర్కారోడు జైల్లో సారాకూడా పోయిస్టే–షచ్చిం దాకా జైల్లోనే వుంటాను!

అపనా-తన్నా-మన్నా మారోరి బైరన్నా ॥అపనా॥
మారోరి బైరన్నా-మంచోడు బైరన్నా ॥అపనా॥
పింతపెట్టా పిగురుషూడు-పిన్నదాని పొగరు షూడు,
రాజమంద్రిడి యెల్లిషూడు-రమ్మ్రి పారా ట్రాగిషూడు॥అపనా॥

(ముందునకుఁ జూచి) ఎవడా వచ్చేవోడు!- పెర్మలా గున్నాడే!. ఆడే! ఆడే. బాబుగారి షోమ్మంతా యీడు తెగ దినేస్తున్నాడు! ఈపూట కర్షు-యీడిదగ్గిరలాగాలి. కాష్టేపు పెడ్డమనిపిలాగ కనబడతా! (శరీరము బిగఁబట్టినిలుచుండును.)

శర్మ—(ప్రవేశించి, జూచి, యులికిపాటుతో) ఇదిగో - యీ టెర్రిబిల్ ఫెలో (Terrible fellow) యెప్పుడో జైలునుండి దిగినాఁడే! మరల నూరిలో మరిడీదేవత ప్రవేశించిన దన్న మాటయే! ఈ రాస్కెల్ (Rascal) కంటఁ బడకుండ నీ ప్రక్క సందునఁ బడి పోదునా? (ఆలోచించి) కాదు కాదు- యిటువంటివాని కేమయిన చేపుచు, చేతిలో నుంచుకొనుటయే మంచిది. అవసరమైనచో - విశ్వాసరావు నొకసారి వీనిచే నుతికింపను వచ్చును (అని నడచును)

రంగ —దణ్ణాలండి బాబూ దణ్ణాలు! తవరి కోసఁవే షూస్తున్నా!

శర్మ—ఇదిగో, వచ్చినావా? యీమధ్య నీవు లేక యూ రంతయు జిన్నబోయినది!

రంగ—పిత్తంపిత్తం! రంగడిమంగతి మీారుకనిపెట్టారు! మీాపాడాలు పట్టుకుంటే పాపాలు పోటాయి (అని పాదములపైఁబడును)

శర్మ—పోయినవి. నీ పాపములన్నియు పోయినవి. లెమ్మ్రు.

రంగ—నే లేవను! ఈపూఁట కర్షు మీా రివ్వాలి. నే లేవాలి!

శర్మ—ఇంతేగద! ఈ పూటనే కాదు. ఇది మొదలు నీకు లేనప్పు డెల్ల యిచ్చెదను ఇఁక లేచి, నాతో రమ్మ్రు.

రంగ—(లేచి) వో-అల్లాగయితే. మీా అడ్డరుపెకారం నడుష్టా! మీారు తిట్టమన్నోణ్ణితిడ్తా. మీారు కొట్టమన్నోడ్ని కొడ్తా (అని వెంబడింపఁగా, ఇరువురు నిష్క్రమింతురు).

రెండవ రంగము

ప్రవేశము:—రఘునాధరావుగారి మేడమీఁది చావడి.

రఘు.—[ఒంటరిగాఁ గూరుచుండి] ఎంత దుర్దినసమో కాని, నేఁ డెచ్చటను బనులే ఘటిల్లినవి కావు! నాయనగారి నవరత్న మాలిక యుండబట్టి తాకట్టునకుఁ బంపి, ధైర్యముతోఁ గూర్చుం డుట కవకాశము చిక్కినది. శర్మ వెళ్ళి చాలసేపయినది. ఇంతసేపేమి చేయుచున్నాఁడు చెప్పుమా! ఒంటిపాటుకంటె నోపరాని దింకొకటి లేదుగదా!

గీ. చంద్రుని చుట్టు జుక్కలసరణి మిత్రు
లెవని చుట్టును నుండ్రతఁడే కృతార్థుఁ,
డెవఁడు మరుభూమియందలి యెండు మోడు
కరణి నొంటరి యగువాఁడె కష్టజీవి!

కాలక్షేపమునకుఁ గస్తూరినంటిది మఱి లేదు! సంవత్సరములు దానికడ క్షణములక్రిందఁ గడిచిపోవును.

చ. పలికిన పారిజాతములు పమ్మినయట్లగు; వాలుచూపులన్
జిలికిన క్రొమ్మెఱుంగులును జిమ్మినయట్లగు; నీటు వాటిలన్
గులికిన బూపుటమ్ములను గుమ్మినయట్లగు, డాయవచ్చినన్.
[వినుట నభినయించి అదుగో శర్మ వచ్చుచున్నాఁడు]
[అనిచూచి, యంతలోఁ జెల్లబోయి] అయ్యో దేవుఁడా! శర్మకాఁడు. విశ్వాసరావుగారు. ఈయన కొంటిగాఁ గంటఁబడ కుండ నిక్కడి కెన్నిదినముల నుండియో కాలము గడుపుకొని వచ్చినాను. ఈ పూఁట నికఁ బట్టుపడక తప్పదు. శ్రీహరీరా! అంతచనువుగల విశ్వాసరావుగారి కెంతభయపడవలసివచ్చినది!

సీ. బడి మాని తిరుగు తుండుడుకు విద్యార్థికి
తన యయ్యవారి దర్శనము వోలె

కన్నంబు వైచి పోనున్నటి దొంగకు
పోలీసువాని దాపురము వోలె
కుడువక ముడువక కూర్చెడు లోభికి
రాటించు గురువుల రాక వోలె
మిండతత్తైయె హద్దుమీరిన చెడిపెకు
నాథుని సన్నిధానంబు వోలె

తప్పుదారులు మరగి స్వతంత్రవృత్తి
మసలఁ గోరెడు వారికి మాన్యజనుల
సంగతి సమస్తవిధముల జంకుఁ, గొంకుఁ
గించయు, నసహ్యమును గలిగించుఁ గాదె!

విశ్వా—[ప్రవేశించి, తనలో] ఓహో! బాబుగా రొంటరిగానే యున్నారే! ఔరా మద్యవిష మీయన నెంతగామార్చివేసినది!

సీ. నిండు జాబిల్లిని నిరసించు నెమ్మోము
కడుగని, తోమని కంచ మయ్యె!
తమ్మిబూరేకుల తలఁ దన్ను కన్నులు
గరిసిపోయిన గాజుగరిటె లయ్యె
పసిఁడి యద్దంబుల భంగించు చెక్కులు
కుట్టు లూడిన చెప్పు టట్ట లయ్యె!
చిగురాకు డొప్పలఁ జిన్నబుచ్చెడు మోవి
తడియూరిపోయిన వడియ మయ్యె!

చూడ ముచ్చట గొలిపెడు సొబగుమేను
వాడిపోయిన లేజొన్నకాడ యయ్యె!
శివుని గళ మొక్కటియె నల్పు చేసినట్టి
కాలకూటంబు సురకన్న మేలు కాదె!

రఘు—రండు మామగారు! రండు! ఏమిటి విశేషములు?

విశ్వా—బాబు! ప్రత్యేకము చెప్పఁదగిన వేమియు లేవు. ముఖ్య విషయములుకొన్నిముచ్చటింపవలసివచ్చినాను[కూర్చుండును]

రఘు—ఆలాగుననా? అయ్యో నా కిప్పుడనవకాశము లేదు గదా! పదిమంది మిత్రులకే ప్రూఁట నోటులో బాలు. అతిశీఘ్రముగా నే నిప్పుడచ్చటికేగవలసి యున్నది. మనము రేపు మాటాడుకొనఁ గూడదా?

విశ్వా—బాబు! తమ బాలుకంటె నిది తక్కువ విషయము కాదు. ఈ యేటికిస్తీ యింతవరకుఁ జెల్లింపనందున... ఇరువది నాలుగు గంటలలోఁ జెల్లించి తీరవలెనని ఈబూఁట నోటీసు వచ్చినది.

రఘు—ఇంతవఱ కేల చెల్లింప లేదు?

విశ్వా—సొమ్ము లేక.

రఘు—అదేమి?. హాలుసాలు సిస్తులు వసూలు కాలేదా?

విశ్వా—వసూలైనవి. వడ్డీల క్రిందను బిల్లుల క్రిందను వ్యయమును నయినవి.

రఘు—వడ్డీలు నిలువ సేయక పోతిరా?

విశ్వా—వడ్డీలు నిలుపు చేసినచో నాయిదాలు గుజస్తుపడి, దండన షరతుల ననుసరించి దండుగ లిచ్చుకొనవలసి రాదా?

రఘు—అట్లయిన, నే బాపిరెడ్డి యొద్దనో బదులు తీసికొనుము.

విశ్వా—ఆ తాఖీదులాటయునైనది. ఎక్కడ నెట్టుని యేగాని పుట్టలేదు!

రఘు—ఇదివరకుఁ బుట్టకున్న, నీ యిరువది నాలుగు గంటలలోఁ బుట్టఁ గూడదా?

విశ్వా—పుట్టకున్న. నిరుటివలెఁ బుక్కిటి వరకును రాదా.

రఘు—అన్నట్టు నిరు డెట్లు చెల్లించితిమి?

విశ్వా—అయినమట్టున కొక గ్రామ మమ్మి చెల్లించితిమి.

రఘు—అట్లయిన, నీయేఁ డింకొక గ్రామ మమ్ముదము.

విశ్వా—(తనలో) హరహరా! ఆకారమేకాదు. బుద్ధికూడ బుగ్గియై పోయినది.

> గీ. మద్యరస మను కార్చిచ్చు మానవుఁ డను
> తరువునకు సోకినంతనే తత్తదవయ

వమ్ము లనియెడి కొమ్మలు నమ్మచేసి,
బుద్ది యను చేవతోఁగూడ బుగ్గిసేయు !

రఘు—ఏమి మామగారు! ఏగ్రామము విక్రయింతము ?

విశ్వా—బాబు! అందులకుఁ కూడ నిప్పుడవకాశము లేదు ఏగ్రామమున కాగ్రామము తనఖాలలోఁ దల మునిగి యున్నది!

రఘు—అట్లయిన, మన మిపు డాచరించవలసిన దేమిటి ?

విశ్వా—అదేనా కేమియు బాలుపోక మీకడకు వచ్చినాను.

రఘు—అట్లయిన, నేనీరాత్రి యాలోచించి రేపు సాధనము చెప్పెద. ఈపూఁట కింతటితో నన్ను విడిచిపెట్టుఁడు.

విశ్వా—మఱియొక ముఖ్యవిషయమునుగూర్చి మనవి చేయవలసి యున్నది. వారముదినములలో, బయికమీయనియెడలవ్యాజ్యే వేసెదనని వదరయ్య నోటీసిచ్చినాఁడు.

రఘు—ఇంకను నాతని కీయవలెనా? తీసికొన్న దెంత? తీర్చిన దెంత?

విశ్వా—తీసికొన్న దెంతయోకాని పత్రములో నున్నది పదునాఱు వేలు.ఇప్పటికిచ్చినదిరువదివేలు. ఈయవలసినదిరువదిరెండువేలు.

రఘు—ఇంతేగద! ఈరాత్రి నేను మాటాడెదలెండు. ఆకట్టయేమిటి?

విశ్వా—ఇవి యీాదినమున వచ్చిన బిల్లులు. ఇది కస్తూరి చీటి.

రఘు—కస్తూరి చీటి యేమని ?

విశ్వా—వెంటనే వందరూపాయలు పంపుమని !

రఘు—పంపినారా ?

విశ్వా—వందకానులైన లేనప్పుడు వందరూపాయలెట్లు పంపగలను ?

రఘు—ఏమీ? దివాణ మంత దీనదశలో నున్నదా ?

విశ్వా—బాబు! యేమి మనవి చేయను !

సీ. ఎంత వ్యయించిన నెప్పటి కప్పుడె
పెరిఁగెడు దరి లేని సిరులతోడ
ఏవేళ్లవచ్చి పోయెడు కవి పండిత
బంధు మిత్ర ప్రజా ప్రతతితోడ

స్వజనంబువలె సర్వసౌఖ్యంబులం బాలు
గాంచెడు విద్యార్థిగణముతోడ
ప్రాణంబులేని యర్పణసేయ సమకట్టి
కొలిచెడు సేవకకోటితోడ

డంబు మీాటిన తమ దివాణంబు నేఁడు
సర్వవిషయంబులందును సన్నగిల్లె!
అకట! మీారింక నైన సింహావలోక
నం బొనర్పనియెడల నాశంబె యొదవు!

రఘు—అట్లయిన, నంయులను నేఁ జేయవలసిన దేమో చెప్పరాదా?

విశ్వా—కస్తూరియింటఁ గాలు పెట్టకుండుట ప్రథమకర్తవ్యము.

రఘు—అయ్యయ్యో! పాప మదేమి చేసినది!

విశ్వా—అదేమి చేసినదని కాదు. అదేమి చేయలేదని సెలవిండు!

ఉ. నిలువునఁ గల్లలుం, గరము నీచపుటూహలు, మేటి యిచ్చకం
బులు బహుమాయలు న్వివిధమోసములుం దమ సొమ్ముగా విటా
వళులను దోచు వేశ్య తల వాకిటఁ గాలిడి, గుల్ల కానివాఁ
డిల నొకఁడేని, యచ్చునకునేని నిజంబుగఁ గానిపించునే?

రఘు—మామగారు! అందఱ నా మానికనే గొలుచుట న్యాయమా?
కస్తూరి నెల్ల వేశ్యలతోఁ గలిపి లెక్క పెట్టవలసినది కాదు.

గీ. తలఁప, విశ్వాస మున్నది దాని సొమ్ము
దయయు, సత్యంబు లనునవి దానిహక్కు
లట్టి సద్గుణఖని వెలయాండ్రయందె
కాదు-కులకాంతలందును గానఁబడదు!

విశ్వా—బాబు! మీాకే కాదు ప్రతి విటునకు నిదే వెఱ్ఱి! కాని,

కం. తెల్లని కాకియు, ముదుసుల
నొల్లని శునకంబుఁ, దీపు లొడెడు వేముఁ
జల్లని నిప్పుం గలిగిన
సల్లలితగుణాఢ్య యైన సానియుఁ గలుగున్ !

రఘు—అవునా? అట్లన్నారు గనుక నా ప్రతిజ్ఞ వినుడు.

ఆ. ఎవ్వ రేని, యెన్నఁ డేనియు గస్తూరి
యెడల నించుకంత యెగ్గు నాకుఁ
జూపఁ గలిగి రేని సూనృతంబుగ నా క్షు
ణంబ దాని వీడనాడువాడ!

విశ్వా—[వినుట నభినయించి] బాబు! ఎవరో వచ్చుచున్నారు. ప్రస్తుతము నాకు సెలవు! దయచేసి తమ ప్రతిజ్ఞను మాత్రము పరాకు పడకుడు! [అని లేచి, యావలకుఁ వచ్చి ప్రవేశించు చున్న శర్మనుజూచి తనలో] నాయనా. నీవేనా, నీవుదాపరిం చిన తరువాత నే మా ప్రభువున కింత నీచదశ పట్టినది.

ఉ. బంగినపల్లి మామిడి బాడిమెయి న్విషముష్టి జేయు నీ
తిం గుణవంతు, మత్ప్రభు, సుదీర్ఘ మనస్కు, ప్రియావచస్కు, ని
బ్బంగి నితాంత హేయమధుపానపరాయణుగా నొనర్చి పా
రాంగనపంచకుం దిగిచి తౌర! క్రమంబుగఁ బాపచిత్తుఁడా!

కనుక నే ఖలమైత్రి కూడ దన్నారు. సందియమేమిా?

ఉ. ఆడగవచ్చుఁ బన్నగచయింబులతో భయ ముజ్జగించి; ము
ద్దాడగవచ్చుఁ జిచ్చును సయంబుగ దోసిట సంగ్రహించి; వె
న్నాడగవచ్చు వ్యాఘ్రనివహంబులఁ బెంపు వహించి, యెన్నఁడుం
గూడగరాదు దుర్జనులఁ గూడిన ముప్పఘటిల్లి తీరెడున్!

[నిష్క్రమించును]

శర్మ—[ప్రవేశించి] అర రే! బాబుగారితో మాటాడుటకు కీ బ్లడీ ఫూలున కవకాశముండి పోయినదిగదా! ఎప్పు డేమి చెప్పి నాపై సేవగింపు కలిగించునో యని యెల్లప్పు డాయన నంటుఁ గాగియే యుందును. . ఈపూఁటనే నాపనిమిాద వెళ్ళుటచే ఈ డాంకీ (Donkey) కవకాశము దొరికినది! అయిన నదేమి చిత్రమో కాని, యీతనికడ నాయన యీశ్వరవేరు సోకిన పామువలె నగును! మగవానికి మగవాఁడు జడియుటకంటే మతిమాలిన మేమున్నది! ఈవిషయమ్మున నాకు నేనేసాటి.

చ. జడియగలేదు చిన్నపుడు స్వాంతమునం బశిరోజ్ఞ కెన్నఁడుం
జడియగ లేదు తండ్రికిని సాఁకిన తల్లికి గూడ లేశముం
జడియగ లేదు పెద్దలకు ఛాందసశిష్యూర్తులకిట్లు, యిప్పుడో
జడియను బ్రహ్మకేనియు నిజంబుగ నాతని యుబ్బకేనియున్.

ఈతని వుద్వాసను చెప్పింపకున్నచో నాకిచట సేమను లేదు, అందులకై యనేకాలోచనలు సేయుచున్నాను. కాని మ్మ, చూతము (ముందునకు నడచును)

రఘు—ఇదిగో యిప్పటికా వచ్చితివి? నీవు లేక విశ్వాసరావుగారి చేతిలో నిమ్మకాయవలెఁ జిక్కువడి నలసి వచ్చినది!

శర్మ—ఆలాగునా! అట్లయిన నేదో విశేష మున్న దన్నమాట!

రఘు—కడమ విశేషముల కేమి గాని కస్తూరినిగూర్చి మా యిను పురకును గావలసినంత గ్రంథము నడచినది.

శర్మ—ఏ మని?

రఘు—కస్తూరికూడ కడమ వేశ్యలవంటిదే యని యాయన వాదము

శర్మ—అంత స్పూలా మీా ఆల్ రౌండు మానేజరుగారు! అందులకు మీారే మన్నారు?

రఘు—కస్తూరియెడ కాసింత లోప మెవ్వరైన జూపఁ గలిగినచో తత్క్షణమె విడిచిపెట్టెదనని డంకా కొట్టినట్లు చెప్పినాను.

శర్మ—కాపిటల్! ఆ మాటతో ఆయన మాడిపోయి యుండవలెను!

రఘు—అదేమో నాకుఁ దెలియదు. కాని, అంతలో నీవు వచ్చినం దున, ఆమాట పరాకుపడ వలదని నన్ను హెచ్చరించి లేచి చక్కఁబోయినాడు.

శర్మ—(తనలో) అట్లయిన, నతఁ డేదో వంక చూపుటకు యత్నింపక మానఁడు. కాబట్టి, కస్తూరియు నేనును గాసింత కన్ను తెఱచి కొనియుండుట మంచిది.

రఘు—అన్నట్టు నీవు వెళ్ళిన పని యే మయినది?

—హారముమీఁద మీ సెలవు ప్రకార మైదువందలును దీసికొన్నాను. తోఁచిన సామగ్రికొని తోఁటలోని కంపినాను. ఇదిగో యీనోటు మిగిలినది (అని యొక నోటు తీసి యిచ్చెను.)

—(నోటు విప్పి చూచి) ఏమి- నూఱు రూపాయలవఱకును మిగిలినవిగా! ఈ చిత్రము చూచితివా?- యీనోటు నెంబరు ముప్పదిమూఁడు వేల మూఁడువందల ముప్పదిమూఁడు ! అన్నియు మూఁ డంకెలే!

—ఆలాగుననా! నే నా సంగతి గమనింపనే లేదు!

—(నోటు బల్లపై నుంచి) అన్నట్టు కొన్న వేమేమిటో విన లేదు.

—(జేబులోని జాబితా తీసి) ఇవిగో యివి : టెన్ విస్కీలు- ఫైవ్ షాంపెయినులు- సిక్సు షెర్రీలు- ఫోరు హాక్కులు, సెవెన్ క్లారెట్లు, ట్వెల్వ్ పోర్టులు, ఫోర్ డాగర్సు, త్రీ ఎక్షాలు, ఫార్టీ సోడాలు-ఫార్టీలైమ్జ్యూసులు, ఫిఫ్టీన్ కోడిపెట్టలు. ఫైవ్ సేర్సు లేడిమాంసము, ఫైవ్ సేర్సు మేకమాంసము. ట్వంటీ పెయిర్సు మేకకాళ్ళు, త్రీ సేర్సు పొటేలుమాంసము, హండ్రెడ్డుకోడిగుడ్లు రెండువీసెల రొయ్యపప్పు. ఆఱు చిన్నడబ్బాల యావునేయి, బింౘెడు పాలు, రెండు టీ డబ్బాలు, రెండు కాఫీ డబ్బాలు, రెండు కోకో డబ్బాలు, సిక్స్టీ సిజరుసిగరెట్లపెట్టెలు, నాలుగు చీట్లపేకలు, పై సంబారములతో పదిసేర్ల పలావు బియ్యము.

—సరి కాని, నంజుడు లేమిటి?

—కోడిమాంసము పలావు, లేడిమాంసము కురమా, మేకమాంసముపకోడీ, మేకకాళ్ళసూప్, పొటేలుమాంసముకైమా లడ్లు, కోడిగుడ్ల యట్లు, రొయ్యపప్పు వేపుడు.

—ఆఁగు! ఆఁగు! ఆయన మరల యెందులకో వచ్చుచున్నారు.

—(చర చర ప్రవేశించి) బాబుగారి పంతమే నెగ్గినది! అమ్మాత్ర యిగా పూఁట నైదుగంటల రైలులో వచ్చుచున్నారు. ఇదిగో టెల్లిగ్రాం! (అని తంతివార్త ఇచ్చెను.)

రఘు—[తదేక దృష్టితో తంతివార్త నవలోకించును]

విశ్వా—[రఘునాధరావు ముఖలక్షణములను జూచుచునిలుచుండును]

శర్మ—[తనలో] ఎస్! యీ సమయమున నా నోటు సంగ్రహించి, యీతనిపై నసుమానము కలిగించి యీపూటనె తిలోదకము లిప్పించితినా, యిక నీతనింగూర్చి భయపడవలసిన పనియుండదు. [మెల్లగానోటు సంగ్రహించి, లోపలిజేబులో నిడికొనును]

రఘు—సరే, యెవరు రానున్నను నాకు నా యెంగేజుమెంటు [Engagement] తప్పను. గైలుకడకు మీరు వెళ్ళి తీసికొనిరండు.

విశ్వా—చిత్తము [అని నిష్క్రమించును]

శర్మ—బాబు! యెవరా వచ్చువారు!

రఘు—ఇంకెవరు, మా యింటావిడగారు! కార్యమైనె మూడేండ్లయినది. కాపురమునకు బంపుడని నే నడుగలేను; నే నడుగలేదని వారు పంపలేరు! చివర కాబిడకే శివమెత్తినది కాబోలు, తనంతట బానే దయచేయుచున్నది!

శర్మ—అన్నా! యీమాటవిన్న, కస్తూరి కడుపు పగిలి చచ్చునేమో గదా!

రఘు—అదేమి!

శర్మ—ఆముండకు మీపైగల యనురాగమట్టిది. పది నిమిషములు మీరగపడకున్న బ్రతుకగలదా!

రఘు—వెఱ్ఱివాడా! కస్తూరిని విడిచి నేనుమాత్రము గడియ తడయగలనా! ఈపూట నిప్పటి కిరువదిసారులు జ్ఞప్తికి వచ్చినది. అన్నట్టు మఱచితిని. సొమ్ముకొఱకు విశ్వాసరావుగారికి కమ్మ వ్రాసినది, పైకములేక యాయన పంపలేదు. ఇంతలో నీనోటు కొనిపోయి దాని కిచ్చిరమ్ము (అని బల్లమీద వెదకుచు) ఏదీ చెప్పుమా, యిందాకటి నోటు?

శర్మ—బల్లమీదనేగా బడవేసినారు? (అని తానును వెదకును)

రఘు—(మీదను, క్రిందను జూచి) ఏదీ, యెక్కడను లేదే!

శర్మ—ఎక్కడను లేకేమి? అంటుకొన్నవారియొద్ద హాయిగానుండును.
రఘు—విశ్వాసరావుగారుతప్ప వేరెవ్వరును రారే?
శర్మ—విశ్వాసరావుగారికి సొమ్మన్న విషమనియా మీయూహ?
రఘు—శివశివా! యెంత చిన్నమాటాడితివి?

గీ. ధర్మదేవత ధర్మము తప్పవచ్చు
[గ్రహము లాత్మీయగతులను గడవవచ్చు
వీస మంతయుఁగూడ విశ్వాసరావు
నీతిఁ దప్పఁడు సలుపఁడు నీచపుఁబని.

శర్మ—కావచ్చునుగాని - పైస్థితినిబట్టి లోపలిస్థితి నెఱుఁగుట కష్టము!


గీ. కడలి బాడబమును, మంచు గడ్డ వేఁడి,
తాతి బోటియయు, నల చేవ్రమాని బోలు,
పంటి విసమును, మఱి మేడిపండు పురుగుఁ
దెలిసికొన శక్యమగునె పైస్థితిని బట్టి

రఘు—నీ వెన్ని చెప్పిన నీ విషయమునందు నీతో నే నేకీభవింపఁ జాలను ఆనోటు నెంబరు మనకెన్నఁటికిని మరపునకువచ్చునది కాదు గదా?-ఎప్పుడో, యెచ్చటనో! యెట్లో, దాని కదియే బయటపడి-నిశ్చయముగా నీయభిప్రాయమునదేమార్పఁగలదు.

శర్మ—[తనలో] ఇఁక లాభము లేదు! ఈ స్కీము [Scheme] ఫెలయినట్లే! ఆల్ రైట్ [Alright] ; కానిమ్ము! [పయికి] బాబు! మీ యభిప్రాయమునె మార్చునో, నా యభిప్రాయమునె మార్చునో మాత్రము చూడవలసియున్నది. అదిగో! నాలుగు అయిదు నిమిషములలో మీరు డ్రెస్సు వేసికొనవలెను. నేను వెళ్ళి కారు గడపవద్దకు రప్పించెదను.

[ఇద్దరు లేచుచుండఁగా దెరపడును.]

ఇది పంచమాంకము.



షష్ఠాంకము

★——★——★

ప్రదేశము: రఘునాథరావుగారి మేడమీఁది పడకగది.

నిర్మల—(సర్వాలంకార శోభితయై గది గుమ్మములో నిలుచుండి) ప్రాణేశ్వరుని మొగముచూచి పదిప్రొద్దులు తక్కువగా మూఁడేండ్లయినది! తల్లి లేకపోవుటచేతను, తండ్రిగారు తలతిక్కవారగుటచేతను! భర్త పంతగొండియగుటచేతను గాకున్న నింతకాలము కన్నవారి యింట నుండవలసి నదా నా! తమయాజ్ఞ నతిక్రమించి వచ్చినందులకై తండ్రిగారిఁక నాముఖము చూడరు! కాని, నే నొనర్చినది నా కర్తవ్యమె కాని మఱియొకటి కాదు.

వ. కనకముఁ గోడ నున్నపుడె కాంతి లనన్మణికిన్; మహీజముం
బెనఁగొనినప్పుడే లతకుఁ బెంపును, నింపును, సొంపు, వీచియుం
దనరియునప్పుడే యనుపతంతులకు న్మధురస్వనంబు: స్త్రీ
జనమునకు న్నిజేశ్వరుని సన్నిధి నున్నపుడే సుఖోన్నతుల్.

జీవితేశ్వరుఁడు నా రాకకుఁ జిరాకు పడునో-సంతోషపడునో తెలియకున్నది! ఇంతవరకాయన యింటికి రాకుండటంబట్టి నాహృదయము పలుసందియముల పాలగుచున్నది! (ఉలికిపడి) అమ్మయ్యో! అవిగో మేడమెట్లు చప్పుడగుచున్నవి? ఆయనయే యైయుందురు ॥ (గదిలోని కేగును)

—(తూలుచుఁ బ్రవేశించి) మేడకు మెట్లు పెట్టినవాణ్ణి మొత్తగా ట్టన్నినా పాపంలేదు! ఎందుకిన్ని మెట్లు-ఏడవనా, మొట్టుకోనా! ఏకమెట్టయితే ఎగిరి పక్కా బొయ్యోవాణ్ణి!

డీ మోస్టు డర్టీ కింగ్ - వాకింగ్
డీ మోస్టు నాస్టీకింగ్ - టాకింగ్
డి మోస్టు లక్కీ కింగ్ - స్మోకింగ్
డీ మోస్టు ప్లక్కీ కింగ్ - డ్రింకింగ్

వహ్వా! వహ్వా! కస్తూరి యీపట్నంవింటే, కాగిలించుకోక పోయిండా! ఏదీ-మా వైఫ్ (Wife) గా రెక్కడున్నట్టు! అయ్యగారి-ఆగష్టులో వృంట్రారు అమ్మవారి దరిశెనం చేసినట్టు ఆవిడ దరిశెనం చేస్తాం! (గదిగుమ్మము చేరి) హల్లో-మై డియర్ యంప్రెస్! (Hallo my dear Empress) హౌ ఆర్యూ (How are you) షుకంగా వచ్చినట్టా? (గదిలోఁ బ్రవేశించి భయముచే గవాక్షముకడకుఁబోయి బల్లనానుకొని నిలుచున్న భార్యను ఎగాదిగఁ జూచి) ఎక్సలెంటు (Excellent) యేం గ్రాం డుగా (Grand) తయారయ్యావు! మూడేండ్లకు మూడడుగులు పెరిగావే! ఈబ్యూటీ (Beauty) అంటూపొంటఁవేనా యెరువా? పొంటఁ వైతే-షోగ్గానే వుంటావ్! నీమీాద పద్దెం పెప్పనా?

నీదు ఫేస్ రౌండ్ మూన్ - నీదు నోస్ గోల్డు స్పూన్
నీదు టీత్ పెరల్ లైన్ - నీదు లిప్ ఫ్రెంచి వైన్.

హ్వా! హ్వా! హ్వా! హ్వా! (అనియాడి కుర్చీలోఁ గూలబడును)

నిర్మ—(తనలో) ఓయి దేవుఁడా! ఏమిఘోరమిది? ఈ వాలకమేమి- యీ వాగ్ధోరణి యేమి! ఈయనకు పిచ్చిపట్టినదా - పిశాచము పట్టినదా? లేక నేను స్వప్నావస్థలో నున్నానా-సన్నిపాతా వస్థలో నున్నానా?

సీ. తళుకు నిగ్గులఁ దళదళలాడు నెమ్మొగ
మెట్లు లీగతి మాడురొట్టెయయ్యె!
పరమదయారసభరితంబు లగు కన్ను
లెట్టు లీగతి నగ్గితుట్టలయ్యె!

The most dirty king-Walking-The most nasty king-Talking
The most lucky king-Smoking-The most plucky king-Drinking.

భారతీపతి కాటపట్టగు నాలుక
వెట్టు లీగతి తాటిపట్టె యయ్యె!
దిరిసెనపూవుమాదిరి నొప్పు సొబగు మే
నెట్టు లీగతి వంటకట్టె యయ్యె!
కరము మితభాషి యని పేరు గన్న సుకృతి
యెట్టు లిటు వస్త్రతాగిన పిట్ట యయ్యె!
ఆయనే యీయనా?- లేక యాయ నొకరు
నీయ నొకరున! దైవమా యెఱుంగ జెప్పుమ!

రఘు—ఏఁవి టాలోపిష్టున్నావు? పద్యానికి బహుమటీ యేఁ వివ్వ నవా? ఒక్క ముద్దు! ఆ ముద్దు మూడుకోట్లు పెయ్యాలి! కస్తూరి ముద్దుకన్న కమ్మగా వుండాలి(లేచి సమీపింపబోవును)

నిర్మ—(అసహ్యముతోఁ దనలో) రామ రామా! యీ దుర్వాసన యేమిఁటి! ముక్కు ముఱిగి-తల పగిలిపోవుచున్నదే! ఈ కిటికి తెఱచినఁగాని-యిచ్చట నిలుచుట కష్టము(అని యటుతిరుగును)

రఘు—ఛీ! ఛీ! పిగ్గు పడుతున్నావా? అప్పునప్పును. పెగ్గు తగిలితే గాని- పిగ్గుపోదు! షేర్మోఁ వన్నాడు. స్పిరిట్టు తగిలైగాని- స్పిరిట్టు పుట్టదన్నాడు. దటిజ్ ట్రూ! (That is true) పెగ్గు టగలాలి-నీపిగ్గు పీఁవడాలి! ఇదుగో-పెగ్గు నాదగ్గరే వుంది. (అనుచు జేబులోని సీసా తీసి) వహ్వా! వహ్వా! యేఁవి స్వరూ పం! ఏఁవి ప్యారమ్యం! ఏఁవి సామర్థ్యం. అమృతమూ యిడీ అక్క పెళ్ళిళ్లు! ఆ యమృత్తం త్రాగి-అదిటి(అదితి)కొడుకులు దేవతలయ్యారు; ఈయమృత్తం త్రాగి-భరతమాత కొడుకులు- పరంగి దొర్లవుతున్నారు. ముందునేను కాస్తపుచ్చుకుంటానట- టర్వాట నీకు త్రాగినం తిష్టానట. (సీసాయెత్తి త్రాగబోయి డామిట్! పడదేం! హల్లో! వాట్యే ఫూలైయామ్! (Hallo what a fool Iam) కార్కు నాట్ రిమూవ్డు (Cork not removed) పరి-మాకార్కు స్క్రూ (Cark screw) గా లెక్క

డున్నాడు? (అని జేబులోని తాళముచెవుల గుత్తి తీసి అందలి మరతీగతో కార్కును దొలిగించి, త్రాగును)

నిర్మ—(కిచ్చుపాటుతోఁ దనలో) అమ్మయో! యిదా సంగతి సరే యిక నేమి! మా యింటియెదుటి మలయవతికి పట్టిన గతియే నాకునుబట్టినది! దానినోట దానిపెనిమిటి చర్యలువిన నప్పుడు అంతఘోర ముండునా యనుకొనెడి దానను. సర్వేశ్వరుఁడు నా సందేహము తీర్చుటకుఁ గాఁబోలు నాదురవస్థనా కే యనుగ్రహించినాఁడు! ఔరా కాలమహిమ!

ఉ. పుట్టిన భూమియా ఋషులు పుట్టిన పావన భూమి; వంశమా—
పట్టు బుధాను మోద నిరవద్య చరిత్రము-తల్లిదండ్రులా—
నెట్టన ధర్మదేవతకు నెయ్యపుఁ జుట్టము; లక్కటక్కటా!
యిట్టినికృష్ట దుర్వ్యసన మీాయన కేగతి నబ్బెనో గదా!

రఘు—(మఱికొంచెము మత్తతతో) ఇదుగో—ఇడీ నీవంటు! ఇది పుచ్చుకున – అరుణాపెలంలాగు ఆ—డా—లి. పాపాపెలంలాగు పా—డా—లి; మంజువాణిలాగు మా—ట్లా—డా—లి, పౌన్నాత్మీలాగు పో—ట్లా—డా—లి; సరహరిలాగు-నవ్వాలి, తులనాగల్లాగు-యేడ వాలి; కనికిలాగు-గ్లాసు లందించాలి, కస్తూరిలాగు-కై మావ్రుం డలు టినిపించాలి! తెలిసిందా! హుఁ!

నిర్మ—అమ్మయ్యో! అంతటితోఁ దీఱలేదు!—పట్టవలసిన లక్షణము లన్నియుఁ బట్టినవి! అయిన నందుల కాశ్చర్యమే మున్నది!

ఆ. జ్వరము వెంటఁ జలియుఁ జలివెంటఁ దాపము
దానివెంట శోష దాపరిల్లు;
కడగి యవ్విధంబు గానె దుర్వ్యసనంబు
లొకటి-దానివెంట నొకటి యొదవు!

రఘు—పట్టు- పదిలంగా నేను నోట్లో పోస్తాను-పానకాలరాయుడు లాగు నువ్వు డిగమింగు! (అని సీసా నోటికందింపఁ బోయి, నిర్మల తప్పించుకొనఁగా) ఏఁవిటా పెంకితనం. బుగ్గలు చిదిపి, బూర్లొండి పెడతా షూడు! (అని గిల్లబోయి, గోడపై బడును.)

నిర్మల—(గద్గదస్వరముతో) మహానుభావా! నేనిప్పుడు మతిలేనిస్థితియం
నున్నాను. దయయుంచి నన్నిప్పుడు తాఁకఁబోకుఁడు!

రఘు—ఎందుకు పోయిందీ మతి, ఎందు కంటా!

నిర్మ—ఎందుల కేమిటి!- పాలకడలికంటెఁ బరిశుద్ధమగు వంశము
నందు ప్రభవించిన మీరిట్లు మధుసేవా పరాయణు లగు
నప్పుడు మతి యన్న మాట యేల-ప్రాణమే పోఁగలదు!

రఘు—నాన్సెన్సు! (Nonsense) మధుసేవ ప్రపన్నవాఁడు మనిషే
కాఁడు! ఎవఁడు త్రాగనివాఁడు! ఎవఁడంటావా! చెప్పవేం. ఎవఁడంటావా!

*సం డ్రింక్ హ్వెన్ ఫ్రెండ్సు స్టెప ఇన్
సం డ్రింక్ హ్వెన్ ఫ్రెండ్సు స్టెప్ ఔట్
సం డ్రింక్ బికాజ్ దే,ర్ థిన్
సం డ్రింక్ బికాజ్ దే,ర్ థిన్
సం డ్రింక్ బికాజ్ దే,ర్ స్టౌట్
సం డ్రింక్ బికాజ్ టీజ్ వెట్
సం డ్రింక్ బికాజ్ టీజ్ డ్రై.

ఇది దొరల సంగతి-ఇక మనసంగతి చెప్పనా!

* గీ. కొంద ఱాయాసము శమింపఁ గొందఱెల్ల
బాధలు భరింపఁ, గొందఱు బలముఁ బెంపఁ
గొంద ఱుల్లాస ముదయింపఁ గొంద ఱెదుటి
వారిఁ దనియింప-మద్యసేవన మొనర్తు!

తెలిసిందా? - కనుకా - కాబట్టీ- నీ హెల్తు (Health) కోసం
నేను త్రాగుటాను-నా హెల్తుకోసం నువ్వు త్రాగు! ఎల్లాగ త్రా
గడఁవంటావా?-యిల్లాగా! (అని సీసాలోనిది పూర్తిగా త్రాగి
సుడి తిరుగుచు) సా-రీ-గా-మా-పా-డా-నీ-సా-నీ-సా-సా-సా
స్రా-స్రా-టా-డా-డీ-డూ-డా!డా! అని నేలఁగూలును).

Smoke drink when frieds stepin-Some drink when friends step out
Some drink because they are thin-Some drink because theyre st
Some drink because tis wet-Some dr.n k because tis dry.

*ఈపద్యము ప్రదర్శనసమయమున సమయోచితముగాఁ జదువవలెను

నిర్మ—(తత్తరపాటుతో) అయ్యో! అయ్యో! అదేమిటి - అట్లు పడిపోయినావు! ఎవరిప్పుడు దిక్కు! ఈ నిశీథసమయమున నెవ్వరిని పిలుతును! నేను పట్టి లేవనెత్తి పర్యంకముపైఁ బరుండఁబెట్టఁ గలనా! కానిమ్ము - ప్రయత్నించి చూచెదను—(అని సమీపించి అంతలో వెనుకకు తగ్గి) ఇస్సీ! యీ చెమటకంపు నన్నుఁ జెంతకుఁ జేరనీయకున్నదే! ఇందులకేమిటి సాధనము!— సాహసమే సాధనము! (ముక్కుమూసికొని సమీపించి, యెత్తబోయి, యెత్తలేక విడిచిపెట్టి) అయ్యో దేవుడా! యెత్తలేకపోయితినిగదా! అంతటి యాగర్భశ్రీమంతు లిట్లు - వడగొట్టిన బాటసారివలె, వాన మొత్తిన వెలబొమ్మవలె; దరిఁ బట్టిన నావవలె, దారము తెగిన గాలిపటమువలె; వెలకిలఁబడ్డ తాఁబేటివలె, వేళ్ళు తెగిన వృక్షమువలె - తెలివితప్పి, తేకువచెడి, పాటవ మెడలి, ప్రాభవము సడలి; బిగువు తరిగి, బింకము తొలఁగి - కళ మాసిన మొగముతో కంపమైన తలకట్టుతో, గుంటలు పడిన కన్నులతో, కుగ్గిన చెక్కులతో; కమలిన పెదవులతో గారకట్టిన పలువరుసతో; వాడిన మేనితో, పసియాడిసయవయవములతో; ముడిగిన యూపిరితో, ముత్తైన్నలైన యుడుపులతో - ప్రజ్ఞ తప్పి పడియుండుటకంటె ప్రారబ్ధదోషాపత్తి యింకేమున్నది! ఇటువంటి సమయములలో మలయవతి యేమి చేసెడిదో! అట్టి మలయవతులు, ఇట్టినిర్మలలు- లోకమున నెందఱున్నారో! తప్పతాగి తారుమారై; వికృతరూపముతో, వింత వాలకముతో, దుర్వాసనతో, దుర్భాషలతో, తూలుచు, తుళ్ళుచు, వదరుచు, వాపోవుచు - నిండ్లకు వచ్చు భర్తలవల్ల నెందఱెందఱెంతెంతలేసిబాధలు పడుచున్నవారో! అన్నియు నెఱిఁగిన అగ్రజాతులవారిస్థితియె యిట్లున్నది గదా - అవ్యక్తులై, అజ్ఞానపు ముద్దలై, కూలి యాడినఁగాని కుండాడక, రేవుకుడిచిన మాపు లేక, గంపెడు బలగముతో గంపెడు పిల్లలతో - దరిద్రదేవతకు దాయాదులుగా నొప్పు

మాఱుజాతులవారి నీమద్యపిశాచ మెంత మాడ్చిమారణము
సేయుచున్నదో గదా !

రఘు—(కదలి) కస్తూరీ! కస్తూరీ! గ్లాసు! గ్లాసు! (అని, అప్రయ
త్నంగా జేబునుండి మఱియొక సీసా తీయును)

నిర్మ—అమ్మయ్యో! అవొక సీసా! ఆ జేబునిండ సీసాలేకావలయును!
ఔరా చిత్రము!–ప్రబోధము లేకపోయినను, పరిచయవశ
మున బుద్ధిదానిమీఁదికే పోయినది రసము దానినే గ్రహించి
నది! ఆకర మలవాటుచొప్పున నదిగో దానిని నోటి కందించు
చున్నది! అయ్యో నా తెలివి తెల్లవాఱ!–ఆ సీసా యూఁడబెరికి
యావలఁ బాఱవేయక – తెరమీఁగ బొమ్మవలె తెల్లపోయి
చూచుచు నిలుచుంటి నేమి! (అని చటాలున సీసాలాఁగికొని)
చీ! చీ! యీ పాడుసీసాను జేతఁబట్టవలసి వచ్చినదే! (అని
సీసా యెత్తిచూచి) ఏమీ–నీ పేరు ఎడ్వర్డు విస్కీ–యా?
ఎంతటిదానవు !

సీ. పలుసముద్రములు దీవులు దాఁటి యఱువది
వందల మైళ్ళెట్టి వచ్చినావు!
పరమ పవిత్రమై పరఁగు నార్యావర్త
పుణ్యభూమిని గాలుమోపినావు
క్రమముగా స్థిరపడి కడుశిష్టు లగు విశు
ద్ధుల యిండ్లలోఁ గూడ దూరినావు!
అయినవారిం బట్టి యనలీల నీదు దా
సులక్రిందఁ జేసుకో గలిగినావు!
పెక్కు కొంపలకుం జిచ్చు పెట్టినావు!
మంచి సంసారముల రూపు మాపినావు!
సంఖ్యలకు మీఱు హత్యలు సలిపినావు!
మాయ విసమ! విదేశంపు మద్యరసమ!

అని గవాక్షముగుండ సీసా పాఱవేయుచుండఁగా తెరపడును.)

ఇది షష్ఠాంకము.



సప్తమాంకము

మొదటి రంగము

(ప్రదేశము:- కస్తూరి మేడవీధి)

విశ్వాసరావు—(విచారముతో నడచుచు) సందేహమేమిా!

గీ. చెట్టునకుఁ జీడ, నీటికిఁ జెనఁటి నాచు
కాయలకుఁ బుచ్చు, బూజూరుగాయలకును
లలనలకు స్వేచ్ఛ, గృహమేధులకు ఋణంబుఁ
గత్తులకుఁ ద్రుప్పు—హానికిఁ గారణములు!

ఇంతయేల-ఋణ మన రూక్షిగా నొక భూతమే!

గీ. తగని వెచ్చంబు మేను, జూదంబు నోరు
త్రాగుడును, వ్యభిచారము దుష్ట్రియుగము,
వడ్డి ప్రాణంబు-కోర్టునిక్కపట్టు, తిండి
భూము, లిండ్లుఁ, దోటలు ఋణభూతమునకు!

అట్టి ఘోరఋణభూతముయొక్క కోరలనడుమ నొక్కసారి చిక్కువడినవాఁడు మరల దక్కుట దుర్లభము! బాబుగారె యిందులకుఁ బ్రమాణము! చినికిచినికి చివరకు గాలివాన యైనది. మొన్నవచ్చిన వారంటున కామె తల్లికడుపు చల్లగా ఆనిర్మలాంబ తన సర్వాభరణములను సమర్పించుటచేమర్యాద దక్కినది! ఒహో నిర్మలాంబ నిజముగ నిర్మలాంబయే గదా! ఆసాధ్వి కాఁపురమునకువచ్చి సంవత్సరమైనది. ఈసంవత్సరములో బాబుగారింటఁ బందుకొన్న దినము లేనేలేదుసరిగదా.

తిండికి వచ్చిన దినములుకూడదక్కవ! భర్త మీఁద బెంగచేత నే యామె పాలిపోయి సగ మయినది! ఈవారంబుమాటవిన్నచో నిఁక నేమేని తరువాయి యుండునా! ఒకటి కాదు- రెండు కాదు- ముప్పదివేలు గ్రక్కవలెను! అందు చేత నే యీసంగతి యామెచెవిని బడనీయక-బాబుగారిని రెండుదినములు బయటికి రావలదనిచెప్పి - పైకముకొఱకుఁ బట్టణ మంతయు గాలింపఁ దలఁచుకొన్నాను. (పరిక్రమించి) ఇదిగో యిదియే కస్తూరిమేడ. పంకజముకొఱకు బాడిలో దిగినట్లు - బాబుగారికొఱకు దీని యింటికి రావలసివచ్చినది! (పైకిజూచి) ఆ పై చవికలోఁబచారు చేయుచున్నది కస్తూరియే. అదిగో - ననుఁజూచి, ఆయనతోఁ జెప్పుటకుఁ గాఁబోలును వెళ్ళుచున్నది. (అటు నిటుఁ జూచి) వారంటు వాడింతవఱకీ వంకకు వచ్చినట్లు లేదు! (ముందునకుఁ జూచి) ఆవచ్చువా రెవరో!- (నిదానించి) ఆఁహా! కస్తూరి రహస్యవిటుఁడని తెలియవచ్చిన కాసింసాహేబు. ఆవీధిలాంత రువఱకుఁ జని- అతఁడు దాటిపోయిన వెనుక మరల వచ్చెదను. (అని కొంచెము నడచి, వెనుకకుఁ దిరిగి చూచి) ఆకలిగొన్న కుక్కవలె నతఁడాయింటనే చొరఁబడుచున్నాడే! సరే-దీనివల్ల రెండు సంగతులు తేలినవి. మొదటిది: సాహెబుసంబంధమిప్ప టికిని సాగుచునే యున్నదని. రెండవది: ప్రస్తుతము బాబుగా రింట లేరని. ఏమి చక్కని సమయము! బాబుగారి కిప్పుడు దీనినడత పట్టియిచ్చితినా-ఆయనభ్రమ తీర్చినవాఁడనగుదును. అయితే - బాబుగారి నిపుడెచ్చటఁ బట్టుకొనఁగలుగుదును ? (ఆలోచించి)ఆఁ! చీట్లాటకై శివరావుగారియింటికి వెళ్ళియుందురు అతిశీఘ్రముగా నేనిపుడచ్చటి కేగితినా - అన్నిపనులు నెర వేఱఁగలవు. (అని త్వరితముగా నిష్క్రమించును.)

ఇది మొదటిరంగము.

---o---

రెండవ రంగము

ప్రదేశము:—కస్తూరి పడకగది.

ప్రవేశము: కుర్చీలో కూర్చుండి కాసింపా హెబు-నిలుచుండి కస్తూరి.

కస్తూ—సరే కాని-వీధిలోనుండి నీవు లోపలికి వచ్చునప్పుడు విశ్వాస రావుగారు నిన్నుఁ జూచినారా?

కాసిం—ఇస్కా మాకీ యిశ్వాస్ రావ్! అడ్కీ మాదీ సూడండీ. అడూ మాకీ కైసా సూస్తాడూ వోయ్?

కస్తూ—ఏడిచినట్లేయున్నది కాని-ఇప్పుడెందులకు వచ్చినావు?

కాసిం—ఆప్కా రంగేలీ రగ్నాత్ రావ్‌కు-వల్బాసెందూ వారంటూ సేపిచ్చిందీ మాటా-సెప్పేదాన్కి-వచ్చాం.దాన్కి-తంటావోయ్!

కస్తూ—ఏమీ?-రఘునాథరావుగారికి వల్లభచందు వారంటు చేయించినాఁడా? అబద్ధము-అత-డట్లు తొందరపడువాఁడు కాఁడు.

కాసిం—అరే హైమాకే!. అడ్కీ సిపాయ్‌లాగా సీదా వొచ్చే దాన్కీ-సేసి-మాకీ సాటూ. సెప్పిందాన్కీ-మన్సూలో మంటా పుట్టీ-మార్వాడీకీ ఫ్లల్లాయేశాం. ఫ్లల్లాయేస్తే - అడ్కీ పూరా గాబరా లెగిసీ - వారంటూ లగాదియే!

కస్తూ—ఓరి దుర్మార్గుడా! యెంతపాపమునఁ గొడిఁగట్టుకొంటివి?

కాసిం—అరే-అడ్మీడా-యెందుకూవోయ్ యింతా మోజూ?

కస్తూ—ఇదిగో - వాడు వాఁ డంటివా - చెంపలు వాయించెదను! ఎక్కువతక్కువలు లేకుండ వాగెదవు-ఏమూ పొగరు!

కాసిం—(చివాలునలేచి) అరే-తురకా బిడ్డా మీాదా-ఘుస్సా-బొమ్మన్-యెఖ్వాసెప్పిందీ, యెపుడూవోయ్?పందీకి మొక్కు తాడ్-బాపన్‌వాడ్; పందీకీసూ స్తే-భంచోం సెప్తాడ్-తురకా బిడ్డా!-అడ్డీయెఖ్వా? మాదీ యెఖ్వా?అవుకీ మొక్కు తాడ్-అడావాబొమ్మన్? అవుకీ జపా సేస్తాడ్-అవల్ ముసల్మా! అడ్డీ యెఖ్వా-మాదీ యెఖ్వా

కస్తూ—కట్టు-కట్టు! కనుకనే యింతగతి పట్టినది!

కాసిం—అరె. హమారాబాత్ సునో! ఈ సాటూ బేరం మాకీ సరి పడిందీ లేదు-జమీందార్ సాబ్కీ సలాం సెప్పి-మాకిందా ఖాయంవుంటాన్-నైతో-మాకీసలాం సెప్పి-ఆఖ్కీ-అవుతాన్-ఏకీబాత్ బోలో!

కస్తూ—తాళు! తాళు! ఎవరో తలుపు తట్టుచున్నారు. (వినుట నభినయించి) అమ్మయ్యో! ఆయనయే! నాగంటుమాట విని కావలయును-వచ్చివేసినారు!

కాసిం—(కంగారుతో) అరే అల్లా! సచ్చాంరా బాబూ సచ్చాం! (వణకుచు) సానీవారూ మీకీ సలాం సేస్తాం - యెనకీమాతే పెట్లో నేసీ పేనం తియ్యాక - బైట్కీ పంపండి!

కస్తూ—అట్లయిన, నీదారిని పెరటిలోనికి బోయి, పెరటి తలుపు తెఱచుకొని, పెడసందునఁబడి చక్కఁబొమ్ము. ఊ! త్వరగా!

కాసిం—బతికాంరా బాబూ-! బతికాం! (అని వెళ్ళఁబోవును)

కస్తూ—జోడు! జోడు!

కాసిం—ఇస్కా- మాకీ-యిదీ వొచ్చిందీ తంటా! (అని జోడు తొడుగఁబోయి కంగారుచే తొడగలేక, చేతఁగొని వెళ్ళును)

తెరలో—(పెద్ద చప్పుడు)

కస్తూ—(చీర సవరించుకొని) ఏమి చెప్పుమా - యెన్నఁడు లేనిది తలుపంత గట్టిగాఁ దట్టుచున్నారు! ఈరాక-వారంటుమాటను బట్టి వచ్చినరాకగాఁ లేదు! సందియుమేమీ?- సాహెబులోపలికివచ్చుట చలపాది విశ్వాసరావుచూచియుండును. తనమాట నెగ్గించుకొనుటకిదే తగిన సమయమని పోయి - యాయనతోఁ జెప్పియుండును. సరేకానిమ్ము-నాడు శర్మ సంగ్రహించుకొని వచ్చిన నోటుతోనేఁ డీతని త్రాడు తెంపకున్న-నాపేరుకస్తూరి కాదు! (అని పెట్టెచెరచి, నోటుతీసి, రైకలో నిడుకొనిబిగ్గరగా) ఎవరువారు!-ఆ! వచ్చె-వచ్చె!- (అని పోయి తలుపు తెరచును)

రఘు—(చరచర లోపలఁ బ్రవేశించి. వెఱ్ఱిగా నెల్లెడల వెదకును)

కస్తూ—ఏమిటి వెదకుచున్నారు ?

రఘు—(ఆగ్రహముతో) ఏమి టని కాదు-ఎవరి నని యడుగుము!

కస్తూ—అట్లే కానిండు-ఎవరిని వెదకుచున్నారు?

రఘు—కాసింసాహెబును!

కస్తూ—ఏ కాశింసాహేబు?

రఘు—ఏ కాశింసాహెబా?-నీ వలపుల కాసింసాహెబు!

శర్మ—(అంతలో ప్రవేశించి) వారంటువాఁడు తుదకు వందరూపా యలతో వదలినాఁడు? అయితే మీరంతలో వచ్చివేసినారేమి?

కస్తూ—జాగైనచో సాహేబు దాఁటిపోవునని!

రఘు—అవును!- అట్లే! ఎక్కడదాచితివో చెప్పెదువా- లేదా?

కస్తూ—చెప్పనా?- కొప్పులో!

రఘు—ఏమీ-నాతో నెకసక్కెములా! నాకడ నిట్టివేషములు పని కిరావు! కాసింసాహేబు నీయింటఁ గాలు పెట్టినాఁడా లేదా?

కస్తూ—అని మీతో నన్నవారెవరు?- విశ్వాసరావుగారేనా?

రఘు—అవును-ఆయనయే అయిన నేమీ?

కస్తూ—ఏమియు లేదు- తా నొక తప్పుచేసినప్పుడు దానిం దప్పించు కొనుటకై యేగడ్డియునుఁ గఱువక యేమి చేయును! అయిన నాయన వెఱ్ఱియే కాని-యుడుకునీళ్ళ కూరు కాలునా!

గీ. దిగిన ముంచును మున్నీరు తినినఁ జంపు
విసము; త్రొక్కినఁ గఱచును వెస భుజంగ
మంటినం జుఱ్ఱు మని కాలు నగ్ని-వాని

రఘు—ఏమిటి యుపన్యాసము?-నా కేమియు నర్థము కాలేదు.

కస్తూ—(బుడిబుడి యేడుపుతో) అవునవును - చెప్పుడు మాటలతోఁ జెవులు దిబ్బళ్ళు పడినవారికి-ఎదుటివారిమాటలేమియర్థమగును.

చ. మానుగ, నగ్ని చేఁగొని ప్రమాణము సల్పఁగనిండు - గంగలో స్నానము చేసి, యీశ్వరుని సన్నిధి బాస లొసర్పనిండు- మా

సానులమాట, యూరి కమ సానులమాటయి నమ్మువార లెం
దేనియు నుందురే? నలువ యీగదినమ్ము సృజించె సేమనన్,

రఘు—ఎందుల కాయేమప్పు? సంగతి యేమో సరిగాఁ జెప్పరాదా?

కస్తూ—ఏమిలాభము! విశ్వాసరావుగారు వికవికలాడుచు నాయింటికి వచ్చుటయు-నన్నుఁగోరుటయు-నాచేతఁ జీవాట్లు తిని, యీ సంగతిమీతోఁ జెప్పవలదని బ్రతిమాలి-(రైకలోనినోటు తీసి యెదుట వేయుచు) యీనోటు నాపైఁ బారవైచి చక్కాఁబోవుటయు - నా చెప్పినంతమాత్రమున నమ్మువారెవరు!

శర్మ—(చటాలున నోటు తీసిచూచి) వా టీజ్ దిస్ (**What is this**) సూదికొరకు సోదె - కేగ-ప్రాతివి బయటబడె నన్నట్లైనదే

రఘు—అదేమిటి?

శర్మ—ఏమని చెప్పను! గ్రేట్ వండర్ అండ్ గ్రాండు డిస్కవరీ! (**Great wonder and grand discovery**) చాలదినముల నాఁటి మిస్టరీ (**Mystery**) యొకటి చక్కఁగా సాల్వు (**Solve**) అయినది! నాఁడుపోయిన నోటు నెంబరెంత!

రఘు—అదా!-ఆఁముప్పదిమూఁడువేల మూఁడువందల ముప్పదిమూఁడు

శర్మ—దీనిం జింతగింపుడు! (అనియానోటునిచ్చును)

రఘు—చూచి గుండె కొట్టుచును) ఏమీ!-యెంత దుర్నయము!

చ. అలఘుమనస్కుఁ డంచు, సుగుణాఢ్యుఁ డటంచు, స్వామిభక్తిసం
కలితుఁ డటంచు నెంచితిని గాని, యితం డిటు-మేఁకవన్నె బె
బ్బులి యని; తేనెపాకమును బూసిన చాకని; పాలిపై పయిం
గల విషవుం గటాహా మని కట్టా! యెఱుంగఁగనైతి నెన్నఁడున్!

శర్మ—బాబు! పైస్థితినిబట్టి లోపలస్థితిని నెరుగుట కష్టమని నేను నాఁడే మనివి చేసితినిగా

రఘు—నిజమే-నీవు చెప్పినావు. కాని-

ఉ. పెంచిన కుక్కయే మడమ పీఁకు నటంచును-నంటయినను-రక్ష సేయగ
లెంచిన కంచె చేనుఁ గబళించు నటంచు-నింటివైద్యుఁ డె

గ్గించక చేతులార విష మిచ్చు నటంచుచు- నెవ్వఁడేనియూ
హించునె యిట్టిఘోర మెపుడేని ప్రవర్తి లెనే ధరాస్థలిన్

కస్తూ—ఇంతకాలమునుండి చూచుచు-ఈకస్తూరి నడత కనిపెట్ట లేక పోయినవారు. అంతటి నాలిముచ్చునడత కనిపెట్టఁ గలరా!

రఘు—నిజమే నిజమే- నీతట్ల నే నన్యాయముఁగానే ప్రవర్తించినాను

కస్తూ—నాపట్ల మీరట్లు ప్రవర్తించినందులకు నాకేమియుఁ జింత లేదు. ఆ దుష్టుఁడు, నీయడ్డు లేకుండుటకై వల్లభచందుచేత వారంటు చేయించి మరి వచ్చినందులకు కుళ్ళిపోవుచున్నాను!

రఘు—ఏమీ!-అదికూడ నాతనిపనియేనా! ఓరి విశ్వాసహీనుఁడా

గీ. పుణ్యజనుఁ డన్న తెరఁగినఁ బుడమి, నేతి
బీరకాయన్న విధమునఁ బెదురతోఁట
కూర యన్నట్లుఁ-జక్కఁగాఁగూర్పఁబడిన
దార, విశ్వాసలా వను పేరు నీకు!

కస్తూ—ఈ యుపాలంభనముల కేమి కాని - యిప్పు డాలోచింపవల సినవి రెండు సంగతులు.

రఘు—అట్లయిన- నా రెంటికిని ముందు పడవలసినవి రెండుగ్లాసులు!
(అని కుర్చీలోఁ గూలఁబడును)

కస్తూ—(గ్లాసులతో బ్రాండి తెచ్చి యిచ్చును)

రఘు—(నోటఁ బోసికొని) ఇదుగో - యిప్పుడు మనసునకు మరల మహాతాబు వెలుగు వచ్చినది! ఆ సంగతు లిప్పుడు చెప్పు!

కస్తూ—మొదటిది- ఇంతవఱకు జరిగినప్పు డాయన నింకను నుద్యోగ ములో నుంచుటా - లేక, వెంటనే తొలగించుటా యనునది.

రఘు—నో! నో! (No! No!) ఒక్కక్షణ ముండనీయను!

కస్తూ—అట్లయిన, నా యుద్యోగ మెవరి కొసఁగెదరు?

రఘు—ఎవరో యేల?- మాశర్మ చాలఁడా ఏమోయి శర్మా!-

శర్మ—తమ సెలవైనచో - థండర్ బోల్టువలెఁ బనిచేయఁగలను!

రఘు—ఆల్ రైట్! ఇక్కడి కీసంగతి సెటిల్ ! రెండవదేమిటి ?

కస్తూ—నల్లభ చందము వారంటు సంగతి!—

రఘు—డామిట్! దాని కాలోచన మేమిటి! ఇప్పటి కీనారంటుపోయి నగిగదా - ఈసారి వారంటు వచ్చునరకే ఎచ్చటనో బదులు తెప్పించి-యెడమచేతితో గిరగిర త్రిప్పి పాఱవేసెదను.

కస్తూ—నా కది నచ్చలేదు. సంస్థానమిప్పటికే చాలనటుకు ఋణముల పాలయినది. మూలములెంటు వడ్డీలు ముంచివేయు చున్నవి. దావాలమీద దావాలు-వారంట్లమీద వారంట్లు! ఇట్టి స్థితిలో నింకను ఋణముచేయుట నేమి యాలోచనము?

రఘు-—మఱేమి చేయమనెదవు ?

కస్తూ—అయిన మట్టునకు సంస్థాన మమ్మివేసి. అప్పులు దీఱగామిగి లిన ధన మింట నిడుకొని, హాయిగా ననుభవించుట మంచిది.

రఘు—ఈసలహా నిన్నిదివరకే చెప్పవద్దన్న నా రెవరు ? తే! కలమును కాగితమును తే! విశ్వాసరావునకు డిస్మిస్ ఆర్డరు (Dismiss Order) శర్మకు అప్పాయింటుమెంటు ఆర్డరు (Appointment Order) సంస్థానము విక్రయించుటకు పవర్ ఆఫ్ అటర్నె (Power of Attorny) వ్రాసి సంతకములు చేసి యిచ్చెదను.

కస్తూ—వసారాగదిలోని మీ వ్రాతబల్లకడకు బోవుదము రండు.

రఘు—ఐయామ్ రెడీ! (I am ready) (అని చివాలున లేచి)


*మైడియర్ లేడీ!- బ్రింగ్ దేర్ గుడ్ టాడీ
విత్ మటన్ పాకోడీ-టూనరిష్ మై బాడీ

తెరపడును

ఇది సప్తమాంకము.

---

* My dear lady-Bring there good Toddy
with mutton Pakodi-To nourish my body.



అష్టమాంకము

★—★—★

మొదటిరంగము

ప్రదేశము :— రఘునాధరావుగారి మేడ

నిర్మల—(విచారముతోఁ గూరుచుండి)

సీ. పాపకృత్యం బను పరితాపమా లేదు
జనుఁ డల్కఁగొను నను జంకులేదు
సిరి తొలంగిన దను చింత సుంతయులేదు
కీర్తిమాసిన దను కించ లేదు
పగులు నవ్వుదు రను భయమేమియును లేదు
సతి దుఃఖపడు నను జాలిలేదు
ఆరోగ్య మడుగంటెనను విచారములేదు
మతి సన్నగిలెనను మాటలేదు
గడకత్తియ యిల్లె లోకంబు మద్య!
సారమే సర్వదా ప్రాణధారకంబు!
దైవమా! యిట్టి నాప్రాణధవుఁడు మరల
దారిఁ బడుటెట్లు!— నాకిఁక దక్కుటెట్లో!

దివాణాము దీపములేని దేవళమైనది; కచేరిచావడి కరిమ్రింగిన వెలగపండైనది! బండ్లకొట్లు పందుల పరమైనవి: గుఱ్ఱపు లాయములు కుక్కల కిరవైనవి! ఉద్యోగు లుద్వాసన చెప్పుకొనిరి! పరిచారకులు పస్తులు మాడలేక యొత్తిగిలిరి! ఇంతయేల— మొన్నటినుండి వంటలక్కకూడ మొగముచాటువేసినది!

మసీదునందలి మొలుకవలె నీళ్లు మ్రగ్గవలసినదే నాగము నా
కేల పట్టినదో!

ఉ. అంతటి యింటఁ బుట్టి, యటు లందఱకు న్మురిపెంపుబిడ్డనై
యింతటి యిల్లు జొచ్చి తుద కీగతిఁ దోఁచును నీడలేక, కొం
డంత వ్యథం భరించుచు, నహర్నిశ లొంటిగఁ బుచ్చనయ్యె! హా
యెంతని యోర్చనేర్తు మది నెంతని ధైర్యము గాంచనేర్తుతున్

(క్షణ మూరకుండి) సందియము లేదు!—

సీ. మామ దురాగ్రహమానసుం డగుఁ గాక
యత్త మహామారి యగునుగాక
బావలు మఱఁదు లపాత్రులు లౌదురుగాక
యాఁడుబిడ్డ పిశాచ మగునుగాక
కన్నబిడ్డలు హైన్యగతి జరింతురు గాక
గర్భశోకాపత్తి కలుగుఁ గాక
అన్నవస్త్రంబుల కతిలోప మగుఁగాక
అడవిలోఁ గాఁపుర మబ్బుఁగాక
భర్త యోగ్యుఁడు, ననుకూల పరుఁడు నేని
పడఁతులకు స్వర్గ మరచేతఁ బరిఢవిల్లు;
మగఁడు జడుఁ డగునేని, కోమలుల కిహము
నందె నరకంబు ప్రత్యక్షమగు నిజంబు!

ఇంతకన్న నే నిఁక జేయవలసిన దేమున్నది!—

సీ. మనబోంట్ల కియ్యది మర్యాద కాదని
నోరు నొచ్చినదాఁక పోరినాను
మద్యపానముచేత మాసిపోయినయట్టి
కాఁపురా లెన్నియో చూపినాను
పరదేశములు మద్యపాన విముక్తికై
పడు బాములను బోధపఱచినాను
ఇంతటితోనైన నీ దురభ్యాసంబె
మఱచిపొమ్మని బ్రతిమాలినాను

ఏమిలాభ - మిద్దియెల్లను బూడిలో
వేల్చు ఘృతమువలెనె విఫలమయ్యె!
వారివారి నొసటి వ్రాతఫలమె కాని-
చెప్పువారు లేక చెడిన దెవరు!

(పెనుట పఠినయించి ఎవరుచెప్పమా వచ్చుచున్నారు. కక్క-
గారు కారుగద?- అవును-అయుడుగుల పడి యాయనదే. అయ
నగా రావిధముగా నుద్యోగమునుండి తొలఁగించినను; కంటను
రెప్పనరె నన్నియన కాపాడుచు నే యున్నాఁడు గదా!

గీ. ఎగ్గు చేసినవారల కేని మేలు
సలుపుటే మంచివారల సహజగుణము
పాఱతో లోఁతుగా గాయపరచినట్టి
వారలకు భూమి యొసగదే నీరములను! (లేచును

విశ్వా—(విషాదముతోఁ బ్రవేశించి తనలో) అర్థులకు నాస్తివచన
మును ఆప్తుల కప్రియ వచనమును దెలుపుట యతికష్టము!

గీ. అన్నమును, బున్నెము నెఱుఁగ నట్టిగోల
సుగుణముల పోషించ దగు సుభగశీల
అట్టి యిల్లాలి కిటువంటి యప్రియంబు
తెలుపుట యనంగఁ బ్రాణముల్ తివియుటె కద!

నిర్మ—రండు కక్క-గారు!-రండు-ఇదిగో కుర్చీ (పరికించి) అడే మ
ట్లున్నారు- క్రొత్త లేమియు లేవుగద!

విశ్వా—అమ్మా! ఆపద లొంటిగారావన్నవాఁ డజ్ఞుఁడా!

ఉ. నమ్మిన గుండెకాయ యన నాదు పితామహుఁ డాది నీ దివా
ణమ్మును గొల్చె; నా వెనుక నాజనకుండుఁ దదర్థ మల్లె ప్రా
ణమ్ములు ధారవోసె; నిఁక నాకథ యేమిటి కట్టిదాని నేఁ
డమ్మరో! మా ప్రభుండు తెగి నమ్మకఁ జూచు నవస్థ వాటిలెన్!

నిర్మ—(ఒక్క- నిట్టూర్పుపుచ్చి) సరే-అనుకొన్నట్లే యైనది! దిరుగఁ
గల సంగతి యిదియని-నాకుఁ జాలదినములక్రిందటనే తోచినది

విశ్వా—కష్టములలోఁ గష్టము కడకీ మేడయైన మిగిల్చినారు కారు!
వారము దినములలో దీని నప్పగించి తీఱవలెను!

నిర్మ—శ్రీరామ రామా! చివర కెంతటి దురవస్థ పట్టినది!
ఓసి మద్య పిశాచమా!

వ. ప్రియమయమైన కాఁపురము బగ్గము పాడొనరించినావు! పాపి
భవ మఖిలంబుఁ గొప్పడిన పాటుననే దిగమ్రింగినావు! రే
పవ లిటు భర్తకై మొగము వాచి తపింపఁగ జేసినావు? ఛీ!
చివరకుఁ జెట్టుక్రింద నివసింప విధించినదాన వేమనన్!

(క్షణ మూరకుండి) కక్కగారు! ఇప్పుడు కర్తవ్యమేమిటి?

విశ్వా—అదియే పాలుపోక యాలోచించుచున్నాను! సవిస్తరముగా
నాయనగారికీసంగతులు తెలియఁజేయుమని సెలవా?

నిర్మ—వలదు వలదు. అది నా కావంతయు నిష్టము లేదు.

విశ్వా—అట్లయిన నిఁక నన్యాలోచన మేల?- యీ భృత్యునియిల్లు
పవిత్రపఱుపుఁడు.

నిర్మ—అదికూడ నా యభిప్రాయము కాదు - ఈ భారముకూడ
మీతల కెత్తుట నా కిష్టములేదు. పోయినవి పోఁగా - చిన్న
చిన్న వస్తువులు కొన్ని మిగిలియున్నవి. మడత విప్పని పట్టు
చీరలు కొన్ని మందసములలో మగ్గుచున్నవి. ప్రస్తుతము విక్ర
యించి వచ్చినసొమ్ములో గొంత వడ్డికివేసి, కొంతతో జిన్న
కొంపయొకటి కొనిపెట్టితిరా- ఆవడ్డితోఁ గాలక్షేపము చేయుచు
నాకొంపలోఁ బడియుండెదను.

విశ్వా—అట్లయిన మావీధి నొక యిల్లు అమ్మకమునకు సిద్ధముగా
నున్నది, నేను వెళ్ళి దానిని నిశ్చయపఱచుకొని రానా?

నిర్మ—సందియ మేమి?- చప్పున వెళ్ళి స్థిరపఱచుకొని రండు.

(తెరపడును)

—o—

రెండవరంగము

ప్రదేశము :— రాజవీథి

రఘు—(భికారివేషముతో నడచుచు) సర్వభక్షకునైనను సంతుష్టి పరుపఁగలముగాని- సానిముండను దృప్తిపఱుప లేము!

సీ. ధనదుండు నిధు లిచ్చి తన్నుంకొనుఁగాక
పోక కిం కొకనితోఁ బోయితీఱు
పంచబాణుఁడు తన బానిసీఁ డగుగాక
కులమువాని నెవెట్లో కూడితీఱు
నిలువెల్ల నగలతో నింపింపుదుము గాక
బొత్తామునకు మూఁతి ముడిచితీరు
అమృతంబు గొని తెచ్చి యర్పింపుదుము గాక
తేగకై శేయెల్ల దెప్పితీఱు

ఆశ పదిపాళ్ళసంతృప్తి యఱువదాఱు
పాళ్ళవిశ్వాస మిన్నూరు పాళ్ళు, కల్ల
వేయిపాళ్ళు, మోసము బదివేలపాళ్ళుఁ
జేరిచి- విధాత వేశ్యను జేసియుండు!

ఎస్టేటు- విక్రయములో మిగిలిన యేబదివేలు నేగంగలోఁ బోసి సదో- వెరశ్రినియేగాని లేదు! ఆ వెఱ్ఱిముండ- పాపము!- అది యది యమ్మి, యైదువేలు నేసి - రెండు వేల కొక కొంపకొని. కడమది ఎచ్చటనో వడ్డికి వేసుకొన్నదఁట. దాని తల గొట్టి యాద్రవ్య మెట్లయినఁ గొని తెమ్మని యీ పాడుముండ పట్టు దీనిపట్టు సెల్లింపకున్న- తిక్కముండ, తలుపుతీయదేమో యని భయపడవలసిన ప్రారబ్ధము నాకుఁ బట్టినది! (ప్రక్కకుఁజూచి) ఇదిగో యిదియే మాదేవిగా రిప్పుడున్న మందిరము! తలుపు తట్టనా?... అట్టి యాగర్భశ్రీమంతురాలి నిట్టి స్థితికిఁ దెచ్చి-యే మొగము పెట్టుకొని దానియెదుటికి వెళ్ళను!...ఏమీ!యీపాటి లజ్జ యింకను నాలో మిగిలియున్నదా!... సరే కానిమ్ము—

"సాహసే లక్ష్మీ" యని శాస్త్రము కదా! (అని పోయి తలుపు తట్టును) (తెరలో)—ఎవరు వారు?

రఘు—ఇం కెవరు?–నేను!

శర్మ—(చటాలునఁ దలుపు తెరచి; సంతోషముతో) ఏమీ మీా రేనా! యేమి యదృష్టము! రండు–రండు లోపలికి రండు! (అని తోడుకొనిపోయి అయ్యో! కుర్చీ లేకపోయినది కదా! ఇదిగో–యీపీటపైఁ గూర్చుండుడు! (అని పీట వేయును.)

రఘు—(విన్నదనముతోఁ గూరుచుండును.)

శర్మ—(చెంతఁ గూర్చుండి) మహానుభావా! యీ దీనురాలిపై నింత దయ వచ్చినది. ఈపొద్దు నేనులేచిన వేళావిశేషమా యేమి!

రఘు—సరి కాని అంత సన్నగిలి పోయితి వేమి?

శర్మ—నా సన్నగిలుట కేమి– మీా రెంత సన్నగిలినారో – యెంత తాలుమా రయినారో యెరుగుదురా! శివశివా! యీ వాలక మునకు దోడుగా నీగుడ్డ లెక్కడ దాపురించినవి!

రఘు—అవస్థ మారుచున్నప్పుడు హంగులుకూడ మారవా?

శర్మ—ఇట్టి అవస్థకు గారణ మేమో మీాకెప్పటికైన తట్టినదా?

రఘు—తట్ట కేమి? ప్రారబ్ధము!

శర్మ—ప్రారబ్ధము కాదు ప్రాందిబుడ్డి!

ఉ. మడసిరి మద్యపానమున మత్తిలి మొత్తుగ–బోరి యాదవుల్,
జడమతియై నశించెఁ బృథుసారుడు మద్యరసంబుఁ గ్రోలి; శు
క్రుడు తన దృక్కులందొకటి కోల్పడియెన్ సురఁదాగి యక్కటా!
చెడ్డని జనుం డెవండు మధుసేవ యొనర్చి ధరాతలంబునన్!

రఘు—పురాణము లన్నియుఁ బూర్తిగా స్టడీ (Study) చేసినావే!

శర్మ—ప్రాణేశ్వరా! పరిహాసముల కేమి కాని–

సీ. పదుగురిలో సహింపవగరాని తలవంపు
దగ్గఱ కేణేర తగని కంపు

కప్రీతి మించినకొలంది మితిలేని ధనహాని
పదును దప్పినయెడ ప్రాణహాని
బ్రతికినన్నాళ్ళు దుర్భరమైన యపకీర్తి
ఆలుబిడ్డల కుగ్రమైన యార్తి
కాలు సేతులకును కడలేని తడబాటు
పూర్తిగ నిహపరంబులకుఁ జేటు
పాపముల కూఁత, నోరు విప్పగనె రోఁత
లేచిన శివంబు, మేను వ్రాల్చిన శివంబు
కోరికొని తెచ్చుకొను గొంతుకోఁత గాక
మద్యపానంబువలన సేమంబు గలదె!

రఘు—(పకపకనవ్వి) హాయి! హాయి! ఏమి లెక్చరు! ఏమి లెక్చరు! ఫస్టుఫ్రూట్ జాన్సనుగా రిక పూర్తిగా రిటైర్ (Retire) కావచ్చును.

నిర్మ—మహాభాగా! నూఱులెక్చర్లతోఁ బని యేమిటి? త్రాగుడు యొక్క ఫలితమునకు- త్రాగినవాని దర్శనమే లక్షలెక్చర్ల పెట్టు. ఆ పీడమొగము, ఆ పీచుతల- ఆ కొఱవికన్నులు, ఆ కొంకి మెడ- ఆకోరచూపు, ఆ కోతిరూపు- ఆ వదలుకాళ్ళు, ఆ వడకుచేతులు- ఆ వెకిలినవ్వు, ఆ వెఱ్ఱివాగుడు- ఆ తూలు నడక ఆ ఘూర్ణిములక- ఆ మఱపు తెలుపులు- ఆ మాటవిఱు పులు, ఆ తడబాటు, ఆ తబ్బిబ్బు- ఆ వాలకము ఆవాచాలత- ఆ యాగ్రహము, ఆ యనుగ్రహము- అయావి ఆకీవి, ఆ దుడుకు, ఆ దురుసు- ఆ తిక్క- ఆ తిమ్మిరి- ఆ కంపు ఆ గత్తర- ప్రత్యక్షముగాఁ జూచి కూడ పానచింత మానని వాఁడు పశువు కాక- మనుజుడా!

రఘు—(నవ్వుచు) రామరామ! రానురాను తిట్లలోనికిగూడ దిగితివేమి!

నిర్మ—(చెంపలు వైచుకొనుచు) మహాభాగా! మన్నింపుడు. ఆవేశ నశమున నట్లు నోరు జారినది! నా మన సెంత మరగి పోవు చున్నదో నారాయణుఁడెఱుఁగును! నేను గాపురమునకు వచ్చి

మూడేండ్లయినది. ఈ మూడేండ్లలో మూడు రాత్రులైన
నిశ్చింతగా నిద్రపోయి యెఱుఁగను! కాసింత కన్ను మూసినను
కలలోఁగూడ మీ చింతయే ప్రతిపురాణమును పరికించినాను.
ప్రతి దేశచరిత్రమును బరిశీలించినాను - మద్యపానము మరగి
నెగ్గినవాఁడు మచ్చునకైనఁ గానఁబడ లేడు. త్రాగుడు నరంభ
వలెఁ గానిపించు రక్కసి-అమృతమునవలె లోనఁజొచ్చు హాలా
హలము- పరమానందముగఁ ద్రోయు పాతకము! మొదటిగ్లాసు-
కుక్కనుజేసి మొఱిగించును; రెండవగ్లాసు- కోతింజేసి యాడిం
చును; మూడవగ్లాసు- దున్నంజేసి దుమికించును; నాలుగవ
గ్లాసు- గాడిదనుజేసి నడిపించును; అయిదవగ్లాసు_ పందింజేసి
బందలో పొరలించును! మనుజుఁడు మద్యమునకు దాసుఁడు
కాఁగానే- పరిజ్ఞానమునకు సెలవు; పట్టుదల కాటవిడుపు; సంపద
లకు స్వస్తి- సత్సాంగత్యమునకు సమాప్తి; ప్రేమకుద్వాసన.
పెత్తనమునకు తిలోదకము; ఎగ్గునకు మంగళము. సిగ్గునకు
మారకము! మనకథయే యిందులకు మంచి నిదర్శనము మన
వివాహము నాటికి మహాలక్ష్మి యింటఁ దాండవ మాడుచుం
డెడిది. సర్వకాలమునందును దివాణము సంక్రాంతిపండుగ
నవలె నుండెడిది. ప్రజలు మీసద్గుణములను బట్టులవలెఁ బొగ
డెడివారు. అట్టిస్థితిలో నెట్లో యీయంటుజాడ్యము సోఁకినది.
అది మొదలు క్రమముగా నైశ్వర్య మంతరించినది - పరువు
పదటఁ గలిసినది. పరపతి పటాపంచలైనది- సౌఖ్యము సన్న
గిల్లినది, పరివారము భగ్నమైనది- యెస్టేటు యెగిరిపోయినది-
చెరువులంతేసి మేడలలో మెలఁగిన నాకుఁ జెట్టుక్రింది కాఁపు
రము దాపురమయినది; అఖండాగర్భ శ్రీమంతులైన మీకు-
అన్నమో రామచంద్రా యను నవస్థ చేరువైనది! అదే
మట్లున్నారు?-నే నన్నమాటలకు కాగ్రహమువచ్చి కాదుకదా!
నిజము—ఆగ్రహము వచ్చికాదు-అనివార్యమైన దుఃఖము వచ్చి! నిశ్చ
యముగా నీ పలుకులవల్ల నాహృదయము నీరైపోయినది! కాని
ఇల్లు కాలినవెనుక బోసిన నీటిపోతవలె నీ ప్రబోధ మంతయు

నిదర్శనము! ఏ మందువా? - త్రాగుడు అలవాటుపడినవాని కష్టములు త్రాగుబోతునకేగాని తెలియవు! గడియ తడవైనచో మేను గానుగను బెట్టి యాడుచున్నట్లుండును. నరములు ఱాతిరోట నిడి నలుగఁగొట్టుచున్నట్లుండును, కీళ్ళు సడలును. కాళ్ళు తడఁబడును; పెదవులు బెరడుకట్టును. నాలుక పిడుచ కట్టును: కన్నులు కననేరవు, వీనులు విన నేరవు, తట్టెఁడు పరాకు, పుట్టెఁడు చిరాకు! కాఁబట్టి,

ఆ. మానవచ్చు తిండి మానవచ్చును నిద్ర
మానవచ్చు సలిలపాన మట్లె
ముదిత యొక్కసారి మూతి ముంచినయెడ
మద్యపాన మింక మాను టరిది!

ఇంతయేల?-

గీ. విత్తముడుపుటలో వెల వెలఁదుకకను
మద్యమునకును దారతమ్యంబు లేదు;
కాని, విత్తము పోఁగానె గణిత విడుచు
చచ్చునందాఁక మద్యరసంబు విడదు!

నిర్మ—నిజమే కాని-మనసుండినచో మార్గ ముండకపోదు.

రఘు—మనసు లే కేమి?-మార్గమే కనఁబడకున్నది.

నిర్మ—నేను చెప్పినట్లు విన్నచో- నెలదినములలో మాన్పగలను!

రఘు—అట్లయిన. నీమాట కడుగుదాఁటిన నొట్టు!

నిర్మ—(సంతోషముతో) నిజముగా నేనా! అమ్మయ్యా!- యెన్నాళ్ళ కెట్టిమాట వింటిని! కస్తూరియింట నిఁక గాలు పెట్టరు గద?

రఘు—సర్వమును దాని స్వాధీనములో నున్నది గదా- కాలుపెట్ట కున్న మన కొక గవ్వయైన దక్కునా?

నిర్మ—ఏమి వెఱ్ఱి! దాని చేఁజిక్కినది మరల దక్కుట కూడనా!

క. గోడకు వేసిన సున్నము,
ప్లీడరు చేఁబెట్టిన ఫీజు, వలచిరో

చేడె కొసంగిన విత్తము,
బూడిదఁ బడు సెంటు మరలఁ బొందఁగ వశమే!

రఘు—నా యభిప్రాయ మది కాదు- ఏదోవిధముగా నేపాటి ద్రవ్యమైన సంగ్రహించుకొని వచ్చినచో - ఏముద్రాపుఁశాలయో పెట్టుకొని జీవింపవచ్చునని.

నిర్మ—అమ్మయ్యో! ఆయింట కాలు పెట్టిన మీమనసు మరల మాఱిపోక మానదు. ముత్తా కాసుల దానిదగ్గ మూడువేలు వడ్డికి వేసినాను. మీ రాసొమ్ము తీసుకొని మీకిష్టమయిన వ్యాపారమేను బ్రారంభింపుఁడు.

రఘు—నాయెడ నీకాపాటి నమ్మకము కలదా!

నిర్మ—మీ కా సందేహ మెందులకు? - (అని లేచి, పెట్టె తెఱచి, యందలి కాగితమును దీసి) ఇదిగో యిది యతడు నాకు వ్రాసి యిచ్చిన నోటు. దీని నిప్పుడే మీకు మార్చెదను, అన్న ట్లింకొకటి-ఈవేసంగి బెంగుళూరులో గడుపుటకై; యతఁడీ సాయంకాలము రైలులో బయలుదేరనిశ్చయించుకొని-ఇందాఁకనె ముందరినెల వడ్డీకూడఁ బంపివేసినాఁడు. కాబట్టి మీ రిప్పుడే వెళ్ళకున్న మన కా సొమ్మంతలోఁ జేతికిగాదు. (అని నోటుపై వ్రాయవలసిన మాటలు వ్రాసియిచ్చి) చాలునా?

రఘు—(చదివిచూచి) చాలును, వెళ్ళిరానా?

నిర్మ—సందియ మేమి? వెళ్ళి వెంటనేమాత్రి మింటికిరండు. మీరు వచ్చుసరికి వంటచేసి సిద్ధముగా నుంచెదను.

రఘు—ఇదిగో - యిప్పుడు రానా! (అని లేచి, వీధిని బడిపోవుచు) ఇంతటి యిల్లాలి నెంత దుఃఖపెట్టితిని!

గీ. ఎచటినో పుట్టి, తమయిండ్ల కేగుదెంచి
తమ్మె దైవసములుగఁ జిత్తమున నమ్మి
తమ నిమిత్తము బ్రతుకులు ధారపోయు
సతుల నేడ్పించు పతులకు గతులు గలవె?

—(ప్రక్కనుండి చటాలునఁబ్రవేశించి) ఇదేమి యింతసేపున్నారు? వెళ్ళినపని యైనదా?

—అయినది కాని మఱియొకవిధముగా నైనది.

—అనగా?

—నావైఫ్ (Wife) నాకుఁ బరిపూర్ణ ప్రబోధము కలిగించి, నా వెనుకటిచర్యకుఁ బశ్చాత్తాపపడునట్లుచేసినది. ఈదుర్వ్యసనముల నింతటితో విడిచిపెట్టి, యికమీఁద దాని యిష్టానుసారముగ మెలంగుచు-ఇదివఱకుఁ జేసిన యన్యాయమును మఱపునకుఁ దెచ్చుటకు నిశ్చయించుకొన్నాను. ఈ సంగతులు నీవు కస్తూరి కెఱిఁగించి, యింకొకదారి చూచుకొమ్మని చెప్పుము.

—(తెల్లబోయి) అట్లయిన. మీరిపు డరుగుచున్న దెచ్చటికి?

—నావైఫ్, ముత్తా కామరాజుకడ వడ్డికి వేసిన మూఁడువేలును నన్ను దీసికొమ్మన్నందున - ఆసొమ్ముతో నేదేని వ్యాపారమారంభింత మను తలంపుతో, దానిం దెచ్చుకొనుటకై వెళ్ళుచున్నాను.

—(తనలో) ఇప్పు డీతనిమాట కడ్డు చెప్పఁగూడదు. ఈసొమ్ము చేఁతబడిన వెనుక, నిట్టె కుక్కనుజేసి యీడ్చుకొనిపోఁగలను. (పయికి) బాబు! మీపంథా ఫస్టుక్లాసు (First class)గా నున్నది. ఎల్లకాల మొక్కటేరీతిగా నుండుట యేరికిని మంచిది కాదు. మీరు వెళ్ళనప్పుడు కస్తూరియింట నాకుమాత్ర మేమిపని యున్నది. మీరు ప్రారంభించు వ్యాపారమునందుఁ దోడుపడుచు, నేనును మీతోనే యుండెదను.


—అందుల కభ్యంతర మే మున్నది? - అయితే కామరాజును నీ వెఱుగుదువా?

—ఎఱుఁగ కేమి? - రండు వెళ్ళుదము.

(ఇద్దఱుఁ గలసి నిష్క్రమింతురు)

ఇది యష్టమాంకము.

—o—



నవమాంకము

మొదటిరంగము

ప్రదేశము :- కస్తూరి మేడ.

ప్రవేశము :- కస్తూరి-శర్మ

కస్తూ—అట్టె చంపక-అదేమో సరిగాఁ జెప్పితివా సంతోసించెదను.

శర్మ—అట్లయిన విను, మన సన్యాసి మామగారు మరణించినాఁడట!
మరణకాలమునఁ, దన యాస్తియంతయుఁ దన కొమార్తెకుఁ
జెందునట్లు విల్లువ్రాసినాఁడఁట-విశ్వాసరావు వెళ్ళి విల్లునందలి
యాస్తియంతయు నప్పగించుకొని-వచ్చినాఁ డఁట.

కస్తూ—(ఆశ్చర్యముతో) ఏమిటీ!-ఆ స్తివిలువ యేపాటి యుండునో?

శర్మ—ప్రత్యేకము స్థిరాస్థినల్ల, పన్నులుపోఁగా పదివేలు వచ్చునఁట!

కస్తూ—అమ్మయ్యో! అంతా స్తియే నిర్మల భూమిమీఁద నిలుచునా?

శర్మ—దానిమొగము దాని కొక్క దమ్మిడి దక్కనిత్తుమా? మన
దామోదరుఁడు మన చేతిలోనే యున్నాఁడు గదా!

కస్తూ—ఈచవట వెళ్ళి, సగమైన వ్రాయించుకొని రాఁగలఁడా!

శర్మ—అది నీలో నున్నది. నీవు తలంచుకొన్నచో నిమిషము పని!
అదుగో-అతఁడును వచ్చుచున్నాఁడు-ఒకపట్టు పట్టి చూడుము.

రఘు—(హైన్యవేషముతో, ఆయాసముతోఁ బ్రవేశించును.)

కస్తూ—ఎండలో నెక్కడికి వెళ్ళినారు? అయ్యో!-అదే మంతచెమట
పట్టినది! ఇటుఁ గూర్చుండుఁడు! (కూర్చుండఁబెట్టి విసరును.)

రఘు—ఇరువురుఁ గూర్చుండి యేమిటి యాలోచించుచున్నారు?

కస్తూ—మఱేమియు లేదు, మీకొక శుభవార్త చెప్పవలె నని
రఘు—ఏమిటది?
కస్తూ—మీ మామగారు మరణించినారట!
రఘు—ఇదా శుభవార్త?-అవును మరణించినారఁట.
కస్తూ—ఆయన యాస్తియంతయు మీ యావిడకు వచ్చినదఁట.
రఘు—అవును వచ్చినదఁట! నాఁడది నాయెడఁ జూపిన యౌదా
ర్యమునకు భగవంతుఁడు దాని కీవిధముగాఁ బ్రత్యక్షమైనాఁడు.
కస్తూ—అది మీ సామర్థ్యమా-యామె యౌదార్యమా?
రఘు—సరే, యేదియో యొకటి- యెందుల కాసంగతి యిప్పుడు?
కస్తూ—ఎందులకా?- బంగారమువంటి జమీ పదటఁ గలుపుకొని.
మీరు పడుచున్న బాములకు నా మనసు గ్రుంగిపోవుచున్నది!
మరల నొకసారి వెళ్ళి, మంచిమాటలు రెండు చెప్పి, సగమైనఁ
వ్రాయించుకొని వచ్చితిరా-నాసంతాపము తీర్చినవారగుదురు
రఘు—ఏ మొగము పెట్టుకొని మరల దాని యెదుటికేగుమనెదవు!
సిగ్గునిడిచి నేను సిద్ధపడినను-నన్నది మరల నమ్మునా?
కస్తూ—నమ్మునట్లు రవంత నటింపకూడదా?
రఘు—నావల్లఁగాదు! వెనుకటిదానికే నామనసు వేగిపోవుచున్నది!
కస్తూ—ఆఁఆఁ!- అట్లయిన నా యాస్తియంతయు నేమగునో తెలి
యునా?- విశ్వాసరావు పరమగును! గతికపోచకుఁ గట్టువడి
యుండుటకు మీయావిడ కస్తూరి యనుకొంటిరి కాఁబోలును!
రఘు—ఏమిటీ, యెంతమాటాడితివి! ఇదుగో!- యీసంగతి యింకె
న్నఁడు నాయెదుటఁ దలపెట్టకేమి! (అని లేచిచక్కఁబోవును)
కస్తూ—ఈ పీనుఁగు వినునట్లులేదు!-ఇఁక నేమిటి సాధనము!
శర్మ—సాధనముల సంగతి నీ కేల?- సగముకదా నీవు కోరినది.
సర్వము నీ స్వాధీనము చేయకున్న-నాపేరు శర్మ కాదనుకో!
కస్తూ—హాయి! హాయి! అదీ మగతనము! ఏదీ యొక ముద్దేది!

(అని ముద్దాడుచుండఁగా దెరపడును)

రెండవరంగము

ప్రదేశము :— నిర్మల గది

నిర్మల—(మంచముపైఁ గూరుచుండి) కటకటా!

గీ. భర్త యే వేశ్యపజ్జనో పండుకొనఁగ
నింట నొంటిగ శయనించి కంటఁ గూర్కు-
నెంటఁ దోఁచును లేక, తపించునట్టి
రమణికం టెను నిర్భాగ్యురాలు కలదె!

ఇంతయాస్తి నాయనగారిచ్చిపోయినందులకు ఇప్పటికైన నీయనమతి మరలినచో, నిదురపర మెంతేనిసుఖపడుదుముగదా! ప్రాణేశ్వరుఁ డట్లు పరాధీనుఁడై చరించునప్పుడు—ఈసంపత్తు నాకేమిసంతోషమిడఁగలదు! (వినుట నభినయించి) రెండుమూడు నాలుగుఅయిదు—ఆఱు—ఏడు—ఎనిమిది—తొమ్మిది—పది—పదినోకండు పండ్రెండు—అమ్మయ్యో!— అప్పుడే పండ్రెం డయినదే! కనుక నే కాసింత కూర్కు వచ్చుచున్నది ! రంగి యెందుచేతనో యీ పూఁట రానేలేదు. రంగఁడు మరలఁ దప్పత్రాగి వెళ్ళి తల పగులఁ గొట్టినాఁడేమో! పాప మామెకును ప్రతిదిన గండము కదా! అదృష్టవశమున నాకాయవస్థ మాత్రములేకపోయినది! చీ!

ఆ. కానలోన మొఱడుగాఁ బుట్టవచ్చు,
నీటికుక్కగా జనింపవచ్చు;
పరఁగ, త్రాగుబోతు భార్య కాఁగూడదు
కలను నైన—నాటకమున నైన !

ఒకవేళ రంగి వచ్చి పిలిచినచో వినిపించుటకై గదితలుపు తెఱచియుంచెద. (లేచి, దీపముతగ్గించి, పండుకొనినిద్రించును)

రంగ—(పెరటితలుపు తెఱచుకొని; తారుచు లోపలఁ బ్రవేశించి) ఓయిదేవుడా! పెరటిగోడ దాటేసరికి పేగు లెగాయి! దీనితల్లి కడుపు సల్లగా—యీతలుపుమాత్తరం దబ్బునే వొచ్చింది! ఆ

మొగవకుక్క నాయెంట బడకపోతె యెప్పుడో రావలసినోణ్ణి: (ముందునకుఁజూచి) అమురుట్టంకాఁవోసు-అదుగో-ఆయమ్మగది తలుపు తెరిచే వుంది! వొచ్చినపని కాగానే, వొక్కనిమిష్లో దాటిపోవడానికి, యీగదితలుపు గెడతప్పించి వుంచుకుంటాను. (అట్లుచేసి, మెల్లగాగదిగుమ్మము జేరి) యేఁవిసెప్మా! యేనాడూ లేంద కాళ్లొణుకుతున్నాయి! యీరోగాని కిదేమందు. (జేబులోని బ్రాండిసీసా తీసి, కొంచెము త్రాగి సీసా మరల జేబులో నిడుకొని) అదీ! ఆసుక్కతో ఆరోగ్యం వొదిలింది! అగ్గిలో వురకమంటే యీపాలి అమాంతంగా వురుకుతాను. (వినుట నభినయించి) అదిగో గురక! మంచి నిద్దర్లోవుంది! మాదొడ్డ సమయం! (మెల్లఁగా గదిలోఁబ్రవేశించి) ఎల్తురుసాల్దు-(దీపము పొడిగించి, జేబునుండి యొక చిన్నసీసాయు, నొక కాగితపు మడతయుఁ దీసి) ఈవుత్తరం తలకింద పెట్టి - యీసీసాలోది కొంత మూతిమీ దెయ్యాలి. (తారుచు మంచముకడ కేగి) కాదు కాదు-ముందు సీసాలోది మూతిమీ దేసి, తరువాతె వుత్తరం తలకిందపెట్టమన్నాడు అంచేత, అందాకా యీవుత్తరఁ విక్కడుంచుతాం (కాగితపుమడత మంచముపై నిడి, వెనుక తట్టునకుఁబోయి, సీసాకార్కుతీసి, వంగి, నిర్మలముఖమువంకఁ జూచి, యులికిపడి, వడఁకుచు) వోయిబాబో!- నావొల్లకాదు. యిల్లాటితల్లిని నా సేత్తొ నేను సంపలేను. ఆ మొహంకంట బడేసరికి - అరికాత్లేమ నెత్తికెక్కింది! ఆయెదవడబ్బు నా కక్కర్లేదు! (సీసాకుమరలకార్కు వేసి, కొంచె మీవలకువచ్చి) మళ్ళీ కాళ్ళు మడత పడుతున్నాయి. మనసుకూడా-మాకంగా రుగావుంది. కాస్తచుక్క తగిత్లేకాని-యీగాబరా వొదిలి, బయట పళ్ళేను. (గొంతుక కూర్చుండి, తలకుఁజుట్టుకొన్నబట్ట తీసి క్రిందనుంచి, జేబులోని బ్రాండిసీసా తీసి, పూర్తిగానోట బోసికొని, సీసా క్రిందనుంచి క్షణ మూరకుండి మైకముతోడి యుత్సాహముతో) యేనాడూ లేంది-యీపూటింత యెడవనై

పోయ్యానేం! ఛీ! ఛీ! షిగ్గు! షిగ్గు! ఆసూరాజు- అడిగినప్పు డల్లా- వొకటీ రొండూ యిస్తూ -యీ గొల్లపనీ సేత్తు కొట్టే- రొం డొందలు రొక్కం చేతికిచ్చి- రంగానికి కేవ్రకట్టి, బంగా రంలాగు పంపేస్తానన్నాడు! యెన్నికబుర్లో సెప్పొచ్చి. యెదవ లాగు షక్కా యెత్తే, యోఁ వంట్రాడు- నొగా న్నొప్పాడు! కట్టితో కొట్టుతవా- కత్తితో నరకడంనా? మూఁడుషుక్కలు మూతి మీదెయ్యడంవేగా! వో!- యీపా లేషేష్టా! యెయ్యక పోటే- యిది మీషంకాదు! (చిన్న సీసాతో చివాలున లేచి తప్పటడుగులతో మగలఁ దలవెనుకకు వెళ్ళి వడకుఁజేతులతో సీసాకార్కు తీసి, వంగి, మెల్లఁగా సీసా వంచును.)

నిర్మ—(మూతిపైఁ బడిన ద్రావకపుఁ జుక్కలవల్ల నిద్రచెడి, మూలుగుచు చేయివిసరగా. సీసాపోయి దూరమునఁ బడినంతట నులికిపడి కన్నులు తెఱచి) నాచేతి కిప్పుడేమిటి చెపుమా తగిలినది! (పెదవులుచప్పరించి) నానోటి కేదియో క్రొత్తరుచి వచ్చినదే!

సంగ—(భయ కంపములతో) వోయి దేవుడా- యేం బుద్ధి! వొక్క షుక్కతో షట్టుందంటే-వొప్పుకు షక్కావచ్చాను! షావా లేదు-మన్నూ లేదు! నావొంక షూడకముందే నాగుబాఁవులాగ షక్కాబోయి-బయటపడితినాబతుకుతాను! (నిష్క్రమించును)

నిర్మ—(ఉలికిపడి) ఎవరు వారు! - ఎవరు వారు! (చివాలున లేచి) కూర్చుండి అమ్మయ్యో! దొంగ! (అని మంచముదిగి నిలుచుండి) అదిగో-వీధితలుపు చప్పుడగుచున్నది! అన్నన్నా! దాఁటి పోయినాఁడు గదా!...కన్నులు తిరుగుచున్నవి. కారణమేమి చెపుమా! కడుపులో వికారముగఁ గూడ నున్నది!... ... నాలుక చిమచిమ లాడుచున్నది-నరములు బిగు వగుచున్నవి. భయముచేతనా? - నామనసు నలుసంత కూడఁ జెదరలేదే... ఆఁ! తెలిసినది! ఆ వచ్చిన దొంగ తన యిచ్చవచ్చిన ట్లిల్లంతయుఁ జక్కఁబెట్టుటకై నాకేదో మత్తుమందును బ్రయోగిల్లండి

చుండఁగా—నా కెట్లో ప్రబోధము కలిగినది! ఈ నోటిరుచియు
నీవికారము దానివే! అగుఁగాక – కాసింత మగత తప్ప – నది
మఱేమి చేయఁ గలదు! (వీధితలుపునకు గడియ వేసి వచ్చి)
విశ్రాంతిగాఁ బరుండి నిద్రపోయెదను. (పడవఁబోయి తూలి)
కాళ్ళు తడబడుచున్నవే—కన్నులుకూడ మినుమిట్లు గొలుపు
చున్నవి! అంతకంతకు వికారమును నధిక మగుచున్నది –
ఆదీపము వేయిదీపములుగా నగపడుచున్నదే! ఈ వికారముతో
వీధిగుమ్మమువఱకును వెళ్ళిరాఁగలనా!......నాలుక పిడుచ
కట్టినది!—పాడుమందు ప్రాణములు తీయును గదా! కక్క—
గాడు గ్రామమున లేరు – రంగి రాలేదు—ఇప్పు డేమిటి చేయఁ
దగినది? ఇట్టి నిశీథిసమయమున నెవరు పలుకుదురు! కటకటా!
భర్తృయోగము లేని భార్య బ్రతు కింతటిదే గదా! (ఆవేశ
ముతో) ఓసి—మాయ మద్యరసమా! మాపాలిటి శనిగ్రహము
వై—మా కెట్టి యెడబాటును గలిగించితివే! పుట్టిన వంశమా—
ప్రాజ్యమైనది; చదివినచదువా—సమగ్రమైనది; నడచిన నడతా—
నాడెమైనది;—అట్టి నా యనుంగుభర్తనే యిట్టు లధోగతిపాలు
చేయఁ గలిగిన నీవిక నెవ్వరిని నేమి చేయఁజాలవు! ఏ నేరము
నీవు లేకుండ జరిగినది! ఏహత్య నీవు లేకుండ సాగినది! ఏ సం
స్థానము నీవు కాలు పెట్టకుండ నెగిరిపోయినది! కడగండ్లు నీ
కొఱకు—కన్నములు నీకొఱకు; అప్రమాణములు నీకొఱకు,
హత్యలునీకొఱకు: మోసములు నీకొఱకు, వేసములు నీకొఱకు,
ప్రభువు నీదాసుఁడు, పరిచారకుడు నీదాసుఁడు; పండితుఁడు
నీదాసుఁడు పామరుఁడు నీదాసుఁడు;— నీ యధికార మెంత
నిరంకుశమై పోయినదే! ఓ ప్రభువులారా, ఓ ప్రజా ప్రతినిధు
లారా! ఓ సంఘసంస్కర్తలారా! ఓ స్వారాజ్యవాదులారా!
ఈమద్యరసమువల్ల— ఈమహామారివల్ల— ఈ దుర్వ్యసనమువల్ల
ఈ దుష్టజాడ్యమువల్ల—ఈ యగ్నిద్రావకమువల్ల, ఈ హాలా
హాలమువల్ల—ఈపీడవల్ల, ఈపిశాచమువల్ల—ఎన్నిసంసారములేట


గలిసి పోవుచున్నవో యెన్నఁడేని గమనించితిరా? కాళ్లుత్రొప్పు
కొనిపోయి, కన్నులు పించుకుపోయి, పసఁ జెడి యవయవము
లతో; వంకరపోయిన పార్శ్వములతో; క్రుంగిన ముఖాకృతులతో
కుళ్లిన శ్వాసములతో, మనసు చెడి, మతిపోయి — అన్నమో
రామచంద్రాయని యెందఱేల్లాడుచున్నారో యెప్పుడైన పరికించి
తిరా? ఎన్నికొంపలలో దరిద్రదేవత తాండవమాడుచున్నదో—
ఎందరిభార్య లెంతలేసి బాములు పడుచున్నారో — ఎందఱిబిడ్డ
లన్నమునకు మొగమువాచి యెంగిలియాకులు నాకుచున్నారో—
ఏపాటియైన పరిశీలించితిరా? ఎందఱిపుఱాలుగులలో, తండ్రులు
త్రాగిన మద్యవిషము మజ్జతో మిశ్రితమై యెంతలేసి రోగముల
కుఁ గారణమగుచున్నదో—ఎందఱిపాపిష్టి త్రాగుడువల్ల పడుచు
తనముండి — పండి, యెండి, మాడి, క్రుగ్గి — యకాలమృత్యు
వున కాహారమగుచున్నారో యరసితిరా? ఏటేఁట నెన్నెసికోట్లు
త్రాగుడుక్రింద దగ్ధమగుచున్నవో—ఎన్నెసి నేరములు, ఎన్నెసి
హత్యలు త్రాగుడువల్లఁ దటస్థము లగుచున్నవో పరిగణించితిరా!
ఏమి యన్యాయ మిది?—ఎంత విరుద్ధమిది!... తల్లి భరతమాతా?
తపోనిధులం గన్న నీవీ త్రాగుబోతుల నెట్లుకనుచుంటివమ్మా
మానవనిధులం గన్న నీవీ మధుదాసుల నెట్లు కనుచుంటివమ్మా
టర్కీ— ఈజిప్టులలో త్రాగుడే లేదఁట! — అమెరికాలో మద్య
సార మమ్మినవానికిని, కొన్నవానికిని గూడ నాఱేసినెలలు శిక్ష
యఁట!—బల్గేరియాలో త్రాగినవాని బకువృతో జతచేసి పట్టణ
మంతయు నూరేగింతురఁట! త్రాగుడు భారకముగా నొప్పువారు
తన్నివారణమునకై యిట్లు పాటుపడుచుండ — మద్యపానము
మహాపాతకముగ నెంచు నీబిడ్డలింత మందభాగ్యులైరే మమ్మా!
పరమేశ్వరా—తండ్రీ! ప్రభువులు పరార్థ కాములు — ప్రజాప్రతి
నిధులు ప్రసాదరాములు—సంఘసంస్కర్తలు సభా వాక్యారులు
స్వరాజ్యవాదులు సహాయదూరులు—అట్టివారివల్ల నీయంటురోగ
ముపాదించుట యసంభవము. మద్యవిక్రయమున మనుజులకు

విషము పోయుట యని యెఱుఁగని మావర్తకులు బాంౘిలో కొంకేయిను: సారాయిలో నుమ్మెత్తచూర్ణము, కల్లులో కుంకుడు నురుగుఁ గలిపి-ప్రజల ప్రాణముల తీయు మావర్తకులు - ఈ పాపవ్యాపారమును బరిత్యజింతు రనుట కల్ల! తమదారిద్ర్యము నకు త్రాగుడే కారణమని యెఱుఁగని మా ప్రజలు-తమ యా యువు త్రాగుటవల్లనే తరిగిపోవుచున్నదన యెఱుగని మా ప్రజలు- దినమునకు కోటిరూప్యములు దీని క్రింద దగ్ధమగు చున్నవని యెఱుఁగని మా ప్రజలు - తమ దేశమున కిది గొప్ప తలవంపని యెఱుఁగని మాప్రజలు - ఈ పాపిష్ఠివ్యసనమును బహిష్కరింపఁ గలుగుట యసంగతము! నీకటాక్షము తప్ప యీపీడ నిర్మూల మగుటకు దారిలేదు! స్వారాజ్యము కొఱకు నిన్నర్థింపను - సాయుజ్యము కొఱకు నిన్ను బ్రార్థింపను- మా దేశమున మద్యపానము లేకుండఁ జేసితివా - మాకు కోటి స్వారాజ్యములుఁ గోటి సాయుజ్యములుఁ బ్రసాదించినట్లు భావిం చెదను! (ఆయాసముతో) అమ్మయ్యా! హమ్మయ్యా! హాఁ! హాఁ! (మైకముతో) ఏమిటీ నే నిపు డన్నమాట! ఎక్కడికీ చెప్పమా నే నిప్పుడు వెళ్ళుచున్నది! నా యొంటినిండ నల్లులో, చీమలో ప్రాకుచున్నవి!...తలవెంట్రుక లెవరో పీకుచున్నారు. నాయెడ లెవరో రక్కుచున్నారు! అడుగో నా ప్రాణేశుడు! అమ్మయ్యా! - వచ్చినారా! ఆఁ! ఆఁ! ఆంటకుఁడు! (అని రెం డడుగులుఁ వెనుకకు వేసి, అంతలో మంచము తగిలి, యిట్టె దానిపై గూలఁబడి) అయ్యో! నో రెండిపోవుచున్నది!— అబ్బా! దాహము! హా! పరమేశ్వరా! (అని వెనుకకుఁ బడి పరమేశ్వరా! పా! పా!

తెర పడును.

ఇది నవమాంకము.

—ం—



దశమాంకము

★—★—★

మొదటిరంగము

ప్రదేశము :— పోలీసుస్టేషను

ఇనస్పెక్టరు—(ఆయాసముతోఁ బ్రవేశించి) అబ్బా! యేమియవస్థ!-
యేమి బ్రతుకు! పోలీసు నవుకరీకంటె-పొగచుట్టల దుకాణము
మంచిది! నిర్మలాంబను రఘునాథరావుగారే చంపియుండు
రను నిశ్చయాభిప్రాయముతో దొరగా రాయనను తోడనే
యరెస్టు చేయించి - సాక్ష్యము సమకూర్చుమని నన్ను నలిపి
వేయుచున్నాఁడు! సాక్ష్యమంత చౌకగా దొరుకునా! విశ్వాస
రావుగారు వచ్చినఁ గొంతచిక్కు విడవవచ్చునని యున్నది.
ఇంతవఱ కాయన రానే లేదు. ఇప్పు డేమిటి చేయఁదగినది?-
(అని బల్లకడఁగూర్చుండి, యేదో కాగితములు తీసిచూచును.)

విశ్వా—(ప్రవేశించి) విధివిధాన మెంత విపరీత మయినది!

సీ. పరిపూత చరితుఁడై పరఁగు వా డిటు మద్య
పానంబునకుఁ బాలు పడుట యేమి!
సతతంబు విబుధసంతతి నొప్పువాఁ డిటు
తులువలతోఁ జెల్మి సలుపు టేమి?
పెఱకాంత లెదు రైనఁ బెడ కేగువాఁ డిటు
వారకాంత గృహంబు వట్టు టేమి!
తోరంపు సిరులతోఁ దులఁదూగువాఁ డిటు
తలమించు ఋణములఁ దగులు టేమి!

అట్టి సంన్యాసమును దెగ నమ్ముటేమి!
నిజసతినిఁ జంపెనను ఘోరనింద యేమి!
కాలి సంకెళ్ళతోఁ జెఱసాల యేమి!
కట్టా! యివియెల్ల విధిచేష్టకాక యేమి! (పరిక్రమించును)

ఇన—(తలయెత్తి చూచి) ఇదిగో - యెప్పుడు వచ్చినారు! ఇప్పుడే మీ చూ టయనుకొన్నాను!కూర్చుండుడు!ఇన్నాళ్లుచేసి నారేమి

విశ్వా—(కూర్చుండి) నిలుకడగా నేనొకచోట నిలువక పోవుటచే, నిన్నటి యుదయమువఱకు మీవారియుత్తరములు నాకందినవి కావు. సంగతి తెలియఁగానే, సాపాటుకూడ చేయకుండ బయలుదేరి-రాత్రి పదిగంటల కింటికి వచ్చినాను.

ఇన. -రాత్రియే వచ్చినారా? రాఁగానే నన్నేల కలిసికొనలేదు.

విశ్వా—ముందు రఘునాథరావుగారితో ముచ్చటించువఱకు నీవ్యవహారమునందుఁ బ్రవేశించుట కిష్టము లేక-అరుణోదయముకాఁగానే చెఱసాలకు వెళ్ళి, ఆయనతో మాటాడి-యిటువచ్చినాను.

ఇన—ఆలాగుననా?-అట్లయిన నేదో విశేష ముండవలెను.

విశ్వా—ఆయన నిర్దోషి-అదియే విశేషము.

ఇన—అని మీ రెట్లు చెప్పఁగలరు?

విశ్వా—అట్టి దృఢవిశ్వాస మాయన నాకుఁ గలుగఁజేసినారు?

ఇన—మాటలచేతనా-నిదర్శనములచేతనా?

విశ్వా—మీ రేమి నిదర్శనములబట్టి యాయన నరెస్టు చేసినారు?

ఇన—ఆమె మరణమువలన లబ్ధిని బొందువాఁ డాయన. ఆయన యిప్పు డర్థకామునకై యున్నాఁడు. అందువలన, నిది యాయన పనియె యని యభిప్రాయపడవలసి వచ్చినది.

విశ్వా—ఆత్మహత్య చేసికొనఁ దలఁచినట్లామె స్వయముగా వ్రాసిన యుత్తర మొకటి యామె శయ్యపై దొరికిన దఁటగా?

ఇన—దొరకినది, తమపై ననుమానము కలుగకుండుటకై దానినిరఘునాథరావుగారే కల్పించినారని మాదొరగారి యభిప్రాయము.

విశ్వా—మీా యభిప్రాయము?

ఇన—ఆమె యాత్మహత్య చేసికొనియుండుననియే నాయభిప్రాయము

విశ్వా—అట్లయిన మీా యభిప్రాయముసూత సరియైనది కాదనియే నా యభిప్రాయము. అయిన నాయుత్తరమేదీ చూతము.

ఇన—ఇదిగో-యిచ్చటనే యున్నది (అని యుత్తరము తీసి యిచ్చును)

విశా—(విప్పిచూసి, యులికిపాటుతో) ఇదిగో! - సూర్యోదయవిలాస మన్నగా నిది! ఈయుత్తరము నిర్మలాంబ వ్రాసినది కాదనియే కాక-యెవరు వ్రాసినదో కూడఁ దెలిసిపోయినది!

ఇన—(ఆతురముతో) ఏమిటీ!-ఎవరు-ఎవరా వ్రాసినవారు!

విశ్వా—ఇం కెవరు-కస్తూరి! దాని యుత్తరములు నాకడ తట్టి యున్నవి. సంగతులుకూడఁ చదివి చూతము- నాభర్తవేశ్యాలోలుడై నన్ను విడిచిపెట్టుటచేత, నాజీవితముపై నసంహ్యాము పుట్టి, ఆత్మహత్య చేసికొనుటకు సంకలిపించితిని. నా చావునకు నేనే భాద్యురాలను-నిర్మల'' (అని పఠించి) చిత్తగించినారా?—"అసహ్యాము" అనుటకు- "అసంహ్యాము" అనియు "సంకల్పించితిని"ననుటకు- "సంకలిపించితి" ననియు- "బాధ్యురాల" ననుటకు- "భాద్యురాల"అనియు-నిర్మలాంబ నిద్దురలోఁ గూడ వ్రాయదు కాఁబట్టి యిది కస్తూరి వ్రాసినదే యని నేను గట్టిగాఁ జెప్పఁగలను.

ఇన—ఉద్దేశము?

విశ్వా—ఉద్దేశమునకు మన యూహా లవసరము లేదు. నిర్మలాంబ కటిచేత నిమ్మపండుఁ జూపి, సగమాస్తియైన వ్రాయించుకొని రమ్మని శర్మయుఁ గస్తూరియు శతవిధముల పోరినట్లును-తాము నిరాకరించినట్లును-రఘునాథరావుగారు చెప్పుచున్నారు.

ఇన—సరే, సరే-సంగతి యిప్పుడు బోధపడినది! ఆమెను గడతేర్చినచో, ఆస్తియంతయు రఘునాథరావుగారి పరమగుననియు. ఇప్పుడు దానినట్టె యంకించుకొనవచ్చు ననియు నుద్దేశించుకొని

పోలీసువారిని పొరపెట్టుటకై యీయుత్తరమునుగిల్పించి-యీ పని చేసియుందురు. ఆస్థలమునందుఁ గానవచ్చిన యడుగుల గుర్తులనుబట్టి, యీయింట బురుషుఁ డెవ్వఁడో ప్రవేశించినట్లు కూడ స్పష్టపడుచున్నది. అందువల్ల నా ప్రవేశించినవాఁడు శిరశ్శాస్త్రి కానలెను అయితే. ఆతఁడంత సాహసము సేయఁగలఁడా!

విశ్వా—ఆసంగతి యాలోచింతము. ఆయింట దొరకిన వేమేమిటి?

ఇన—ఒక కాళీవిసప్రసీసా, యొక్క బ్రాందిసీసా, యొకయుత్తరీయము.

విశ్వా—ఆ యుత్తరీయ మేది?

ఇన—గుర్తు పట్టించు నిమిత్తము చాకలిగూడెమునకుఁ బంపినాను. అడుగో-ఆతఁడును వచ్చినాఁడు ఏమిజగ్గప్పా! యేమైన తేలినదా?

జగ్గ—(ప్రవేశించి విశ్వాపరావును చూచి వెనుకకు తగ్గును)

ఇన—సందేహ మక్కరలేదు. చెప్పవచ్చును. ఎవరైనగుర్తించినారా!

జగ్గ—వీరిచాకలి చూచి- మా పంతులుగారిదని చెప్పాడండి.

విశ్వా—మాచాకలి నాదని చెప్పినాఁడా!- ఏదా యుత్తరీయము?

జగ్గ—(చంకలో మడతతీసి బల్లపై నుంచును.)

విశ్వా—(విప్పిచూచి) హాయి! హాయి! దొరకపోయినాఁడు దొంగ!

ఇన—(జగ్గప్పతో) సరే వెళ్ళుము. (అతఁడు పోఁగానే) ఎవఁడెవఁడు?

విశ్వా—ఇం కెవఁడు!- మీ యింటిచుట్టమే! రంగడు! వీనిభార్య మొన్నటివరకును మాయింటఁ బరిచారికగా నుండెడిది. దాని యెడ నాకుఁగల నమ్మకమునుబట్టియీమధ్య దానినినిర్మలాంబ కడ నుంచినాను. ఆరాత్రి యది పడుకొనుటకు వెళ్ళలేదని తెలిసి- కారణ మేమని యడుగ- తమ్మవరములో నున్న తన తల్లికిఁ బ్రాణముమీఁదికివచ్చినట్లు చెప్పఁగా, తానా రాత్రి యచటికి వెళ్ళినట్లును-తల్లి సుఖముగానేయున్నందున మఱునాఁడే వచ్చివేసినట్లును జెప్పినది. దానికా కల్లవార్త చెప్పినవాఁడెవఁడో తట్టినదా?-రంగఁడు!

ఇన—ఆలాగుననా? అయితే-యుత్తరీయము సంగతి యేమిటి?

విశ్వా—అన్నట్టా సంగతి చెప్పలేదు ఈ యుత్తరీయము నాదే. ఈ పాపిష్ఠు డొకనాడు వచ్చి ప్రాకులాడ-నేనే యిచ్చినాను.

ఇన—అట్లయిన ; నిక సందేహ మక్కరలేదు. అతడే హంతకుడు. వాడు శర్మ వెంటదిరుగాడుచుండగా నందలవారు చూచినారు. అటగాక-యీయింట ప్రవేశించిన వాని యడుగులకు స్తలుపోటు చేసినాము. రంగని గుర్తులు సూటిగా నదివానికే యున్నవి. రెంటిని బోల్చిజూచిన సంగతి ఋజువులో తేలగలదు. శర్మ వానిని సంధించియుండును. శర్మపై నిందులకు సాక్ష్యముసంపాదింపవలెను. అన్నట్లొక సంగతి చెప్పలేదు- విషపుసీసామీద "స్మిత్ అండ్ కో, మెడ్రాసు" అని యుండుటచే - ప్రత్యేక మొకనిని వారికడకు బంపినాము. అతడీపూట తిప్పక రావలెను.

విశ్వా—చాల చక్కనిపని చేసినారు ఎప్పుడు నిరా వాయిదా?

ఇన—ఎప్పుడో నా? రేపే! ఈపూట మీరు పాకపోయినచో - రంగని పిడుగు రఘునాధరావుగారిని గొట్టుకొని పోవలసినదే!

విశ్వా—సాక్ష్యమేది?

ఇన—పోలీసువారికి సాక్ష్యలోపమును- పోలేరమ్మకు నైవేద్యలోపము నా? అన్నట్లు, పాప మాయన యెట్లున్నారో చెప్పలేదు.

విశ్వా—చెప్పుట కేమున్నది? ఈపదునైదు దినములలో బదునైదేండ్ల మార్పుకలిగినది! వెనుకటి వ్యసనములన్నియు వేళ్ళతోగూడ హరించినవి! భార్యకొరకు కాయనపడుచున్న పరితాపము చూచిన పాషాణములుకూడ నీరగును. ముందుసంగతియేమిటి?

ఇన—చెప్పనా? ఈపూట శర్మను, కస్తూరిని రంగని అరెస్టు చేసెదము. ఈరాత్రి మాముడుపులు మేము వడవుగొనెదము- క్రొత్తచార్జిషీటుతో రేపు కోర్టులో నిలిపెదము.

విశ్వా—అట్లయిన, నే నింటికేగి భోజనముచేసి అరగంటలో వచ్చెద.

(అని లేచుచుండగా తెర పడును)

రెండవరంగము

ప్రదేశము :— మేజస్ట్రీటు కచేరి.

ప్రవేశము:— ధర్మాసనమున మేజస్ట్రీటు—ఎదుట నొకప్రక్క కుర్చీలో ప్రాసిక్యూటరు—రెండవప్రక్క పంతులు, (రఘునాథరావుగారి వకీలు) నాయుడు. (కస్తూరి శర్మల బారిష్టరు) విశ్వాసరావు-వెంకటేశము దూరమున బోనులో - రఘునాథరావుగారు, శర్మ, కస్తూరి, రంగడు.

మేజి—ఆల్ రైట్! ఇఁక మీయార్గ్యుమెంట్సు కానీయవచ్చును.

ప్రాసి—(లేచి) సిత్తం, సిత్తం, ఈకేసులో నేను నిండా శప్పేదే విర్తా. ముద్దాయీలమేల యెవిడెన్సు పూరాగా ప్రూవై వుండే సమాచారం కోర్టువారికిదా తట్టేవుండవలా. వున్ణో క్రైమ్ నడచిన సోట్లో చిక్కినసీసామేల "ప్రస్సిక్ ఆసిడు పాయిజన్, స్మిత్ అండ్ కో, మెడ్రాస్" అని వుండింది. ఆయమ్మ చచ్చుకునింది ప్రస్సిక్ ఆసిడ్ మూలంగాదానాని, యెగ్జామిన్ చేసిన డాక్టరు సర్టిఫై చేసివుండె. స్మిత్ అండ్ కో యేజెంటు-శకందు ముద్దాయి శర్మ-ప్రస్సిక్ ఆసిడ్ పంపేదిగా తమరికి లెటర్ రాశింది తమఁరు పోస్టుగుండా దాన్ని డిశ్పాచ్చి చేసిందే-చెప్పిందీ కాక శర్మలెటరూ, వారి డిశ్పాచ్చి;బుక్కూ కోర్టులోదాఖల్ చేసిదా వుండె. శర్మ రైటింగుతో కంపేర్ పెడితే-ఆలెటర్ శర్మ రాశిందిగాదానా నిచ్చితం పడింది. ఆయాసిడు పార్సిల్ శర్మవాడుగా యెత్తుకొనింది. పోస్టుప్యూన్ సాచ్చెంవల్ల ప్రూవుకాపడింది. ఇందుల్నిపట్టి, ఆయమ్మ చచ్చుకొనింది ప్రసిక్ ఆసిడు వల్లానీ దాన్ని రప్పించింది శర్మవాడనీ ప్లెయిన్గా తెలిశయింది. క్రైమ్ నడిచినసోట్లో కానవచ్చిన క్లాత్ - రంగడు వాడి దని విశ్వాసరావువారి యెవిడెన్సువల్ల ప్రూవయింది. ఆదినం రాత్రి టూవోక్లాకు యాళ; రంగడువాడు, దీ సేమ్ స్ట్రీట్గుండా, పైమేల బట్ట లేందీ, జల్దీగా పోడుస్తూన్న సమాచారం తాను సవాల్ సేసిన సమాచారం - బీటు కానిస్టేబుల్ ఫోర్ హాండ్రెడు ఫార్టీ సెవెన్ సాచ్చెం సొల్లే. క్రైమ్ నడచిన

స్టోర్లో కానవచ్చినవోబీ, రంగడు వాడిదిగా, విశ్వాసరావువారి వొల్ల రుజువు పడింది. ఆస్టోర్లో కానపడ్డ ఫ్రూవ్ మార్కులు రంగడు వాడివిగాదానా రుజువు పట్టాం. రంగడువాడు సెవెన్ టైమ్సు ఫెయిలన్నా-ఫెయిల్ టైమ్సు రిగరస్ యింప్రిజన్ మెంటూ-అనుభవించిన వోల్డుబర్డు ఫొండర్‌గా అయి వున్నాడు. శర్మ వాడికీ రంగడు వాడికీ సేనా దోస్తు ఫండతెడుగా - త్రీహండ్రెడు ట్వంటీ టూ సెక్షను అయింది ఇరుసుకన్నప్పుడు, ఆయమ్మకు పాయిజన్ అడ్మై చేసినవాడు రంగడుగా అయివుంటాడనీ-వాణ్ణి అప్రూయింటు చేసింది శర్మనాడుదా అయివుంటాడని కోర్టువారు అవశ్యం నమ్మితీరవలా అనీ వృన్ణే ఆయమ్మ మందనేల చిక్కిన లెటరు కస్తూరి రాశిందిగా, విశ్వాసరావునాడు దాఖలు పెట్టిన లెటర్సు వల్ల ప్రూవు కాపడింది. కస్తూరి రఘునాథరావుగారు పెట్టుకున్న లంజైవుండింది. రఘునాథరావుగారు సొత్తంతా సెలవు చేసుకొని, ముద్దుకోసం నిండాసంకటం అనుభవిస్తున్నారు. ఆయమ్మ చచ్చుకునిందే ఆయనకు వాశి. ఆయనను వాశియింటే వీరికి వాశి అలంకుల్ని పట్టి రఘునాథరావువారి మీల ప్రైస్ రిప్లై యెవిడెన్సు లేకుండా పోయి నానాటికి - యీకాసస్పర్సీలో ఆయన కూడా చేరివుండేదిదానా తలచి తీరవాలా, కాపట్టి, ముద్దాయిల్ని కమిట్ సేసేదానిగ్గా - కోర్టువారిన్ని నిండా కోరి పాదించుకుంటుండాం - (కూర్చుండును)

మేజి—(ఏమో వ్రాసికొని) పంతులుగారు! మీరు?

పంతు—(లేచి) అయ్యా! మా ముద్దాయి రఘునాథరావుగారి మీద సాక్ష్యమేమియు లేనట్లొప్పుకొని ప్రాసిక్యూటరుగారు నాకేమియు పనిలేకుండఁ జేసినారు. అయిన, నొక రెండు విషయములలో నాయన కొంచెము పొరపడినారు. ఈకుట్రలో మాముద్దాయిగారు చేరియున్నారనుట కించుకయు నవకాశము లేదు. కాలకర్మవశమునఁ గస్తూరి సంబంధము కలిగినను-భార్యయెడ నాయన ప్రతికూలబుద్ధి కలవారు కారు. ఆయనకు ధన

మవసరమైనచో నామె నడిగియే తీసికొనఁగలరు. ఆయన యడి
గినచో నామె యడ్డు చెప్పునదియుఁగాదు. లోఁగడ నొకనాటి
యామె తనయొద్దనున్న మూఁడువేలరూపాయల నాయనయుడుగ
కుంజగ నేయిచ్చినట్టు విశ్వాసరావుగారు చెప్పియున్నారు. ఇట్టి
స్థితిలో, సట్టియిల్లాలి నాయన చంపించినారనుటకంటె నసంగత
మింకొకటి యుండదు! ఆమె తండ్రిగారివల్ల నామెకు వచ్చిన
యాస్తి నెట్లయిన వ్రాయించుకొని రావలసినదని శర్మయుఁ,
గస్తూరియు రఘునాథరావుగారిని సర్వవిధముల వేధించినట్లును,
ఆయన నిరాకరించినట్లును విశ్వాసరావుగారి సాక్ష్యమువల్ల
నిస్పష్టముగా తెలియుచున్నది. ఆయనద్వారా తమయాటసాగి
కపోవుటచే-నామెను గడతేర్చినచో నయ్యాస్తి కాయనహక్కు-
దారు లగుదు రనియు, నప్పుడు దా మాపోసనము పట్టవచ్చు
ననియునూహించి, శర్మయుఁగస్తూరియు గలిసి సాహసికుఁడైన
రంగనిచే నీహత్య జరిపించినట్లు స్పష్టపడుచున్నది. కాఁబట్టి
ఘనతవహించిన కోర్టువారు దోషరహితులైన మా మద్దాయి
గారిని తోడనే విడుదల చేయగోరుచున్నాను. (కూర్చుండును)

మేజి—(ఏమో వ్రాసికొనును)

వెంక—(మెల్లగా) బారిష్టరు బావయ్యగారూ! ఫీజుకోసం ఆలోచిం
చక బింకంగా పనిచెయ్యాలి సుఁవండీ! పాతస్నేహం పరాకు
పడొద్దని మా యక్కయ్య మీతో మరీమరీ చెప్పమంది.

నాయ—(మెల్లగా) సాక్షుల నెల్లా సాగదీశానో చూచావా? ఆర్గ్యు
మెంటులో మేజిస్ట్రీటుగారి నెల్లా హడలగొట్టేస్తానో చూడు!
ఒకవేళ కమిట్ వేస్తాడనుకో - సెషన్సుకోర్టులో క్షణాలమీద
విడిపిస్తాను! అక్కడా కాకపోతే - అపీలులో అరనిమిషం పని!

మేజి—ఏమి నాయుఁడుగారు! మీ రేమి చెప్పెదరు?

నాయ—(లేచి) అబ్జక్షన్! ప్రాసిక్యూటరుగారూ. పంతులుగారూ చెప్పినదానిలో సాయింటుగా నిల్లండి. సాక్షులు చెప్పినమాటల్లో సంబంధం పెట్టకండి. పోలీసువారు మొదట మొదటి ముద్దాయినిమాత్రమే అరెస్టు చేశారు. మిగతవారిని అక్రమంగానే నిన్న సాయంకాలంచేశారు. ఇది క్రిమినల్ ప్రొసీజరుకు కేవలం విరుద్ధం. (బల్లగుద్దుతు) ఈ పక్ష-పాతంగా జరిగినదే యీ కేసు త్రోసివెయ్యబడవలసివుంది. స్మగ్లింగ్ గ్యాంగ్ కి నాగి ఏజంటు దాఖలుచేసిన వుత్తరం శర్మగారు వ్రాసినదికాదని నేను స్పష్టంగా చెప్పగలను. శర్మగారి దస్తూరీకన్నీ దానికీన్నీ సంబంధమే లేదు. అందువల్ల—ఆవుత్తరం ఆయన పేరుపెట్టియితరుల్లవ్రాసిందిగా ఆవశ్యం. నమ్మవలసివుంది. అదీగాక శర్మగారు ఎం. ఎస్. సీ. ప్యాసయినవారు అటువంటివారు యిటువంటి పనికి అంగీకరిస్తారనడం అన్యాయం! నిర్మలాంబ మంచంమీద దొరికిన లెటరు కస్తూరి వ్రాసిందనడానికి కారణాలేమీ లేవు. దాన్ని కస్తూరి వ్రాస్తుండగా చూచినసాక్ష్యం లేదు. కస్తూరి యుత్తరాలని విశ్వాసరావుగారు దాఖలుచేసిన కాగితాలన్నీ కల్పితాలు. పోలీసువారూ విశ్వాసరావుగారుకలిపియీఫోర్జరీ చేసివుంటారు

ప్రాసి—(లేచి) ఐ రిక్వెస్టు దీ కోర్టు టూ నోట్ దట్ వన్థింగ్!

నాయ—ఓ-నేను ముద్దాయిల ప్లీడర్ని-నాయిష్టంవచ్చినట్లు మాట్లాడడానికి నాకు కావలసినంత అధికారంవుంది, కావలిస్తే కలకట్టా ట్వంటీ సెవెన్ చూచుకోండి!

మేజి—గో ఆన్! గో ఆన్! డోంటు వేస్టు మై టయిమ్!

నాయ—చిత్తం-చిత్తం. కస్తూరి చక్కదనంలోనూ, సంగీతంలోనూ, కూడా చాలా పేరుబడ్డమనిషి. అది గజ్జె కట్టిందంటే అన్నహారాలు మానేసి కూర్చుంటారు. కొమ్ములుతిరిగినవారంతా దాని కొంపచుట్టూ తిరగడం నేను స్వయంగా యెరుగుదును. దానికి

ధనమే కావలి స్త్రీకొంపలూగోళ్ళూ తెగనమ్మి తెచ్చియిచ్చేవారు కోటిమంది వున్నారు. ఈయూ స్త్రీకోసం దాని కింతపనిచెయ్యవల సిన యవసరం యేమీ లేదు. ఇక సాక్షులసంగతిచూతాం. ఈ కేసులో అట్టెంటైన సాక్షులు ఆరుగురు. స్మిత్ అండు కో వారి యేజంటు సాక్ష్యం చిల్లిగవ్వకుకొరగాదు. పోష్టు జవాను శర్మ గారి కాగాళ్ళు ఏడేటున డీలివరు చేసింది చెప్పలేకపోయాడు. వాగ్నులుమీద స్మిత్ అండుకోవారి పేరున్న దంటాడు. ఆపేరు తా నెందుకు చదివాడో - డేటు మరిచిపోయిన వాడా పేరెందుకు మరిచిపోలేదో కోర్టువారు ఆలోచించవలసి వుంటుంది. ఆపార్శ్వ లులో వున్నది ప్రస్సిక్ ఆసిడ్డని అసలే చెప్పలేక పోయాడు. కాబట్టి, యీసాక్ష్యానికి గడ్డిపరకపాటి విలువలేదు. రంగి, తన మొగుడు తనకు ఫాల్సుయిన్ఫర్మేషన్ చెప్పి తన్ను నిర్మలాంబ గారియింట పండుకోవడానికి వెళ్ళకుండాచేసినట్టు చెప్పింది. ఇది కేవలంవిరుద్ధం. నిజంగా మొగుడల్లాచెప్పినా-నిశ్చయంగా కోర్టు వారియెదుట యేపెళ్లామూ ఆసంగతి వప్పుకోదు. కాబట్టి, యిది కల్పన సాక్ష్యమన్నమాటస్పష్టం. ఇక్కడికిముగ్గురైనారు. కడమ ముగ్గుర్లో ఇద్దరుపోలీసు జవానులు. పోలీసువారి సాక్ష్యానికెంత విలువ యివ్వాలో కోర్టువారికి విశదమయ్యే వుండును. రాత్రి రెండు గంటలవేళ రంగణ్ణిచూచానంటాడు! రాత్రి రెండు గంటలవరకూ బీటులో మేలుకున్న కానిస్టేబిలును నేనిదివరకు చూడలేదు! ఆరాత్రి రంగడు కట్టుకున్నది తెల్లపంచని రంగి చెప్పింది మొట్టు పంచంటాడు కానిస్టేబిలు, కాబట్టి పిళ్ళసాక్ష్యం కంగాళీసాక్ష్యం అని చెప్పకతప్పదు. ఇక విశ్వాసరావుగారున్నా రు. ఈనాటకాని కీయనేనాయకుడు. ఇదేకోర్టువారు ముఖ్యంగా వినవలసిన సంగతి. ఈయన కస్తూరిని కామించినందులకై రఘునాథరావుగా రీయన్ని డిస్మిస్ చేసి అవుద్యోగం శర్మగారి కిచ్చారు ఈకారణంచేత కస్తూరిమీదా, శర్మమీద కార్పణ్యాం వహించి, కసితీర్చుకొనేనిమిత్తం-శర్మగారిపేరుతో స్మిత్ అండు

కోర్టువారికుత్తరం వ్రాసి, ప్రస్నిస్ ఆసిస్ తెప్పించి, పోష్టుజవాన్ని కట్టిశర్మగారికి తెలియకుండా తనకుడిలోవరిచేయించుకుని, దాన్ని ప్రయోగించడానికి రంగణ్ణి నియోగ్యుణ్ణిచేసి, తనమీదఅనుమానం తగిలకుండా పోయేనిమిత్తం పొరుగూరు చక్కాపోయి, పనిజరిగి నట్టు తెలిసినతరువాత పరప్పగింగా మొన్నరాత్రి చక్కావచ్చి నిన్న పోలీసువార్ని కట్టి సిపాక్కారంగా కస్తూర్ని. శర్మగార్ని అరెస్టు చేయించారు. రంగడికి తాము కంపునా యిచ్చినట్లూ, రంగి తమయింట్లో చాలాకాలం పనిచేసినట్లూ ఆయనే వప్పు కున్నారు. అందువల్లనే ఆయినర్ని, వ్యవహారంలో యిట్టే పని ముట్లుగా చేసికోగలిగారు. ఆయింట్లో దొరికిన వుత్తరమున్నా దాన్ని ప్రూవు చేయడంకోసం దాఖలుచేసిన యితర వుత్తరా లున్నా, ఆయన సృష్టించినవే. కాబట్టి, కోర్టువారీసంగతులన్నీ గమనించి, మాముద్దాయీలిద్దర్నీ విడుదలచేయించుటకున్నూ విశ్వాసరావుగారిపై తగుచర్య జరిపించుటకున్నూ గోరుతున్నాను.

మేజి—రఘునాథరావుగారు! మీరు నేరము చేశారా?—పలుకరేమి? మిమ్ములనే!-మీరు నేరము చేసినారా?

రఘు—(పిచ్చివానివలె) నేనా? నేరమా!- యేమినేరము చెప్పుమా!- ఆఁ! అర్థమైనది! అయ్యో! నే నేపాపము నెఱుఁగను!

మేజి—(వ్రాసికొని) శర్మగారు! మీరో?

శర్మ—అయ్యో! నేను చెప్పఁదలఁచినది సెషన్సులోఁ జెప్పుకొనెదను

మేజి—ఆల్ రైట్! (కస్తూరినిఁ జూచి) నీవో?

కస్తూ—అయ్యో! సత్యము చెప్పినచో మహాప్రభువులు మన్నించి, సాక్షిక్రిందఁదీసికొందురని పోలీసువారు చాలాదూరముచెప్పినందున యదార్థము మనవిచేసికొన్నాను. ఆ యుత్తరము నేను వ్రాసినదే. ఆఁడుది వ్రాసినఁగాని యాఁడుది వ్రాసినట్లుండదని శర్మగారు నన్ను చాల బలవంతపెట్టి వ్రాయించినారు.

మేజి—(వ్రాసి. రంగనివంకఁ జూచి) ఏమిరా - నీ వేమి చెప్పెదవు?

రంగ—బాబయ్యా ! నాకొంప తీసినోడూ యీ సెర్మబాబేనండి ! ఆవుత్తరం తలకింద పెడితే, అనుమానం యెవరిమీాద తగల్దని సెప్పేసరికీ ఆమాట నమ్మి రొండోందలకోసం ఆనపడి-ఆతాగిన తిమ్మిర్లో ఆయమ్మను ఫ్రన్నెంకట్టుకున్నానండి! బాబుగార్ని పట్టుకున్నాకొణ్ణుంచీ, నాఅంతట నేనే ఆజర్రై నడిచిందంతా చెప్పెయ్యాలనుకుంటూంటే-పాపం దానంతటదే బద్దలయింది!

మేజి—(ఏమోవార్సి) మొదటిముద్దాయి నిర్దోషిగాఁ దోఁచినందున విడుదల చేయుచు-కడమముద్దాయిలనుకమ్మిట్ చేయుడమైనది.

(విశ్వాసరావు చటాలున రఘునాథరావుగారిని కౌఁగలించుకొని యీవలికిఁ దీసికొనిరాగా-వారివెనుకఁ దెరపడును)

రఘు—మామగారు! నా యపచారము లన్నియు మన్నించి; నన్నీ విపత్తునుండి రక్షించినందులకు మీకనేక వందనములు! కాని, యీగండము కడచినందులకు నా కావంతయు సంతోషము లేదు. ఏమందురా?

సీ. కులగోత్రములు మాపుకొని రేపవలు మద్య
పాన మొనర్చిన పాపఫలము
ఏగ్గు సిగ్గులు వీడి యేవేళ వెలయాలి
పంచను బడియున్న పాపఫలము
అగ్నిసాక్షిగఁ బెండ్లియాడిన నిజధర్మ
పత్ని నేడ్పించిన పాపఫలము
దూరదృష్టి యుడిగి దుష్టులతో సహ
వాస మొనర్చిన పాపఫలము

అన్నెముం బున్నెము నెఱుంగనట్టి మిమ్ముఁ
బరుష వచనంబు లాడిన పాపఫలము
నేఁడు గాకున్న, మఱియొక నాఁడ యునను
వడ్డితోఁగూడ ననుభవింపంగ వలదె!

విశ్వా—బాబు! కడచినదానిని మఱచి కర్తవ్య మాలోచింపుఁడు

రఘు—ఆలోచన కేమున్నది. తమో గోరాస్త్రియుంత్రయు, నా జీవిత మునుగూడ మద్యపాన నివారణమునకై వినియోగించి - పర లోకమునందైన నాయీ యాత్మకు పరిపూర్ణశాంతి నిమ్మని కోరెద

విశ్వా—అట్లయిన, నాజీవితమునుగూడ నాయుద్యమమునందే కడపటి ఈపూటకు మంగళాశాసనము గావించి, ఇంటికి కేగుదను.

సీ. దేశంబు నానాట నాశంబుఁ గాకుండ
మద్యపానము రూపు మాయుఁ గాక!
పేదసాదల నెల్లఁ బీల్చి పిప్పి యొనర్చు
కల్లంగడులు నేలఁ గలియుఁ గాక!
సంసారులను ముష్టి సన్న్యాసులం జేయు
రమ్ముకొట్లను దుమ్ము రాలుఁ గాక!
సంస్థానములను శ్మశానంబులం జేయు
బ్రాందిషాపులు మూలఁ బడెడుఁగాక!
విధిగ నేఁటేట నీపాడువిషపు నీళ్ళ
కొఱకు వ్యయ మగు కోటానుకోట్లు, దేశ
మునకు దక్కి దరిద్రులు ముదుకకూడు
ముదుక గుడ్డలనేని పొందుదురుగాక!

శంకరభగవత్పాద ప్రసాదాసాదిత మహోనవిబిరుదాంత
గోత్రార్ణవ శశాంక, కవిఘంటా కలాప హస్త
గార్యన్వయ ప్రశస్త, బంగారు రాజ కవిరాజ
తనూజ, నారాయణరాయామాత్యబిడౌజః
ప్రణీతంబగు మధుసేవా ప్రకరణము

సంపూర్ణము.

—o—